ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
హైదరాబాద్
24
సోమవారం 28 ఆగస్టు 2017
ఆదివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 30.2 | కనిష్ఠం 23.0 | వర్షసూచన



● ప్రపంచంలో టాప్..!

లలితా జువెలర్స్ షోరూమ్ ప్రారంభోత్సవమే అత్యంత భారీ ఎత్తున జరిగింది. షోరూమ్ చేసిన ప్రచారంతో తొలి రోజే కస్టమర్ల నుంచి విశేష స్పందన లభించింది.

ప్రధాన వార్త మెయిన్ ఎడిషన్‌లో
మరిన్ని ఫొటోలు, సందడి.. 24లో

స్మగ్లర్ల స్థావరం.. నగరం

ఇటీవల పట్టుబడ్డ డ్రగ్ స్మగ్లర్లు తొలిసారి రుచిచూసిన మత్తు..గంజాయిదే.అక్కడి నుంచే డ్రగ్స్ వ్యసనంలోకి, బిజినెస్‌లోకి వారి ప్రయాణం సాగింది. వారే కాదు.. మాదక ద్రవ్యాల మాయా ప్రపంచంలోకి వెళ్లిన ప్రతి ఒక్కరి జర్నీ మొదలు అయ్యేది గంజాయి నుంచే. ఎక్కడ పడితే అక్కడ, ఎవరికీ అనుమానం రాకుండా ఈజీగా దొరికే మత్తుపదార్థం గంజాయి. ఏ రూపంలో కావాలంటే ఆ రూపంలో దొరికే మత్తు ఇది. డ్రగ్స్ గురించి ఇంతలా వణికిపోతున్న మనం..మన చుట్టూ బిగిసిన గంజాయి ఉచ్చుని పసిగట్టడంలో విఫలమయ్యాం అని ఓ అధికారి 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో వ్యాఖ్యానించారు. వేలాది యువకుల భవితను బలిపీఠం పైకి ఎక్కిస్తున్న గంజాయి విషం.. విషయం తెలిసినా.. పరువు భయానికి తల్లిదండ్రులు నోరు విప్పడం లేదు. డాక్టర్ల చుట్టూ , మానసిక చికిత్సాలయాల చుట్టూ తిరుగుతూ కుమిలిపోతున్నారు. దేశం మొత్తానికి గంజాయి రవాణా, సరఫరాలో నగరం ఓ కీలక లింకుగా మారిపోయింది. వేల కోట్ల రూపాయల ఈ వ్యాపార సామ్రాజ్యం సిటీని పీల్చి పిప్పి చేస్తున్న విషసంస్కృతిపై నేటి నుంచి పరిశోధనాత్మక కథనాలు.. ప్రారంభం..!

వివరాలు 4

ప్రాణం తీసిన మొబైల్ ఇయర్‌ఫోన్స్ వివరాలు 5

వీక్లీ డైరీ
168 గంటలు
వివరాలు 23

స్కూటీ పార్లర్ మొబైల్ సెలూన్

సెంటర్‌స్ప్రెడ్‌లో

స్టార్స్!

మాదాపూర్‌లోని హోటల్ దసపల్లాలో ఆదివారం రాత్రి జరిగిన 'పైసా వసూల్' సినిమా ఆడియో సక్సెస్ మీట్‌లో హీరోయిన్లు ముస్కాన్, శ్రియతో ఛార్మి సెల్ఫీ

లైఫ్ @ యాప్

- ఉచితంగా డేటాతో పెరిగిన యాప్ యూజర్లు
- అరచేతిలో స్మార్ట్‌ఫోన్.. అందులో ఎన్నో యాప్స్
- ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్
- ఆహారం నుంచి ప్రయాణం వరకు యాప్స్‌పైనే ఆధార పడడం
- యువతుల్లో యాప్స్‌పై పెరిగిన క్రేజ్
- ఎక్కడికి వెళ్లాలన్నా.. ఏం చేయాలన్నా అవే ఆధారం
- అందంగా కనిపించడానికో యాప్
- ఆరోగ్యంగా ఉండాలంటే మరో యాప్
- విరివిగా పెరుగుతున్న యూజర్లు
- బిల్లులు చెల్లించాలన్నా.. చిరునామాలు కనుగొనాలన్నా..
- సకల సదుపాయాలు యాప్స్‌తోనే!!

వివరాలు 3

కనిపించని స్కైవాక్‌లు

స్కైవాక్ నమూనా చిత్రం

ప్రోగ్రెస్ రిపోర్ట్
PROGRESS REPORT

మెట్రో రైలు ప్రాజెక్టులో భాగంగా 200 స్కైవాక్‌లను వయాడక్ట్ కింద భాగంలో నిర్మించి మెట్రో స్టేషన్‌లను అనుసంధానిస్తాం. ప్రయాణికులు రోడ్లు దాటేందుకు ఇబ్బందులు లేకుండా ఈ మార్గాలను నిర్మిస్తాం" అని 2014 ఆగస్టులో హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. మూడేళ్లు గడిచినా కారిడార్లలో ఎక్కడా స్కైవాక్ నిర్మాణానికి నోచుకోలేదు. ప్రాజెక్టు గురించి మాటల్లో చెప్పినట్లుగా... చేతల్లో కనిపించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

- మెట్రో కారిడార్లలో వాటి జాడే కరువు
- నిర్మాణానికి నోచు కోని మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌లు
- మాటలకే పరిమితమైన హెచ్‌ఎంఆర్

హైదరాబాద్ సిటీ, (ఆంధ్రజ్యోతి): మెట్రోరైలు ప్రాజెక్టులో స్కైవాక్... మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌లు మాటలకే పరిమితమయ్యాయి. ప్రాజెక్టు ప్రారంభమై ఐదేళ్లు గడిచినా.. త్వరలో 30 కి.మీ మార్గంలో మెట్రోరైళ్లు పరు గులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నా.. స్కై వాక్‌లు, మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్సులు ఇంకా నిర్మాణానికి నోచుకోవడం లేదు. ప్రాజెక్టు ప్రారంభంలో మెట్రో ప్రయాణికులకు అంతర్జాతీయ ప్రమాణాలతో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పిన మెట్రో అధికారులు వాటిని పూర్తి చేయడంలో వెనకబడ్డారు. నవంబర్‌లో ప్రారంభం కానున్న మియాపూర్-నాగోల్ 30కి.మీ మార్గంలో స్కై-వాక్‌లు, మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం పూర్తి చేయకపోయారు. స్టేషన్‌ల సమీపంలోని పాఠశాలలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార కేంద్రాలు, షాపింగ్ కాంప్లెక్సులు, మాల్స్‌కు అనుసంధానం చేసేలా స్కైవాక్‌లను నిర్మించాల్సి ఉంది. డిజైన్లను రూపొందించినా నిర్మాణం ప్రారంభించలేదు.

రద్దీ ప్రాంతాల్లోనే..

72 కి.మీ ప్రతిపాదిత మెట్రో మార్గం మూడు కారిడార్లలోనూ అత్యంత రద్దీ కలిగిన ప్రాంతాల్లో వెళ్తోంది. ప్రయాణికులు సులువుగా గమ్యస్థానాలకు చేరేలా రద్దీ ప్రాంతాల్లో స్కైవాక్‌లు దోహదపడతాయి. నాంపల్లి, గాంధీభవన్, సంజీవరెడ్డినగర్, అమీర్‌పేట ప్రాంతాల్లో వీటిని నిర్మించాలని ప్రతిపాదించారు. మెట్రో పిల్లర్ల మధ్య వయాడక్ట్‌ల కింద ప్రయాణికులు హాయిగా నడుచుకుంటూ వెళ్లేలా వీటిని రూపొందించారు. ఇలాంటి సౌకర్యం బ్యాంకాక్‌లో ఉందని, అదే విధానాన్ని ఇక్కడి మెట్రో ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తామని అధికారులు పలుమార్లు ఆర్భాటంగా ప్రకటించారు. ఒకవైపు రైళ్లు పరుగులు పెట్టడానికి సిద్ధమవుతుంటే స్కైక్‌వాక్‌లను ఎందుకు నిర్మించడం లేదని నగర వాసులు ప్రశ్నిస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో పాదచారులకు రోడ్డు దాటడం కష్టంగా ఉన్న చోట స్కైక్ వాక్‌ను ఏర్పాటు చేస్తారని ప్రకటిస్తే ఎంతో ఊరట చెందామని, ఒక్కటి కూడా నిర్మించలేకపోయారని విమర్శిస్తున్నారు.

టెండర్‌ల దశలోనే... మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్

మెట్రో కారిడార్ పరిధిలో పార్కింగ్ సమస్య పరిష్కారానికి పలు చోట్ల మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించాలని అధికారులు ప్రతిపాదించారు. ఇందులో ఒక దానిని నాంపల్లి రైల్వే స్టేషన్, గాంధీభవన్ వద్ద నిర్మించేందుకు అర ఎకరం స్థలాన్ని కేటాయించారు. దీని నిర్మాణానికి గత రెండేళ్లుగా టెండర్లు పిలుస్తున్నారే తప్ప ప్రైవేటు సంస్థలను ఎంపిక చేయడం లేదు. ఇప్పటికీ హైదరాబాద్ మెట్రో రైలు వెబ్‌సైట్‌లో మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్సుకు సంబంధించిన టెండర్ వివరాలు వస్తున్నాయే తప్ప పనులు ప్రారంభించిన దాఖలాలు కనిపించడం లేదు. మరోవైపు మియాపూర్ - ఎల్‌బీనగర్ కారిడార్‌లో ఉన్న నాంపల్లి, గాంధీభవన్ ప్రాంతంలో మరో నాలుగు నెలల్లో పనులన్నీ పూర్తయి మెట్రోరైళ్లు నడిచే అవకాశం ఉంది. అయినా ఇప్పటికీ ప్రతిపాదిత పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులే ప్రారంభం కాలేదు. మెట్రో ప్రాజెక్టులో కీలకమైన ఈ పనులను పూర్తి చేయడంతో హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపుతున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా హెచ్‌ఎంఆర్ అధికారులు స్పందించి మెట్రో రైళ్లు ప్రారంభమయ్యే నాటికి ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులను మెట్రో కారిడార్‌ల పరిధిలో ఏర్పాటు చేయాలని నగర వాసులు కోరుతున్నారు.

సత్ఫలితాలిస్తోన్న బయోమెట్రిక్

- రేషన్ డీలర్ల అక్రమాలకు అడ్డుకట్ట
- ఏడాదిన్నరలోపే రూ.214కోట్ల ఆదా

హైదరాబాద్ సిటీ, (ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా పౌరసరఫరాల శాఖ రాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా నగరంలో ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానం సత్ఫలితాలనిస్తోంది. ఈ విధానం వల్ల రేషన్‌డీలర్ల అక్రమాలకు అడ్డుకట్ట పడింది. ప్రభుత్వానికి రూ.214 కోట్లు ఆదా అయ్యాయి. నిరుపేద ప్రజానీకానికి బుక్కెడు బువ్వ పెట్టాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రూపాయికే కిలో బియ్యం పథకాన్ని ఉమ్మడి రాష్ట్రంలో ప్రవేశపెట్టింది. ప్రభుత్వం 29 రూపాయలకు కిలో చొప్పున బియ్యాన్ని కొనుగోలు చేసి పేదలకు రూపాయికి కిలో చొప్పున సరఫరా చేసేది. పేదలతోపాటు ధనికులు కూడా తెల్లరేషన్‌కార్డు(ఆహార భద్రతకార్డు)ను తీసుకున్నారు. దొడ్డు బియ్యం తినలేని దొరలు ఆ బియ్యాన్ని తీసుకోకపోవడంతో చాలా మంది రేషన్ డీలర్లు దళారులకు విక్రయించేవారు. మరికొంత మంది రేషన్ దుకాణం డీలర్‌కు రూ.8 నుంచి రూ.10కి విక్రయించేవారు. దళారులు ఇతర రాష్ట్రాలకు తరలించి అక్రమంగా కోట్లాది రూపాయలను ఆర్జించేవారు. దాంతో ప్రజాధనం వృథా అయ్యేది. ఈ నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ నగరంలో 2016 జనవరి నుంచి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానం సత్ఫలితాలను ఇవ్వడంతో క్రమంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలు చేసేందుకు చర్యలు చేపడుతోంది.

హాట్ టాపిక్
HOT TOPIC

5లక్షల 69వేల ఆహార భద్రత కార్డులు

నగరంలో 41లక్షల జనాభా ఉండగా 853 రేషన్ దుకాణాలు, 5లక్షల 69వేల ఆహార భద్రతకార్డులు ఉన్నాయి. ఈ కార్డుల్లో ఉన్న 21లక్షల 24వేల మందికి ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున ప్రభుత్వం రూపాయికి కిలో చొప్పున 12,353.678 మెట్రిక్ టన్నుల సబ్సిడీ బియ్యాన్ని సరఫరా చేస్తోంది. బయోమెట్రిక్‌లో పంచ్ చేయని కార్డుదారుల బియ్యంతోపాటు ఇతర సరుకుల నిల్వను డీలర్లు ప్రభుత్వానికి తెలియజేసి వచ్చే నెల మిగిలిన స్టాక్‌ను తగ్గించి కోటా తీసుకోవాల్సి వచ్చింది. 19 నెలల్లో 154, 90, 2, 576 రూపాయల విలువ చేసే సబ్సిడీ బియ్యం సర్కార్‌కు ఆదా అయ్యాయి. ఆహార భద్రత కార్డులకు చక్కెర సరఫరాను ఈ ఏడాది జూన్ నెల నుంచి ప్రభుత్వం నిలిపివేసింది. దాంతో 17నెలల కాలంలో 2కోట్ల 47లక్షల 59వేల 608రూపాయల విలువ చేసే చక్కెర ఆదా అయింది. 2017 ఏప్రిల్ నుంచి గోధుమల సరఫరా నిలిపివేయడంతో 15నెలల కాలంలో 10కోట్ల 58 లక్షల 51వేల 9వందల రూపాయల విలువ చేసే గోధుమలు, 46కోట్ల 11 లక్షల 4వేల 392రూపాయల విలువ చేసే కిరోసిన్ సర్కార్‌కు ఆదా అయింది. మొత్తంగా 19నెలల కాలంలో 214కోట్ల 7లక్షల 18వేల 476రూపాయల విలువ చేసే బియ్యం, ఇతర సరుకులు ఆదా అయ్యాయి.

ఎక్కడైనా రేషన్ సరుకులు

- పోర్టబుల్ విధానానికి పెరుగుతున్న ఆదరణ
- 34 శాతం పెరిగిన వైనం

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: కాళ్లు ఈడ్చుకుంటూ సరుకుల కోసం రేషన్ దుకాణానికి వెళ్తే అక్కడ వేసిన తాళం దర్శనమివ్వడం... మరోసారి వెళ్లినప్పుడు సరుకులు లేవంటూ డీలర్ సమాధానం.. చేసేదేమీ లేక వెనుదిరగాల్సిన పరిస్థితి రేషన్‌కార్డుదారులకు గతంలో ఉండేది. ఇప్పుడు సీన్ మారింది. మన కార్డు ఉన్న రేషన్ దుకాణంతో పాటు నగరంలోని ఏ రేషన్ దుకాణానికైనా వెళ్లి సరుకులను తీసుకునే వెసులుబాటును జిల్లా పౌరసరఫరాల శాఖ కల్పించింది. రేషన్ దుకాణాల్లో బయెమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టిన జిల్లా పౌర సరఫరాల శాఖ రెండు నెలల క్రితం పోర్టబుల్ విధానాన్ని ప్రారంభించింది. ఈ విధానం వల్ల నగరంలోని ఆహార భద్రతా కార్డుదారుడు నగరంలోని ఏ రేషన్ దుకాణంలోనైన సరుకులను తీసుకోవచ్చు. దీంతో వినియోగదారులు తమకు నచ్చిన, దగ్గరలో ఉన్న దుకాణాల్లో సరుకులను తీసుకుంటున్నారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో 9 సర్కిళ్లు ఉండగా ఈ నెల 17 వరకు 34 శాతం కార్డుదారులు ఇతర దుకాణాల్లో సరుకులను కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు 2,66, 964 మంది కార్డుదారులు తమ కార్డు ఉన్న రేషన్ దుకాణాల్లో స రుకులు తీసుకోగా, 90, 0099 మంది కార్డుదారులు పోర్టబుల్ విధానం ద్వారా ఇతర రేషన్‌దుకాణాల్లో సరుకులను తీసుకున్నారు. మలక్‌పేట సర్కిల్ పరిధిలో 46 శాతం, యకుత్‌పురా సర్కిల్‌లో 35 శాతం, చార్మినార్ సర్కిల్‌లో 34, నాం పల్లి సర్కిల్‌లో 31 శాతం, మెహిదీపట్నం సర్కిల్‌లో 30 శాతం మంది పోర్టబుల్ విధానం ద్వా రా సరకులను తీసుకున్నారు. అంబర్‌పేట సర్కి ల్ పరిధిలో 27 శాతం, ఖైరతాబాద్ సర్కిల్‌లో 35 శాతం, బేగంపేట సర్కిల్‌లో 26 శాతం, సికింద్రాబాద్ సర్కిల్‌లో 37 శాతం కార్డుదారులు ఇతర దుకాణాల్లో సరుకులను కొనుగోలు చేశారు.

సమయ పాలన పాటిస్తున్న డీలర్లు

సివిల్ సప్లై అధికారులు పోర్టబుల్ విధానాన్ని ప్రవేశపెట్టడంతో రేషన్ డీలర్లు దుకాణాలను సమయం ప్రకారం తీయడంతోపాటు సరుకులను తెప్పించి కార్డుదారులకు అందజేస్తున్నారు. రేషన్‌దుకాణాల్లో బయోమెట్రిక్ విధానం అమలు చేయడంతో సరుకులను కాజేసే అవకాశాలు డీలర్లకు లేకపోవడంతో సర్కార్ ఇచ్చే కమీషన్‌పైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాంతో డీలర్లు దుకాణాల తీసి ఉంచుతూ రేషన్‌కార్డుదారులకు సరుకులను పంపిణీ చేస్తున్నారు. నగరంలో 853 రేషన్ దుకాణాలు ఉండగా, 5 లక్షల 69 వేల ఆహార భద్రతాకార్డులు ఉన్నాయి. ప్రభుత్వం కిలో రేషన్ బియ్యం విక్రయించినందుకు డీలర్‌కు 18 పైసలు, లీటర్ కిరోసిన్‌కు 25 పైసలు, కిలో ఉప్పు ప్యాకెట్‌కు 50 పైసల చొప్పున కమీషన్ చెల్లిస్తోంది. దుకాణాలను తీయకుండా, సరుకులను సకాలంలో ఇవ్వకుంటే కార్డుదారులు ఇతర దుకాణాలకు వెళ్లిపోతారనే భయంతో డీలర్లు దుకాణాలను తీస్తూ సరుకులను సక్రమంగా పంపిణీ చేస్తున్నారు.

యాప్స్.. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయాయి. ఉదయం నిద్రలేచిన మొదలు.. రాత్రి పడుకునే వరకు మనం ఏం చేయాలో అవే నిర్ణయిస్తున్నాయి. ఆహారం తీసుకోవడం నుంచి ప్రయాణం చేయడం వరకు ప్రతి పనికీ దిక్సూచిగా ఉపయోగపడుతున్నాయి. విద్య, వైద్యం, రాజకీయం.. ప్రతి విభాగంలోనూ ప్రముఖ పాత పోషిస్తున్నాయి. జియో రాకతో టెలికాం రంగంలో ఏర్పడిన పోటీ కారణంగా నెట్‌వర్క్ సంస్థలు డేటా ధరలు భారీగా తగ్గించాయి. దీంతో యాప్స్ వాడకం పెరిగింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, మెస్సెంజర్, వాట్సప్, పేటీఎం, ట్రూకాలర్, ఏటీఎం క్యాష్ ఫైండర్, హెల్త్ టిప్స్, వాతావరణ రిపోర్టు... ఇలా రకరకాల యాప్స్‌కు క్రేజ్ వచ్చింది. ఇవే కొన్ని క్రేజీ యాప్స్...

యాప్.. వాహ్..!!

ప్రతి అవసరానికి ఉందో యాప్

కొనాలన్నా.. అమ్మాలన్నా..

నచ్చిన పుస్తకాలు కొనుగోలు చేస్తాం. కొన్నాళ్ల తర్వాత వాటిని అమ్మేయాలనుకుంటాం. మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్మాలంటే సమయం ఉండదు. పాత పుస్తకాలు ఎవరు కొంటారో తెలియదు. అందు కోసం ఉందో యాప్. "నిక్సోన్ మార్కెట్" యాప్ సాయంతో పాత పుస్తకాలు విక్రయించొచ్చు. కొనుగోలు చేయవచ్చు. ఈ యాప్‌ను ప్లేస్టోర్ నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ తరహా యాప్‌లను విద్యార్థులు, పుస్తక ప్రేమికులు విరివిగా ఉపయోగిస్తున్నారు. ఇంటి వద్దకే వచ్చి యాప్ సిబ్బంది పాత పుస్తకాలను కొనుగోలు చేస్తారు. దీన్ని కూడా గూగుల్‌స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్ సాయం తో దుస్తులు కూడా విక్రయించవచ్చు. కొన్ని షాపింగ్‌మాల్స్‌లో కూడా వారిచ్చిన కోడ్ ఆధారంగా కొనుగోళ్లు చేయవచ్చు.

రైలు సేవలకు

రైల్వే సేవలను ఒకే చోట పొందేందుకు వీలుగా రైల్వే శాఖ "రైల్ సార్థి" అనే సరికొత్త యాప్‌ను ఆవిష్కరించింది. టికెట్ బుకింగ్, భోజనం ఆర్డర్ ఇవ్వడం తదితర అన్ని సేవలనూ పొందేలా ఈ యాప్‌ను రూపొందించారు.

వాతావరణం ఎలా ఉంది...

ప్రయాణానికి ఏర్పాట్లు పూర్తి చేసుకుంటాం. బయలు దేరుతాం. అనుకోకుండా వర్షం కురవడంతో మధ్యలోనే ఆగిపోతాం. ఇలా జరగకుండా ప్రయాణం సాఫీగా సాగాలంటే "వెదర్" యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే సరి. దాని సాయంతో ఏ ప్రాంతంలో వాతావరణం ఎలా ఉందో తెలుసుకోవచ్చు. పరిస్థితి ఆధారంగా జర్నీ పెట్టుకోవాలా? లేదా? అనేది నిర్ణయించుకోవచ్చు.

చిరు నామా కోసం

"గుంటూరుకు చెందిన స్వాతి ఇంటర్వ్యూ కోసం హైదరాబాద్‌కు వచ్చింది. ఇంటర్వ్యూ జరిగే ప్రాంతం తెలుసు.. కానీ ఎలా వెళ్లాలో తెలియదు. అడ్రస్ తెలియక కొంత గందరగోళానికి గురైంది. డ్రైవర్‌కు చెప్పి పలానా అడ్రస్‌కు వెళ్లాలని సూచించింది. అంతలోనే ఆమెకు ఓ ఐడియా వచ్చింది. తన స్మార్ట్‌ఫోన్ తీసి "గూగుల్ మ్యాప్" యాప్‌ను ఓపెన్ చేసి అడ్రస్ తెలుసుకుంది. అదీ ఏ ఏరియాలో ట్రాఫిక్ లేదో ఆ దారిలో తక్కువ సమయంలో గమ్యాన్ని చేరుకుంది." ఇలా యూజర్లకు ఎన్నో యాప్స్ ఉపయోగపడుతున్నాయి.

యోగా యాప్

అనేక ఆసనాలు ఎలా వేయాలో "యోగా ఫిట్‌నెస్ ట్రెయినింగ్" యాప్‌తో తెలుసుకోవచ్చు. అనేక రకాల యోగా ఆసనాలతో బొమ్మలు కనిపిస్తాయి. వాటి ఆధారంగా మనం యోగా నేర్చుకోవచ్చు. ఏ ఆసనం ఎందుకు ఉపయోగపడుతుందో వివరాలు ఉంటాయి. మన శరీరానికి అవసరమయ్యే ఆసనాలు వయస్సు ఆధారంగా సూచిస్తాయి. ఏ సమయంలో యోగా ఆసనాలు వేయాలో స్పష్టంగా ఉంటాయి. ఈ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్‌లో ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

పన్ను చెల్లించాలంటే ఆయకార్‌సేతు..

ఆయకార్ సేతు.. ఆదాయ పన్ను శాఖ ఈ యాప్‌ను అందిస్తోంది. పన్ను చెల్లింపుదారులు దీని సాయంతో పలు సేవలను పొందొచ్చు. ఇది ఒక ఉచిత మొబైల్ యాప్. పన్ను చెల్లింపుదారులు వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. దగ్గరలోని టీపీఎస్ కార్యాలయాన్ని గుర్తించవచ్చు. ట్యాక్స్ టూల్స్ సాయంతో వివిధ రకాల పన్ను లెక్కింపులు చేసుకోవచ్చు. లైవ్ చాట్‌లో పన్ను నిపుణుల సలహాలు తీసుకోవచ్చు. ఆన్‌లైన్‌లోనే పన్నులు చెల్లించవవచ్చు. పాన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

నివేదికలు సైతం యాప్స్‌కే జై

దేశంలో మొబైల్ యూజర్లపై జరిపిన పలు సర్వేల నివేదికలు సైతం యాప్స్‌ల వినియోగం విరివిగా ఉందని చెబుతున్నాయి. 2015-16 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీకి ఇంటర్నెట్ యాప్స్ రూ.1.4లక్షల కోట్లను అందించినట్లు ఇటీవల నివేదికలు పేర్కొన్నాయి. 2020 నాటికి ఈ మొత్తం మరింత పెరిగి రూ.18లక్షల కోట్లకు చేరుతుందని పేర్కొంది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్, బ్రాండుబ్యాండు ఇండియా ఫోరం చేపట్టిన అధ్యయనంలో ఈవిషయాలు వెల్లడయ్యాయి. మనదేశ ఆర్థిక వ్యవస్థకు కనీసం సగానికి పైగా సహకారం యాప్స్ వాడకం ఆదాయంతోనే అందుతున్నట్టు అధ్యయ రిపోర్టు తెలిపింది.

అన్నింటికీ పేటీఎమ్

బస్సు, రైల్వే, విమానం.. తదితర టికెట్లు బుక్ చేసుకోవచ్చు. హోటల్స్‌లో రూంలు బుక్ చేసుకునే వీలు ఉంది. మొబైల్ రీచర్జ్., ఎలక్ట్రిసిటీ బిల్లు, బంగారు కొనుగోలు చేయడం, డబ్బులు బదిలీ చేయడం.. ఆన్‌లైన్ షాపింగ్ చేయడం.. ఇలా అన్ని రకాల అవసరాలకు పే టీఎంను యూజర్లు విరివిగా ఉపయోగిస్తున్నారు. కిరాణాషాపుల్లో కూడా పేటీఎం ఖాతాతో కొనుగోల్లు చేయొచ్చు. ఈ యాప్‌ను ప్లేస్టోర్‌లో ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈయాప్‌ను ఓపెన్ చేయగానే లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. అందుకోసం ఈమెయిల్, ఫోన్ నెంబర్, పాస్‌వర్డ్‌తో ఎంటర్ అవ్వాలి. అనంతరం యాప్ తెరుచుకుంటుంది. అందులో ఎన్నో రకాలు కమాండ్స్ కనిపిస్తాయి. పని ఆధారంగా వాటిని ఉపయోగించుకోవచ్చు.

మొబైల్ తస్కరణకు గురికాకుండా!!

"యాంటీ థెఫ్ట్ అలారం" యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం యాప్‌ను ఓపెన్ చేయగానే అందుల చార్జర్ డిటెక్షన్ మోడ్, మోషన్ డిటెక్షన్ మోడ్, ప్రోక్సిమిటీ డిటెక్షన్ మోడ్, సిమ్ డిటెక్షన్‌మోడ్‌ల సాయంతో అలారం మోగుతుంది. ఉదాహరణకు పబ్లిక్‌ప్లేస్‌లలో చార్జింగ్ పెట్టినప్పుడు.. ఏదైన పనిలో మనం నిమగ్నమయితే ఎవరైన ఆ మొబైల్‌ను తస్కరించే ప్రయత్నం చేస్తే వెంటనే ఆ మొబైల్ అలారం సైరన్ మోగుతుంది. మోషన్ డిటెక్షన్‌మోడ్ ఆన్‌లో ఉన్నప్పుడు ఎవరైన మొబైల్ ముట్టుకున్నా సైరన్ మోగుతుంది. ప్రోక్సిమిటీ ఆన్‌లో పెట్టి ప్యాకెట్‌లో పెట్టుకున్నప్పుడు ప్రయాణంలో ఎవరైనా మన మొబైల్‌ను దొంగిలించే ప్రయత్నం చేస్తే వెంటనే మొబైల్‌లో సైరన్ మోగుతుంది. యాంటీ థెఫ్ట్ అలారం యాప్ మొబైల్స్‌ను కాపాడటానికి ఉపయోగపడుతుంది.

ఆరోగ్యం కోసం..



బిజీలైఫ్ షెడ్యూల్‌తో ఆరోగ్యాన్ని లైట్‌గా తీసుకుంటున్నారు చాలా మంది. వైద్యుడ్ని సంప్రదించాలన్న కుదరదు. "మై హెల్త్ అసిస్టెంట్" యాప్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు.. మన ఆరోగ్యాన్ని అదే పట్టించుకుంటుంది. అన్ని విషయాలనూ ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది. వయస్సు, ఇబ్బందిని ఎంటర్ చేస్తే దానికి సొల్యూషన్ సూచిస్తుంది. ఏ మెడిసిన్ తీసుకోవాలో కూడా వివరిస్తుంది. వైద్యులను సంప్రదించాల్సిన విషయాన్ని కూడా సూచిస్తుంది. ఇలాంటి యాప్స్ గూగుల్ ప్లేస్టోర్‌లో కోకొల్లలు ఉన్నాయి. అంతేకాదు చిన్న పిల్లలు రాత్రి సమయాల్లో ఏడిస్తే.. ఆ సమయంలో వైద్యులు అందుబాటులో ఉండరు. తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతారు. అలాంటి సమయంలో "డాక్స్‌యాప్స్" ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ యాప్ రాత్రిపూట పీడియాట్రిషన్ సేవలందిస్తోంది. పదినిమిషాల్లో డాక్టర్స్‌తో మాట్లాడే వీలు కల్పిస్తోంది. కన్సల్టేషన్, మందుల డెలివరీ, ఇంటి వద్దనే ల్యాబ్‌టెస్ట్‌లు, సేవలను బట్టి 20-3-శాతం వరకు కమీషన్ తీసుకుంటారు నిర్వాహకులు. "హెల్త్ టిప్స్ 1000"లో ఆరోగ్యానికి సంబంధించిన పలు ఉపయోగకరమైన విషయాలు తెలుసుకోవచ్చు.

అందంగా కనిపించాలంటే బ్యూటీప్లస్ యాప్

బ్యూటీ ప్లస్ యాప్‌తో మరింత అందంగా కనిపించొచ్చు. ఈ యాప్ ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బ్యూటీ ప్లస్ యాప్ నుంచి ఫోటోలు దిగొచ్చు. మామూలు ఫొటో కన్నా ఎక్కువగా అందంగా కనిపించడానికి ఈ యాప్ ఉపయోగపడుతుంది. అంతేకాదు ఇది వరకు ఉన్న పాత ఫొటోలను కూడా మరింత అందంగా తీర్చిదిద్దచ్చు. ఆ యాప్‌లో గ్యాలరీ, ఫొటో అనే ఆప్షన్స్ ఉంటాయి. మొహం పై ఎలాంటి మరకలు ఉన్నా.. వాటిని తొలగించి అందంగా కనిపించేలా చేస్తోంది. అంతేకాదు కనుబొమ్మలను అందంగా చేసుకోవచ్చు. చర్మం కలర్‌ను మనకు కావాల్సిన విధంగా మలుచుకోవచ్చు. ఈ యాప్‌ను ప్రస్తుతం నగర యువత, యువకులు విరివిగా ఉపయోగిస్తున్నారు.

వ్యవసాయ అవసరాల నిమిత్తం....

వ్యవసాయంలో ఉపయోగించే సేంద్రియ ఎరువుల ఉత్పత్తుల అమ్మకాలు, కొనుగోలుకు ఫౌండేషన్ రైతు నేస్తం పేరుతో ఓ మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్లే స్టోర్ నుంచి ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకోచ్చు. సేంద్రియ ఉత్పత్తులు తయారు చేసే రైతులు వాటిని యాప్ ద్వారా అమ్మకాలు చేయవచ్చు.

శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత

పట్టుబడ్డ బంగారం

శంషాబాద్ : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తెల్లవారుజామున భారీ ఎత్తున బంగారం పట్టుబడింది. విద్యుత్ ఉపపరికరం (హైవోల్టేజీ కన్వర్టర్)లో బంగారం దాచి రవాణా చేస్తుండగా కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. దుబాయ్ నుంచి శంషాబాద్ వస్తున్న విమానంలో బంగారం తెస్తున్నట్టు సమాచార మందుకున్న కస్టమ్స్ అధికారులకు నిఘా ఏర్పాటుచేశారు. ఓ ప్రయాణికుడ్ని తనిఖీ చేసి అతడి వద్ద ఉన్న కన్వర్టర్‌లో కిలో 233 గ్రాముల బరువున్న బంగారం బిస్కెట్లు గుర్తించారు. బంగారం విలువ రూ.36,86,670 ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. పట్టుబడ్డ ప్రయాణికుడు దుబాయ్ కేంద్రంగా బంగారం రవాణా చేస్తున్నట్టు గుర్తించారు. శ్యాంబాబు అనే ఏజెంట్ ఇతడిని పంపినట్టు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. నిందితుడ్ని రిమాండ్‌కు పంపినట్టు అధికారులు తెలిపారు.

నీళ్ల సంపులో పడి బాలుడి మృతి

అనిరుధ్ (ఫైల్)

సరూర్‌నగర్ : జిల్లెలగూడ, అంబేద్కర్ నగర్‌లో శనివారం ఉదయం ఓ బాలుడు నీటి సంపులో పడి మృతిచెందాడు. డి.నందం-జ్యోతి దంపతుల కుమారుడు అనిరుధ్ (4) స్థానికంగా ఉన్న రవీంద్రభారతి స్కూల్‌లో ఎల్‌కేజీ చదువుతున్నాడు. బిస్కట్ ప్యాకెట్ కొనుక్కోవడానికి గాను ఇంటికి సమీపంలోని డిపెప్ స్కూల్ భవనం వద్ద గల షాపునకు వెళ్లి, అక్కడ పిల్లలతో ఆడుకుంటూ పక్కనే ఉన్న ఇంట్లోని నీళ్ల సంపులో పడి మృతిచెందాడు. బాలుడి కోసం తల్లిదండ్రులు అనేక ప్రాంతాల్లో వెతికి ఆచూకీ లభించకపోవడంతో శనివారం రాత్రి మీర్‌పేట పోలీసుకు ఫిర్యాదు చేశారు. ఆదివారం ఉదయం సంపు ఉన్న ఇంటి యజమాని నీళ్ల తోడుకోవడానికి వెళ్లగా బాలుడి శవం కనిపించింది. వెంటనే అతడు పోలీసులకు సమాచారమివ్వగా మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

'శ్రీకాంత్ ఆత్మహత్య కేసులో నిందితులను అరెస్ట్ చేయాలి'

పంజాగుట్ట: పంచాయతీరాజ్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న శ్రీకాంత్ ఆత్మహత్య కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని, దళితులపై జరుగుతున్న దాడులపై సీఎం కేసీఆర్ స్పందించాలని తెలంగాణ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య, ప్రధాన కార్యదర్శి బాలచందర్ మాట్లాడారు. ఆసిఫాబాద్ జిల్లాలో పంచాయతీరాజ్ విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ విభాగంలో ఏఈఈగా పనిచేస్తున్న శ్రీకాంత్ మరణానికి ఆయన పైఅధికారి వేధింపులే కారణమని అన్నారు. ఈ విషయాన్ని శ్రీకాంత్ తన సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నాడని వారన్నారు. సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కృష్ణారావు, కోశాధికారి అశోక్, నాగేశ్వర్‌రావు, రమావత్, దాసయ్య, వివిధ సంఘాల నాయకులు కుమారస్వామి, అమృతరావు, శంకరన్న, స్వామి, యాదగిరి, రాజేశ్వర్‌రావు, అశోక్ పాల్గొన్నారు.

'అర్చక సిబ్బందికిచ్చిన హామీ నెరవేర్చాలి'

అమీర్‌పేట: అర్చకులకు ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఇచ్చిన హామీ రెండేళ్లయినా అమలు కావడం లేదని తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బేతి రంగారెడ్డి అన్నారు. సీఎం ఇచ్చిన మాటకు కట్టుబడి తమ చిరకాల వాంఛను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్సార్‌నగర్‌లోని వెంకటేశ్వర ఆలయంలో పలు ఆలయాలకు సంబంధించిన అర్చకులు, సంఘాల సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రెండు సంవత్సరాల క్రితం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారని, కమిటీ నివేదిక ఇచ్చినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని అన్నారు. తమ డిమాండ్‌ను పరిష్కరించకపోతే 15 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో అర్చక సమాఖ్య వేతన సాధన కమిటీ అధ్యక్షుడు వేణుగోపాలచారి, తెలంగాణ అర్చక సమాఖ్య అధ్యక్షుడు రవీంద్రాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఎంజాయ్ కోసం గంజాయ్

● మల్కన్‌గిరి వయా విశాఖ టు హైదరాబాద్.. ● నగరం కేంద్రంగా కోట్లాది రూపాయల వ్యాపారం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి): సిగరెట్‌లో గుప్పుగుప్పుమంటూ పీల్చేయవచ్చు. చాక్లెట్‌లో రుచిని ఆస్వాదించవచ్చు. బిస్కెట్‌లో చేర్చి మజా పంచుకోవచ్చు. వీకెండ్‌పార్టీ.. బర్త్‌డే సెలబ్రేషన్స్.. ఏదైనా తేలికగ్గా తీసుకెళ్లవచ్చు.. ఎంజాయ్‌మెంట్‌కు.. గంజాయ్ ఉండాల్సిందే అనేంతగా యువత ఎండుటాకులకు బానిసలుగా మారారు. పెరిగిన డిమాండ్‌తో.. స్మగ్లర్ల పంట పండినట్టయింది. భారీగా సరుకును నగరానికి చేరవేస్తున్నారు. గుట్టుగా రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. అన్ని మార్గాలకు అనువుగా వున్న నగరాన్ని కేంద్రంగా మార్చారు. ఒత్తిడి నుంచి బయటపడేందుకు, ఊహాప్రపంచంలో విహరించేందుకు మత్తుపదార్థాల వాడకం క్రమేణా విస్తరిస్తోంది. మాస్ నుంచి క్లాస్ వరకూ అందరికీ చేరువవుతోంది. అధికార లెక్కల ప్రకారమే.. రోజూ గ్రేటర్‌లో 100 కిలోలకు పైగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయి. దీనికి అలవాటుపడ్డ వ్యక్తి రోజుకు 1-2 గ్రాముల వరకూ తీసుకోకుండా ఉండలేడని అధికారులే చెబుతున్నారు. ఆబ్కారీ శాఖ గణాంకాల ప్రకారం కోటి ఇరవై లక్షల జనాభాలో కనీసం 8-10 శాతం వరకూ మత్తుకు అలవాటు పడినట్టుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పది రెట్ల డిమాండ్

ఐదారేళ్ల క్రితం వరకూ గంజాయి వాడకం కేవలం మాస్‌కే పరిమితం. రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, ప్రధానకూడళ్లలో కాలం గడుపుతూ ఉండే ఆవారా బ్యాచ్ లీకటిపడగానే గంజాయిలో మునిగి తేలేవారు. ఇప్పుడా గంజాయ్.. ఇంజనీరింగ్ కాలేజీలు.. ఐటీ కంపెనీలు.. చివరకు మసాజ్ సెంటర్స్‌కు చేరింది. ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడుల్లో పట్టుబడ్డ కాల్విన్, సంగీత, మైక్ కమింగ్, గాడ్‌పవర్ వంటి పురానా స్మగ్లర్స్ తాము గంజాయి రుచి చూశాక.. మత్తులోకంలోకి అలవాటు పడ్డామని చెప్పటమే ఇందుకు నిదర్శనం. ఎక్సైజ్‌శాఖ, పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్న కొందరు తమకు నగర శివార్లలోని 20-30 ఇంజనీరింగ్ కళాశాలల్లో కస్టమర్స్ ఉన్నట్టు చెప్పారు. కొన్ని కాలేజీల్లో అక్కడి సిబ్బందే తమకు సబ్ ఏజెంట్స్‌గా పని చేస్తున్నట్టు చెప్పారు. గచ్చిబౌలి, రాయదుర్గం, ఐటీ కారిడార్, హైటెక్ సిటీ ప్రాంతాల్లోని కొన్ని పాన్‌షాప్ నిర్వాహకులు సిగరెట్స్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్నారు. గతంతో పోల్చితే డిమాండ్ 10 రెట్లు పెరిగిందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఏజెన్సీ నుంచి యథేచ్ఛగా

ఒడిశాలోని మల్కన్‌గిరి, ఏపీలోని విశాఖ, తూర్పుగోదావరి, తెలంగాణలో వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి గంజాయి నగరానికి చేరుతుంది. రోడ్డు, రైలు మార్గాల్లో వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలకు అనువుగా ఉండటం, పెరిగిన డిమాండ్‌తో గంజాయికు నగరం డెన్‌గా మారింది. ఆర్టీసీ బస్సులు, రైళ్లలో ప్రయాణిస్తూ బియ్యం, కందులు, మినుములు, చింతపండు తదితర సరుకుల మాటున గంజాయి సరఫరా చేస్తున్నారు. మహిళలు

పక్కన ఉంటే పోలీసులు అనుమానించరనే ఉద్దేశంతో కొందరు ప్రబుద్ధులు భార్యలను కూడా మత్తు ఉచ్చులోకి లాగుతున్నారు. పెద్ద ఎత్తున సరుకును హైదరాబాద్ చేర్చేందుకు ఖరీదైన కార్లను అద్దెకు తీసుకుంటున్నారు. ముందూ.. వెనుక ఎస్కార్ట్‌గా ఎవరికీ అనుమానం రాకుండా వాహనాలు అనుసరిస్తుంటాయి. పోలీసుల తనిఖీ ఉన్నట్టు గుర్తించగానే రూటుమార్చుతారు.

కాసుల వర్షం

గంజాయి సాగుచేసే చోట కిలో ధర రూ.1500-2000 వరకూ పలుకుతోంది. పెద్దఎత్తున కొనుగోలు చేసే వారికి రూ.1000కే ఇస్తారు. పరిచయం ఉన్న వారితోనే డీల్ కుదుర్చుకుంటారు. సరుకు ఎక్కడకు చేర్చాలనేది మాత్రమే వాహన డ్రైవర్లకు చెబుతారు. వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతారు. నాలుగురెట్లు అదనంగా కిరాయి ఇవ్వటం వీరి ప్రత్యేకత. ఇక్కడకు చేరే గంజాయిలో సింహభాగం ధూల్‌పేట్, మంగళ్‌హాట్‌కు చేరుతుంది. ఇక్కడ కీలక వ్యాపారులు కిలో గంజాయి రూ.3000-4000 వరకూ ఏజెంట్లు స్థాయిని బట్టి విక్రయిస్తారు. ఏజెంట్లు వాటిని 5-10 గ్రాముల పొట్లాలుగా మార్చి రూ.6000-8000 వరకూ అమ్ముతారు. కిలో సరుకు అమ్మటం ద్వారా రెట్టింపు సొమ్ము చేజిక్కించుకుంటారు. విద్యార్థులు, రోజువారీ కూలీలు, చిరుద్యోగులు, చేతివృత్తులతో కుటుంబాన్ని పోషించే ఎందరో తేలికగా డబ్బు సంపాదించేందుకు గంజాయి దందాను పార్ట్‌టైం బిజినెస్‌గా మార్చుకుంటున్నారు.

ఒక్కసారిగా మార్చడం కష్టమే

మా అబ్బాయి గంజాయి వాడతాడని తెలుసు. ఇప్పుడు వాడికి అడ్డుచెబితే ఏమైనా చేసుకుంటాడని భయమేస్తోందని ఓ తల్లి పోలీసు అధికారి వద్ద వేడుకుంది. కాలేజీ వార్షికోత్సవం సజావుగా సాగుతుండగా పదిమంది విద్యార్థులు అకస్మాత్తుగా గొడవకు దిగారు. అక్కడున్న ఫర్నిచర్ ధ్వంసం చేశారు. కళాశాల యాజమాన్యం సమాచారంతో పోలీసులకు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. వారంతా గంజాయి మత్తులో గొడవ చేసినట్టు అంగీకరించారు. ఏళ్లతరబడి మత్తుకు అలవాటుపడ్డ వారిని అకస్మాత్తుగా కట్టడి చేయటం వల్ల అనుకోని అవాంతరాలు ఎదురయ్యే ప్రమాదం ఉందనే ఆందోళన అటు పోలీసులు, ఇటు తల్లిదండ్రుల్లోనూ వ్యక్తమవుతోంది.

ఓయూ సదస్సులో ఉద్రిక్తత

● పోలీసులు, విద్యార్థుల మధ్య తోపులాట

ఉప్పల్: ఉస్మానియా యూనివర్సిటీలో దళిత, ఆదివాసీ, వామపక్ష, మైనారిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సదస్సు ఉద్రిక్తతకు దారితీసింది. ఆదివారం ఓయూ కామర్స్ కళాశాలలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 'ప్రజాఉద్యమాలు- ప్రభుత్వ విధానాలు' అంశంపై నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రజాస్వామిక వేదిక (టీడీఎఫ్) కన్వీనర్ చిక్కుడు ప్రభాకర్ ప్రసంగించేందుకు ప్రయత్నించగా అప్పటికే అక్కడికి చేరుకున్న ఓయూ పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. చివరకు ఇరుపక్షాలు సంయమనం పాటించడంతో ప్రశాంతత నెలకొంది.

సభలోకి వచ్చిన పోలీసులతో విద్యార్థుల తోపులాట

సీఎం తమ గొంతు నొక్కలేరు

ఓయూ విద్యార్థి సంఘాలు

విద్యార్థుల త్యాగాలతో గద్దెనెక్కిన కేసీఆర్ అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమాలను అడ్డుకోవాలని చూస్తే పెద్ద ఎత్తున చేపడతామని హెచ్చరించారు. ఆదివాసీలపై ప్రభుత్వ నిర్బంధకాండ నశించాలని, సమాజం ఆదివాసీలకు అండగా నిలవాలని తెలంగాణ ప్రజాస్వామిక వేదిక నిజనిర్ధారణ కమిటీ సభ్యులు, ఛత్తీస్‌ఘడ్ జైలులో జీవితం గడిపిన బండి దుర్గాప్రసాద్, బల్ల రవీందర్, నజీర్, రాజేందర్ పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం ఆదివాసీలపై నిర్బంధకాండ కొనసాగిస్తున్నాయని విమర్శించారు. సదస్సులో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, టీవీఎస్, టీవీవీ, డీఎస్‌యూ, టీడీవీఎస్, సీఎంఎస్, ఎంఎస్ఓ, డీబీఎంఎస్, డీబీఎస్ఏ, ఓయూఆర్ఎస్, బీవీఎస్, ఏఎస్‌యూ, పీడీఎస్‌యూ (వి) విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాల పౌడర్‌తో తయారు చేసిన కల్తీ పాలు

కల్తీ పాల తయారీ కేంద్రంపై ఎస్‌వోటీ పోలీసుల దాడి

● నిర్వాహకుడి అరెస్టు

బోడుప్పల్: ఘట్‌కేసర్ మండలం ప్రతాపసింగారంలోని కల్తీ పాల విక్రయకేంద్రంపై ఎస్‌వోటీ పోలీసులు ఆదివారం దాడి చేశారు. నిర్వాహకుడు అనుముల శేఖర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని 70 లీటర్ల కల్తీ పాలు, 25 పాల పౌడర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. శేఖర్‌రెడ్డి కొంతకాలంగా పాల వ్యాపారం చేస్తున్నాడు. వివిధ రకాల పాల పౌడర్ ప్యాకెట్లను కొనుగోలు చేసి వాటిని పాలలో కలిపి స్వీట్‌షాపులు, హోటళ్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. విశ్వసనీయ సమాచారంతో మల్కాజిగిరి ఎస్‌వోటీ సీఐ నవీన్‌కుమార్ సిబ్బందితో కలిసి ఆదివారం పాలను తయారుచేస్తున్న కేంద్రంపై దాడి చేశారు. నిర్వాహకుడు శేఖర్‌రెడ్డిని అరెస్టు చేసి మేడిపల్లి పోలీసులకు అప్పగించారు.

డీఆర్‌డీఓ వారు తయారు చేసిన ఎల్ఆర్ఎస్ఏఎం మిషన్ నమూనాను నేవీ అధికారులకు అందించే కార్యక్రమం ఆదివారం బీడీఎల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి అరుణ్ జైట్లీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ చైర్మన్ డాక్టర్ ఎస్.క్రిస్టోఫర్, కరమ్‌బీర్ సింగ్, సంస్థ ఉద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అరుణ్ జైట్లీకి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

జల్సాలకు మరిగి దారిదోపిడీలు

- ముగ్గురు జల్సారాయుళ్లకు జైలు
- ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్లు, నగదు చోరీ
- వాహన తనిఖీల్లో పట్టుబడిన నిందితులు

రాజేంద్రనగర్: కూరగాయలు విక్రయించే ఇద్దరు యువకులు, సేల్స్‌మెన్‌గా పనిచేసే మరో వ్యక్తితో కలిసి ఓ ముఠాగా ఏర్పడి ప్యాసింజర్ ఆటోను అద్దెకు తీసుకొని అందులో ప్రయాణిస్తూ ఆటోలో ఎక్కే వారి నుంచి సెల్‌ఫోన్లు, నగదు లాక్కుంటున్నారు. తాగుడుకు బానిసలైన ఈ ముగ్గురు యువకులు జల్సాల కోసం కూరగాయలు విక్రయించడం మాని దారిదోపిడీలకు పాల్పడడం ప్రారంభించారు. మూడు నెలల కాలంలో ఆరు దొంగతనాలకు పాల్పడ్డారు. ఆగస్టు 8వ తేదీన అర్ధరాత్రి వేళ మైలార్‌దేవ్‌పల్లి దుర్గానగర్ చౌరస్తాలో అనుమానాస్పదంగా ఆటోలో ప్రయాణిస్తున్న ఈ ముగ్గురిని వాహనాలను తనిఖీ చేస్తున్న కానిస్టేబుళ్ళు ఆటోను ఆపాలని అడగగా ఆపకుండా వెళ్ళిపోయారు. దీంతో వారిని వెంబడించి విచారించగా మూడు నెలలుగా ఆరు దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. చార్మినార్ ముర్గ్‌ఖానా లేన్ మీరాలంమండి ప్రాంత నివాసి సేల్స్‌మెన్‌గా పనిచేసే మహ్మద్ సుల్తాన్ (25), సరూర్‌నగర్ మండలం షాహీన్‌నగర్ వీఐపీ స్కూల్ ప్రాంత నివాసి కూరగాయల వ్యాపారం చేసే షేక్ ఆమెర్ (22), అదే ప్రాంతానికి చెందిన రోషన్‌హోటల్ సమీపంలో నివాసముండే మహ్మద్ ఇలియాస్ (22) ఓ ముఠాగా ఏర్పడ్డారు.

మూడు నెలల్లో ఆరు కేసుల నమోదు...

ఈ ఏడాది మే నుంచి ఆగస్టు వరకు రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు కేసులు నమోదయ్యాయి. ఈ ఆరింటిలో ఆటోలో ప్రయాణిస్తున్న తమ నుంచి సెల్‌ఫోన్లు, డబ్బులు లాక్కున్నారని ఫిర్యాదులు వచ్చాయి. మే 6వ తేదీన కళ్యాణశెట్టి బసవరాజు అనే వ్యక్తిని ఆరాంఘర్ చౌరస్తాలో ఎక్కించుకున్న ఇలియాస్ బృందం మైలార్‌దేవ్‌పల్లి కృష్ణారెడ్డినగర్ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్ళి అతని నుంచి వెయ్యి రూపాయలు లాక్కున్నారు. జూన్ 5వ తేదీన ఆరాంఘర్‌లో ఎక్కిన లక్ష్మణ శర్మ అనే వ్యక్తిని అత్తాపూర్ పిల్లర్ నంబర్ 100 వద్ద ఆపి మొబైల్ ఫోన్ లాక్కున్నారు. జూన్ 9వ తేదీన డి.నర్సింహ అనే వ్యక్తిని హైదర్‌గూడ వద్ద ఆటోలో ఎక్కించుకని మొబైల్ ఫోన్‌ను అతని పాకెట్ నుంచి కొట్టేశారు. అదేరోజు దుర్గానగర్‌లో ఆటో ఎక్కిన సుఖారాం పోయమ్ అనే వ్యక్తిని గగన్‌హడ్ వద్ద నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్ళి రెండు సెల్‌ఫోన్లను లాక్కున్నారు. జూన్ 12వ తేదీన ఉప్పర్‌పల్లి వద్ద ఆటో ఎక్కిన సల్మాన్ అనే వ్యక్తి నుంచి డెయిరీ ఫాం వద్ద సెల్‌ఫోన్ చోరీ చేశారు. ఆగస్టు 3వ తేదీన ఆరాంఘర్ ఎక్స్‌రోడ్డులో ఆటో ఎక్కి మైలార్‌దేవ్‌పల్లి వెళ్తున్న మహ్మద్ అర్బాజ్ నుంచి సెల్‌ఫోన్‌తోపాటు రూ.500 లాక్కున్నారు.

వివరాలను వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ ఏసీపీ కె.గంగారెడ్డి (ఫైల్)

ఆగస్టు 8న వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ నిందితులు...

ఆగస్టు 8వ తేదీన రాత్రి ఒంటి గంట సమయంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు చెందిన పెట్రోల్ మొబైల్-1 కానిస్టేబుల్ వినోద్‌ఖన్నా (4042), డ్రైవర్ ఎన్.నరేందర్ (హోంగార్డు 52), క్రైమ్ కానిస్టేబుల్ రవీందర్ (3802), యాదయ్య (3900), దుర్గానగర్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఆ సమయంలో ఇలియాస్ నడుపుతున్న టీఎస్ 12 యూబీ 2250 ఆటోను ఆపారు. అయితే వారు ఆటోను ఆపకుండా ముందుకుపోనిచ్చారు. వారిని వెంబడించిన పోలీసులు పట్టుకుని ఆటో పేపర్లను చూపించాలని అడిగితే పొంతన లేని సమాధానాలు చెప్పారు. దీంతో పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్ళి విచారించగా ఆటోలో ఎక్కుతున్న ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్లను, డబ్బులను దొంగిలిస్తున్నట్లు ఒప్పుకున్నారు. కేసులో ముగ్గురిని రిమాండ్‌కు తరలించి వారు నేరానికి ఉపయోగించిన ఆటోతో పాటు ఓ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

జల్సాల కోసం...

కూరగాయలు అమ్మగా వచ్చిన డబ్బులు సరిపోక తాగుడుకు బానిసలై జల్సాల కోసం దొంగతనాలు చేయాలని ఈ ముగ్గురు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా మహ్మద్ ఇలియాస్ టీఎస్ 12 యూబీ 2250 నంబర్ ఆటోను అద్దెకు తీసుకొని ఆటోలో షేక్ ఆమెర్, మహ్మద్ సుల్తాన్‌ను కూర్చొబెట్టుకొని ప్యాసింజర్లను ఎక్కించుకుని వారు వెళ్ళాల్సిన చోట విడిచిపెడుతూ ఉంటారు. ఇలియాస్ ఆటోడ్రైవర్‌గా ఉండగా మిగతా ఇద్దరు ప్యాసింజర్లుగా ఆటోలో కూర్చుంటారు. కొత్త వారు ఎవరైనా ఆటోలో ఎక్కితే వారి నుంచి వారికి తెలియకుండానే సెల్‌ఫోన్లు దొంగిలిస్తుంటారు. వీలు కాకపోతే ప్రయాణికులను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్ళి వారిని బెదిరించి సెల్‌ఫోన్, డబ్బులు లాక్కుంటారు.

క్రైం పాయింట్

ఆటో ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్లు, డబ్బులు లాక్కుంటున్న ముగ్గురు నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కానిస్టేబుళ్ళు వినోద్‌ఖన్నా, డ్రైవర్ నరేందర్, రవీందర్, యాదయ్యలను శంషాబాద్ డీసీపీ పీవీ పద్మజ, రాజేంద్రనగర్ ఏసీపీ కె.గంగారెడ్డి అభినందించారు.

కానిస్టేబుళ్ళకు అభినందనలు...

యువకుడి ప్రాణం తీసిన ఇయర్‌ఫోన్స్

● మరో ముగ్గురు స్నేహితులు గాయాలపాలు

దిల్‌సుఖ్‌నగర్ : సెల్‌ఫోన్ ఇయర్ ఫోన్లు ఓ యువకుడి ప్రాణాన్ని తీశాయి. భవంతి కింద ఉన్న స్నేహితునికి రెండో అంతస్థు నుంచి సెల్‌ఫోన్ ఇయర్ ఫోన్లు వేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై ఓ విద్యార్థి అక్కడిక్కడే దుర్మరణం పాలవగా, మరో ముగ్గురు స్నేహితులు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మునిగపల్లె గ్రామానికి చెందిన గంగ శ్రీనివాస్‌రావు కుమారుడు రవీందర్ (30) ఎంబీఏ పూర్తి చేశాడు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో తమ గ్రామానికి చెందిన స్నేహితులైన మన్మథరావు, మురళీ, సతీష్, పవన్‌లతో కలిసి దిల్‌సుఖ్‌నగర్ పీ అండ్ టీ కాలనీ, గౌతంనగర్ కాలనీలోని ఇ.నెం.10-13లో శ్రీకృష్ణ ఎన్‌క్లేవ్ అనే బహుళ అంతస్థుల భవనం రెండో అంతస్థులో నివాసం ఉంటున్నారు. పవన్ బీటెక్ చేస్తుండగా మిగతా నలుగురు ఎంబీఏ పూర్తి చేసి గ్రూప్-2 పరీక్షలకు కోచింగ్ తీసుకుంటున్నారు.

మృతిచెందిన రవీందర్

హైటెన్షన్ వైర్లకు తాకడంతో...

ఆదివారం పవన్ పని నిమిత్తం బయటకు వెళ్లేందుకు గదిలో నుంచి కిందకు దిగాడు. ఆ సమయంలో గదిలో మన్మథరావు చదువుకుంటుండగా, రవీందర్, మురళీ, సతీష్‌లు రోడ్డువైపు బాల్కానీలో నిలబడి ఉన్నారు. అయితే సెల్ ఇయర్‌ఫోన్స్ మరచిపోయిన పవన్ వాటిని కిందకు వేయమనడంతో రవీందర్ రెండో అంతస్థు నుంచి కిందకు వేశాడు. అయితే భవనం ముందు ఉన్న చెట్టు కొమ్మలో ఇయర్ ఫోన్స్ చిక్కుకున్నాయి. దీంతో గదిలో ఉన్న కర్టన్ రాడ్డు తీసుకువచ్చి ఇయర్‌ఫోన్లను లాగే ప్రయత్నం చేస్తున్నాడు. చెట్టు కొమ్మ పక్కనే ఉన్న విద్యుత్ వైర్లకు ప్రమాదవశాత్తు కర్టన్ రాడ్డు తగిలింది. ఇనుపరాడ్డు కావడంతో రాడ్డు పట్టుకున్న రవీందర్ విద్యుదాఘాతానికి గురయ్యాడు. అంతేగాక రాడ్డు బాల్కాని గోడకు తగలడంతో బాల్కాని మొత్తానికి విద్యుత్ ప్రవహించింది. అదే సమయంలో విద్యుదాఘాతానికి గురైన రవీందర్ బాల్కానిలో చదువుకుంటున్న మన్మథరావు, మురళీల మీద పడటంతో వారు ముగ్గురికి షాక్ తగిలి గదిలోపలికి పడ్డారు. విద్యుదాఘాతానికి గురైన వీరి కేకలు విన్న ఇరుగు, పొరుగు హుటాహుటిన అక్కడికి చేరుకుని వారిని ఆసుపత్రికి తరలించారు. రవీందర్ అక్కడికక్కడే మృతి చెందగా మిగతా ముగ్గుర్ని దిల్‌సుఖ్‌నగర్‌లోని కమల ఆసుపత్రికి తరలించారు. మురళీకి కుడి చేయి, కాలుకు బలమైన గాయాలవడంతో ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సతీష్, మన్మథరావులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సరూర్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆదివారం రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భూతం ముత్యాలు రచించిన కులాట్కం(నాటకం), దగ్ధం (కథలు) పుస్తకాలను మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.వి.రత్నాకర్, అంబాటి సురేంద్ర రాజుతో కలిసి ప్రముఖ కవి శ్రీనివాస్ దెంచనాల ఆవిష్కరించారు. - సోమాజిగూడ

వాట్సప్‌లో అజహరుద్దీన్‌పై వ్యతిరేక కామెంట్స్!

● నగర పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి): భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజహరుద్దీన్‌పై వాట్సప్‌లో చేసిన వ్యతిరేక కామెంట్స్ కలకలం సృష్టిస్తున్నాయి. కొద్దిరోజులుగా గుర్తుతెలియని వ్యక్తులు ఆయనను అగౌరవ పరిచేలా అసభ్యకరమైన పోస్టింగ్స్ చేశారు. వాటిని సర్క్యులేట్ చేస్తూ వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. దీనిపై తీవ్ర అసహనానికి గురైన అజహరుద్దీన్ నగర సీపీ ఎం.మహేందర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ బి.లింబారెడ్డి పర్యవేక్షణలో పోలీసులు కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించినట్లు సమాచారం. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన ఓ కీలకనేత అజహరుద్దీన్‌పై వాట్సప్‌లో అసభ్యకరమైన సందేశాలను పోస్ట్ చేసినట్లు తెలిసింది.

ఆగిన కారును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

మెహిదీపట్నం: పీవీ ఎక్స్‌ప్రెస్ బ్రిడ్జిపై ఆగి ఉన్న కారును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో కారు ధ్వంసమైంది. ఎయిర్‌పోర్టుకు వెళుతున్న ఓ స్విఫ్ట్ కారు పంక్చర్ అవ్వడంతో బ్రిడ్జిపై పక్కకు పార్క్ చేసి ఉంచారు. ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్సు డ్రైవర్ కారును గమనించకుండా ఢీ కొట్టాడు. దీంతో స్విఫ్ట్ పూర్తిగా ధ్వంసం అయింది. ఆ సమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. లంగర్‌హౌస్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డెయిలీ డైరీ

dailydairy

ఆప్కో చేనేత వస్త్ర ప్రదర్శన

హుడా కమ్యూనిటీ హాల్ వనస్థలి పురంలో... చేనేత వస్త్ర ప్రదర్శన (ఈ నెల 31 వరకు)

పెయింటింగ్స్

గణేషా పెయింట్స్: స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్, రోడ్ నెం.1 (మాదాపూర్) ఉ. 11 నుంచి సా. 7. (ప్రదర్శన... 30 వరకు)

ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీ: సుందరయ్య విజ్ఞానకేంద్రంలో.. ఆర్టిస్ట్ ఎల్.నరేందర్ చిత్రించిన ఆర్ట్స్ ప్రదర్శన (29 వరకు, మ. 12 నుంచి రా.8).

ఎత్నిక్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్స్

ట్రెండ్జ్ - శారీస్, జువెలరీ, హోమ్ డెకర్స్, కిడ్స్ వేర్ - ఎన్.కన్వెన్షన్, శిల్పారామం ఎదురుగా ఉ. 9.30 నుంచి రా.9 (29 వరకు)

త్యాగోపనిషత్ - సప్తాహ యజ్ఞం

త్యాగరాజస్వామి 250వ జయంతి సందర్భంగా... కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మంగళగిరి ఆదిత్యప్రసాద్‌తో సప్తాహ యజ్ఞం - గుండు హనుమంతరావు కళావేదిక, త్యాగరాయ గానసభ (చిక్కడపల్లి) సా. 6 నుంచి రాత్రి 8. (2వ తేదీ వరకు)

సినీ గీతాలు



'కళావేంకట దీక్షితులు కళావేదిక' ఆడిటోరియం ప్రారంభోత్సవం సందర్భంగా త్యాగరాయ గానసభ(చిక్కడ పల్లి) సా. 6 'సినీగీతాలు'... (30వ తేదీ వరకు)

ఆర్ట్ ఫెస్ట్

'టెంపెర' ది ఆర్ట్ ఫెస్ట్.. చారిటీ ఆర్ట్ షో - వివంతా (బేగం పేట్) ఉ.11 నుంచి సా. 7. (ఈ నెల 30 వరకు)

మీ సభలు, సమావేశాలకు సంబంధించిన సమాచారం, ఆహ్వాన పత్రికలు పంపవలసిన చిరునామా:

వాట్సప్ నెం. 9985411079, citybureau@andhrajyothy.com

'హక్కుల పరిరక్షణకు ప్రజాసంఘాలన్నీ ఐక్యం కావాలి'

ప్రసంగిస్తున్న తమ్మినేని, పక్కన కంచ ఐలయ్య

సంతోష్‌నగర్: ప్రజా హక్కుల పరిరక్షణకు విడివిడిగా పోరాడే కంటే సామాజిక, ప్రజా సంఘాలన్నీ ఒకే వేదిక ద్వారా ఐక్యం కావాలని సీపీఎం రాష్ట్ర కా ర్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. మాదన్నపేట కుర్మగూడలోని ప్యారమౌంట్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ సా మాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక(టీ-మాస్) హైదరాబాద్ సౌత్ జిల్లా ఆవిర్భావసభ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తమ్మినేని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పెరుగకపోగా.. అప్రజాస్వామిక, ఫాసిస్టు ధోరణులు ముందుకొస్తున్నాయని విమర్శించారు. మ హిళలపై అత్యాచారం చేస్తున్న బాబాలకు హైసెక్యూరిటీ ఇవ్వడం దారుణమని ప్రొఫెసర్ కంచ ఐలయ్యపేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వా న్ని నిలదీయడానికి టీ-మాస్ ఆవిర్భవించిందని టఫ్ అధ్యక్షురాలు విమలక్క వివరించారు. సభలో సియాసత్ ఎడిటర్ జహిరుద్దీన్ అలీఖాన్, మక్కా మసీద్ సొసైటీ కార్యదర్శి మహ్మద్ ఇక్బాల్ జునైద్, పీఆర్ఎస్ఎస్ సౌత్ జిల్లా అధ్యక్షుడు భీమనపల్లి కనకయ్య, నాయకులు జాన్‌వెస్లీ, రాం నాయక్, జమీల నిషత్, మహ్మద్ అబ్బాస్, బాలునాయక్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రంగా భారీ గణేశ్ పరిసరాలు

- సెలవుదినం కావడంతో పోటెత్తిన భక్తులు
- దర్శించుకున్న మంత్రి ఈటల, ఏపీ ఏసీబీ డీజీ ఆర్‌పీ ఠాగూర్, నగర సీపీ మహేందర్ రెడ్డి

భారీ గణపతి వద్ద మాట్లాడుతున్న ఈటల రాజేందర్

ఖైరతాబాద్ : వినాయక ఉత్సవాల మూడవ రోజైన ఆదివారం ఖైరతాబాద్ భారీ గణపతిని దర్శించుకునేందుకు భక్తజనం పోటెత్తారు. సెలవుదినం కావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఒక్కరోజే గణపతిని దాదాపు లక్షకుపైగా భక్తులు దర్శించుకున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ కుటుంబసభ్యులు గణపతిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ సుదర్శన్, టీఆర్ఎస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జి గజ్జెల నాగేష్ వారిని సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ యాంటీ కరప్షన్ బ్యూరో డైరెక్టర్ జనరల్ ఆర్‌పీ ఠాగూర్‌తో పాటు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ మహేందర్ రెడ్డి గణనాథుని దర్శించుకున్నారు. పలువురు విదేశీయులు ఇక్కడ పూజలు నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి కార్యాలయంలో గణేషుడి వద్ద పూజలు చేస్తున్న న్యూస్ నెట్‌వర్క్ ఇన్‌చార్జి కృష్ణప్రసాద్

ట్యాంక్ బండ్‌పై నిమజ్జనోత్సవాల్లో యువతి సందడి

కొత్తపేట విజయపురి కాలనీకి చెందిన విద్యార్థి కుశలవ్ కుమార్ చిత్తుకాగితాలు, వార్తాపత్రికలు, నాప్కిన్ పేపర్లు, సహజ సిద్ధ రంగులతో ఎకో ఫ్రెండ్లీ గణపతిని తయారు చేసి ఆదర్శంగా నిలిచాడు. అంతేకాకుండా ఆ గణపతికి హెల్మెట్ పెట్టి డ్రైవింగ్‌లో హెల్మెట్ ప్రాధాన్యతను వివరిస్తూ వేర్ హెల్మెట్ అండ్ సేవ్ యువర్ లైఫ్ అనే ప్లకార్డుతో ప్రచారం నిర్వహిస్తున్నాడు. - ఖైరతాబాద్

ఫిలింనగర్ దైవసన్నిధానంలో వినాయకుడి వద్ద ఉంచిన తాపేశ్వరం లడ్డూను సందర్శించిన ప్రముఖ సినీ నటుడు చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ - బంజారాహిల్స్

విగ్రహాల తరలింపులో సూచనలు పాటించాలి

- ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ రమణప్రసాద్

రమణ ప్రసాద్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి) : గణపతి విగ్రహాల తరలింపులో విద్యుత్ అధికారుల సూచనలు పాటించడంతో పాటు, విద్యుత్ మండపాల్లో నాణ్యమైన విద్యుత్‌తీగలు వాడాలని ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ రమణ ప్రసాద్ తెలిపారు. నగరంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు చోటుచేసుకుంటే అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఎత్తైన విగ్రహాలు తరలించే సమయంలో క్షేత్ర స్థాయి అధికారులు ఉండేలా చూసుకోవాలన్నారు.

మండపాల్లో పాటించాల్సిన జాగ్రత్తలు...

- సింగిల్‌ఫేజ్ విద్యుత్ సరఫరాలో ఫేజ్, న్యూట్రల్ అండ్ ఎర్త్‌ల కోసం ఉపయోగించే విద్యుత్ తీగలు విడివిడిగా ఉపయోగించాలి.
- విద్యుత్ తీగలకు అతుకులు లేకుండా చూసుకోవాలి.
- విద్యుత్ సరఫరా కోసం 30 ఎంఏ ఈఎల్‌సీబీ, ఆర్‌సీసీబీ వాడాలి.
- విద్యుత్ సరఫరాకు ఉపయోగించే ప్యానల్ బోర్డు బాక్సులు నాణ్యమైనవిగా ఉండేలా చూసుకోవాలి.
- విద్యుత్‌శాఖ నుంచి ధ్రువీకరణ పత్రం పొందిన ఎలక్ట్రిషియన్లతో విద్యుత్ పనులు చేయించాలి.
- మండపాల్లో విద్యుత్ సరఫరాకు ఉపయోగించే స్విచ్‌బోర్డులు, పవర్ సాకెట్లు కనపడకుండా జాగ్రత్తలు పాటించాలి.
- విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటే ఆర్పివేసేందుకు నియంత్రణ పరికరాలు ఉండేలా చూసుకోవాలి.
- స్థానిక విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్లు మండపాల్లో ఉంచుకోవాలి.

ఇన్ఫర్మేషన్ పాయింట్స్

గ్రేట్ ఇండియన్ ఎస్కేప్ సినిమా ప్రివ్యూను
పైలెట్‌లకు చూపించిన ఎడిటర్

అల్వాల్: 1971లో భారతదేశం, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో పాకిస్తాన్‌లో పట్టుబడిన ముగ్గురు పైలెట్‌లు సురక్షితంగా తప్పించుకుని స్వదేశంలో అడుగు పెట్టారు. అప్పుడు వారిని భారత్ ఘనంగా సన్మానించింది. ఆ స్ఫూర్తితో గ్రేట్ ఇండియన్ ఎస్కేప్ పేరిట 2014లో సినిమాను ప్రారంభించామని ఎడిటర్ తరుణ్‌జిత్‌సింగ్ మీడియాకు వివరించారు. జూలై 2017లో సినిమాను పూర్తి చేశామని ఆయన వివరించారు. పాకిస్తాన్ నుంచి సురక్షితంగా ఇండియాకు వచ్చిన లెఫ్టినెంట్ దిలీప్ బారుల్‌కార్, ఎంఎస్ గ్రీవల్, హరీష్‌సింఘిల యదార్థ గాథను తెరకెక్కించడం జరిగిందని ఆయన వివరించారు. అప్పట్లో పాకిస్తాన్‌లో అండర్ కవర్ ఆఫీసర్‌గా పనిచేసిన విద్యాధర్ శంకర్‌చాటి చొరవతో ముగ్గురు పైలెట్‌లు పాకిస్తాన్ నుంచి చాకచక్యంగా ఇండియాకు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యాధర్‌చాటి హైదరాబాద్ నగరంలోనే నివసిస్తుండటంతో ఆయనను కూడా విలేకరులకు పరిచయం చేశారు. సినిమాలో ప్రధాన పాత్ర పోషించిన రాఘవ్ రుషి కూ డా అకాడమీని సందర్శించారు. సెన్సార్ నుంచి అనుమతులు రాగా నే సినిమాను విడుదల చేస్తామని డైరెక్టర్ పేర్కొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న డయల్ యువర్ ఆర్టీసీ ఆఫీసర్ కార్యక్రమానికి ప్రయాణికుల నుంచి మంచిస్పందన వస్తోందని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ పురుషోత్తం తెలిపారు. నగరవాసుల నుంచి ఫిర్యాదులు, సలహాలు, సూచనలు తీసుకునేందుకు గ్రేటర్ ఆర్టీసీ ప్రతినెలా నిర్వహించే డయల్ యువర్ ఆర్టీసీ ఆఫీసర్ కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రేటర్‌జోన్‌లో ఆర్టీసీ బస్సుల నిర్వహణ, సమయపాలన, కొత్త బస్సురూట్ల ఏర్పాటు వంటి సమస్యలు తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు డిపోల వారీగా ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని ప్రయాణికులకు సూచించారు.

అధికారుల ఫోన్ నెంబర్లు

● పురుషోత్తం : ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ - 9959224941 (గ్రేటర్ జోన్ పరిధి) ● ఎం.వెంకటేశ్వర్‌రావు : రీజినల్ మేనేజర్ (హైదారాబాద్) - 8374499915 ● జి.రామకృష్ణ : సికింద్రాబాద్‌బాద్ రీజినల్ మేనేజర్ - 9959900808 ● సుధాప్రమీల (డీవీఎం-చార్మినార్)- 9959226129 ● మాధవరావు (కాచిగూడ)- 9959226087, డి.విజయభాను (హయత్‌నగర్)- 9959226136, ఎ.శ్రీధర్ (సికింద్రాబాద్)- 9959226142, జి.దేవదానం (కూకట్‌పల్లి)- 9959226148, ఆర్.కవిత (కుషాయిగూడ)- 9959226119 ఫోన్ నెంబర్లలో ఫిర్యాదులు చేయవచ్చని అధికారులు తెలిపారు.

1న ఉద్యోగులు, ఉపాధ్యాయుల సామూహిక సెలవులు

పంజాగుట్ట: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ప్రభుత్వ తీరుకు నిరసనగా సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెడుతున్నామని అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి చింతల రాకేశ్, అధ్యాపక సంఘం నాయకులు డాక్టర్ కిషోర్‌కుమార్, మునిస్వామి సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కరిముల్లా, అనిల్, డాక్టర్ లక్ష్మి నర్సదాసు, డాక్టర్ సరోజిని, కవిత, స్వప్న, తులసిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

సాగర్‌తీరంలో నిమజ్జన సందడి

- మూడోరోజున నిమజ్జనమైన చిన్నగణపతులు

ఖైరతాబాద్ : వినాయక ఉత్సవాల మూడో రోజున సాగరతీరంలో నిమజ్జన సందడి కనిపించింది. ఇళ్లలో ప్రతిష్టించిన చిన్న విగ్రహాలు, వీధుల్లో పూజలు నిర్వహించిన గణనాథులను హుస్సేన్ సాగర్‌లో ఆదివారం నిమజ్జనం చేశారు. సెలవురోజు కావడంతో ఆదివారం ఉదయం నుంచి విగ్రహాల నిమజ్జనం ప్రారంభమైంది. వినాయక విగ్రహాలను అందంగా అలంకరించి భాజ భజంత్రీలతో ఊరేగింపుగా వస్తూ యువత సందడి చేశారు. ఆదివారం రాత్రి 10 గంటల వరకు 10 అడుగుల లోపు గణపతి విగ్రహాలు సుమారు వందకుపైగా అధికారికంగా నిమజ్జనం కాగా, అనధికారికంగా ఆరు వందలకు పైగా చిన్న విగ్రహాలు నిమజ్జనమయ్యాయి.

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి

ఆర్థికశాఖ మంత్రి రాజేందర్

నాంపల్లి : అణగారిన వర్గాల అభ్యున్నతికి, కులవృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, వారి ప్రగతికి కృతనిశ్చయంతో పనిచేస్తున్నామన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం జాతీయ ముదిరాజ్ టైమ్స్ మాసపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులను ప్రోత్సహించేందుకు. ఆయా వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, తెలంగాణ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు భూపతి ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బండ ప్రకాశ్ ముదిరాజ్, నాయకులు శంకర్ ముదిరాజ్, నీలం రాములు, మల్లయ్య ముదిరాజ్, సురేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు. తొలుత ముదిరాజ్ టైమ్స్ మాసపత్రిక సంపాదకులు ఆర్.వినోద్‌కుమార్ ఆహుతులకు స్వాగతం పలికారు.

ముదిరాజ్ టైమ్స్ మాస పత్రికను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ తదితరులు

ఇపామా అధ్యక్షుడిగా దయాకర్‌రెడ్డికి ఎంపిక కావడం గర్వకారణం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి) : ఇండియన్ ప్రింట్ అండ్ ప్యాక్ అలైడ్ మిషనరీ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీపతి దయాకర్ రెడ్డి ఎంపిక కావడం తెలంగాణ ముద్రణారంగానికి గర్వకారణమని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ అన్నారు. ఆదివారం లకడీకపూల్‌లోని ఓ హోటల్‌లో తెలంగాణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దయాకర్ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ దయాకర్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశం నుంచి ఇపామా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మెదటి వ్యక్తి దయాకర్‌రెడ్డి కావడం తెలుగువారికి గర్వకారణమన్నారు. ప్రింటింగ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను మంత్రి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. తెలంగాణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రింటింగ్ పరిశ్రమ అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందించాలన్నారు. తెలంగాణలో ప్రత్యేక నైపుణ్య శిక్షణా కేంద్రం ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సూర్యచంద్రరెడ్డి, కరుణాకర్, కార్యదర్శి కృష్ణారెడ్డి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

దయాకర్‌రెడ్డి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్

పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి

బీజేపీ నాయకులకు ఆర్.కృష్ణయ్య వినతిపత్రం

రాంనగర్ : పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలని, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి మద్దతివ్వాలని కోరుతూ బీజేపీ జాతీయ నాయకుడు రాంమాధవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌కు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య బృందం ఆదివారం వినతిపత్రం సమర్పించింది. అనంతరం బీసీ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాజకీయ రంగంలో బీసీల ప్రాధాన్యత కేవలం 14 శాతం మాత్రమే ఉందన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, బీసీల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని, బీసీలకు సామాజిక భద్రత కల్పించడానికి బీసీ యాక్ట్ తీసుకురావాలని కోరినట్టు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, జాతీయ కార్యదర్శి గుజ్జ రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

వినతిపత్రం సమర్పించిన ఆర్.కృష్ణయ్య తదితరులు

అన్నదమ్ములపై మాజీ ఎమ్మెల్యే దౌర్జన్యం

దిల్‌సుఖ్‌నగర్: టీఆర్ఎస్‌కు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే తన ఇంటి పక్కన ఉన్న ప్లాట్ చూసేందుకు వచ్చిన అన్నదమ్ములపై దౌర్జన్యానికి దిగాడు. ప్లాట్ చూసే విషయంలో అన్నదమ్ములు, మాజీ ఎమ్మెల్యే మధ్య వాగ్వివాదం చెలరేగింది. దీంతో ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే డబుల్ బ్యారల్ గన్ తీసుకువచ్చి బెదిరించడంతో పాటు, గన్ వెనుక భాగంతో కొట్టడంతో బాధితుడు గాయాలపాలయ్యాడు. ఈ సంఘటన ఆదివారం చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి బాధితుడు, చైతన్యపురి పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. చైతన్యపురి, మారుతీనగర్‌కు చెందిన వ్యాపారి జె.వెంకటేష్‌గుప్తా(50)కు వరుసకు సోదరుడైన మంచికంటి మధుకు మోహన్‌నగర్ ఆర్‌బీఐ కాలనీ సర్వే నెం.108లో ప్లాట్ నెం.16/2లో 300 గజాల ప్లాట్ ఉంది. సదరు ప్లాట్‌కు సంబంధించిన లే-అవుట్ వివాదం కోర్టులో ఉంది. ఇదిలా ఉండగా సదరు ఖాళీ ప్లాట్‌ను చూసేందుకు వెంకటేష్‌గుప్తా అతని సోదరుడు శ్రీనివాస్ ఆదివారం ఆర్‌బీఐ కాలనీకి వెళ్లారు. మధు ప్లాట్ పక్కనే వరంగల్ జిల్లా మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య ఇల్లు ఉంది. ప్లాట్ చూసేందుకు తన ఇంటి ముందు నుంచి వెళ్తున్న వెంకటేష్‌గుప్తా సోదరులను శ్రీరాంభద్రయ్య పిలిచాడు. ఎవరు మీరు? ఎందుకొచ్చారని ప్రశ్నించాడు. ప్లాట్ చూసేందుకు వచ్చామని వారు సమాధానమిచ్చారు. మొదట తనతో మాట్లాడిన తరువాత ప్లాట్ చూడాలని సూచించారు. ఈ క్రమంలో వెంకటేష్ గుప్తా సోదరులు, శ్రీరాంభద్రయ్యకు మధ్య మాటామాటా పెరిగింది. ఆగ్రహించిన శ్రీరాంభద్రయ్య ఇంట్లో ఉన్న డబుల్ బ్యారల్ గన్ తీసుకొచ్చి వారిని బెదిరించాడు. అంతటితో ఆగకుండా గన్ వెనుక భాగంతో వెంకటేష్‌గుప్తాను కొట్టాడు. దీంతో అతడి ఎడమ చేతికి గాయమైంది. బాధితుడు చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి శ్రీరాంభద్రయ్యపై ఫిర్యాదు చేశాడు. బాధితుడ్ని పోలీసులు ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఇన్‌స్పెక్టర్ గురురాఘవేందర్ తెలిపారు.

వంట చేయలేదని వదినను హత్య చేసిన మరిది

చాంద్రాయణగుట్ట : వంట చేయలేదన్న కోపంతో ఓ వ్యక్తి వదినను సీలింగ్ ఫ్యాన్ గడ్డతో తల మీద కొట్టడంతో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. ఫలక్‌నుమా, సంజయ్‌గాంధీ నగర్‌కు చెందిన రహీమున్నీసా (33), ఇస్సా ముద్దీన్ భార్యాభర్తలు. తరచూ వీరి మధ్య గొడవలు జరిగేవి. దీంతో రహీమున్నీసా ఆరు నెలల క్రితం ఇంటి నుంచి వచ్చేసింది. ఇస్సా ముద్దీన్ సోదరుడు ఖయాముద్దీన్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. శనివారం రాత్రి వంటచేయక పోవడంతో రహీమున్నీసాతో ఖయాముద్దీన్ గొడవపడ్డాడు. ఆగ్రహంతో సీలింగ్ ఫ్యాన్ గడ్డతో రహీమున్నీసా తలపై బలంగా మోదాడు. తీవ్రమైన గాయాలైన ఆమె ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఫలక్‌నుమా పోలీసులు ఖయా ముద్దీన్‌పై కేసు నమోదు చేశారు.

రహీమున్నీసా (ఫైల్)

మాదాపూర్‌లో ట్రెండ్జ్ ఎగ్జిబిషన్

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ : మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు నిర్వహించబోతున్న ట్రెండ్జ్ లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్‌ను ఆదివారం ఉదయం వర్ధమాన సినీ నటి దివ్యనందిని, సోషలైట్ షాలినీ మొదానీ ప్రారంభించారు. ఈ నెల 29వ తేదీ వరకూ జరిగే ప్రదర్శనలో 100 మంది మాస్టర్ డిజైనర్లు తమ కలెక్షన్ ప్రదర్శించనున్నారని నిర్వాహకురాలు శాంతి తెలిపారు.

ASTROLOGY

★ "బాబాబషీర్‌ఖాన్": వ్యాపారంలో నష్టం, ప్రేమ వివాహం, విద్య విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ. సమస్యలకై సంప్ర:9989689194 AJH-11935

గోల్డ్ ఫైనాన్స్

★ మీ బంగారం బ్యాంకుల్లోగాని, మార్వాడీ షాప్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి: 9100329739 AJH-11519

★ మీ బంగారం బ్యాంకుల్లో గాని మార్వాడి షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బుతో విడిపించి ఆరోజు మార్కెట్ ధరకు కొనబడును. 100% గ్యారంటీ స్పాట్ క్యాష్. ఫోన్:8106775655 AJH-376298

★ మీ గోల్డ్ & సిల్వర్ పెరిగిన ధరకు కొనబడును. బ్యాంక్‌ల నుండి తాకట్టు షాపుల నుండి మా డబ్బుతో విడిపించి కొనబడును. సంప్ర. ఫోన్:8688972609 AJH-11856

★ బ్యాంకుల్లో మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం, వెండి విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. మిస్డ్ కాల్: 9618741767 AJH-11575

LOANS

★ హోమ్, మార్టిగేజ్, బీటీ+టాపప్, స్థలం కొని+కన్‌స్ట్రక్షన్ లోన్ (9L-1.5Cr.) బ్యాంకుల నుండి HYD-Around60km లోని-MC/GP ప్రాపర్టీలపై కావాలనుకొనే ఉద్యోగ, వ్యాపారస్తులకు సిబిల్ & మరేదైనా ఇబ్బంది వున్నా ఇప్పిస్తాను. 9948942000 AJH-11936

SPOKEN ENGLISH

★ 30 DAYS FREE SPOKEN ENGLISH COURSE BY FACULTY FACTORY: BALARAM CONSULTANCY SERVICES mail: facultypoint@gmail.com Contact: 9885526890 AJH-11517

EDUCATION

★ LECTURERS TRAINING for NEET JEE-MAINS & IIT FOUNDATION TEACHERS. BALARAM-9885526890. facultypoint@gmail.com AJH-385208

FOR SALE

★ దిల్‌సుఖ్‌నగర్ మెయిన్ రోడ్ లో మంచి రన్నింగ్‌లో ఉన్న బార్ & రెస్టారెంట్ A/c, Non A/c లాడ్జి విత్ బాంకెట్ హాల్స్ సెంట్రల్ A/c లీజ్డ్ బిల్డింగ్, శివాని కాంప్లెక్స్ ☎ 9390032555 / 9949922259 AJH-11823

PLOT FOR SALE

11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.00,2.00,6.00,9.00

LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 2.40,9.00	Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
ASIAN GPR MULTIPLEX - కూకట్‌పల్లి 1.40,10.25	Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
ASIAN అత్తాపూర్ 1.15,10.20	Cinépolis అత్తాపూర్ - 4.30PM
ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM	TIVOLI - 1.20,7.00,10.15
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.50,4.40,7.25	Cine Planet కొంపల్లి 1.10,7.25PM
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15	దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
PVR మాదాపూర్ - 10.40PM	T ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
PVR పంజాగుట్ట - 4.00PM	MULTIPLEX BVK ఎల్.బినగర్ - 4.15PM
PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM	ASIAN హన్మకొండ 7.40, 10.40
INOX బంజారాహిల్స్ - 7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
INOX కాచిగూడ - 2.05PM	S2 - వరంగల్ 12.10,3.35,6.45PM
Cinemax AMEERPET అమీర్‌పేట్ - 1.40PM	SVC ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

SUPER HIT... నేడే చూడండి



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

తారకరామ - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
సత్యం - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 Fully Renovated with 2K Projectionతో గొప్ప ప్రారంభ చిత్రం

PRASADS ఎ/సి - 9.15,10.30,12.45,4.00
6.45,10.15 బిగ్‌స్క్రీన్: 9.00,7.30PM
PVR INORBIT MALL 10.00,10.55,1.25,4.45,7.05,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ 10.15,4.00,7.10,11.10
PVR CENTRAL MALL పంజాగుట్ట 10.00,1.10,4.40,7.55,11.00
PVR FORUM MALL 10.00,11.00,12.45,3.45,4.15,6.45,7.15,10.20,11.00
INOX 10.25,12.50,3.55,6.10,7.15,10.00
INOX 10.05,1.45,3.35,6.10,9.50

AMEERPET అమీర్‌పేట్ 10.00,1.50,7.20,10.55
SHAMEERPET శామీర్‌పేట్ 10.05,1.40,4.25,10.50
Cinépolis KUKATPALLY 10.30,1.30,4.30,7.20,10.30
Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10
Cinépolis ATTAPUR 10.10,12.20,1.35,4.10,7.00,10.10
TIVOLI SECUNDERABAD 10.00,1.25,4.10,7.20,10.45
Cine Planet 9.50,1.25,4.05,7.15,10.35
దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.00,7.30,11.00

ఇ.సి.ఐ.ఎల్ రోడ్ 10.45,2.00,5.45,9.00
ASIAN 9.50,1.15,4.00,7.05,10.15,10.30
ASIAN LAXMIKALA CINEPRIDE మూసాపేట్ - 2.15,6.00,9.45
ASIAN 9.50,1.15,4.05,7.15,10.45
ASIAN 10.00,1.25,4.10,7.00,10.30
ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్-10.45,2.15,5.45,9.15

Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15
BVK MULTIPLEX L.B.NAGAR ఎల్.బి.నగర్ - 9.45,1.10,7.00,10.30
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 10.45,5.45,9.30
ASIAN హన్మకొండ 9.50,1.00,4.10,7.00,10.30
GEETHA ASIAN నిజామాబాద్ 9.50,1.15,4.00,7.25,10.45
SVC ప్రతీమ మల్టీప్లెక్స్ - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.45,3.00,6.45,10.00
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30AM
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.15,2.30,5.45,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15
BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.45,6.00,9.45
విమల్ ఎ/సి - బాలానగర్ 10.45,2.15,5.45,9.15

ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.006.00,9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00
INDRA CINEMAS **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30

శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
MUKTA A2 CINEMAS **రామకృష్ణ** 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎంబొల్లారం 11.00,2.00,6.00,9.00
రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
కళ్యాణి ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

దేవి 70 ఎ/సి - వరంగల్
నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
నటరాజ్ - ఆదిలాబాద్
రాజా ఎ/సి - కరీంనగర్
గంగినేని ఎ/సి - మెదక్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - సిసిసి క్రాస్ రోడ్స్

శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
లక్ష్మీ 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

మహేశ్వరి - కొత్తగూడెం
శాంతి ఎ/సి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
సత్యభాస్కర్ - మణుగూరు
వాసవి ఎ/సి - మధిర

సితార ఎ/సి - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
బృందావన్ ఎ/సి - వనపర్తి
సాయిబాబా - షాద్‌నగర్
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
నవరంగ్ ఎ/సి - గద్వాల్

శ్రీరామ - నాగర్‌కర్నూల్
మనోహర్ - నారాయణ్‌పేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - కొల్లాపూర్
పార్థసారథి - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా

రఘునాథ - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తాల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్

సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - చౌటుప్పల్
దేవి ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
శాంతమహల్ - తాండూర్
లక్ష్మి ఎ/సి -శంకర్‌పల్లి

మణికంఠ ఎ/సి - చేవెళ్ళ
స్వర్ణ కళామందిర్ - జనగాం
Fully Renovated with 2K Projection with Luxury seats
భవాని ఎ/సి - ఖాజీపేట్
రాంరాజ్ - నర్సంపేట్
ఆనంద్ - భూపాల్‌పల్లి
వెంకటరామ - మహబూబాబాద్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మీ 70 ఎ/సి - మర్రిపెడ

కాకతీయ - పరకాల
సందీప్ ఎ/సి - గంగావతి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
యాదగిరి ఎ/సి - గజ్వేల్
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
మహేశ్వరి ఎ/సి - ఆర్మూర్
శ్రీనివాస ఎ/సి - భీంగల్

PRASADS ఎ/సి - 1.15,4.15,10.45	**దేవి** 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15 Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System
PVR ఎ/సి - 1.35,7.20,10.20	**మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00	**శివపార్వతి** - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20	**వెంకటాద్రి** - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
PVR 10.30,2.20,4.30,7.35,10.45	**లక్ష్మీకళా** ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
INOX ఎ/సి - 2.00,4.35,10.15	**గంగ** - గడ్డిఅన్నారం 2.15,9.15 | **షెహన్ షా** - హెచ్‌ఎంటి చింతల్ 9.30
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10	**టివోలి** మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
Cinemas అమీర్‌పేట్ - 1.40,7.40	**సినీటౌన్** మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
Cinemas ఎ/సి - శామీర్‌పేట్ 7.40	**గోకుల్** 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20	**మంజు** 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00	**SVR శివశక్తి** 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
Cinépolis ఎ/సి - 1.30,10.20	**సెలక్ట్** ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20	**స్వప్న** 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00	**వెంకటేశ్వర** 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15	**కృష్ణ** సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20	
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50	
ASIAN - అత్తాపూర్ 1.30,10.20	
ASIAN రాధిక - కాప్రా 4.45,10.30	
MULTIPLEX BVR ఎల్.బి.నగర్ - 11.00,4.30	
ASIAN శ్రీదేవి - హన్మకొండ	
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్	
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్	
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్	

జెమిని కాంప్లెక్స్- వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళి డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కెజెఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		

సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50	ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35	లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50	ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM	ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20	ASIAN రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM	ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
Cinemas ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
Cinemas ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55	ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM	ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45	ఎస్2 సినిమాస్ - వరంగల్ 12.45,3.30,9.30
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM	
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30	

MULTIPLEX BVR **విజయలక్ష్మి** - ఎల్.బి.నగర్ 11.00,7.30

SVC **మహాలక్ష్మి** 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15

సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00

గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00

మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మర్రిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మి - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		

అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి	Cinépolis - కూకట్‌పల్లి
Cinemas - అమీర్‌పేట్	Cine Planet - కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్

తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్

శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమనగల్

విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం

ASIAN **శ్రీదేవి** మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ

GEETHA ASIAN **గీతా** మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్

వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

వెంకయ్య నాయుడుకు సన్మానం సందర్భంగా

బాలానగర్ ఫ్లైవర్ శంకుస్థాపనలో..

రెడ్డి హాస్టల్ నూతన భవనం శంకుస్థాపనలో సీఎం కేసీఆర్

గడిచిన వారం వార్తలు, విశేషాల రౌండప్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి) : నగరంలో గడిచిన వారం రోజుల్లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రానికి వచ్చిన వెంకయ్యనాయుడికి తెలంగాణ ప్రభుత్వం రాజ్‌భవన్‌లో పౌర సన్మానం నిర్వహించి ఘనంగా సన్మానించింది. నగరంలో రెండు రోజుల పాటు కురిసిన వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

ఆదివారం 20 :

● హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితా రాణా తహసీల్దార్ల పనితీరును కార్యాలయం నుంచి పర్యవేక్షించేందుకు 16 స్ర్కీన్లు ఏర్పాటుచేయాలన్నారు.

● తనపై జరిగిన కాల్పుల కేసులో తాను ముద్దాయి కావడాన్ని ఒక కుట్ర అని కాంగ్రెస్ నేత ముఖేష్‌గౌడ్ కుమారుడు విక్రంగౌడ్ తెలిపాడు.

● ఎయిర్‌టెల్, హైదరాబాద్ రన్నర్స్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ మారథాన్‌లను నగర పోలీస్ కమిషనర్ ఎం.మహేందర్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ బి.జనార్ధన్‌రెడ్డిలు ప్రారంభించారు. మారథాన్‌లో పెద్దసంఖ్యలో క్రీడకారులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

● గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఫిజికల్ లిట్రసీడేలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, పలు విద్యాసంస్థల విద్యార్థులు సందడిచేశారు.

సోమవారం 21 :

● ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రానికి వచ్చిన వెంకయ్యనాయుడికి తెలంగాణ ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. రాజ్‌భవన్‌లో పౌర సన్మానం చేసింది.

● బాలానగర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాలానగర్‌లో నిర్వహించిన భారీ బహిరంగసభలో మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

● గుట్కాలను అక్రమంగా నిల్వ ఉంచిన గోడౌన్‌లపై సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. రూ. 54 లక్షల విలువ చేసే సరుకును స్వాధీనం చేసుకున్నారు.

● కొత్తపేట అనుటెక్స్ వస్త్ర షోరూంలో భారీచోరీ జరిగింది. రూ.10 లక్షల నగదును దుండగులు ఎత్తుకెళ్లారు.

● క్విట్ ఇండియా ఉద్యమానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా కేంద్రకార్మికశాఖ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లో నిర్వహించిన తిరంగయాత్రను కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ ప్రారంభించారు.

● సాలర్‌జంగ్ మ్యూజియంలో నిర్వహించిన సాలర్‌జంగ్-3 నవాబ్ మీర్ యూసుఫ్ అలీఖాన్ 128వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర మినిస్టర్ ఆఫ్ కల్చర్ కార్యదర్శి షిఫా.

● ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని, ముఠాను రైల్వేపోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 120 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

మంగళవారం 22 :

● ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు బేగంపేట విమానాశ్రయంలో డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, మంత్రులు ఘనంగా వీడ్కోలు పలికారు.

● బుద్వేల్‌లో కొత్వాల్ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి (ఆర్‌బీవీఆర్) పేరిట రెడ్డి హాస్టల్ శంకుస్థాపన పనులను సీఎం కేసీఆర్ ప్రారంభించారు.

● ప్రభుత్వ శాఖల టెండర్స్ పేరిట మోసాలకు పాల్పడుతున్న అమ్జద్‌సోహిల్ అహ్మద్‌ను హైదరాబాద్ సైబర్‌క్రైం పోలీసులు అరెస్ట్‌చేశారు.

● మల్లాపూర్‌లో జరిగిన రోడ్డుప్రమాదంలో బైక్‌ను డీసీఎం ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు యువకులు మృతిచెందారు.

● బ్యాంక్ ఉద్యోగుల సమ్మెతో ప్రభుత్వ బ్యాంకులు ఒక రోజు మూతపడ్డాయి.

బుధవారం 23 :

● సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఒకేసారి 23 మంది అధికారులను బదిలీ చేస్తూ సీపీ శాండిల్య ఉత్తర్వులు జారీ చేశారు.

● ప్రధాని కార్యాలయం (పీఎంఓ) నుంచి వచ్చిన ఆహ్వానంతో వాటర్‌బోర్డు ఎండీ దానకిషోర్ ఢిల్లీ వెళ్లారు.

● ఆరోగ్యశాఖ విభాగాల అధికారులతో కలెక్టర్ యోగితా రాణా సమీక్ష సమావేశం నిర్వహించారు.

● మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ కార్యాలయాన్ని రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి ప్రారంభించారు.

● టర్కీ దేశంలో నిషేధించిన లిరా కరెన్సీ మార్పిడికి ప్రయత్నించిన ఇద్దరు నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు.

● జూబ్లీహిల్స్ బ్లూ క్రాస్ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్‌లో కుక్కల సంఖ్య తగ్గించేందుకు యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు బ్లూ క్రాస్ నిర్వాహకులు అక్కినేని అమల ప్రకటించారు.

గురువారం 24 :

● ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో గ్రేటర్‌లోని 12 కేంద్రాల్లో వేలసంఖ్యలో మట్టిగణనాథుల పంపిణీ కార్యక్రమం జరిగింది.

● స్వచ్ఛభారత్‌లో భాగంగా నాంపల్లి రైల్వేస్టేషన్ రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ తనిఖీ చేశారు.

● గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను చాదర్‌ఘాట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

● ఢిల్లీలో జరిగిన సమావేశంలో వాటర్‌బోర్డు ఎండీ దానకిషోర్ పాల్గొని సివరేజ్ నిర్వహణలో వాటర్‌బోర్డు తీసుకొచ్చిన సంస్కరణలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

● నగరంలో పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది.

శనివారం 26 :

● ఖైరతాబాద్ గణపతికి తొలిపూజలో గవర్నర్ నరసింహన్ దంపతులు పాల్గొన్నారు.

● రెండురోజులుగా కురిసిన వర్షంతో పలు ప్రాంతాలు నీటమునిగాయి. అపార్ట్‌మెంట్ల సెల్లార్లలో భారీగా వరదనీరు వచ్చి చేరింది. చెరువులు, కుంటలు పొంగిపొర్లాయి.

● ఎన్టీఆర్ మార్గంలో ఎనీటైమ్ వాటర్ ఏటీఎంలను మేయర్ బొంతురామ్మోహన్, కమిషనర్ జనార్దన్ రెడ్డిలు ప్రారంభించారు.

● తక్కువ ధరకే విమాన టికెట్లు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న ఢిల్లీకి చెందిన ముగ్గురితో కూడిన ముఠాను సైబరాబాద్ క్రైం పోలీసులు అరెస్ట్‌చేశారు.

● ఫిలింనగర్ దైవసన్నిధానంలో 500 కిలోల లడ్డూను తాపేశ్వరం సురుచిఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు సమర్పించారు.

ధరణినగర్‌లో పొంగుతున్న రసాయన వ్యర్థాల నురగ

అపార్ట్‌మెంట్‌లోకి చేరిన వరద నీరు

సినిమా గైడ్

హిందీ

ఎ జంటిల్‌మన్
రామకృష్ణ 70 - 6.00, 9.15. సెన్సేషన్ 70 (ఖైరతాబాద్) 12.00, 7.00, 10.00. శ్రీసాయిరాజ (ముషీరాబాద్) 11.30, 2.30, 6.00, 9.00. టివోలి 11.00, 7.40, 10.30. వెంకటరమణ 70 - 11.30, 2.30, 6.00, 9.15. యాదగిరి(సంతోష్‌నగర్) 11.30, 2.30, 6.00, 9.00. పీవీఆర్(సుజనామాల్) 10.45, 12.50, 5.00, 7.55, 10.50. పీవీఆర్(పంజాగుట్ట) 10.10, 1.05, 7.25, 10.50. ప్రసాద్స్ 10.00, 3.15, 5.45, 11.00. మిరాజ్(శాలిని శివాని) 4.55, 7.45, 10.15. ఐనాక్స్(ఎంపీ మాల్) 10.00, 3.20, 7.45, 10.30. ఐనాక్స్(జీవీకే) 10.00, 12.50, 7.35, 10.35. పీవీఆర్(ఆర్కే) 10.25, 4.25, 11.05. పీవీఆర్(ఇనార్బిట్‌మాల్) 10.40, 1.35, 7.15, 10.10. సినీప్లానెట్(కొంపల్లి) 1.40, 10.30. సినీటౌన్ (మియాపూర్) 11.15, 9.30. బీవీకే విజయలక్ష్మి 4.30. రాధిక(కాప్రా) 10.45 పి.ఎం. ఎం.క్యూబ్(అత్తాపూర్) 10.30, 7.45. సినీస్క్వేర్ 1.50, 7.40. కార్నివాల్(అమీర్‌పేట్) 2.00, 7.30, 10.20. లక్ష్మీకళ సినీప్రైడ్ 5.45.

బందూక్ బాజ్
పద్మావతి(కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15. ప్రసాద్స్ 10.45 పి.ఎం. పీవీఆర్ 2.00. టివోలి 5.00. పీవీఆర్ (ఫోరంమాల్) 5.15. మిరాజ్ (శాలిని శివాని) 2.00. ఐనాక్స్(ఎంపీ మాల్) 7.35. ఐనాక్స్(జీవీకే) 4.35. పీవీఆర్(ఇనార్బిట్ మాల్) 4.30. సినీస్క్వేర్(ఉప్పల్) 4.40. కార్నివాల్(అమీర్‌పేట్) 1.40.

స్నిఫ్
కార్నివాల్(అమీర్‌పేట్) 12.00. ఎం.క్యూబ్ 4.55. పీవీఆర్(ఇనార్బిట్‌మాల్) 4.35. ఐనాక్స్(జీవీకే) 1.55. ఐనాక్స్(ఎంపీ మాల్) 3.00. ప్రసాద్స్ 3.45. పీవీఆర్(సుజనామాల్) 8.15. టివోలి 3.00.

బార్లీ కి బర్ఫీ
పీవీఆర్ (ఇనార్బిట్‌మాల్) 4.30. ఐనాక్స్(జీవీకే) 11.10 ఎ.ఎం. ఐనాక్స్(ఎంపీ మాల్) 12.20. ప్రసాద్స్ 5.45. పీవీఆర్(సుజనామాల్) 5.30. టివోలి 10.00.

టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథ
ఐనాక్స్(జీవీకే) 10.20 పి.ఎం. ఐనాక్స్(ఎంపీమాల్) 10.10 పి.ఎం. పీవీఆర్(ఫోరంమాల్) 1.40.

ఖైదీ బ్యాండ్
కార్నివాల్(అమీర్‌పేట్) 5.00. పీవీఆర్(ఇనార్బిట్ మాల్) 1.55, 10.55. పీవీఆర్(ఆర్కే) 1.45. ఐనాక్స్(జీవీకే) 2.05. ఐనాక్స్(ఎంపీమాల్) 5.00. మిరాజ్(శాలిని శివాని) 1.30. రామకృష్ణ 35 (ఆబిడ్స్) 11.30, 2.30. ప్రసాద్స్ 8.15. పీవీఆర్(పంజాగుట్ట) 5.05. పీవీఆర్(సుజనా మాల్) 11.40, 8.00. టివోలి 12.30, 7.30.

ఇంగ్లీష్

ది డార్క్ టవర్
ప్రసాద్స్ ఐమ్యాక్స్ 2.45. పీవీఆర్(ఇనార్బిట్‌మాల్) 4.20. పీవీఆర్(పంజాగుట్ట) 2.35. పీవీఆర్(ఫోరం మాల్) 2.30, 8.10.

ట్రూత్ టు పవర్
పీవీఆర్(సుజనామాల్) 10.50 పి.ఎం.

అన్నా బెల్లె
ప్రసాద్స్ ఐమ్యాక్స్ 12.30, 5.15, 11.00. పీవీఆర్ (పంజాగుట్ట) 11.30, 4.55, 8.20. పీవీఆర్(ఫోరం మాల్) 10.15, 1.45, 5.05, 10.40. టివోలి ఎక్స్‌ట్రీం 4.55. మిరాజ్(శాలిని శివాని) 11.30, 10.45. ఐనాక్స్(ఎంపీ మాల్) 10.15, 5.25, 10.20. ఐనాక్స్ (జీవీకే) 10.20, 3.40, 11.00. పీవీఆర్(ఆర్కే) 4.15. పీవీఆర్(ఇనార్బిట్‌మాల్) 11.00, 2.15, 8.30. సినీపోలీస్(సీసీపీఎల్) 11.10, 2.25, 8.25. కార్నివాల్(అమీర్‌పేట్) 5.30, 8.20.

లలితా జువెలర్స్‌లో ఆఫర్ల వెల్లువ

కొనుగోలుదారులతో షోరూమ్‌లో రద్దీ

నగలను పరిశీలిస్తున్న హోంమంత్రి నాయిని
సినీ నటుడు గిరిబాబు

నిర్వాహకులతో టి. సుబ్బరామిరెడ్డి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి): బంగారు నగల కొనుగోళ్లపై ఆకర్షణీయమైన రాయితీలు ప్రకటించడంతో లలితా జువెలర్స్ షోరూమ్ కొనుగోలుదారులతో సందడిగా మారింది. సోమాజిగూడ సర్కిల్‌లో ప్రారంభోత్సవం సందర్భంగా బంగారు నగలకు తరుగులో ఒక శాతం రాయితీ, వజ్రాభరణాలకు క్యారెట్‌కు రూ.2000 తగ్గింపు ఆఫర్లు ప్రకటించారు. లక్ష లాది డిజైన్లను అందుబాటులో ఉంచారు. బంగారం, వజ్రాభరణాలే కాకుండా వెండి, ప్లాటినంతో చేసిన అభరణాలు సైతం అమ్మకానికి ఉంచారు. 1.3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రపంచంలోనే అతి పెద్ద నగల షోరూమ్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఆఫర్‌లు ప్రకటించారు. దీంతో వినియోగదారులు ఎగబడ్డారు. షోరూమ్ సందడిగా మారింది. రద్దీని అదుపు చేసేందుకు పోలీసులు రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. ఈ సందర్భంగా షోరూమ్ నిర్వాహకులు 11 నెలల నగల కొనుగోలు పథకాన్ని ప్రవేశ పెట్టారు. మొదటి నెల వాయిదా ఉచితంగా, 100 శాతం తరుగు లేదని ప్రకటించారు.

ఆటో వెనుక ఆటో కట్టి..

మరమ్మతుకు గురైన ఆటోను వెనుక కట్టుకుని వెళ్తున్న మరో ఆటోడ్రైవర్

- ఫొటో : ఎం. అనిల్‌కుమార్

మీరూ ఫొటోలు పంపొచ్చు

మీకు రిపోర్టింగ్ చేయాలని ఉందా? అందుకు ఇదో అవకాశం.. మీ చుట్టూ కనిపించే సమస్యలను ఆంధ్రజ్యోతి ద్వారా వెలుగులోకి తేవొచ్చు. ఆ సమస్యపై మీరు తీసిన ఫొటోలను patnampatam@gmail.com, citybureau@andhrajyothy.comకు పంపండి. సమస్య ఉన్న ప్రాంతం, మీ పేరు, చిరునామా, మొబైల్ నంబరు తెలియచేయగలరు.

మెరిసిన మోడల్స్

పూజాశ్రీ

సోనీ

బంజారాహిల్స్ : ర్యాంప్‌పై సంప్రదాయ, మోడ్రన్ దుస్తులతో మోడల్స్ హొయలొలికించారు. క్యాట్ వాక్ చేస్తూ అదరగొట్టారు. బంజారాహిల్స్‌లోని ఓ స్టూడియోలో బ్రైడల్, వెస్ట్రన్ కలెక్షన్స్ పేరిట ఫ్యాషన్ షో నిర్వహించారు. ఇందులో మోడల్స్ పూజాశ్రీ, సోనీ తదితరులు గ్రాగా చోళీ, డిజైనర్ వేర్, అనార్కలీ తదితర దుస్తుల్లో మెరిసిపోయారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు శ్రీనాథ్ మాగంటి, నర్సింగ్ క్లాత్ ఎంపోరియం నిర్వాహకులు పాల్గొన్నారు.

వజ్రాభరణాలంటే ఇష్టం..

- బాలీవుడ్ నటి అంజెలా క్రిస్లీంజ్కీ

అంజెలా క్రిస్లీంజ్కీ

తనకు వజ్రాభరణాలంటే చాలా ఇష్టమని బాలీవుడ్ నటి అంజెలా క్రిస్లీంజ్కీ అన్నారు. సోమాజిగూడలోని ఓ షోరూమ్‌లో ఆదివారం ఆమె సందడి చేశారు. 'తెలుగులో పూరీ జగన్నాథ్ రూపొందించిన రోగ్ చిత్రంలో తాను చేశానని, వీటితో పాటుగా జ్యోతిలక్ష్మి, సైజ్ జీరో చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ చేశానన్నారు. బాలీవుడ్‌లో తాను నటించిన విక్రమ్‌భట్ దర్శకత్వంలో 1921 చిత్రం జనవరిలో విడుదల కానుందని తెలిపారు.

- ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ

ఆడుతూ.. పాడుతూ..

ఉత్సాహంగా ఫిజికల్ లిటరసీ డే

గచ్చిబౌలి : గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియం ముందు రహదారిపై ఆదివారం జరిగిన ఫిజికల్ లిటరసీ డే ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ ఇక్కడ సందడి చేశారు. స్కేటింగ్, ఫిట్‌నెస్ చేంజస్, సైక్లింగ్, బాక్సింగ్, గేమ్స్, స్ట్రీట్‌గేమ్స్, వాకింగ్, క్రికెట్ ఎవరి అభిరుచులకు తగ్గ ఆటలు వారు ఆడారు. పలు రకాల నృత్యాలు కూడా నిర్వహించారు. 31 వారాలుగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

యువత సందడి

వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో నిత్య అన్నదానం

నాంపల్లి: ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి వద్ద వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలో వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా గణనాథుడి సమక్షంలో పేదలు, భక్తులకు సెప్టెంబర్ 4 వరకు నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోజూ రాత్రి వేళలో అన్నదానం చేస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ బి.శివకుమార్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వినాయకుడి పేరిట ప్రతీ ఏటా 10 రోజుల వరసగా దాతలు, భక్తుల సహకారంతో అన్నదానాల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు.

చింతల బస్తీ రహ దర్

చిన్నపాటి వర్షం వచ్చినా నిలుస్తున్న వరదనీరు ● పూర్తికాని ఫేవర్ బ్లాక్ రోడ్డు నిర్మాణం ● వాహనదారులు, స్థానికుల అవస్థలు

ఖైరతాబాద్: చింతల బస్తీ రహదారి గుండా వారం రోజులు అటు ఇటూ తిరిగితే నడుము నొప్పి ఖాయం...పాలకులు, ప్రజా ప్రతినిధులు మారుతున్న ఈ రహదారికి మాత్రం మోక్షం లభించడం లేదు. చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్డు పొడుగునా నీరు నిలిచిపోతాయి. రెండు ప్రాంతాలలో ఈదుకుంటూ వెళ్తే తప్ప గమ్యస్థానాలకు చేరుకోలేని విధంగా రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోతోంది. మరోవైపు ఈ మార్గంలో ఫేవర్ బ్లాక్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరై పనులు ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తి కాలేదు. దీనికి తోడు అనవసరంగా కొన్ని వీధుల్లో రోడ్లను తవ్వి వదిలివేయడంతో వ్యాపారులతో పాటు వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. పనులు నాణ్యత లోపంతో జరుగుతున్నా మునిసిపల్ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చింతల బస్తీలో అధ్వానంగా మారిన ఫేవర్ బ్లాక్ రోడ్డు

రెండు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి

షాదాన్ కళాశాల ఎదురుగా ఉన్న రహదారి చింతల బస్తీ వైపుకు వెళ్తుంది. ఈ రోడ్డు బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12ను కలుపుతుంది. ప్రతీరోజు వేలాది మంది ప్రయాణికులు ఈ రహదారి గుండా రాకపోకలు సాగిస్తుంటారు. ఆర్యవైశ్య భవన్ సమీపంలో చిన్నపాటి వర్షం వచ్చినా నీరు సాఫీగా వెళ్లలేక రోడ్డుపైనే నిలిచిపోతాయి. ఓ అర గంట పాటు భారీ వర్షం పడితే నడుములోతు వరకు నీరు చేరుకుంటుంది. గతంలో ఈ రహదారిపై నడవలేని పరిస్థితుల్లో ఈదుకుంటూ వెళ్లిన సంఘటనలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

● ఇంకాస్త ముందుకు వెళితే రామ్‌లీలా మైదానం నుంచి చేపల మార్కెట్ గుండా ముందుకు వెళ్లే రోడ్డుపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డును సరిచేసేందుకు జీహెచ్‌ఎంసీ ఫేవర్ బ్లాక్ రోడ్డును వేయాలని నిర్ణయించి దాదాపు 20 లక్షలరూపాయల నిధులను వెచ్చించి పనులను ప్రారంభించింది. సదరు కాంట్రాక్టర్ కేవలం ఒక సైడ్ రోడ్డును మాత్రమే వేసి రెండు నెలలుగా పనులను సాగదీస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవలే వేసిన ఫేవర్ బ్లాక్ రోడ్డులో సమాంతరాన్ని పాటించకపోవడంతో వర్షం వచ్చిన ప్రతిసారి నీరు రోడ్డు మధ్యన నిలిచిపోతోంది. అంతేకాకుండా సిమెంట్ ఇటుకల మధ్య అవసరం మేరకు సిమెంట్‌ను వేయకపోవడంతో నీరు లోనికి ఇంకి కొత్త రోడ్డు పూర్తిగా బురదమయంగా మారుతోంది. వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు ప్రమాదాల బారిన పడిన ఘటనలున్నాయి.

● చింతలబస్తీ చుట్టు పక్కల ఉన్న విజయమేరీ ఆసుపత్రి, కేర్ ఆసుపత్రి, విరించి ఆసుపత్రి, స్టార్ ఆసుపత్రులకు ఎమర్జెన్సీ రోగులను తీసుకువెళ్లేందుకు అందుబాటులో ఉన్న ఈ రహదారి పూర్తిగా గుంతలమయం కావడంతో అంబులెన్స్‌లు ముందుకు కదలడం లేదు.

అసలే ఇరుకు....మధ్యలో డివైడర్

చింతల బస్తీలో రహదారి దాదాపు 40 అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. దీనికి రెండు వైపులా పుట్‌పాత్‌లతో పాటు కొంతమేరకు రోడ్డును దుకాణదారులు, చిరు వ్యాపారులు ఆక్రమించుకున్నారు. మిగిలిన 30 అడుగుల విస్తీర్ణంలో సైఫాబాద్ ట్రాఫిక్ పోలీసులు మధ్యలో డివైడర్లను ఏర్పాటుచేశారు. అసలే ఇరుకైన రోడ్లు, వాటికి తోడు గుంతలమయమైన రహదారులపై డివైడర్లను ఏర్పాటుచేయడంతో వాహనదారుల ఇబ్బందులు అంతా ఇంతా కాదు. ఈ రహదారులపై ఒక పెద్ద కారు వస్తే ఇతర వాహనాలు వెళ్లేందుకు స్థలం లేకుండా పోతోంది. దీంతో తరచు ట్రాఫిక్ జామ్‌లు నెలకొంటున్నాయి.

● చేపల మార్కెట్ వద్ద ఇటీవలే ఫేవర్ బ్లాక్ రోడ్డు వేసే సమయంలో అడ్డుగా వేసిన మట్టిని తొలగించకపోవడంతో అక్కడ కేవలం ఒకే దారి గుండా రాకపోకలు సాగించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. చిరు వ్యాపారులు, చేపల వ్యాపారులు పుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేసుకునే అవకాశం ఉన్నా అక్కడ అనువుగా లేకపోవడంతో రోడ్లను ఆక్రమించుకుంటున్నారు. ఇంకాస్త ముందుకు వెళ్తే భారీ వాహనాలు అద్దెల కోసం రోడ్లపైనే నిలబెట్టడంతో అక్కడ కూడా రోడ్డు పూర్తిగా కుచించుకోపోయింది. ఈ చింతల్‌బస్తీ రహదారి సమస్యలపై జీహెచ్‌ఎంసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

నిమజ్జనం తరువాత రోడ్డు పనులు

ఈ రహదారిని బాగుచేసేందుకు పనులు ప్రారంభించాం. ఇప్పటికే ఓ వైపు ఫేవర్ బ్లాక్ రోడ్డును వేశాం. మరోవైపు రోడ్డును వినాయక ఉత్సవాలు ఉండడం వల్ల నిలిపివేశాం. వినాయక నిమజ్జనాలు పూర్తయిన అనంతరం మరోవైపు కూడా రోడ్డును వేయిస్తాం. ఈ రోడ్డు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు ఫిర్యాదుచేస్తున్నారు. కొద్ది రోజుల్లోనే సమస్య పరిష్కారం అవుతుంది.

- మానస, ఏఈ, జీహెచ్‌ఎంసీ

రోడ్డుపై అంబులెన్స్‌ల రాకపోకలు- రోడ్డును ఆక్రమించుకున్న వాహనదారులు

ఉత్సవాలతో సంస్కృతి సుసంపన్నం: కృష్ణయాదవ్

తెలంగాణ గెజిటెడ్ భవన్‌లో మట్టి గణపతి సన్నిధిలో అధికారులు

నాంపల్లి: భారతీయ సంస్కృతి, భక్తి సంప్రదాయాలను వినాయక నవరాత్రోత్సవాలు సుసంపన్నం చేస్తున్నాయని హైదరాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం.బి.కృష్ణాయాదవ్ పేర్కొన్నారు. నాంపల్లిలోని తెలంగాణ గెజిటెడ్ భవన్‌లో ప్రతిష్ఠించిన మట్టి గణపతి విగ్రహానికి ఆయన పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు బి.వెంకటయ్య, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

జాంబాగ్ డివిజన్‌లో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస్ యాదవ్, పిల్లి రాజేశ్‌కుమార్ తదితరులు

రైతు సంక్షేమానికి కేంద్రం ప్రాధాన్యం

● బండారు దత్తాత్రేయ

సమావేశంలో మాట్లాడుతున్న దత్తాత్రేయ

హిమాయత్‌నగర్: దేశంలోని రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. తెలంగాణ భారతీయ కిసాన్ సంఘం ఆద్వర్యంలో ఆదివారం నారాయణగూడలోని కేశవ మెమోరియల్ హైస్కూల్‌లో రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందినపుడే దేశం అభివృద్ధి చెందినట్లు అని భావించే ప్రధాని నరేంద్రమోదీ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాదాన్యత ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఎరువులు, విత్తనాలను నేరుగా రైతులకు అందించాలని, వ్యాపారుల ద్వారా విక్రయాల వల్ల నకిలీ విత్తనాలు, ఎరువుల బెడద రైతులను తీవ్రంగా నష్టపరుస్తోందని, ఈవిషయంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టిపెట్టాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను త్వరితగతిన పూర్తిచేయడంపై ప్రభుత్వం శ్రద్ధ చూపాలని సూచించారు. మూడేళ్లలో రాష్ట్రంలోని రైతుల కోసం కేంద్రం రూ.18కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ సిద్దంగా ఉంటుందని చెప్పారు. రిటైర్డ్ ఐఆర్‌ఎస్ అదికారి హెచ్.శ్రీనివాస్, కిసాన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 9703618721
అనీల్ : 9985403628

'వికలాంగులతో సమావేశం నిర్వహించాలి'

చిక్కడపల్లి: వికలాంగుల నూతన చట్టం-2016 విధివిధానాల రూపకల్పనకు తెలంగాణ ప్రభుత్వం సీఎం నేతృత్వంలో వికలాంగుల సంఘాలతో సమావేశం నిర్వహించాలని ఎన్‌పీఆర్‌డీ జాతీయ కన్వీనర్ టి.రాజేందర్, డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్ రాష్ట్ర జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని ఎన్‌పీఆర్‌డీ ఇండియా రాష్ట్ర కార్యాలయంలో వికలాంగుల నూతన చట్టం విధివిధానాలపై డీఎస్‌డీ- ఎన్‌పీఆర్‌డీ ఇండియా ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి రాజేందర్, ప్రసాద్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల నూతన చట్టం రూల్స్ రూపకల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేయడం హర్షణీయమన్నారు.

కాచిగూడ నుంచి రాయలసీమకెళ్లే ఆర్టీసీ బస్సుల వేళలు

లోకల్ గైడ్

కాచిగూడ, బర్కత్‌పుర ఆర్టీసీ డిపోల నుంచి రాయలసీమకు సూపర్‌లగ్జరీ బస్సులను నడుపుతున్నారు. ప్రతి రోజూ ఈ రెండు డిపోల నుంచి బస్సులు బయలుదేరి మొదట కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌కు వస్తాయి. అక్కడి నుంచి నేరుగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ గుండా సీమాంధ్రకు వెళుతున్నాయి. ప్రయాణికులు ఈ ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవచ్చు. ముందుగా అడ్వాన్స్ రిజర్వేషన్ చేయించుకోవచ్చు.

1. **హైదరాబాద్ - నంద్యాల:** (సర్వీసనెం.1227) వయా జడ్చర్ల, కొత్తకోట, పెబ్బేర్,కర్నూల్.
   బయలుదేరు సమయం: 16:45గంటలకు
2. **హైదరాబాద్ - కుప్పం:** సర్వీస్‌నెం.1753, వయా జడ్చర్ల, కర్నూల్, అనంతపురం, మదనపల్లి, పలమనేరు, వి.కోట) బయలుదేరు సమయం : 18:45 గంటలకు
3. **హైదరాబాద్-కడప:**(సర్వీస్‌నెం.1742, వయా జడ్చర్ల, కర్నూల్, నంద్యాల, ఆళ్లగడ్డ, మైదుకూరు) బయలుదేరు సమయం : 11:40 గంటలకు
4. **హైదరాబాద్ - మైదుకూరు:** (సర్వీస్ నెం 1748, వయా జడ్చర్ల, కర్నూల్, కోవెలకుంట్ల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు) బయలుదేరు సమయం : 07:40 గంటలకు
5. **హైదరాబాద్ - ధర్మవరం:** (సర్వీస్ నెం1746, వయా జడ్చర్ల, కర్నూల్, డోన్, గుత్తి) బయలుదేరు సమయం: 06:15 గంటలకు
6. **హైదరాబాద్ - తాడిపత్రి:** వయా జడ్చర్ల, కర్నూల్.
   బయలుదేరు సమయం : 07:00గంటలకు

సంతలు

అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో ప్రజలకు తాజా కూరగాయలు అందించేందుకు వారంతపు సంతలు నిర్వహిస్తున్నారు. ఒక్కోరోజు ఒక్కోప్రాంతంలో సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు జరుగుతున్నాయి.
ఆదివారం: బాగ్‌అంబర్‌పేట, పాములబస్తీ, తిలక్‌నగర్, **సోమవారం:** రహత్‌నగర్, చప్పల్‌బజార్, మోతిమార్కెట్, మేదరబస్తీ, న్యూనల్లకుంట, **మంగళవారం :** సోమసుందర్‌నగర్, ఓవైసీనగర్, బర్కత్‌పుర ఫీఫ్ కార్యాలయం ప్రధానగేట్ పక్కన, వ్యవసాయ శాఖ డీసీఎం మొబైల్ వ్యాన్, **బుధవారం:** బర్కత్‌పుర అర్చక భవన్, **గురువారం:**పటేల్‌నగర్‌చౌరస్తా, శ్రీనివాసనగర్, బర్కత్‌పుర లింగంపల్లి చౌరస్తా, బతుకమ్మకుంట. **శనివారం:** అంబర్‌పేట ప్రేమ్‌నగర్ రిషి విద్యానికేతన్ స్కూల్ సమీపంలో.. సంతలు జరుగుతాయి.

రూ.5 భోజన కేంద్రాల సమాచారం

అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో జీహెచ్‌ఎంసీ అన్నపూర్ణ పథకం ద్వారా రూ.5 భోజన కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ భోజన కేంద్రాలు ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు తెరచుకుని ఉంటాయి. గోల్నాక డివిజన్‌లో డీమార్ట్ ఎదురుగా, అంబర్‌పేట డివిజన్‌లో ఆలీకేఫ్ చౌరస్తా వద్ద సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ప్రధాన గేట్ పక్కన, కాచిగూడ డివిజన్ చప్పల్‌బజార్ పాత మంజీర హోటల్ పక్కన, బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని సిండికేట్ బ్యాంకు సమీపంలోని బతుకమ్మకుంట వద్ద, నల్లకుంట డివిజన్ ఫీవర్ ఆస్పత్రి సమీపంలోని శివానందనగర్‌లో రూ.5 భోజన కేంద్రాలు ఏర్పాటు చేశారు. సామాన్య ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవచ్చు.

చేనేత అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ కృషి

- ప్రతి ఒక్కరూ చేనేతను ధరించాలని చెప్పి చేయూతనందిస్తున్న మంత్రి కేటీఆర్
- అంబర్‌పేట పద్మశాలీ ప్రతిభా పురస్కార సభలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ రాములు, మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సుధారాణి

పద్మశాలీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేసిన గుండు సుధారాణి, బీఎస్.రాములు తదితరులు

నల్లకుంట: రాష్ట్రంలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషిచేస్తున్నారని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్.రాములు అన్నారు. ఆదివారం గోల్నాకలోని అశోక ఫంక్షన్‌హాల్‌లో అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీ విద్యార్థులకు నగదు బహుమతి, మెమెంటో, ప్రశంసాపత్రాల పంపిణీ, మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీఎస్.రాములు మాట్లాడుతూ చేనేత కులస్తులకు చేతి నిండా పని కల్పించేందుకు మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీఆర్‌ఎస్ మహిళావిభాగం అధ్యక్షురాలుగుండు సుధారాణి మాట్లాడుతూ చేనేతను ప్రతి ఒక్కరూ ధరించాలని చెప్పి మంత్రి కేటీఆర్ చేయూతనందిస్తున్నారని అన్నారు. బీసీల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానంచేసి అభినందించారు. అలాగే మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీచేశారు. పగిడిమర్రి సిస్టర్స్‌చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పద్మశాలీ సంఘం రాష్ట్రఅధ్యక్షుడు గోశికయాదగిరి, అంబర్‌పేటనియోజకవర్గం అధ్యక్షుడు ఎనుగంటి నరేందర్, మాజీ కార్పొరేటర్లు రాంబాబు, రమేష్, ప్రొఫెసర్ వెంకటరాజయ్య, డాక్టర్ మార్తా రమేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నిరంజన్, మేడ్చల్ జిల్లాఅధ్యక్షుడు మన్యం, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటనారాయణ, టీపోపాఅధ్యక్షుడు బైరీ, శ్రీనివాసరాజు, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షుడు పాండురంగయ్య, అంజయ్య, నరేందర్, అశోక్, కార్యదర్శి హరి, శివకుమార్, సత్తయ్య, శ్రీనివాస్, రమేష్, సత్యనారాయణ, వెంకటేష్, రఘునాథ్, మధుసూదన్, దామోదర్, ధనుంజయ, శ్రీకాంత్, జయసింహ, రచ్చ శ్రీనివాస్, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న కోలేటి దామోదర్

సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులదే అగ్రభాగం : దామోదర్

బర్కత్‌పుర: సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు అగ్రభాగాననిలిచారని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. ఆదివారం కాచిగూడలోని వైశ్య హాస్టల్ ఆడిటోరియంలో శ్రీసాయి అన్నపూర్ణ ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ షిరిడీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన దామోదర్ మాట్లాడుతూ వ్యాపార, వాణిజ్య రంగాలతోపాటు విద్యారంగంలో కూడా ఆర్యవైశ్యులు ముందడుగు వేస్తున్నారని అన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం చేయూత నందించడంలో ఆర్యవైశ్యులదే పై చేయిగా ఉందని అన్నారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు చకిలం రమణయ్య, కోశాధికారి బండారు కుశలయ్య మాట్లాడుతూ షిరిడీలో రూ.25 కోట్లతో నిత్యాన్నదాన సత్రం నిర్వహిస్తున్నామని, దీనికి దాతలు పూర్తి సహకారం అందించాలని కోరారు. షిరిడీలో నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని వచ్చే సంవత్సరం ఈ సత్రం అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. షిరిడీకి వెళ్లే భక్తుల సౌకర్యార్థం వసతి గృహం, అన్నదాన సత్రం నిర్వహిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు నందకుమార్ దత్తాత్రేయ, ప్రతినిధులు మట్టి సత్యప్రసాద్, కొత్త వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వీరన్న గుట్టపై శ్యామ్‌బాబా మందిరం

లోకల్ గైడ్

కాచిగూడ రైల్వే స్టేషన్ ఎదురుగా వీరన్న గుట్టపై శ్యామ్‌బాబా మందిరం వెలసింది. ఈ మందిరం ప్రాంగణంలోని శ్యామ్‌బాబా వీరభద్రస్వామి, బలరామకృష్ణులు, పార్వతీ పరమేశ్వరులు, సీతారామాంజనేయస్వామి, గణపతి దేవాలయం, నవగ్రహాలు, నల్లపోచమ్మ ఆలయాలు ఉన్నాయి. ఈ దేవాలయం రాష్ట్ర పర్యాటక శాఖ జాబితాలో చేరింది. నిత్యం వందలాది మంది భక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారు.
ఆలయ సమయాలు: శ్యామ్‌బాబా మందిర్‌ను ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు తెరుస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మూసివేస్తారు. తిరిగి సాయంత్రం 4నుంచి రాత్రి 10.30 గంటల వరకు ఈ దేవాలయం తెరిచి ఉంటుంది.
నిత్యన్నదానం: శ్యామ్‌బాబా మందిర్ ప్రాంగణంలో నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. శ్యామ్ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ అన్నదానం జరుగుతోంది. ప్రతిరోజూ మధ్యాహ్నం 12 నుంచి 1.30గంటల వరకు ఈ అన్నదానం చేస్తారు.
ఉచిత యోగా: శ్యామ్‌బాబామందిర్ ప్రాంగణంలో రోజూ ఉదయం 6నుంచి 7.30గంటల వరకు ఉచిత యోగాశిబిరాన్ని నిర్వహిస్తున్నారు.
ఉచిత ఫిజియోథెరపీ కేంద్రం: శ్యామ్‌బాబా మందిర్ ప్రాంగణంలో ఉచిత పిజియోథెరపీ కేంద్రం నిత్యం పనిచేస్తోంది. ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 8గంటల వరకు ఈ ఉచిత పిజియోథెరపి కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చు.

రంగస్థల, జానపద కళలు అభ్యసించిన అభ్యర్థులకు ప్రత్యేక సిలబస్‌లు రూపొందించాలి

దక్కన్ థియేటర్ స్కాలర్స్ అసోసియేషన్

బర్కత్‌పుర : గురుకుల మ్యూజిక్ టీచర్ల నియామకాలపై ప్రత్యేక సిలబస్‌ను రూపొందించాలని దక్కన్ థియేటర్ స్కాలర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ప్రస్తుతం గురుకుల మ్యూజిక్ టీచర్ల పోస్టుల భర్తీలో సంగీతానికి సంబంధించిన సిలబస్ మాత్రమే రూపొందించారని, దీంతో రంగస్థలం, జానపద కళలు అభ్యసించిన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారని వారన్నారు. సంగీతం, రంగస్థలం, జానపద కళలకు వేర్వేరుగా సిలబస్‌లు రూపొందించి పరీక్షలు నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు గోపికృష్ణ, నేతలు దీనబంధువు, మారయ్య, అరుణ్‌కుమార్, పి.మధు, వంశీ కృష్ణ తదితరులు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 236 గురుకుల మ్యూజిక్ టీచర్ పోస్టులు టీఎస్‌పీఎస్‌సీ ద్వారా భర్తీ చేస్తున్నారని, సెప్టెంబర్ 1న ఈ పోస్టుల భర్తీకి పరీక్షలు జరగనున్నవని వారన్నారు. మ్యూజిక్ టీచర్ పోస్టులలో సంగీతం, రంగస్థల, జానపద కళలు అభ్యసించిన వారిని ప్రభుత్వం అర్హులు ప్రకటించిందని, సిలబస్ మాత్రం రూపొందించలేదని వారు ఆరోపించారు. దీనిపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆశ్రయించామని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వేర్వేరుగా సిలబస్‌లు రూపొందించి పరీక్షలు నిర్వహించాలని, ఈ విషయంలో సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని జానపద, రంగస్థల కళాకారులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఇంటర్నేషనల్ హెల్త్ కేర్ సెంటర్ భారతరత్న మదర్ థెరిసా జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం వివిధ అవార్డులను పలు రంగాల్లో సేవలు చేసిన వారికి ప్రదానం చేశారు. బర్కత్‌పురకు చెందిన సంఘసేవకురాలు దేవిరెడ్డి విజితారెడ్డికి 2017 మదర్ థెరిసా అవార్డును అందజేశారు. మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య, ఎమ్మెల్సీ పి.సుధాకర్‌రెడ్డి, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ చేతుల మీదుగా విజితారెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఈ అవార్డు ఆమెకు వచ్చింది.

గానసభకు బాలసాయిబాబా విరాళం

చిక్కడపల్లి: ప్రసిద్ధి చెందిన కళావేదిక త్యాగరాయగానసభ ప్రధాన ఆడిటోరియం ఏసీ హాల్‌గా తీర్చిదిద్దడానికి కర్నూలు బాలసాయిబాబా విరాళం ప్రకటించారని గానసభ అధ్యక్షులు కళా జనార్దనమూర్తి తెలిపారు. ఆదివారం ఆయన గానసభలో మాట్లాడుతూ ఏసీహాల్‌గా తీర్చిదిద్దడానికి అయ్యే ఖర్చును భరిస్తామని బాలసాయిబాబా తెలిపినట్లు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా త్యాగరాయగానసభ ప్రసిద్ధి చెందుతున్న నేపధ్యంలో విరాళాన్ని ప్రకటించడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఒక్రతుండా.. దండాలయ్యా..

గణేశ్ విగ్రహాల వద్ద ప్రజాప్రతినిధుల పూజలు

బాపూనగర్‌లో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ పద్మావతిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు విజయకుమార్‌గౌడ్

బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు పార్కులో వినాయక విగ్రహం వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు

అంబర్‌పేట నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వాడవాడలా కొలువుదీరిన గణనాథుల వద్ద మంత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పూజలు నిర్వహించారు. ఒక వైపు వర్షం అడ్డంకిగా మారినా మండపాల నిర్వాహకులు విస్తృతమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించిన మూడో రోజు గణనాథులు ఘనంగా పూజలందుకున్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వెంకటేష్, వార్డు కమిటీ సభ్యులు నరేష్ తదితరులు

జీవీఆర్ క రాటే అకాడమీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న జీఎస్‌గోపాల్‌రెడ్డి

జోన్‌బృందం: అంబర్‌పేట నియోజకవర్గంలో వివిధ వినాయక మండపాల వద్ద నిర్వాహకులు ఆదివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీ అసోసియేషన్ ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ, ప్రభుత్వసలహాదారు జి.వివేక్, టీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు ఎక్కాల చైతన్య కన్నా, గరిగంటి శ్రీదేవీ రమేష్, వి.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు, అసోసియేషన్ నేతలు శేషు నారాయణ, లక్ష్మణ్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, టీఆర్ఎస్ నేతలు ఎక్కాల కన్నా తదితరులు పూజలు చేశారు.

- చప్పల్‌బజార్‌లోని యంగ్‌మెన్ అసోసియేషన్ ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, టీపీసీసీ కార్యదర్శి బండ సూరి తదితరులు పూజలు నిర్వహించారు.
- ఇందిరానగర్‌లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద మాజీ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ నగర ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్ పూజలు నిర్వహించారు.
- నింబోలిఅడ్డా కాచి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గోల్నాక డివిజన్ మాజీ కార్పొరేటర్ కాలేరు వెంకటేష్, డివిజన్ వార్డు కమిటీ సభ్యులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.
- అంబర్‌పేట డివిజన్ బాపూనగర్‌లో యంగ్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డి, అంబర్‌పేట డివిజన్ టీఆర్ఎస్ నాయకుడు విజయకుమార్‌గౌడ్‌లు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చలం, వీరేశంగౌడ్, ఆనంద్, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- అహ్మద్‌నగర్‌లో పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ పులి జగన్ పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జి.మల్లేష్‌యాదవ్, సింగజోని శ్రీనివాస్, గణేష్, బాల్‌రాజ్‌గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నింబోలిఅడ్డాలో బీజేపీ నేతల పూజలు

ఇందిరానగర్‌లో వినాయక మండపం వద్ద పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ ఉమాదేవి

తిరుమలనగర్‌లో చిన్నారుల ఆటాపాట

నింబోలి అడ్డాలో మట్టి వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం

అహ్మద్‌నగర్‌లో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పులి జగన్

ఛేనెంబర్ చౌరస్తాలో వరదనీటి పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పద్మావతిరెడ్డి, అధికారులు

వరదనీటి సమస్య పరిష్కారానికి శాశ్వతచర్యలు : కార్పొరేటర్

రాంనగర్: ఛేనెంబర్ చౌరస్తాలో వరదనీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డి తెలిపారు. ఛేనెంబర్ చౌరస్తాలో కొంతకాలంగా నెలకొన్న వరదనీటి సమస్యను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ సర్కిల్-16 అధికారులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఛేనెంబర్ చౌరస్తాలో వరదనీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీంతో కార్పొరేటర్ ఈ సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని జోనల్ కమిషనర్, డీఎంసీలకు ఫిర్యాదుచేయగా ఆదివారం జీహెచ్ఎంసీ సెంట్రల్ ఎమర్జెన్సీ సిబ్బంది, మాన్‌సూన్ టీమ్‌లు వరద నీరు నిలవకుండా రోడ్డును తవ్వి మ్యాన్‌హోల్ ద్వారా నీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టేలా కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎఈ వెంకటేశం, అధికారులు రవి, లక్ష్మణ్, చేతన్, ఉదయ్, టీఆర్ఎస్ నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అహ్మద్‌నగర్‌లో రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ పులి జగన్

ముంపుప్రాంతాలను పరిశీలించిన పులి జగన్

అంబర్‌పేట : శనివారం రాత్రి అంబర్‌పేటలో కురిసిన భారీ వర్షానికి డివిజన్‌లోని పలు బస్తీల్లో రోడ్లపై నీరు నిలిచిపోయింది. ఆదివారం వర్షం కురిసిన అహ్మద్‌నగర్, ప్రేమ్‌నగర్, పటేల్‌నగర్ తదితర ప్రాంతాలను అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ పులిజగన్ పరిశీలించారు. వర్షం నీరు రోడ్డుపై నిలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మల్లేష్‌యాదవ్, సింగజోగి శ్రీనివాస్, బాబుమియా తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ చందా ఇవ్వనందుకు వ్యక్తిపై దాడి

అంబర్‌పేట: వినాయక చవితి సందర్భంగా గణేశ్ విగ్రహానికి అడినంత చందా ఇవ్వలేదని ఓ వ్యక్తిపై మండప నిర్వాహకుడు దాడికి పాల్పడిన సంఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఏపీ.ఆనంద్‌కుమార్ వివరాల ప్రకారం. పటేల్‌నగర్‌లో నివాసముంటున్న రాములు సివిల్ కాంట్రాక్టర్. అదే ప్రాంతానికి చెందిన లక్ష్మణ్‌రావు అలియాస్ బబ్లు, రాఘవ అనే వ్యక్తులు వినాయక మండపం పటేల్‌నగర్‌లోఏర్పాటు చేశారు. వారు రాములు వద్దకెళ్లి ఏదైనా ఒక రోజు అన్నదానం కానీ, వినాయకుడి నిమజ్జనంరోజు ఏర్పాట్లుకానీ చేయాలని కోరారు. రాములు తన వద్ద అంత డబ్బు లేదని రూ.1.116 ఇవ్వగలుగుతానని చెప్పాడు. బబ్లు, రాఘవులు అడినంత డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాములు నిరాకరించడంతో శనివారం రాత్రి వారు అతనిపై దాడి చేశారు. రాములు ఫిర్యాదు మేరకు ఎస్ఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. దాడికి పాల్పడిన వారిలో బబ్లూను అరెస్టు చేశారు. రాఘవ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 97036 18721
చంద్రమోహన్ : 9985400064

భక్తిశ్రద్ధలతో మహా చండీహోమం

చిక్కడపల్లి: బాగ్‌లింగంపల్లి సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటైన వినాయకమండపంలో ఆదివారం మహా చండీహోమం నిర్వహించారు. నవగ్రహ దత్తాత్రేయ, సాయినాథ మహాగణపతి హోమ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో ఆలయ వైస్‌ఛైర్మన్ ముష్యం రామ్మోహన్‌రావు, వ్యవస్థాపక వైస్‌ఛైర్మన్ పెద్దోల్ల గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మరాజుగౌడ్, కోశాధికారి, కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, దేవాలయం మేనేజర్ విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ టి.అనిల్‌కుమార్

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

బర్కత్‌పుర: కాచిగూడలోని సాయికృష్ణ సూపర్ స్పెషాలిటీ న్యూరో ఆస్పత్రిలో ఆదివారం వెన్ను ముక, కీళ్లనొప్పులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. నగరం నలుమూలల నుంచి దాదాపు 600మంది పరీక్షలు చేయించుకొని మందులు తీసుకున్నారు. ఆస్పత్రి ఎండీ డాక్టర్ టి.వి.శ్రీనివాస్ మాట్లాడుతూ వెన్నుముక, కీళ్లనొప్పుల వ్యాధులకు సంబంధించి నిర్వహించిన వైద్యశిబిరానికి మంచి స్పందన వచ్చిందని అన్నారు. నగరంలోని చాలామంది వెన్నుముక వ్యాధులతో బాధపడుతున్నారని వారికి ఉపయోగపడేవిధంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటుచేశామని తెలిపారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కీళ్ల, ఎముకల వ్యాధిగ్రస్తులు వెంటనే వైద్యం పొందాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.జైపాల్‌రెడ్డి, డాక్టర్ ఎస్ఎ.జలీల్ తీర్మాని, డాక్టర్ టి.అనిల్‌కుమార్, డాక్టర్ సారంగ్ బాకలె, డాక్టర్ ఆర్.శ్రీధర్‌రెడ్డి రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.

ట్రాఫిక్ పోలీసుల తనిఖీలో అపశ్రుతి

- హోంగార్డును ఢీకొట్టిన ద్విచక్ర వాహనదారుడు
- తనను పోలీసులు చితకబాదారని బాధితుడి ఫిర్యాదు
- కాచిగూడ పీఎస్‌లో ఇరువురిపై కేసు నమోదు

ట్రాఫిక్ పోలీసులు కొట్టిన దెబ్బను చూపిస్తున్న వాహనదారుడు షాహిద్

గాయపడిన హోంగార్డు

బర్కత్‌పుర: ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో అపశ్రుతి, ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకుడిని ఆపేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రయత్నించగా ఆ వాహనదారుడు పోలీసులను తప్పించుకుని వెళ్లే ప్రయత్నం చేశాడు. దీంతో అదుపుతప్పి హోంగార్డును ఢీకొట్టడంతో అతనికి గాయాలయ్యాయి. ఇరువురిపై కేసులు నమోదైన ఘటన కాచిగూడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం సృష్టించింది. సంతోష్‌నగర్ మాదన్నపేటకు చెందిన మహ్మద్‌షాహిద్ (21) ఆదివారం మధ్యాహ్నం విద్యానగర్ వెళ్లడానికి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. నింబోలిఅడ్డ వద్ద కాచిగూడ ట్రాఫిక్ ఎస్ఐ రాంరెడ్డి, కానిస్టేబుల్, హోంగార్డు సురేష్‌కుమార్ వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన షాహిద్‌ను ఆపే ప్రయత్నం చేశారు. అయితే ట్రాఫిక్ పోలీసుల నుంచి తప్పించుకోవడాని షాహిద్ ప్రయత్నించి హోంగార్డు సురేష్‌కుమార్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో హోంగార్డు ఎడమ కాలికి తీవ్ర గాయామైంది. పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ ట్రాఫిక్ హోంగార్డు కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. అయితే షాహిద్ కూడా తనను ఎస్ఐ రాంరెడ్డి ట్రాఫిక్ పీఎస్‌కు తీసుకెళ్లి చితకబాదాడంటూ కాచిగూడ పోలీసులకు ఫిర్యాదుచేశాడు. ట్రాఫిక్ పోలీసులు కొట్టారని తన ఫిర్యాదులో షిహిద్ ఆరోపించారు. తనపై దురుసుగా ప్రవర్తించారని షాహిద్ అన్నారు. తనను చితకబాదిన ఎస్ఐ రాంరెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. స్పందించిన కాచిగూడ పోలీసులు ఇద్దరు ఫిర్యాదులు స్వీకరించి ఇరువురిపై కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు సీఐ కొత్తపల్లి సత్యనారాయణ వెల్లడించారు.

నిమ్మల సతీష్‌ను సత్కరిస్తున్న హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

నిమ్మల సతీష్‌కు హోంమంత్రి అభినందన

బర్కత్‌పుర: రాష్ట్ర సాంస్కృతిక విభాగం నిర్వహించిన ఛాయచిత్ర పోటీల్లో బెస్ట్ ఫొటోగ్రాఫీ అవార్డు సాధించిన బర్కత్‌పురలోని అరుణా స్టూడియో అధినేత నిమ్మల సతీష్‌ను రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి ఆదివారం సత్కరించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సతీష్ సీఎం కేసీఆర్‌పై తీసిన ఫొటోకు అవార్డు వచ్చిన విషయం విదితమే. బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద పూజలు నిర్వహించడానికి వచ్చిన నాయిని నర్సింహారెడ్డి కాలనీ అసోసియేషన్ విజ్ఞప్తిమేరకు నిమ్మల సతీష్‌ను సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎక్కాల చైతన్య కన్నా, గరిగంటి శ్రీదేవీ రమేష్, వి.శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ నేతలు ఎక్కాల కన్నా, దేవిరెడ్డి విజితారెడ్డి పాల్గొన్నారు.

'కళలు జాతీయతకు దర్పణాలు'

చిక్కడపల్లి: కళలు జాతీయతకు దర్పణాలు అని వక్తలు అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో దేశవిదేశాల మధ్య కళలు, కళాకారులు సాంస్కృతికవారధులుగా నిలుస్తారన్నారు. కల్పశ్రీ ఫర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ ట్రస్ట్(కర్నాటక) ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో ఆదివారం కల్పశ్రీ అంతర్జాతీయ నృత్యోత్సవం-2017 ఘనంగా జరిగింది. కార్యక్రమంలో కూచిపూడి నాట్యకళాకారిణి, నాట్యాచారిణి పద్మశ్రీ డా. శోభానాయుడు మాట్లాడుతూ కర్నాటకకు చెందిన యువ నృత్యకళాకారుడు సుజేంద్రబాబు మూడు దశాబ్దాలుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నృత్యోత్సవాలు నిర్వహించడం భారతీయ నాట్యరంగం గర్వించదగ్గ అంశమన్నారు. యువకళావాహిని అధ్యక్షుడు నాగేశ్వరరావు, కూచిపూడి నృత్యగురువులు వాణీ రమణ, లక్ష్మీశంకర్, సీనియర్ పాత్రికేయులు రత్నాకరశర్మ అతిథులుగా పాల్గొన్న వేడుకల్లో కళాకారులకు ప్రశంసాపత్రాలను బహూకరించారు. చిన్నారి నృత్యకళాకారులు చలసాని రోహిత్, అక్షరల వ్యాఖ్యానం ఈ వేడుకలకు ఆకర్షణగా నిలిచింది.

న్యూనల్లకుంటలో కూలిన చెట్టును తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

యుద్ధప్రాతిపదికన కూలిన చెట్లు తొలగింపు

బర్కత్‌పుర: నగరంలో భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల చెట్లు నేలకూలే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లకుంట కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవీ రమేష్ సూచించారు. ఆదివారం న్యూనల్లకుంటలోని షిరిడి సాయి రెసిడెన్సీ వద్ద రోడ్డుపై కూలిపోయిన భారీ వృక్షాన్ని జీహెచ్ఎంసీ ఎమర్జెన్సీ సిబ్బందితో తొలగించారు. చెట్లు కూలిపోవడంతో స్థానికులు కార్పొరేటర్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న గరిగంటి శ్రీదేవీ జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రంగంలోకి దిగిన జీహెచ్ఎంసీ సిబ్బంది రోడ్డుకు అడ్డంగా ఉన్న వృక్షాన్ని తొలగించారు. చెట్లకొమ్మలను తొలగించడంతో రాకపోకలు సజావుగా సాగాయి. శ్రీదేవీ రమేష్ మాట్లాడుతూ వర్షాల వల్ల కొన్ని ప్రాంతాలలో భారీ వృక్షాలు నెలకూలుతున్నాయన్నారు. భారీ వృక్షాలు ఉన్న ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వార్డు కమిటీ సభ్యులు కె.శ్యామ్, స్థానికులు సుబ్రహ్మణ్యశర్మ, చంద్రశేఖర్‌రావు, శ్రీనివాసరావు, అశోక్, ఎల్లేష్, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, భారతి పాల్గొన్నారు.

'సామర్థ్యాలను సరికొత్త రీతిలో వినియోగించుకోండి'

చిక్కడపల్లి: పరిస్థితులకు అనుగుణంగా తమ వైఖరి మార్చుకోవడానికి, శక్తిసామర్థ్యాలను వినియోగించుకోవడానికి మైండ్ రీప్రోగ్రామింగ్ చేసుకోవడం అవసరమని ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డా.హిప్నో కమలాకర్ అన్నారు. ఆదివారం ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్-ఇండియా ఆధ్వర్యంలో రీప్రోగ్రామింగ్ యువర్ మైండ్ ఫర్ సక్సెస్ విత్ ఎన్ఎల్‌పి(న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామింగ్) అనే అంశంపై అశోక్‌నగర్ చౌరస్తాలోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఉచిత శిక్షణ నిర్వహించారు. విలువలకు తిలోదకాలు ఇవ్వకుండా మానవ సంబంధాల పట్ల జాగరూకత వహిస్తూనే బూజుపట్టిన భావాలను, నమ్మకాలను అనుసరిస్తున్న విధానాలను మార్చుకోవాలన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు ప్రొ.లక్ష్మణ్.గడ్డం, వి.రఘునాథ్, ఇస్మాయిల్, కాంత్రి చైతన్య, రాజు

'2, 3 తేదీల్లో జాతీయ సదస్సు'

నల్లకుంట: ప్రజాఉద్యమాలపై ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు దశాబ్ది హక్కుల ఉద్యమ ప్రస్థానంలో ప్రజాస్వామిక హక్కుల సమన్వయ సంస్థ (సీడీఆర్‌వో), పౌర హక్కుల సంఘం (సీఎల్‌సీ) నేతలు వెల్లడించారు. ఆదివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో విలేకరుల సమావేశంలో సీడీఆర్‌వో, సీఎల్‌సీ నేతలు ప్రొఫెసర్ లక్ష్మణ్.గడ్డం, వి.రఘునాథ్, క్రాంతి చైతన్య, ఇస్మాయిల్, ఎం.పి.రాజు మాట్లాడారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాల మూలంగా పది సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తంగా సుమారు 3లక్షల 21వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. సీడీఆర్‌వో ద్వారా దేశంలో బలమైన హక్కుల ఉద్యమాన్ని నిర్వహించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆ లక్ష్యంతో ఈ దశాబ్ధి సీడీఆర్‌వో సమావేశాలను సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జాతీయ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2, 3న జరిగే జాతీయ సదస్సులో ఆదివాసీ మహిళలపై రాజ్యహింస, ప్రజా ఉద్యమాలపై అణచివేత న్యాయవ్యవస్థ, జాతీయ ఉద్యమాలు-రాజ్యం అణచివేత, హక్కుల ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేత, పత్రిక స్వేచ్ఛ, రాజ్యనిర్బంధం, పౌర ప్రజాస్వామిక హక్కుల ఉద్యమాలు, కార్యచరణ, హిందూఫాసిజం, దళితులు, మైనారిటీలు తదితర అంశాలపై జరిగే జాతీయ సదస్సులో సోనిసోరీ, క్రాంతి చైతన్య, గౌతమ్ నవలాఖ, బేలాబాటియా, ప్రొఫెసర్ హరగోపాల్, మాలినీ సుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ ఆనంద్ తెల్‌తుంబ్డె పాల్గొంటారన్నారు. సెప్టెంబర్ 3న డాక్టర్ రామనాథం సంస్మరణ సభ, తర్వాత బహిరంగ సభ జరుగుతుందని వివరించారు.

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)
చార్మినార్ జోన్ పరిధిలోని సమస్యలను పై నెంబర్లకు ఫోన్ చేసి తెలపవచ్చు
రాజేంద్రనగర్ 9985411065
చార్మినార్/పహాడిషరీఫ్ 98484 15181
చాంద్రాయణగుట్ట 80084 95517
మదీన 99486 61189
హసన్‌నగర్ 9393363212

లోకల్ గైడ్

ఫలక్‌నుమా రైతుబజార్‌లో కూరగాయల ధరలు

చాంద్రాయణగుట: ఫలక్‌నుమా రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు) ఈ విధంగా ఉన్నాయి. ఈ రోజు ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయని రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ ముజీబుద్దీన్ ఖాన్ తెలిపారు.

బీట్‌రూట్ 21, కాకరకాయ 21, సొరకాయ 15, వంకాయ 28, క్యాబేజీ 15, క్యాప్సికమ్ 28, క్యారెట్ (లోకల్) 23, క్యారెట్ (బెంగుళూరు) 43, గోబిపువ్వు 19, గోరుచిక్కుడ 18, చామగడ్డ 28, దోసకాయ 13, దొండకాయ 15, మునగకాయలు 28, ఉల్లిగడ్డ 25, చిక్కుడుకాయ 43, బిన్నీస్ (నెం.1) 33, పచ్చిమిర్చి 21, మామిడికాయ 23, ఉల్లి పొరక 33, అరటికాయ 9, కీర 13, బెండకాయ 15 ఆలుగడ్డ 16, బూడిద గుమ్మడికాయ 11, ముల్లంగి 9, బీరకాయ 18 పొట్లకాయ 13, నిమ్మకాయలు 22-24 (డజన్), టమోట 43, కంద గడ్డ 19.

ఆధ్యాత్మిక సమాచారం...

చాంద్రాయణగుట: లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిని మహంకాళి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు అభిషేకం, 7 గంటలకు కుంకుమార్చన, 7-30 గంటలకు మహా హారతి, మధ్యాహ్నం 1 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని, ఆలయ నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 6-30 గంటలకు కుంకుమార్చన, 7-30 గంటలకు హారతి, 8-30 గంటల వరకు ప్రత్యేక పూజలు ఉంటాయి.

● అక్కన్నమాదన్న శ్రీ మహంకాళి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు అభిషేకం, ప్రత్యేక అలంకరణ, 9 గంటలకు మహా హారతి, 11 గంటలకు అర్చనలు, తీర్థ ప్రసాదాలు తిరిగి సాయంత్రం 6 గంటలకు అర్చన, 7 గంటలకు హారతి, 7-30 గంటలకు పవలింపు సేవ ఉంటాయి.

రాజేంద్రనగర్: బుద్వేల్ శివాంజనేయస్వామి దేవాలయంలో ప్రతి శనివారం రాత్రి 9 గంటల నుంచి 10-30 గంటల వరకు భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అంతేకాకుండా ప్రతి ఏకాదశి, అమావాస్య, పౌర్ణమి రోజులలో భజనలు ఉంటాయి. ప్రతి శనివారం దేవాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

బ్యాండ్ మేళాలకు భలే గిరాకీ

చాంద్రాయణగుట్ట: గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బ్యాండ్‌మేళాల బృందాలకు ఉపాధి లభిస్తోంది. శుభకార్యాలు, పండుగల సమయంలో తప్ప ఇతర సమయాల్లో పని దొరకక ఇబ్బందులు ఎదుర్కొనే బ్యాండ్‌మేళాలకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు కాసుల పంట కురిపిస్తున్నాయి. వివిధ రకాల బ్యాండ్‌లు వాయిస్తూ యువకులు, మండపాల నిర్వాహకులను ఆకట్టుకుంటూ వ్యాపారాలు జోరుగా సాగిస్తున్నారు. పండుగల్లో ప్రత్యేక స్థానం కలిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో 11 రోజులపాటు ఘనంగా పూజలందుకున్న బొజ్జ గణపయ్య నిమజ్జన ఉత్సవాల్లో బ్యాండ్‌మేళాల చప్పులతో, సంతోషాలతో నృత్యం చేస్తూ ఘనంగా వీడ్కోలు పలకడానికి మండప నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. దీంతో ఛత్రినాక, లాల్‌దర్వాజ, గౌలిపురా, అలియాబాద్, ఉప్పుగూడ, లలితాబాగ్, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట తదితర ప్రాంతాలలో బ్యాండ్ దుకాణాల నిర్వాహకులు బిజీబిజీగా ఉంటున్నారు.

ఆకట్టుకునేందుకు వినూత్న ప్రయత్నాలు

బ్యాండ్ నిర్వాహకులు తమ వ్యాపారాన్ని జోరుగా సాగించుకోవడానికి కళాకారులకు అన్నింట్లో శిక్షణలు ఇస్తూ సిద్ధం చేస్తున్నారు. అంతేకాకుండా జల్సా, తీన్

మార్, దాయార్, మార్ష్, యాదవ్ తదితర బ్యాండ్ వాయిస్తూ వారిని ఆకట్టుకుంటున్నారు. ఒకేరీతిలో కళాకారులకు జన్స్ ప్యాంట్లు, దుకాణం పేరుతో ముద్రించిన టీ షర్టులు వేస్తూ ఆకట్టుకుంటున్నారు.

డీజేలు బంద్.. బ్యాండ్‌మేళాల హుషార్

ప్రజలు డీజేలు మోగిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఫిర్యాదుల మేరకు నగర పోలీసులు శుభకార్యాలు, పండుగల్లో డీజేలను నిషేధించడంతో తమదైన శైలిలో ఊరేగింపులు తీస్తున్న యువకులు, మండపాల నిర్వాహకులు బ్యాండ్ మేళాల బృందాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో డిమాండ్ పెరగడంతో ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని మండపాల నిర్వాహకులు, యువకులు వాపోతున్నారు.

సీజన్‌లోనే సంపాదన...

శుభాకార్యాలు, పండుగల సమయాల్లోనే మాకు గిరాకీ లభిస్తుందని బ్యాండ్‌మేళాల నిర్వాహకులు అంటున్నారు. ఇతర సమయాల్లో పూట గడవడం కూడా కష్టంగా మారుతుందని, సీజన్‌లో ఒక్కో కళాకారుడికి రూ.వెయ్యి నుంచి రూ.3 వేల వరకు దొరుకుతాయి. గత సంవత్సరం లభించిన గిరాకీ ఈయేడు లభించడంలేదు.

బ్యాండ్ ఉంటే మస్త్ మజా...

గణేష్ నిమజ్జన సమయంలో తమ బొజ్జ గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలకడానికి ఊరేగింపులో బ్యాండ్ ఉంటే భలే మజాగా ఉంటుంది. స్నేహితులతో కలిసి నృత్యాలతో సంతోషంగా గడుపుతాం.

-జగన్‌మోహన్, గణేష్ మండప నిర్వాహకుడు

పత్తికుంటలో నిమజ్జన ఏర్పాట్లు శూన్యం

ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీధర్

పత్తికుంటలో నిమజ్జనానికి ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో ఇబ్బందులు పడ్డ భక్తులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ పత్తికుంటలో ఎలాంటి నిమజ్జన ఏర్పాట్లు చేయకపోవడం పట్ల రాజేంద్రనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు వై.శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 3వ తేదీన రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ.విజయలక్ష్మీ అధ్యక్షతన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సమక్షంలో పత్తికుంట, పల్లెచెరువల వద్ద నిమజ్జనం జరిగే మూడవ రోజునుంచే పత్తికుంట, పల్లెచెరువుల వద్ద లైట్లు, అమర్చి షెడ్డు వేయాలని, సిబ్బందిని నియమించాలని, బారికేడ్లు ఏర్పాటు చేయాలని గణేశ్ ఉత్సవ సమితి సూచించిందని అయినా అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం బాదాకరమన్నారు.

ఆదివారం పత్తికుంటలో వినాయకులను నిమజ్జనం చేయడానికి వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఐదవ రోజు నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

బస్తీల్లో పారిశుధ్య సమస్యలు

షాహిన్ నగర్ ప్రధాన రహదారిపై పేరుకుపోయిన చెత్త

పహాడిషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాం కాలనీ న్యూబాబానగర్, వాదియె హుదా, వాదియె హదీస్, ఎర్రకుంట, తూర్ కాలనీ, సాదత్ కాలనీ తదితర బస్తీలలో చెత్త పేరుకుపోవడం మురుగునీరు జనవాసాల మధ్య నిలువడంతో ప్రజలు విష జ్వరాల భారిన పడుతున్నా జల్‌పల్లి మునిసిపాలిటీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయా బస్తీల ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ 10 శాతం కూడా లేదు. దీంతో మురుగునీరు జనవాసాల మధ్య నుంచి పారుతోంది. వాహనాలు వెళుతుండడంతో గుంతలు ఏర్పడి మురుగునీరు నిలువడంతో దోమలు వృద్ధి చెంది కాటు వేయడం వల్ల చిన్నారులు ఎక్కువ శాతం మలేరియా, డెంగీ వ్యాధుల బారిన పడుతున్నారు. మునిసిపాలిటీ పరిధిలోని కొన్ని బస్తీలలో ప్లాట్లు కొనుగోలు చేసి దానిలో స్క్రాప్, ప్లాస్టిక్ గోదాములు ఏర్పాటు చేయడం మరి కొన్ని దాంట్లో పిచ్చిమొక్కలు లేవడం మరి కొన్ని బస్తీలలో మురుగునీరు వెళ్లేమార్గం లేకపోవడంతో దోమలు వృద్ధి చెంది కాటు వేయడంతో మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రులలో దోమల కాటు వల్ల విష జ్వరాల బారిన పడుతున్న రోగుల సంఖ్య అధికంగా ఉంది. దానికి తోడు చెత్త తరలించకపోవడంతో కూడా దోమలు వృద్ధి చెందుతున్నాయని ప్రజలు వివిధ పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. శ్రీరాం కాలనీలో కాలుష్య జలాలు జనవాసాల మధ్య నుంచి వెళ్ళడంతో పాటు పందులు సంచారం వల్ల కూడా దోమలు వృద్ధి చెంది కాటు వేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీలను తొలగించి మున్సిపాలిటీగా మార్చినప్పటి నుంచి సమస్యలు పెరిగిపోయాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మునిసిపాలిటీ అధికారులు ఎంపీ, ఎమ్మెల్యేతో మాట్లాడి నిధులు మంజూరు చేయించి ప్రజలు దోమల కాటు వల్ల అనారోగ్యాల బారిన పడకుండా నిధులు మంజూరు చేయించి ఫాగింగ్ యంత్రాల ద్వారా దోమలు వృద్ధి చెందకుండా నివారించాలి.జల్ పల్లి మునిపాలిటీలో ఫాగింగ్ యంత్రాలు ఉన్నప్పటికి ఫలితం లేకుండా పోయింది. ఫాగింగ్ అప్పుడప్పుడు మాత్రమే చేస్తున్నారు. దోమలు మరిణించడంలేదు.

కస్తూర్బా ట్రస్టులో ఉచిత వైద్యశిబిరం

నార్సింగ్: హైదర్షాకోట్‌లోని కస్తూర్బా గాంధీ అనాథ ఆశ్రమంలో గాంధీ మెడికల్ కళాశాల 2014 బ్యాచ్ డాక్టర్లు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆశ్రమంలోని చిన్నారులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డెమ్మటాలజిస్టులు డాక్టర్ అమృతా డాక్టర్ ప్రేమ్‌జ్యోతి, చిల్డ్రన్ స్పెషలిస్టు డాక్టర్ మహేష్, గైనకాలజిస్టులు డాక్టర్ అనీతా, డాక్టర్ శిరీషాలు వైద్యపరీక్షలు నిర్వహించారు. అంతేకాకుండ 150 మంది విద్యార్థులకు అవసరమైన స్నానం సబ్బులు, బట్టల సబ్బులు, బిస్కట్‌లు టూత్‌పేస్టులు, సానిటరి న్యాప్కిన్స్‌లను అందజేశారు.

వాలీబాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ జోనల్ స్థాయి పాఠశాల వాలీబాల్ సెలక్షన్స్‌లో శంషాబాద్ మండలం చిన్న గోల్కొండ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ప్రదమ స్థానంలో నిలిచారు. మొయినాబాద్ మండలం చిల్కూర్ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. రంగారెడ్డిజిల్లా స్కూల్ గేమ్స్ రాజేంద్రనగర్ జోనల్ కార్యదర్శి బి.కిష్టయ్య ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన వాలీబాల్ సెలక్షన్‌లలో రాజేంద్రనగర్, గండిపేట్, శంషాబాద్, మొయినాబాద్ మండలాలకు చెందిన 62 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. జోనల్ స్థాయిలో జరిగిన సెలక్షన్‌లలో 12 మంది వాలీబాల్ క్రీడాకారులను ఎంపిక చేసినట్లు జోనల్ కార్యదర్శి బి.కిష్టయ్య తెలిపారు. వీరు త్వరలో జరుగనున్న రంగారెడ్డిజిల్లా స్థాయి సెలక్షన్స్‌లలో పాల్గొంటారన్నారు.

క్రీడలు మానసిక వికాసానికి దోహద పడుతాయి : గౌరిగారి సతీష్

క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు కళాశాల అసోసియేషన్ గౌరవ అద్యక్షుడు గౌరీగారి సతీష్ అన్నారు. వాలీబాల్ సెలక్షన్‌లలో అద్భుత ప్రతిభ కనిబరిచిన క్రీడాకారులకు అత్తాపూర్ గౌతం మోడల్ స్కూల్ కరస్పాండెంట్ అశోకతో కలసి ఆయన బహుమతులను అందజేశారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలో తప్పని సరిగా క్రీడాపోటీలలో పాల్గొనాలన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం కోసం క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు.

చాదర్‌ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్‌లో ఆదివారం స్టార్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే బెల్టుల పోటీలలో పాల్గొని బ్లాక్ బెల్ట్ గెలుచుకున్న 45 సంవత్సరాల అహ్మద్‌సాదీ

- పహాడీషరీఫ్

ఫొటో మీది... ప్రచురణ మాది..

మీ ప్రాంతంలోని ఎలాంటి సమస్యలనైనా ఆంధ్రజ్యోతి ద్వారా అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలంటే 9010953101 వాట్సప్ నెంబర్‌కు ఫొటోలతో పాటు మీ పేరు రాసి పంపండి. వాటి పరిష్కారానికి మేము కూడా అధికారులతో మాట్లాడుతాం.

- చార్మినార్ జోన్

పాతనగరంలో నవరాత్రి ఉత్సవాలు

అక్కన్న మాదన్న మహంకాళీ దేవాలయంలో ఏర్పాటు చేసిన గణపయ్యకు పూజలు చేస్తున్న భక్తులు, ఛత్రినాకలో మాజీ మంత్రి కృష్ణాయాదవ్‌ను సన్మానిస్తున్న మండప నిర్వాహకులు, ఛత్రినాక మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో గణనాధున్ని వద్ద గణపతి హోమం చేస్తున్న భక్తులు

చాంద్రాయణగుట్ట: హిందువులు ఐక్యమత్యంగా నిర్వహించుకునే గణేశ్ నవరాత్రి ఉత్సవాలు పాత బస్తీలో కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. వాడ వాడల వెలసిన గణేశ్ మండపాలను నిర్వాహకులు విషేషంగా అలంకరిస్తు రంగు రంగుల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తు భక్తులను ఆకట్టుకుటున్నారు. వేదపండితుల మంత్రోచ్చరణల మద్య గణనాదులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తు మొక్కులు తీర్చుకుంటున్నారు. ఛత్రినాక మిత్ర యువజన సంఘం ఆద్వర్యంలో 50వ వార్షిక గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో ఆదివారం ఉదయం గణపతి హోమం నిర్వహించి మధ్యాహ్నం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండప నిర్వాహకులు ఎస్.పి క్రాంతికుమార్, బి.వరుణ్, టి.రవికిరణ్, భరద్వాజ్, అమరేందర్, విఘ్నేశ్ తదితరులు పాల్గొన్నారు. ఛత్రినాక చౌరస్తాలో ఏర్పాటు చేసిన గణనాధుడికి శనివారం రాత్రి మాజీ మంత్రి సి.క్రిష్ణాయాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి భజన కార్యకర్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంబారే దినేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజన్నబావిలో నిమజ్జనాలు

బోజ్జగణపయ్యకు మూడు రోజుల పాటు పూజలు నిర్వహించి ఆదివారం రాజన్నబావిలో నిమజ్జనం చేశారు. తమ ఇళ్లలో ఏర్పాటు చేసుకున్న గణ నాథులతో పాటు పిల్లలు బస్తీలలో ఏర్పాటు చేసి వినాయకులను ఆదివారం రాజన్నబావిలో నిమజ్జనం చేశారు. గణపతి నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు తీసుకుని అదనపు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసారు. పూజ సామాగ్రిని బావిలో వేయకుండ బయట ఏర్పాటు చేసిన డమ్రులలో వేయాలన్నారు.

రాజేంద్రనగర్‌లో...

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బస్తీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో కొలువుదీరిన గణపయ్యలకు భక్తులు ప్రతి రోజు సాయంత్రం వేళలలో భజనలు, పూజలు చేస్తున్నారు. పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, కార్పొరేటర్‌లు కోరని శ్రీలతామహాత్మ, రావుల విజయాజంగయ్య, తోకల శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొని గణనాధున్ని ఆశీర్వాదాలు తీసుకుంటున్నారు. చాల మండపాల వద్ద అన్నదానాలు నిర్వహిస్తున్నారు. భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు, ముగ్గుల పోటీలు... ఇలా అనేక విధాలుగా మండపాల వద్ద కార్యక్రమాలను చేపడుతూ భక్తిశ్రద్ధలను చాటుతున్నారు. బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీలో ప్రతిష్టించిన లంబోదరునికి కాలనీ సంక్షేమ సంఘం, వినాయక ఉత్సవ సమితి నాయకులు సి.ఇంద్రసేనారెడ్డి, ఎం.గోపాల్‌రెడ్డి తదితరులు పూజలు నిర్వహించారు. బాబుల్‌రెడ్డినగర్‌లో ప్రతిష్టించిన వినాయకునికి కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ శ్రీనివాస్‌గుప్త తదితరులు పూజలు నిర్వహించారు.

ఉప్పర్‌పల్లిలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి భారతీయ జనతా యువమోర్చా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు బొక్క బాల్‌రెడ్డి తదితరులు పూజలు నిర్వహించారు.

వాసవికన్యకాపరమేశ్వరీ మాతా దేవాలయంలో వినాయకున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ప్రేమావతిపేట్‌లో వినాయకున్ని దర్శించుకున్న బీజేపీ నాయకులు, శివరాంపల్లిలో వినాయకున్ని దర్శించుకున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

కొలువుదీరిన గణపయ్యలు



మల్లాపూర్‌లో నిర్మించే డబుల్ బెడ్‌రూం ఇళ్లు స్థానికులకే ఇవ్వాలి

డబుల్‌బెడ్‌రూం కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న మల్లాపూర్ వార్డు కౌన్సిలర్ దండు గణేశ్

పహాడీషరీఫ్: మల్లాపూర్‌లోని సర్వేనెంబర్ 73లో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు కేటాయించిన స్థలంలో బాలాపూర్ మండలం పరిధిలో నివసించే వారికే కేటాయించాలని బడంగ్‌పేట్ నగరపంచాయతీ 14వ వార్డు కౌన్సిలర్ దండు గణేశ్ ముదిరాజ్ కోరారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి మల్లాపూర్‌లోని ఆ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లాపూర్‌లోని సర్వేనెంబర్ 73లో 14ఎకరాల స్థలం ఉందని, బాలాపూర్ మండలంలో సుమారు 3 లక్షల జనాభ ఉంటుందని, నాలుగు మున్సిపాలిటీలు బడంగ్‌పేట్, మీర్‌పేట్, జిల్లెలగూడ, జల్‌పల్లిలు ఉన్నాయని, ఇక్కడ నిర్మించే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఈ ప్రాంతాల వారికే ఇవ్వాలన్నారు. పేదప్రజలు గత మూడు సంవత్సరాలుగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. మల్లాపూర్‌లో నిర్మించనున్న డబుల్ బెడ్‌రూం స్థానికులకు కాకుండా స్థానికేతరులకు కేటాయించవద్దన్నారు. కాంగ్రెస్ హయంలో మాజీ హోం మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి కుర్మల్‌గూడలో ఇళ్లు లేని పేదలకు ఐదు వేల ఇళ్లు నిర్మించారని అవి స్థానికులకే కేటాయించాలన్నారు. ఈ విషయంపై నగర పంచాయతీ వైస్ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ దశరథ్ నాయక్‌తో కలసి రంగారెడ్డిజిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

టీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

పార్టీ కండువాలను కప్పి టీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మనోహర్‌రెడ్డి

పహాడీషరీఫ్: టీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి చేపడుతున్న పథకాలను చూసి ముస్లింలు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని టీఆర్ఎస్ నాయకుడు కొత్త మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జల్‌పల్లి మునిసిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో కేసీఆర్ సేవాదళ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అన్వరుల్లాఖాన్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన వంద మంది కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం షాదీ ముబారక్ పథకం ద్వారా పేద ముస్లింలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. మైనారిటీ విద్యాసంస్థలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి తోడ్పాటు నందిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ రియాన్, మహ్మద్ నసీర్, సాలం అమ్దీ, సయ్యద్ షాకీర్, మజర్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

హసన్‌నగర్: శాస్త్రీపురం డివిజన్ పరిధిలోని ఓవైసీహిల్స్ బస్తీలో రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆదివారం స్థానిక కార్పొరేటర్ మహ్మద్ మిస్బావుద్దీన్ మజ్లీస్ నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడవడానికి కూడా వీలులేకుండా ఉన్న ఓవైసీ హిల్స్‌లో ప్రజల కష్టాలు తీర్చడానికి సీసీ రోడ్డు, డ్రైనేజీ పైపులైన్ పనులు చేయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మీర్జా రహ్మత్‌బేగ్, గఫార్ మౌళీ సాబ్, మహ్మద్ మహబూబ్, షేక్ షబ్బీర్, సయిద్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 9703618721
రాజ్‌కుమార్ : 99859 21389

అవార్డు అందుకుంటున్న కందికల్‌గేట్ శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రధానాచార్యులు ఇందుపూరి భాస్కర్‌రెడ్డి

డాక్టర్ హెగ్డేవార్ ఉత్తమ ఆచార్య పురస్కారాన్ని అందుకున్న భాస్కర్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట: డాక్టర్ హెగ్డేవార్ ఉత్తమ ఆచార్య పురస్కారానికి పాతబస్తీ కందికల్‌గేట్ శ్రీ సరస్వతీ విద్యామందిర్ పాఠశాల ప్రధానాచార్యులు ఇందుపూరి భాస్కర్‌రెడ్డి ఎంపికైనారు. ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సరస్వతీ విద్యామందిర్ ప్రాంత కార్యదర్శి వసర్తి మల్లయ్య అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యాలయం యొక్క ప్రగతి, లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి కృషి చేస్తున్న కార్యకర్తల్లో హెగ్డెవార్ పురస్కారానికి భాస్కర్‌రెడ్డి ఎంపిక కావడం ఎంతో హర్షనీయమన్నారు. కార్యక్రమంలో యుగేందర్‌రెడ్డి, ఆనంద్ స్వరూప్‌జీ, రమాకాంత్ అగర్వాల్, వేదప్రకాశ్ అగర్వాల్, విక్రంజైన్, అనిల్‌కుమార్, బజాజ్, వేణుగోపాల్, సీహెచ్ రూప్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి యాకుత్‌పురా కన్వీనర్‌గా జ్యోతి

చాంద్రాయణగుట్ట: తెలంగాణ జాగృతి యాకుత్‌పురా నియోజకవర్గం కన్వీనర్‌గా ఇ.జ్యోతి, కో కన్వీనర్‌గా ఎం.పద్మ నియమితులయ్యారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంచాల వరలక్ష్మి, కన్వీనర్ సీహెచ్ ప్రభావతి, నగర మహిళా విభాగం కన్వీనర్ గోబ్బురు శైలజారావులు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి జాగృతి ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు.

బాలుడిని చేరదీసిన పోలీసులు

బాలుడిని చైల్డ్‌లైన్ సంస్థ అధికారికి అప్పగిస్తున్న నాగార్జునరెడ్డి

హిమాయత్‌నగర్: తప్పిపోయిన బాలుడిని చేరదీసిన నారాయణగూడ పోలీసులు చైల్డ్‌లైన్ సంస్థకు అప్పగించారు. ఎస్సై నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కర్నాటక రాష్ట్రానికి చెందిన సంతోష్ కోరియా, ఆషా దంపతులు నగరంలో స్థిరపడ్డారు. వారి కుమారుడు రాకేష్ (10) ఆదివారం సాయంత్రం నారాయణగూడలోని దీపక్ థియేటర్ సమీపంలో తచ్చాడుతుండగా అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు అతన్ని పిలిచి వివరాలు అడిగారు. బాలుడు చెప్పిన వివరాల ప్రకారం పెట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలోని కొంపల్లి ప్రాంతంలో నివసిస్తున్నట్టు భావిస్తున్నామని నాగార్జునరెడ్డి తెలిపారు. బాలుడు చెప్పిన ప్రకారం వివరాలు నమోదు చేసుకుని అతడిని సైదాబాద్‌లోని చైల్డ్‌లైన్ సంస్థ అధికారి సుధాకర్‌కు అప్పగించామని తెలిపారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు మాత్రం తమ వద్ద ఎలాంటి మిస్సింగ్ కేసు నమోదు కాలేదని చెప్పినట్టు నాగార్జునరెడ్డి చెప్పారు.

నౌబత్ పహాడ్ బస్తీలో ఓ ఇంట్లో అగ్రిప్రమాదం

నాంపల్లి: నౌబత్ పహాడ్ బస్తీలోని ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగింది. బస్తీలో మహమ్మద్ ఇక్బాల్ వృత్తిరీత్యా ఆటోడ్రైవర్ ఆయనతో పాటు కుటుంబ సభ్యులు ఇంటికి తాళాలు వేసి బయటికి వెళ్లారు. ఉన్నట్టుండి షాట్ సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా లోపలి నుంచి మంటలు వ్యాపించాయి. స్థానికులు ఇళ్ల నుంచి నీళ్లు తీసుకొచ్చి మంటలార్పారు. ఈ ప్రమాదంలో ఇంట్లో కిచెన్ గదిలోని వంట సామగ్రి, ఫర్నీచర్ అగ్నికి ఆహూతయ్యాయి. విషయం తెలియగానే స్థానిక కార్పొరేటర్ మమత గుప్తా, నాంపల్లి తాహశీల్దార్ ప్రేమలత తదితరులు ఘటనా స్థలిని సందర్శించారు. అగ్రిప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

రోడ్లపై గుంతలు.. ఇసుక మేటలు

కంకర తేలి అస్తవ్యస్తంగా మారిన రోడ్లు.. ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు

వెంగళరావునగర్: రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లపై ఇసుకమేట ఏర్పడింది. దీనికి తోడు రోడ్లన్నీ బురదమయం మారాయి. రహదారులు గుంతలు పడి కంకర తేలాయి. కొన్ని ప్రాంతాల్లో గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ఎక్కడ గుంత ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాలబారిన పడ్డారు. ఇసుక మేట వేయడంతో పాటు రోడ్డుపై కంకర పేరుకుపోవడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. కొద్ది రోజుల క్రితమే తూతూ మంత్రంగా గుంతలను పూడ్చారు. రెండు రోజుల పాటు వర్షం పడడంతో గుంతల్లోని బీటీ మిశ్రమం కొట్టుకుపోయి కంకర తేలింది. ఎప్పటికప్పుడు గుంతలను పూడ్చాల్సిన అధికారులు స్పందించక పోవడంతో వాహనదారులు, ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. వివిధ రోడ్లపై పేరుకుపోయిన ఇసుక మేట, వ్యర్థాలను తొలగించాల్సి ఉన్నా సంబంధిత సిబ్బంది, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గణేశ్ ఉత్సవాలను పురస్కరించుకొని మండప నిర్వాహకులు గణపతులను నిమజ్జనానికి తరలించే సమయంలో రహదారులపై గుంతలు ఉండడంతో నిమజ్జనం సాఫీగా సాగడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక మేటలను, కంకరరాళ్లను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జీటీఎస్ దేవాలయం వద్ద దెబ్బతిన్న రహదారి, ఇందిరానగర్‌లో కంకర తేలిన రోడ్డు, జీటీఎస్ నుంచి రహ్మత్‌నగర్ వెళ్లే మార్గంలో గుంతలమయమైన రోడ్డు, పేరుకుపోయిన ఇసుక

కృష్ణకాంత్ పార్కు మార్గంలో ఇసుక మేట, కంకర, ఇసుక తేలిన రహదారి శ్రీనగర్ కాలనీలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు, ఇసుక మేట

చెక్ పోస్టుల ద్వారా నిరంతర నిఘా

టిప్పుఖాన్‌పూల్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన బాడర్ చెక్‌పోస్టు

లంగర్‌హౌజ్: ముస్లిం సోదరులు జరుపుకొనే పండుగల్లోకెల్లా బక్రీద్ పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ పండగకు మేకలు, గొర్రెలు కోయడంతో పాటు పశువులను వధించడం ఆనవాయతీగా వస్తోంది. పండుగకు తరలించే పశువులకు కచ్చితంగా వెటర్నరీ డాక్టర్లు నిర్థారించిన వాటిని మాత్రమే వధించేందుకు తీసుకెళ్ళాలని పోలీసులు నిబంధనలు విధించారు. అంతేకాక అక్రమంగా ఆవులను, పశువులను తరలిస్తే చట్టపరమైన చర్యలు ఉంటావని ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలో ఇప్పటికే మీట్ వ్యాపారస్తులకు, మసీద్ కమిటీలకు తేల్చి చెప్పారు. ముందు జాగ్రత్త చర్యగా సబ్‌డివిజన్ పరిధిలోని గోల్కొండ, లంగర్‌హౌజ్, టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌ల పరిధిల్లో ఉన్న శివారు ప్రాంతాలవద్ద బాడర్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు.

బాడర్ చెక్‌పోస్టుల ఏర్పాటు..

ప్రతి ఏటా బక్రీద్ పండగకు నగర శివారు ప్రాంతాలు నుంచి పశువులను, ఆవులను వధించేందుకు నగరానికి తరలిస్తుండడం, గోరక్షక్ కార్యకర్తలు అడ్డుకోవడం, ఘర్షణలు చెలరేగడం, పోలీసులు రంగంలోకి దిగడం, కేసులు నమోదు కావడం లాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ ఏసీపీ మహ్మద్ గౌస్ మొయునుద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బాడర్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. చెక్ పోస్టుల ద్వారా అక్రమ రవాణా జరిగే పశువులు అన్నింటిని అడ్డుకొనేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. చెక్ పోస్టులను ఏర్పాటు చేసి చెక్ పోస్టుల వద్ద ఓ ఏఎస్ఐ అధికారితో పాటు నలుగురు జవాన్లుతో నిరంతర నిఘా ఉంటుందని ఏసీపీ తెలిపారు. గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణమ్మ కళాశాల, రాందేవ్‌గూడ, టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలోని మొగల్‌కానాలా వద్ద ప్రాంతాల్లో బాడర్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేయగా, లంగర్‌హౌజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల 110 పిల్లర్ వద్ద టిప్పుఖాన్‌పూల్ బ్రిడ్జి వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వరల్డ్ పోలీస్ డే, ఫైర్ గేమ్స్‌లో బోస్‌కిరణ్‌కు పతకాలు

చార్మినార్: అమెరికాలోని లాస్‌ఎంజిల్స్‌లో ఆగస్టు 7 నుంచి 15 వరకు జరిగిన వరల్డ్ పోలీస్ డే, ఫైర్ గేమ్స్‌లో పాల్గొన్న దక్షిణ మండలం డబీర్‌పురా పోలీస్ స్టేషన్‌లో అడిషనల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎన్.బోస్‌కిరణ్ పాల్గొని పతకాలు సాధించారు. ఆయన సింగిల్స్, డబుల్స్ ఫైరింగ్ పోటీలలో పాల్గొని కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా ఎన్.బోస్‌కిరణ్ మాట్లాడుతూ, లాస్‌ఎంజిల్స్‌లో జరిగిన వరల్డ్ పోలీస్ డే, ఫైర్ గేమ్స్ పోటీలలో భారత్ తరపున చండీఘర్‌కు చెందిన ఓ ఐపీఎస్ అధికారి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ డీఎస్‌పీ పాల్గొనగా తెలంగాణ రాష్ట్రం తరపున తాను పాల్గొన్నానన్నారు. ప్రపంచస్థాయిలో జరిగిన పోటీలలో పాల్గొని పతకం సాధించి నగరానికి తిరిగివచ్చిన ఎన్.బోస్‌కిరణ్‌ను ఆదివారం దక్షిణమండలం పోలీసులు ఘనంగా సన్మానించారు.

డబీర్‌పురా అడిషనల్ ఇన్‌స్పెక్టర్ బోస్‌కిరణ్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

అవార్డు అందుకుంటున్న కందికల్‌గేట్ శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రధానాచార్యులు ఇందుపూరి భాస్కర్‌రెడ్డి

డాక్టర్ హెగ్డేవార్ ఉత్తమ ఆచార్య పురస్కారాన్ని అందుకున్న భాస్కర్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట: డాక్టర్ హెగ్డేవార్ ఉత్తమ ఆచార్య పురస్కారానికి పాతబస్తీ కందికల్‌గేట్ శ్రీ సరస్వతీ విద్యామందిర్ పాఠశాల ప్రధానాచార్యులు ఇందుపూరి భాస్కర్‌రెడ్డి ఎంపికైనారు. ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సరస్వతీ విద్యామందిర్ ప్రాంత కార్యదర్శి వసర్తి మల్లయ్య అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యాలయం యొక్క ప్రగతి, లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి కృషి చేస్తున్న కార్యకర్తల్లో హెగ్డేవార్ పురస్కారానికి భాస్కర్‌రెడ్డి ఎంపిక కావడం ఎంతో హర్షనీయమన్నారు. కార్యక్రమంలో యుగేందర్‌రెడ్డి, ఆనంద్ స్వరూప్‌జీ, రమాకాంత్ అగర్వాల్, వేదప్రకాశ్ అగర్వాల్, విక్రంజైన్, అనిల్‌కుమార్, బజాజ్, వేణుగోపాల్, సీహెచ్ రూప్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి యాకుత్‌పురా కన్వీనర్‌గా జ్యోతి

చాంద్రాయణగుట్ట: తెలంగాణ జాగృతి యాకుత్‌పురా నియోజకవర్గం కన్వీనర్‌గా ఇ.జ్యోతి, కో కన్వీనర్‌గా ఎం.పద్మ నియమితులయ్యారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంచాల వరలక్ష్మి, కన్వీనర్ సీహెచ్ ప్రభావతి, నగర మహిళా విభాగం కన్వీనర్ గోబ్బురు శైలజారావులు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి జాగృతి ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు.

బాలుడిని చేరదీసిన పోలీసులు

బాలుడిని చైల్డ్‌లైన్ సంస్థ అధికారికి అప్పగిస్తున్న నాగార్జునరెడ్డి

హిమాయత్‌నగర్: తప్పిపోయిన బాలుడిని చేరదీసిన నారాయణగూడ పోలీసులు చైల్డ్‌లైన్ సంస్థకు అప్పగించారు. ఎస్సై నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కర్నాటక రాష్ట్రానికి చెందిన సంతోష్ కోరియా, ఆషా దంపతులు నగరంలో స్థిరపడ్డారు. వారి కుమారుడు రాకేష్ (10) ఆదివారం సాయంత్రం నారాయణగూడలోని దీపక్ థియేటర్ సమీపంలో తచ్చాడుతుండగా అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు అతన్ని పిలిచి వివరాలు అడిగారు. బాలుడు చెప్పిన వివరాల ప్రకారం పెట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలోని కొంపల్లి ప్రాంతంలో నివసిస్తున్నట్టు భావిస్తున్నామని నాగార్జునరెడ్డి తెలిపారు. బాలుడు చెప్పిన ప్రకారం వివరాలు నమోదు చేసుకుని అతడిని సైదాబాద్‌లోని చైల్డ్‌లైన్ సంస్థ అధికారి సుధాకర్‌కు అప్పగించామని తెలిపారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు మాత్రం తమ వద్ద ఎలాంటి మిస్సింగ్ కేసు నమోదు కాలేదని చెప్పినట్టు నాగార్జునరెడ్డి చెప్పారు.

నౌబత్ పహాడ్ బస్తీలో ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం

నాంపల్లి: నౌబత్ పహాడ్ బస్తీలోని ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగింది. బస్తీలో మహమ్మద్ ఇక్బాల్ వృత్తిరీత్యా ఆటోడ్రైవర్ ఆయనతో పాటు కుటుంబ సభ్యులు ఇంటికి తాళాలు వేసి బయటికి వెళ్లారు. ఉన్నట్టుండి షాట్ సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా లోపలి నుంచి మంటలు వ్యాపించాయి. స్థానికులు ఇళ్ల నుంచి నీళ్లు తీసుకొచ్చి మంటలార్పారు. ఈ ప్రమాదంలో ఇంట్లో కిచెన్ గదిలోని వంట సామగ్రి, ఫర్నీచర్ అగ్నికి ఆహూతయ్యాయి. విషయం తెలియగానే స్థానిక కార్పొరేటర్ మమత గుప్తా, నాంపల్లి తాహశీల్దార్ ప్రేమలత తదితరులు ఘటనా స్థలిని సందర్శించారు. అగ్నిప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

రోడ్లపై గుంతలు.. ఇసుక మేటలు

కంకర తేలి అస్తవ్యస్తంగా మారిన రోడ్లు.. ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు

వెంగళరావునగర్: రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లపై ఇసుకమేట ఏర్పడింది. దీనికి తోడు రోడ్లన్నీ బురదమయం మారాయి. రహదారులు గుంతలు పడి కంకర తేలాయి. కొన్ని ప్రాంతాల్లో గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ఎక్కడ గుంత ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాలబారిన పడ్డారు. ఇసుక మేట వేయడంతో పాటు రోడ్డుపై కంకర పేరుకుపోవడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. కొద్ది రోజుల క్రితమే తూతూ మంత్రంగా గుంతలను పూడ్చారు. రెండు రోజుల పాటు వర్షం పడడంతో గుంతల్లోని బీటీ మిశ్రమం కొట్టుకుపోయి కంకర తేలింది. ఎప్పటికప్పుడు గుంతలను పూడ్చాల్సిన అధికారులు స్పందించక పోవడంతో వాహనదారులు, ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. వివిధ రోడ్లపై పేరుకుపోయిన ఇసుక మేట, వ్యర్థాలను తొలగించాల్సి ఉన్నా సంబంధిత సిబ్బంది, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గణేశ్ ఉత్సవాలను పురస్కరించుకొని మండప నిర్వాహకులు గణపతులను నిమజ్జనానికి తరలించే సమయంలో రహదారులపై గుంతలు ఉండడంతో నిమజ్జనం సాఫీగా సాగడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక మేటలను, కంకరరాళ్లను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జీటీఎస్ దేవాలయం వద్ద దెబ్బతిన్న రహదారి, ఇందిరానగర్‌లో కంకర తేలిన రోడ్డు, జీటీఎస్ నుంచి రహ్మత్‌నగర్ వెళ్లే మార్గంలో గుంతలమయమైన రోడ్డు, పేరుకుపోయిన ఇసుక

కృష్ణకాంత్ పార్కు మార్గంలో ఇసుక మేట, కంకర, ఇసుక తేలిన రహదారి శ్రీనగర్ కాలనీలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు, ఇసుక మేట

చెక్ పోస్టుల ద్వారా నిరంతర నిఘా

లంగర్‌హౌజ్: ముస్లిం సోదరులు జరుపుకొనే పండుగల్లో కెల్లా బక్రీద్ పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ పండగకు మేకలు, గొర్రెలు కోయడంతో పాటు పశువులను వధించడం ఆనవాయతీగా వస్తోంది. పండుగకు తరలించే పశువులకు కచ్చితంగా వెటర్నరీ డాక్టర్లు నిర్ధారించిన వాటిని మాత్రమే వధించేందుకు తీసుకెళ్ళాలని పోలీసులు నిబంధనలు విధించారు. అంతేకాక అక్రమంగా ఆవులను, పశువులను తరలిస్తే చట్టపరమైన చర్యలు ఉంటావని ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలో ఇప్పటికే మీట్ వ్యాపారస్తులకు, మసీద్ కమిటీలకు తేల్చి చెప్పారు. ముందు జాగ్రత్త చర్యగా సబ్‌డివిజన్ పరిధిలోని గోల్కొండ, లంగర్‌హౌజ్, టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌ల పరిధిల్లో ఉన్న శివారు ప్రాంతాలవద్ద బాడర్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు.

టిప్పుఖాన్‌పూల్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన బాడర్ చెక్‌పోస్టు

బాడర్ చెక్‌పోస్టుల ఏర్పాటు..

ప్రతి ఏటా బక్రీద్ పండగకు నగర శివారు ప్రాంతాలు నుంచి పశువులను, ఆవులను వధించేందుకు నగరానికి తరలిస్తుండడం, గోరక్షక్ కార్యకర్తలు అడ్డుకోవడం, ఘర్షణలు చెలరేగడం, పోలీసులు రంగంలోకి దిగడం, కేసులు నమోదు కావడం లాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ ఏసీపీ మహ్మద్ గౌస్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బాడర్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. చెక్ పోస్టుల ద్వారా అక్రమ రవాణా జరిగే పశువులు అన్నింటిని అడ్డుకొనేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. చెక్ పోస్టులను ఏర్పాటు చేసి చెక్ పోస్టుల వద్ద ఓ ఏఎస్ఐ అధికారితో పాటు నలుగురు జవాన్లతో నిరంతర నిఘా ఉంటుందని ఏసీపీ తెలిపారు. గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణమ్మ కళాశాల, రాందేవ్‌గూడ, టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలోని మొగల్‌కానాలా వద్ద ప్రాంతాల్లో బాడర్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేయగా, లంగర్‌హౌజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల 110 పిల్లర్ వద్ద టిప్పుఖాన్‌పూల్ బ్రిడ్జి వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వరల్డ్ పోలీస్ డే, ఫైర్ గేమ్స్‌లో బోస్‌కిరణ్‌కు పతకాలు

చార్మినార్: అమెరికాలోని లాస్‌ఎంజిల్స్‌లో ఆగస్టు 7 నుంచి 15 వరకు జరిగిన వరల్డ్ పోలీస్ డే, ఫైర్ గేమ్స్‌లో పాల్గొన్న దక్షిణ మండలం డబీర్‌పురా పోలీస్ స్టేషన్‌లో అడిషనల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎన్.బోస్‌కిరణ్ పాల్గొని పతకాలు సాధించారు. ఆయన సింగిల్స్, డబుల్స్ ఫైరింగ్ పోటీలలో పాల్గొని కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా ఎన్.బోస్‌కిరణ్ మాట్లాడుతూ, లాస్‌ఎంజిల్స్‌లో జరిగిన వరల్డ్ పోలీస్ డే, ఫైర్ గేమ్స్ పోటీలలో భారత్ తరపున చండీఘర్‌కు చెందిన ఓ ఐపీఎస్ అధికారి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ డీఎస్‌పీ పాల్గొనగా తెలంగాణ రాష్ట్రం తరపున తాను పాల్గొన్నానన్నారు. ప్రపంచస్థాయిలో జరిగిన పోటీలలో పాల్గొని పతకం సాధించి నగరానికి తిరిగివచ్చిన ఎన్.బోస్‌కిరణ్‌ను ఆదివారం దక్షిణమండలం పోలీసులు ఘనంగా సన్మానించారు.

డబీర్‌పురా అడిషనల్ ఇన్‌స్పెక్టర్ బోస్‌కిరణ్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

సరూర్‌నగర్, ఆర్‌కేపురం, లింగోజిగూడ	99854 11064	చంపాపేట, కర్మన్ ఘాట్	9666809700
గడ్డిఅన్నారం, చైతన్యపురి	99854 11565	సంతోష్‌నగర్, రక్షాపురం	8712127489
సైదాబాద్, అక్బర్‌బాగ్, మాదన్నపేట, ఐఎస్‌సదన్	99854 04043	కొత్తపేట	9848632021
బడంగ్‌పేట, మీర్‌పేట, జిల్లెల్లగూడ	94407 83545	మన్సూరాబాద్, నాగోల్	9490747807
ఆజంపుర, చాదర్‌ఘాట్, మలక్‌పేట, ముసారాంబాగ్	99850 04556	వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం	9985410133/9391912999

తీజ్ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

రవీంద్రభారతిలో మంగళవారం జరిగే తీజ్‌ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదివారం సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కోర్ర మోతీలాల్ నాయక్ ఆధ్వర్యంలో సింగరేణి కాలనీలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు పాండు నాయక్, కోటేశ్వర్‌రావు, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సామ సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. - సైదాబాద్

ప్రతాప్‌నగర్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ సునరితారెడ్డి

ప్రతాప్‌నగర్ కాలనీలో సీసీ కెమెరాలు : కార్పొరేటర్

చాదర్‌ఘాట్ : ముసారాంబాగ్ డివిజన్‌లోని ప్రతాప్‌నగర్ కాలనీలో ఆదివారం కార్పొరేటర్ తీగలసునరితారెడ్డి పర్యటించారు. కాలనీలో నిరంతర నిఘా కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.కృష్ణారెడ్డి కార్పొరేటర్‌కు విన్నవించారు. కాలనీలో ఎన్ని సీసీ కెమెరాలు అవసరమో గుర్తించి అందుకు ప్రతిపాదనలు తయారు చేయించాలని కార్పొరేటర్ మలక్‌పేట ఎస్‌ఐ రంజిత్‌కుమార్‌కు సూచించారు. కాలనీలో ఎన్ని రోడ్లు, ఎన్ని మలుపులు, ప్రధాన పాయింట్లు ఎన్ని అనేక అంశాల ఆధారంగా చేసుకుని కాలనీని పూర్తిగా నిఘా నీడలోకి తీసుకొచ్చేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆమె ఎస్‌ఐకి సూచించారు. కాలనీలో దొంగతనాల నివారణ కోసం అవుట్‌పోస్టు ఏర్పాటుచేయించాలని కాలనీవాసులు ఎస్‌ఐకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నరేందర్, మహేష్‌గౌడ్, అశోక్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, రాజు, మహేంద్రనాథ్, వార్డు కమిటీ సభ్యులు చెల్లూరి రఘునందన్‌రెడ్డి, గౌర శశిధర్‌రావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ విఠల్‌రెడ్డి

సీనియర్ సిటిజన్స్ సూచనలు అభివృద్ధికి దోహదం

కార్పొరేటర్ విఠల్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్ : సీనియర్ సిటిజన్స్ విలువైన సూచనలు, సలహాలు కాలనీ అభివృద్ధి ఉపయోగించుకోవాలని చైతన్యపురి కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి అన్నారు. చైతన్యపురి డివిజన్‌లోని గణేష్‌పురి కాలనీలోని వివేక్ సీనియర్ సిటిజన్ సమితి భవనానికి గ్రిల్స్, గేటు, ప్రహరీ నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీనియర్ల అనుభవాలు కాలనీల అభివృద్ధి దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పవన్, వార్డు కమిటీ సభ్యురాలు సంగీత, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణగడౌడ్, యాదగిరి గౌడ్, శంకర్, నాగరాజు, దివాకర్, రామకృష్ణారావు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా గణపతి నవరాత్రోత్సవాలు

సైదాబాద్: గణపతి నవరాత్రి ఉత్సవాలు మలక్‌పేట్, సైదాబాద్, మాదన్నపేట, అక్బర్‌బాగ్, మూసారాంబాగ్, సంతోష్‌నగర్, చంపాపేట, కర్మన్‌ఘాట్, దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట, సరూర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో నేత్రపర్వంగా సాగుతున్నాయి. అందంగా ముస్తాబు చేసిన మండపాల్లో ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో గణపతి విగ్రహాలకు పూజలుచేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో చిన్నారులు ఏర్పాటు చేసిన చిన్న చిన్న వినాయక మండపాల వద్ద ఆడిపాడుతున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పోలీసులు విస్తృత స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. మాదన్నపేట, సైదాబాద్‌పరిసర ప్రాంతాల్లో సున్నిత, సమస్యాత్మకమైన ప్రాంతాలను గుర్తించి పోలీసులు ప్రత్యేక పికెటింగ్‌లు, పెట్రోలింగ్‌లు, గస్తీలు నిర్వహిస్తున్నారు.

తపోవన్‌కాలనీలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, వార్డు కమిటీ మాజీ సభ్యుడు ఇంద్రాజీ, కాలనీప్రతినిధులు

మీర్‌పేట మునిసిపాలిటీ పరిధి లోని లెనిన్‌నగర్ భాగ్యకళానగర్‌లో..

సింగరేణి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతిని దర్శించుకుంటున్న కార్పొరేటర్ సామ స్వప్నాసుందర్‌రెడ్డి తదితరులు

సరూర్‌నగర్ డివిజన్‌లో

బడంగ్‌పేటలో గణేశ్‌డిని దర్శించుకున్న నగర పంచాయతీ చైర్మన్ సామ నర్సింహాగౌడ్

సైదాబాద్ వీరాంజనేయ స్వామిదేవాలయంలో పూజలు

శివగంగ కాలనీలో..

మోహన్‌నగర్‌లో మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, కొడకండ రామశర్మ

ఎల్‌ఐసీ కాలనీ గణనాథుడికి స్థానికుల పూజలు

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు స్థానికులకే ఇవ్వాలి : కాంగ్రెస్ కౌన్సిలర్లు

సరూర్‌నగర్ : బాలాపూర్ మండలంలోని మల్లాపూర్ సర్వే నంబర్.73లో నిర్మించబోయే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మండల పరిధిలోని బడంగ్‌పేట నగర పంచాయతీ, మీర్‌పేట, జిల్లెలగూడ, జల్‌పల్లి మునిసిపాలిటీలకు చెందిన వారికే కేటాయించాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. స్థానికేతరులకు కేటాయిస్తే దానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఆదివారం కౌన్సిలర్లు దండు గణేశ్‌ముదిరాజ్, అంగోత్ దశరథ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి సర్వే నంబర్.73లోని స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని తాము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని, అయితే మండలంలోని లబ్ధిదారులకు మాత్రమే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. త్వరలో తాము వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, ఇతర కాంగ్రెస్ కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డికి దీనిపై వినతిపత్రం ఇస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి వెంకట్‌రెడ్డి, బొర్ర మాధవరెడ్డి, సిల్వేరి సాంబశివ పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు కేటాయించిన స్థలాన్ని సందర్శించిన కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఆస్మాన్‌ఘడ్ డివిజన్‌లో నిర్వాహణ పనుల కారణంగా సోమవారం 11 కేవీ సరస్వతీనగర్, జీఏ బ్యాంక్ ఫీడర్లలోని ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ శంకేశ్వర్‌బజార్ ఫీడర్‌లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏడీఈ తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రతీక్షణం నిఘా..!



నిమజ్జనానికి ర్యూట్ మ్యాప్ రెడీ

- మినీట్యాంక్ బండ్‌పై పోలీసుల డేగ కన్ను
- ఊరేగింపు ఆంక్షలు పాటించకపోతే చర్యలు తప్పవు
- సూచనలు పాటించి.. సహకరించండి : డీసీపీ, ఆర్డీఓ
- 159 సీసీ కెమెరాలతో పరిశీలన

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల పూజా కార్యక్రమాలు ఓ అంకమైతే...నవరాత్రులు విశేష పూజలందుకున్న ఏకదంతుడి తల్లి పార్వతీ ఒడిలోకి చేర్చే నిమజ్జనం మరోఅంకం...సామూహిక నిమజ్జనం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిమజ్జనం ముగిసేందుకు మూడో రోజు నుంచే పోలీసులు గట్టిబందోబస్తు చర్యలు చేపడుతున్నారు. 159 సీసీ కెమెరాలతో ప్రతి కదలికనూ పరిశీలిస్తారు. ఎల్‌బీనగర్ డివిజన్ పోలీసు సిబ్బంది, ఎస్‌వోటీ, సీసీఎస్, స్పెషల్ ఫోర్స్, షీటీమ్స్, ఇతర జిల్లాల బలగాలను మోహరించనున్నామని డీసీపీ వెంకటేశ్వరరావు తెలిపారు.

దిల్‌సుఖ్‌నగర్: మినీ ట్యాంక్‌బండ్‌గా పిలవబడే సరూర్‌నగర్ చెరువుకు వాడ..వాడలు...కాలనీలతో పాటు శివారు గ్రామాల నుంచి వేలాది సంఖ్యలో గణనాథుని విగ్రహాలు నిమజ్జానికి తరలి రానున్నాయి. దీంతో గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు, భక్తులకు ఎలాంటి అవాంతరాలూ కలగకుండా, చెరువుకట్ట పైకి వచ్చే నిమజ్జన వాహనాలకు పలు ఆంక్షలను విధిస్తూ రోడ్డు మ్యాప్‌ను సిద్ధంచేశారు. సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్‌పై ఉన్న పోలీసు ఔట్‌పోస్టులో రూట్ మ్యాప్‌ను డీసీపీ, ఆర్డీఓ శనివారం రాత్రి విడుదల చేశారు. ఈ రోడ్డు మ్యాప్ ఆధారంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిం చి, నిమజ్జనం సాఫీగా సాగేలా సహకరించాలని పోలీసులు సూచిస్తున్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా ప్రజలు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని వారు విజ్ఞప్తిచేస్తున్నారు.

సింగిల్ ఎంట్రీ- సింగిల్ ఎగ్జిట్...

- హయత్‌నగర్, హస్తినాపురం, బీఎన్‌రెడ్డినగర్ మీదుగా ఎల్‌బీ నగర్ రింగ్ రోడ్డు వద్ద నుంచి కొత్తపేట, చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్‌చౌక్, దిల్‌సుఖ్‌నగర్ చందనబ్రదర్స్ వద్ద నుంచి గంగాథియేటర్ వైపు నుంచి శంకేశ్వర్ బజార్ మీదుగా సరూర్‌నగర చెరువు కట్టపైకి నిమజ్జనవాహనాలను అనుమతిస్తారు.
- నిమజ్జనం అనంతరం వాహనాలు సరూర్‌నగర్ చావిడి మీదుగా ఎల్‌బీ నగర్, హుడా కాంప్లెక్స్, కర్మన్‌ఘాట్‌ల వైపు నుంచి వెళ్లి పోవాల్సి ఉంటుంది.

సీసీ కెమెరాలతో నిఘా..

సరూర్‌నగర్ చెరువుకట్టపై ప్రతి కదలికల్నీ పసిగట్టేందుకు 18 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాహనాల ప్రవేశ మార్గం వద్ద 3, ఎగ్జిట్ పాయింట్ వద్ద 3 కెమెరాలతో పాటు ప్రతి క్రేన్ వద్ద ఒక కెమెరాను అమర్చేందుకు ప్రణాళికలు సిద్ధంచేశారు. వీటితోపాటు కట్టపై మరో మూడు చోట్ల మూడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడూ కదలికలను పోలీసులు పరిశీలించనున్నారు.

నిమజ్జన ఏర్పాట్లపై చెరువుకట్టపై ఉన్న ఔట్‌పోస్టు కార్యాలయంలో అధికారులతో చర్చిస్తున్న డీసీపీ ఎంవీరావు, ఆర్డీవో రవీందర్‌రెడ్డి

పార్కింగ్ స్థలాలు ఇవే..!

నిమజ్జన వాహనం వెంటొచ్చే వాహనాలు, మినీట్యాంక్ బండ్‌పై నిమజ్జనాన్ని తిలకించేందుకు వచ్చేభక్తుల వాహనాలను చెరు వు కట్టపైకి అనుమతించరు. వారి వాహనాలను నిలుపుకునేందుకు 4 చోట్ల పార్కింగ్ స్థలాలను కేటాయించారు.

- చాదర్‌ఘాట్, మలక్‌పేట, అంబర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్, హయత్‌నగర్, పీ అండ్ టీ కాలనీ, సింగరేణికాలనీ, సైదాబాద్‌ల నుంచి వచ్చే వాహనాలు వీఎంహోమ్, సరూర్‌నగర్ మండల కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో పార్క్ చేయాల్సి ఉంటుంది.
- కర్మన్‌ఘాట్, చంపాపేట్, కర్మన్‌ఘాట్ ఇంద్ర, నాగేంద్ర థియేటర్ మీదుగా, సరూర్ నగర్ పాత పోస్టాఫీసుల మీదుగా వచ్చే వాహనదారులు సరూర్‌నగర్ జ్యోతిక్లబ్‌తో పాటు దాని ఎదురుగా ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వాహనాలు పార్క్ చేయాలి.
- మీడియా ఓబీ(లైవ్)వాహనాలను ప్రియదర్శిని పార్కు వద్ద పార్క్ చేసుకోవాల్సి ఉంటుంది.

ప్రతి కదలికనూ నిక్షిప్తం చేస్తాం..

మినీట్యాంక్ బండ్‌తో పాటు, ఎల్‌బీనగర్ జోన్ పరిధిలో నవరాత్రి ఉత్సవాలకు విస్తృత బందోబస్తు చేపడుతున్నాం. గత సంవత్సరం కంటె రెట్టింపు సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా కట్టపై ఏర్పాట్లను చేయడం జరుగుతుంది. ఎల్‌బీనగర్ డివిజన్ పోలీసు సిబ్బందితో పాటు ఎస్‌వోటీ, సీసీఎస్, స్పెషల్ ఫోర్స్, ఇతర జిల్లాలకు సంబంధించిన బలగాలను మోహరించనున్నాం. మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఉండేందుకు షీ టీమ్స్ కూడా పహారా కాయనున్నాయి. కట్టపై ఉన్న సీసీ కెమెరాలతోపాటు ఎల్ అండ్‌టీ సహకారంతో నిమజ్జన రూట్‌లో మరో 138 కెమెరాలు పనిచేయనున్నాయి. దీంతో నిమజ్జన ఊరేగింపు ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకూ ప్రతి కదలికనూ క్షుణ్ణంగా పరిశీలించనున్నాం. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు ముగిసేలా ఇప్పటి నుంచే రంగం సిద్ధం చేశాం. **- ఎం.వెంకటేశ్వరరావు, డీసీపీ, ఎల్‌బీనగర్**

నిమజ్జన ఆంక్షలు..

- సరూర్‌నగర్ చెరువులో నిమజ్జనానికి సరూర్‌నగర్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం మండలాలతో పాటు జంట నగరాలు, శివారు ప్రాంతాల నుంచి వేలాది వాహనాల్లో ఏకదంతుడి విగ్రహాలు తరలి రానున్నాయి. దీంతో నిమజ్జనం రోజు(5వ తేదీఆదివారం) ఉదయం 10 గంటల నుంచే విగ్రహాల ఊరేగింపు ప్రారంభించాల్సి ఉంటుంది.
- సరూర్‌నగర్ చెరువుకట్టపైకి వాయిద్యాలు, డీజే, అశ్లీల నృత్యాలు నిషేధించించారు.
- మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొన్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు హెచ్చరించారు.
- ఊరేగింపు వాహనాల్లో మారణాయుధాలు, కర్రలను కలిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటారు.
- కట్టపై ట్రాఫిక్స్ నిబంధనలను పాటించి వీలైనంత త్వరగా నిమజ్జనాన్ని ముగించుకుని వెళ్లాలని నిర్వాహకులకు పోలీసులు సూచించారు.
- ఊరేగింపునకు తరలొచ్చే ఉత్సవ కమిటీసభ్యుల పేర్లను ముందుగా సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని పోలీసులు తెలిపారు.
- సరూర్‌నగర్ చెరువుట్టపై ఎలాంటి వ్యక్తిగత ఫ్లెక్సీలలూ, బ్యానర్‌లూ ఏర్పాటు చేయొద్దు.

సరూర్‌నగర్ రైతు బజార్‌లో ధరలు

టమాట(లోకల్)43-00, టమాట(618) 43-00, వంకాయ 28-00, బెండకాయ 18-00, పచ్చిమిర్చి 21-00, కాకరకాయ 21-00, బీరకాయ18-00, క్యాలీఫ్లవర్ 19-00,క్యాబేజీ 15-00, క్యారెట్ 43-00, దొండకాయ 28-00, ఆలుగడ్డ 16-00, ఉల్లిగడ్డ 28-00, గోకరకాయ 18-00, దోసకాయ 13-00, సొరకాయ(1)15-00, పొట్లకాయ(1)13-00, అరటికాయ(1) 9-00, చిక్కుడుకాయ 43-00, చామగడ్డ 28-00, ములగకాడ 28(కేజీ), కందగడ్డ 19-00, బీట్‌రూట్ 21-00, కీర 18-00, ఫ్రెంచ్‌బీన్స్ 33-00, క్యాప్సికమ్ 28-00.

గమనిక: ఈ రోజు ఉదయం 9 గంటల వరకే ఈ ధరలు అమలులో ఉంటాయి. **- ఎల్‌బీనగర్**

మొక్కలు పంపిణీ చేస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్

గుర్రంగూడలో మొక్కల పంపిణీ

సరూర్‌నగర్ : బడంగ్‌పేట నగర పంచాయతీలోని గుర్రంగూడ 10వవార్డు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో భాగంగా స్థానికులకు పండ్లు, పూలు, ఔషధ మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. నగర పంచాయతీ చైర్మన్ సామ నర్సింహాగౌడ్, వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ గుర్రం సాయికిరణ్‌రెడ్డి, కమిషనర్ ఆర్.జ్ఞానేశ్వర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, నాయకులు పుట్టగల్ల సంజీవ, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

కృష్ణా పైపులైన్ పనులు పూర్తయ్యాకే రోడ్డు

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

సరూర్‌నగర్ : మీర్‌పేటలోని ప్రశాంతిహిల్స్-బీఎన్‌రెడ్డినగర్ రోడ్డును త్వరలో బాగుచేయిస్తామని, కృష్ణావాటర్ మెయిన్ పైపులైన్ పనులు పూర్తికాగానే రోడ్డును అభివృద్ధిచేయిస్తామని ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రశాంతిహిల్స్, డీఎల్‌ఆర్‌ఎల్, నందిహిల్స్ తదితర కాలనీలకు చెందిన స్థానికులు ఎమ్మెల్యేను కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే తీగల స్పందిస్తూ పైపులైన్ పనులు పూర్తికాగానే రోడ్డును అభివృద్ధి చేస్తామన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited, L.B.Nagar Branch, Hyderabad is dealing with financing business in the course of business **Sri Southa Narsimha, S/o. S. Eddamaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e., All that the open Plot bearing No.19 Northern Part, admeasuring 56 Sq.yards or 46.82 Sq.meters, in Survey No.58/1/B, under Ward No.8, Block No.7, Situated at Gokul Enclave, Karmanghat Village, Saroornagar Revenue Mandal, Ranga Reddy Dist and Bounded as follows: **NORTH:** Neighbours Land, **SOUTH:** Plot No.19 Southern Part, **EAST:** 30' Wide Road, **WEST:** Plot No.20 towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

Sd/- S.SRINIVAS RAO
A.SUPRIYA Advocates,
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn,
East Kalyanpur, Uppal, Hyderabad-500039
Cell: 9948104019

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
రాజు :9985402786

నిమజ్జనంలో అపశ్రుతి... గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

గడ్డిఅన్నారం: వినాయక నిమజ్జనంలో అపశ్రుతి చోటు చేసుకుంది. విగ్రహాలను తరలించేందుకు వచ్చి ఆటో డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందాడు. బండ్లగూడకు చెందిన రాము(50) ఆటో డ్రైవర్, తన ఆటో ట్రాలీలో వినాయక విగ్రహాన్ని తీసుకొని సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌కు వచ్చాడు. నిమజ్జనం కోసం వెళుతుండగా హఠాత్తుగా గుండెపోటు వచ్చింది. గమనించిన భక్తులు అతన్ని ఆస్పత్రికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నించే లోపు మృతి చెందాడు.

'దేవతలు నాకిచ్చిన విజ్ఞానం' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాంగోపాల్ తదితరులు

ఎల్‌బీనగర్: మానవులలో అంతరించి పోతున్న ఆధ్యాత్మిక విలువ లను పెంపొందించటానికి ప్రముఖ రచయిత వనమా నిర్మల రచనలు దోహదపడతాయని సింగరేణి పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుడు రాంగోపాల్ అన్నారు. ప్రముఖ రచయిత వనమా నిర్మల తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో రచించిన "దేవతలు నాకిచ్చిన విజ్ఞానం" పుస్తకాన్ని ఆదివారం రామకృష్ణాపురంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచయిత ఆత్మపరమాత్మ స్వరూపమని తెలుసుకుని తన రచనల ద్వారా భగవంతుని సందేశాలు ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. రచయిత్రి తన రచనలలో ఎన్నో ఆధ్యాత్మిక విషయాలను వివరించారన్నారు. అంతేకాకుండా పలు వ్యాధులకు హెర్బల్ ట్రీట్‌మెంట్స్ కూడా వివరించారన్నారు. రచయిత వనమా నిర్మల మాట్లాడుతూ మానవులలో ఆధ్మాత్మిక విలువలు పెంపొందించడంతో పాటు సంఘ విద్రోహాలను అరికట్టి ప్రజలను మంచిమార్గంలో నడిపించటానికి తాను చేసిన చిన్న ప్రయత్నమే దేవతులు నాకిచ్చిన విజ్ఞానమన్నారు. కార్యక్రమంలో వైష్ణవి కళాశాల కార్యదర్శి నారాయణ, ఉష తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి రజకులు సంఘటితంగా పోరాడాలి

సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్రాములు

కొత్తపేట: రజకులు సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలని తెలంగాణ వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపాముల వెంకట్రాములు సూచించారు. కొత్తపేట డివిజ్ పరిధిలోని న్యూనాగోల్‌లో గల ఎస్‌ఏ డాంగే భవన్‌లో ఆదివారం తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కన్వీనర్ బొడ్డుపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకట్రాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోనూ రజకులకు ప్రభుత్వం ఏ విధమైన సహాయమూ చేయలేదని పేర్కొన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులను వినియోగించకుండా ప్రచార ఆర్భాటంతోనే కాలం వృధా చేస్తోందని ఆరోపించారు. రజకులు పోరాడితేగాని సమస్యలు తీరే దారి కనిపించడం లేదని అన్నారు. హక్కుల సాధనకు పోరాటమే శరణ్యమన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, వారిని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేయాలని బీసీ సబ్‌ప్లాన్ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండురంగాచారి అన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, అర్హులైన రజకులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని కన్వీనర్ బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. సమావేశంలో నాయకులు బీ.అంజయ్య, బండారి పెంటయ్య, సంగు సైదారావు, పద్మ, చుక్కయ్య, వృత్తి సంఘాల నాయకులు నర్సయ్య పాల్గొన్నారు.

అంధకారం... వీడేదెన్నడు?

- వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తం
- మరమ్మతుల్లో తీవ్ర జాప్యం
- ఫిర్యాదులకు స్పందన కరువు

సైదాబాద్: సైదాబాద్, అక్బర్‌బాగ్, ఐఎస్‌సదన్, కుర్మగూడ డివిజన్‌లలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టపగలే పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలుగుతున్నాయి, జీహెచ్‌ఎంసీ ఎలక్ట్రికల్ విభాగం అధికారుల నిర్లక్ష్యం వల్ల వీధి దీపాలు పట్ట పగలు వెలుగుతుండటతో ఓ వైపు విద్యుత్, మరో ప్రజాధనం దుర్వినియోగమవుతోంది. వీధి దీపాల విద్యుత్ వినియోగానికి ట్రాన్స్‌కోకు నెలనెలా లక్షలాది రూపాయలను జీహెచ్‌ఎంసీకి చెల్లిస్తోంది. అధికారుల పర్యవేక్షణ కొరవడంతో వీధి దీపాలు పగలు వెలుగుతూ, రాత్రి వేళల్లో వెలగకపోవడంతో వీధులన్నీ అంధకారమవుతున్నాయి, సైదాబాద్‌కాలనీ, జయనగర్, వైశాలీనగర్, లక్ష్మీనగర్, సుబ్రహ్మణ్యనగర్, ఇంద్రప్రస్థనగర్, ఫర్హాకాలనీ, దామోదరం సంజీవయ్యనగర్, సింగరేణికాలనీ, కరన్‌బాగ్, రెడ్డికాలనీ, పూసలబస్తీ, ఎస్‌బీహెచ్ కాలనీ, మాదన్నపేట, బీ బ్లాక్, దయానంద్‌నగర్, ఆస్మాన్‌ఘడ్‌లలో వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మరి కొన్ని ప్రాంతాల్లో టైమర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో పగటి వేళల్లో వీధి దీపాలు వెలుగుతూ రాత్రివేళల్లో సక్రమంగా వెలగడం లేదు. సిబ్బంది నిర్లక్ష్యంతో కాలనీలు రాత్రివేళల్లో అంధకారంగా మారడంతో చైన్‌స్నాచర్లు విజృంభిస్తున్నారు. తరుచుగా చైన్‌స్నాచింగ్‌లు జరగడంతో రాత్రి వేళల్లో మహిళలు బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ విషయమై కాలనీవాసులు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడు లేడు. రెండు నెలలుగా ధోబీఘాట్ చౌరస్తా నుంచి సైదాబాద్ కాలనీకి వెళ్లే రహదారిలో ఎప్పుడూ వీధి దీపాలు వెలగకపోవడంతో మాదన్నపేట కూరగాయల మార్కెట్‌కు వెళ్లే మహిళలు భయపడుతున్నారు. దీనికి తోడు రోడ్డు అంధకారంగా మారడంతో అసాంఘికశక్తులకు అడ్డాగా మారింది. అధికారులు సిబ్బంది స్పందించి వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నిచ్చెనతో వీధి దీపాల మరమ్మతులు

నిచ్చెన కొరత వల్ల మరమ్మతుల్లో జాప్యం

సాధారణంగా వీధి దీపాల మరమ్మతులో అధిక శాతం బల్బులు, చౌకులు అవసరమవుతాయి, ప్రతి మూడు నెలలకోసారి ప్రధాన కార్యాలయం నుంచి సర్కిల్ కార్యాలయానికి సామాగ్రి వస్తుంటుంది. మరోవైపు దీపాల ఏర్పాటు, మరమ్మతులకు నిచ్చెన అవసరం, ఈ ప్రాంతానికి నెలలో రెండు, మూడు సార్లు మాత్రమే నిచ్చెన వస్తోంది, ఆ సమయంలోనే పనులు చేయాల్సి ఉంటుంది. ప్రజల ఫిర్యాదు మేరకు మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. సిబ్బంది మాత్రం తమకు నచ్చిన ప్రాంతాల్లోనే వాటిని ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. కొన్ని ప్రాంతాలలో నెలలకొద్దీ వీధి దీపాలు వెలగకున్నా స్పందించని సిబ్బంది కొన్ని ప్రాంతాల్లో మాత్రం దీపాల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నానే విమర్శలున్నాయి.

పూసలబస్తీలో పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

ప్రత్యేక సిబ్బంది

వీధి దీపాలకు జీహెచ్‌ఎంసీ ఎలక్ట్రికల్ విభాగం ప్రత్యేకంగా టైమర్లను ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలు కాగానే వీధి దీపాలు వాటంతట అవే అరిపోవడం, సాయంత్రం ఆరు కాగానే తిరిగి అవే వెలిగేలా టైమర్లు పనిచేస్తాయి. అయితే చాలా ప్రాంతాల్లో టైమర్లు పనిచేయడం లేదు. ఈ కారణంగా వీధి దీపాలు ఉదయం ఆర్పి వేయడానికి, సాయంత్రం వేయడానికి కొంతమంది ప్రైవేటు సిబ్బందిని జీహెచ్‌ఎంసీ నియమించింది, వారికి నెలకు 5వేల చొప్పున చెల్లిస్తున్నారు. ఈ విధంగా నియోజకవర్గంలోని ఒక్కో డివిజన్‌కు ఇద్దరేసి సిబ్బంది వీధి దీపాల నిర్వహణకు పనిచేస్తున్నారు.

పర్యవేక్షణలోపంతో విద్యుత్ వృథా

పగటి సమయాలలో వీధి దీపాలు వెలుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. టైమర్లను పర్యవేక్షించాల్సిన అధికారులు దృష్టి సారించక పోవడటంతో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసు కుంటే వీధి దీపాల నిర్వహణ గాడిన పడే అవకాశం ఉంది.

- రాఘవరెడ్డి, సైదాబాద్

ఫిర్యాదు చేసినా పట్టించుకోరు

వీధి దీపాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టిం చుకునే వారు లేరు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. పగలు వీధి దీపాలు యథేచ్ఛగా వెలుగుతున్నా చర్యలు శూన్యం. నిత్యం జరుగుతున్నా విద్యుత్ వృథాపై ఉన్నతాధికారులు దృష్టిసారించి చర్యలు చేపట్టాలి.

- కోళ్ల గోపి, క్రాంతినగర్

చర్యలు తీసుకుంటున్నాం

వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకుంటున్నాం. టైమర్ల లోపాల వల్ల కొన్ని ప్రాంతాల్లో సమస్యలు ఏర్పడుతున్నది వాస్తవమే. వీధి దీపాలన్నింటినీ ఎల్‌ఈడీ బల్బులు మార్చుతున్న కారణంగా మరమ్మతు పనులలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రెండు నెలల్లో సమస్యలు పరిష్కారమవుతాయి.

- కోటేశ్వర్‌రావు, డీఈ, ఎలక్ట్రికల్ విభాగం

గణేశ్ నిమజ్జన ఉత్సవ కమిటీ ఎన్నిక

ఎల్‌బీనగర్: సెప్టెంబర్ 5న జరుగనున్న గణేశ్ నిమజ్జన ఉత్సవ కమిటీ(అఖిల పక్షం)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా చిలుక ఉపేందర్‌రెడ్డి, అధ్యక్షుడిగా గట్ల రవీంద్ర, కోశాధికారిగా రాళ్లబండి హన్మంత్‌రావు, ముఖ్య సలహాదారులుగా ధన్‌రాజ్‌గౌడ్, ఏవీరావు, రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా తలాటి రమేష్ నేత, నిర్వాహక కార్య దర్శిగా వినోద్‌కుమార్, ఉపాధ్యక్షులుగా దుబ్బాక శేఖర్, సురేష్, మురళీ, కృష్ణారెడ్డి, రామకృష్ణయాదవ్, సూర్యపాల్‌రెడ్డి, రాజురెడ్డి, సైదులు, శ్రీకాంత్‌రెడ్డి, రాఘవేంద్ర, పులి, తిలక్, కిరణ్, శేఖర్, సందీప్‌రెడ్డి, జ్ఞానే శ్వర్‌యాదవ్, సంయుక్త కార్యదర్శులుగా ఆనంద్, నట్‌రాజ్‌నేత, ఇమ్రాన్, టైసన్, నాగరాజు, సాయి, పి.సైదులు, నాగేష్‌నేత, విశ్వ, రాజశేఖర్, శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నిమజ్జన ఉత్సవ కమిటీ కార్యవర్గం

మహేశ్వరం నుంచే పోటీ చేస్తా

కాంగ్రెస్ నేత దేప భాస్కర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల వెంటే ఉంటూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆర్‌కేపురం, సరూర్‌నగర్ డివిజన్లలోని పలు వినాయక మండపాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. మూడు దశాబ్దా లుగా స్థానిక ప్రజలతో పరిచయాలు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే ఉన్నానని ఇకముందు కూడా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తానని ఆయన చెప్పారు. కాంగ్రెస్ అధిష్టానవర్గం ఇచ్చిన హామీ మేరకు తాను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహేశ్వరం నుంచి పోటీచేయనున్నట్లు ఆయన చెప్పారు. కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, పున్న గణేష్, గట్ల రవీంద్ర, ధన్‌రాజ్‌గౌడ్, రాజుయాదవ్, వార్డు కమిటీ మాజీ సభ్యుడు బండి మధు, శివనాయక్, మహేందర్, తిలక్, సైదులు, ప్రవీణ్‌రెడ్డి తదితరులున్నారు.

ఉరేసుకుని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

వనస్థలిపురం: తల్లిదండ్రులు హాస్టల్‌లో ఉంచినందుకు మనస్థాపానికి గురైన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నల్లగొండ జిల్లా హల్యాకు చెందిన రమణ కుటుంబ సభ్యులతో కలిసి హయత్ నగర్ మండలం ఇం జాపూర్‌లోని లక్ష్మీనగర్ కాలనీలో నివాసం ఉంటోంది. ఈమె కుమారుడు కొర్ర గురుస్వామి(17) హయత్‌నగర్‌లోని శ్రీ గాయత్రి హాస్టల్లో ఉంటూ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. హాస్టల్లో ఉండి చదువుకోవటం గురుస్వామికి ఇష్టం లేదు. దీంతో మనస్థాపానికి గురైన గుర్తుస్వామి ఆదివారం ఇంట్లో ఎవ రూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

ఎర్రగడ్డ: టమాట 43, నల్లవంకాయ 28, పొడుగు వంకాయ 25, బెండకాయ 18, పచ్చిమిర్చి 21, బజ్జిమిర్చి 28, క్యాప్సికం 28, పచ్చకాకరకాయ 21, తెల్లకాకర 15, పందిరిబీర 18, బీర 13, క్యాబేజి 15, క్యారెట్ 43, దొండకాయ 15...28, బీన్స్ 33, గింజచిక్కుడు 43, చిక్కుడు 28, గోకరకాయ 18, కీర 13..18, దోసకాయ 13, బీట్‌రూట్ 21, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 16, చామగడ్డ 28, కందగడ్డ 19, కాలీఫ్లవర్ 19, సొరకాయ 15, పొట్లకాయ 13, అల్లం కోహిర్ (పావు కిలో) 15, తెల్లఅల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి

శ్రీనగర్‌కాలనీ 9848320091, వెంగళరావునగర్ 9490618222
ఎర్రగడ్డ 9395523749, యూసుఫ్‌గూడ 9885419998,
బోరబండ 9393010164, షేక్‌పేట 9985411067
రహ్మత్‌నగర్ 7396241100

కార్మికుల సమావేశంలో మాట్లాడుతూన్న సీఐటీయూ నాయకుడు స్వామి

వలసలు పెరుగుతున్నాయి : సీఐటీయూ

బోరబండ: గ్రామీణా ప్రాంతాల్లో వ్యవసాయ కూలీ పనులు దొరక్కపోవడంతో నగరానికి వలసలు పెరుగుతున్నాయని సీఐటీయూ నగర సహాయ కార్యదర్శి జె.స్వామి అన్నారు. బోరబండ అన్నపూర్ణ వృద్ధుల మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు, భవన నిర్మాణ కార్మికులతో సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జనరల్ బాడీ సమావేశంజరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులపై ప్రభుత్వం సమగ్ర సర్వే చేయించి, సర్వే ఆధారంగా గుర్తించిన కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. వృద్ధాప్యంలో ఉన్న కార్మికుడికి ప్రభుత్వం రెండు వేయిల ఫించన్ అందించాలని డిమాండ్ చేశారు.

రహ్మత్‌నగర్ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

సీఐటీయూ రహ్మత్‌నగర్ డివిజన్ నూతన కమిటీ 23 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా జె.స్వామి, ఉపాధ్యక్షులుగా దేవదాస్, నరసింహ, సహాయ కార్యదర్శిగా లక్ష్మణ్. రాము, శరన్నప్ప, కోశాధికారిగా భాగ్యరాజు, గణేష్‌తోపాటు మరో 14 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

స్కూల్‌లో విద్యార్థికి నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రభాకర్

సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

అవర్ హెల్పింగ్ హార్ట్ సొసైటీ

ఎర్రగడ్డ: స్వచ్ఛంద సంస్థలు, సంక్షేమ సంఘాలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అవర్ హెల్పింగ్ హార్ట్ సొసైటీ నిర్వాహకులు రొంపి ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఎర్రగడ్డలోని ఆదర్శ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద విద్యార్థులు చదువుకయ్యే ఖర్చులను భరించలేక వారు చదువులను మానేస్తున్నారన్నాని ఆవేదన చెందారు. అలాంటి వారికి చదువు నందించడానికి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమలత, గీత, మెట్టపల్లి రాజేష్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కిరోసిన్, చక్కెర కొంత మందికే..

- రేషన్ దుకాణాల్లో రోజురోజుకు తగ్గుతున్న సరుకుల పంపిణీ
- ఈ-పాస్ విధానంతో సక్రమంగా అందుతున్న సరుకులు
- తగ్గిన మోసాలతో పేదల ఆనందం

బోరబండ: రేషన్ దుకాణాల్లో అక్రమాలకు చెక్ పెట్టే ప్రయత్నంలో ఈ-పాత్ యంత్రాలను ప్రవేశపెట్టారు. దీని ద్వారా రేషన్ సరుకుల సరఫరాలో అవకతవకలు కొంత మేర తగ్గిపోయింది. అక్రమాలకు చెక్ పెట్టేలా ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి. అందులో భాగంగానే సర్కిల్-7 పౌర సరఫరా శాఖ ఈ-పాస్ విధానాన్ని అమలులోకి తెచ్చింది. ఈ-పాస్ విధానం సత్ఫలితాలు రావడంతో ఈ పద్ధతిని కొనసాగించేందుకు అధికారులు చూస్తున్నారు. ఈ-పాస్ విధానం గురించి డీలర్‌లకు శిక్షణ ఇచ్చారు. దుకాణంలో ఈ-పాస్ యంత్రం (డివైస్) డీలర్‌కు ఇచ్చి రేషన్ సరుకులు పంపిణీ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ పాస్ యంత్రంలో తెల్ల కార్డు దారుల కుటుంబ వివరాలు ఆధార్ నెంబర్‌తో పాటు వేలి ముద్రలు వంటి సమగ్ర సమాచారం (డాటా) రూపంలో పొందుపరిచి ఉంటుంది.

డీలర్ నుంచి చెక్కర తీసుకుంటున్న మహిళ, వేలిముద్రలు తీసుకుంటున్న డీలర్ సిబ్బంది

సరుకుల్లో కోత

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇస్తున్న కిరోసిన్, చెక్కర ఇతర వస్తువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చేది. కానీ కొద్ది కాలంలో రేషన్ సరుకులకు కేంద్రం కోత విధించడంతో తెల్లకార్డు దారులకు కొంత మందికే కిరోసిన్, చెక్కర లభిస్తుంది. కేంద్ర ప్రభుత్వం చెక్కర రాయితీని ఎత్తివేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ రాయితీని భరించలేక రేషన్ షాపుల్లో చెక్కరను నిపివేసింది. అయితే అంతోదయ, అన్న యోజన కార్డులు కలిగి ఉన్న వారికి మాత్రమే చెక్కర ఇస్తున్నారు. ఇందులో భాగంగానే తెల్లకార్డు దారులకు గతంలో ఇచ్చిన మాదిరిగా కాకుండా గ్యాస్ ఉన్న లబ్ధిదారులకు ఒక లీటర్, గ్యాస్ లేని వారికి 2 లీటర్ల కిరోసిన్ ఇస్తున్నారు.

సరుకులు అందుతున్నాయి

ఈ పాస్ యంత్రాలు వచ్చాక రేషన్ షాపుల నుంచి అందిచే నిత్యావసర సరుకులు సక్రమంగానే అందుతున్నాయి. కానీ డీలర్‌లు సక్రమంగా రావడం లేదు. వచ్చినా సమయానికి దుకాణం తెరవరు. సరుకులు సక్రమంగా అందుతున్నా సరుకుల పంపిణీలో ప్రభుత్వాలు కోతలు విధిస్తున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి బియ్యం మాత్రమే ఇచ్చి మిగతా సరుకులు ఇవ్వడం లేదు. ఇదేమని అడిగితే ప్రభుత్వం సరఫరా నిలిపివేసిందంటూ సమాధానం చెబుతున్నారు.

- మాతంగి రామస్వామి, రహ్మత్‌నగర్

ఈ పాస్ యంత్రంతో మేలు

రేషన్ షాపుల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు తీసుకు వచ్చిన ఈ పాస్ యంత్రంతో కార్డుదారులకు ఉపయోగం జరుగుతుంది. నెలలో ఎపుడు వెళ్లిన సరుకులు లేవు అనకుండా ఇస్తున్నారు. గతంలో ఇలా ఇవ్వలేదు. అయితే కోత విధించిన నిత్యావసర సరుకులను తిరిగి ఇస్తే బాగుంటుంది.

- పరకాల అజయ్‌కుమార్, బోరబండ సైట్-3

రోడ్లను చదును చేయిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

సమస్యల పరిష్కారంలో వెనుకడుగేయం : ఎమ్మెల్యే గోపీనాథ్

శ్రీనగర్‌కాలనీ: సమస్యలను పరిష్కరించే విషయంలో వెనుకడుగు వేసేది లేదని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ఎల్లారెడ్డిగూడ ఎస్‌బీహెచ్ కాలనీ వాసులతో ఆయన ఆదివారం సమావేశమయ్యారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మాగంటి మాట్లాడుతూ సమస్యలను దశలవారీగా పర్కిరించేందుకు తన వంతు కృషి చేయనున్నట్టు వెల్లడించారు. ఎస్‌బీహెచ్ కాలనీలో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు చేయనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ నాయకులు మధుసూదన్, గౌరయ్య, రమేష్ దత్, సదాశివశంకర్, సీత, సావిత్రి పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి : చింతల

బంజారాహిల్స్/ఖైరతాబాద్: బీజేపీని బలోపేతం చేసేందుకు డివిజన్‌ల వారీగా కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సాగర్ సొసైటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గంలోని బీజేపీ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. డివిజన్‌ల వారీగా మోర్చా కమిటీలు, బూత్ స్థాయి కమిటీలు వేయాలని సూచించారు. కాలనీలు, బస్తీల వారీగా పార్టీ పరంగా సమావేశాలు నిర్వహించాలన్నారు. పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరోవైపు బస్తీల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో నగర నాయకులు లక్ష్మణ్‌గౌడ్, ఎన్.ప్రేంరాజ్, దేవేందర్, రామ్మోహన్, శ్రీధర్‌రెడ్డి, పి.ప్రసాద్, వీణారెడ్డి పాల్గొన్నారు. కాగా బీజేపీని రాబోయే ఎన్నికల వరకు తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలని ఆ పార్టీ గ్రేటర్ ఉపాధ్యక్షుడు ఎన్.ప్రేమ్‌రాజ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఖైరతాబాద్ బీజేపీ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ చాలామంది బీజేపీ సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రామ్మోహన్‌రావు, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి రామన్‌గౌడ్, ఖైరతాబాద్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.డి.నగేశ్, వైద్యనాథ్, బీజేవైఎం నగర అధ్యక్షుడు ఎన్.కిరణ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

ఐడీఏబొల్లారం: పారిశ్రామిక ప్రాంతాల్లో కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కలు నాటి సంరక్షించాలని సైన్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు వేణుపాల్‌రెడ్డి అన్నారు. ఐడీఏబొల్లారంలోని గాంధీనగర్‌లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుపాల్‌రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతాల్లో పరిశ్రమలు విడుదల చేస్తున్న కాలుష్యం కారణంగా వాతావరణంలో ఆక్సిజన్‌శాతం తగ్గిందన్నారు.

రోడ్లపై గుంతలు.. ఇసుక మేటలు

కంకర తేలి అస్తవ్యస్తంగా మారిన రోడ్లు.. వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు

వెంగళరావునగర్: రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లపై ఇసుకమేట ఏర్పడింది. దీనికి తోడు రోడ్లన్నీ బురదమయం మారాయి. రహదారులు గుంతలు పడి కంకర తేలాయి. కొన్ని ప్రాంతాల్లో గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ఎక్కడ గుంత ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాలబారిన పడ్డారు. ఇసుక మేట వేయడంతో పాటు రోడ్డుపై కంకర పేరుకుపోవడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. కొద్ది రోజుల క్రితమే తూతూ మంత్రంగా గుంతలను పూడ్చారు. రెండు రోజుల పాటు వర్షం పడడంతో గుంతల్లోని బీటీ మిశ్రమం కొట్టుకుపోయి కంకర తేలింది. ఎప్పటికప్పుడు గుంతలను పూడ్చాల్సిన అధికారులు స్పందించక పోవడంతో వాహనదారులు, ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. వివిధ రోడ్లపై పేరుకుపోయిన ఇసుక మేట, వ్యర్థాలను తొలగించాల్సి ఉన్నా సంబంధిత సిబ్బంది, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గణేశ్ ఉత్సవాలను పురస్కరించుకొని మండప నిర్వాహకులు గణపతులను నిమజ్జనానికి తరలించే సమయంలో రహదారులపై గుంతలు ఉండడంతో నిమజ్జనం సాఫీగా సాగడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక మేటలను, కంకరరాళ్లను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జీటీఎస్ దేవాలయం వద్ద దెబ్బతిన్న రహదారి, ఇందిరానగర్‌లో కంకర తేలిన రోడ్డు, జీటీఎస్ నుంచి రహ్మత్‌నగర్ వెళ్లే మార్గంలో గుంతలమయమైన రోడ్డు

కృష్ణకాంత్ పార్కు మార్గంలో ఇసుక మేట, కంకర, ఇసుక తేలిన రహదారి శ్రీనగర్ కాలనీలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు, ఇసుక మేట

యూసుఫ్‌గూడ చెక్‌పోస్టులో గుంతలు పడి కంకర తేలిన రహదారి

బురదమయమైన మధురానగర్ దారి

బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు

రాజీవ్‌నగర్ సరస్వతీదేవి అభిషేకం, పూజలు నిర్వహిస్తున్న విద్యార్థులు

ఎర్రగడ్డ: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాజీవ్‌నగర్ గణేశ్ మండపంలో వందలాది విద్యార్థులు సరస్వతీదేవి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కార్పొరేటర్ కిలారి మనోహర్ మాట్లాడుతూ ఉత్సవాల్లో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కృష్ణశర్మ, అమర్‌నాథ్, మోహన్‌రావు, కిరణ్, నరసింహా రాజు, తదితరులు పాల్గొన్నారు.

● బోరబండ రాజ్‌నగర్‌లో..

బోరబండ రాజ్‌నగర్‌లో ఏకదంతుడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, డిప్యూటీ మేయర్ బాబాఫసీయుద్దీ నిర్వహాకులు తదితరులు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిగూడ ఫ్రెండ్స్ అసోసియేషన్

ఎల్లారెడ్డిగూడ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, నాయకులు నరేందర్‌యాదవ్ తదితరులు.

● అంబేద్కర్‌నగర్‌లో..

అంబేద్కర్‌నగర్ వినాయకుడి పూజల్లో పాల్గొన్న వైసీపీ నాయకుడు రాజేంద్రసింగ్ తదితరులు.

\- శ్రీనగర్‌కాలనీ

కృష్ణానగర్‌లోని రెడ్డి సంఘం ప్రతినిధులు వెంకట్‌రెడ్డి, జయా, బాబు రెడ్డి, ధనమ్మ గణేశుడికి పూజలు నిర్వహించారు. - యూసుఫ్‌గూడ

ఎర్రగడ్డ సంజయ్‌నగర్‌లోని వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, రవిగౌడ్, రాజ్‌కుమార్‌గౌడ్, ఎండీ మొహసీన్ తదితరులు.

\- ఎర్రగడ్డ

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
రాజా : 9985408944

సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

రాయదుర్గం: విద్యార్థి దశ నుంచే విలువలతో కూడిన జీవన విధానం అలవర్చుకుంటే భవిష్యత్‌లో సమాజం మెచ్చే పౌరులుగా ఎదుగుతారని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తాడిబోయిన రామస్వామియాదవ్ అన్నారు. ఆదివారం గచ్చిబౌలిలోని జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని పాఠశాలలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, భక్తి పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ: ఎమ్మెల్యే

ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్

బోరబండ: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లల్లో కమ్యూనిటీహాల్స్‌ను ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆధునీకరిస్తున్నామని మాగంటి గోపీనాథ్, ఉప మేయర్ బాబాఫసీయుద్దీన్ అన్నారు. బోరబండ రాజ్‌నగర్ కమ్యూనిటీ హాల్ పై మరో అంతస్థును రూ.9.55 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన (విస్తరణ) పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీలో జరుగుతున్న శుభకార్యాలు, వివిధ సమీక్షలు, గ్రూప్ మీటింగ్‌లకు ఉంతో ఉపయోగంతో పాటు ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కృష్ణమోహన్, షర్మిలాజాదవ్, శ్రీనివాస్‌గౌడ్, ఎన్ విజయ్‌కుమార్, చికోటి కవిత, పద్మ, పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.3లక్షల సాయం

సీసీ కెమెరాల ఏర్పాటుకు చెక్కును అందచేస్తున్న ఎం.ఏ.షఫి

యూసుఫ్‌గూడ: రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఎం.ఏ.షఫి ఎస్సార్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వాహిదుద్దీన్‌కు రూ.3లక్షల రూపాయల చెక్కును ఆదివారం అందచేశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని కమ్యూనిటీలలో సీసీ కెమెరాల వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు రహ్మత్‌నగర్ డివిజన్‌లోని హెచ్‌ఎఫ్‌నగర్ ప్రాంతంవాసులు రూ.3లక్షలు రూపాయలు సమకూర్చినట్లు తెలిపారు. ఈ డబ్బును చెక్క రూపంలో ఎస్సార్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వాహిదుద్దీన్‌కు అందించారు. నేరాలు అదుపుకావటంతోపాటు, ప్రజలు ప్రశాంత వాతావరణలో జీవనం సాగించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీపీ బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా దుర్గయ్య నియామకం

సీసీ కెమెరాల ఏర్పాటుకు చెక్కును అందజేస్తున్న ఎం.ఏ.షఫి

బేగంపేట: తెలంగాణలో బీసీలు టీడీపీ వెంటే ఉన్నారని, రానున్న రోజుల్లో పార్టీని మరింతగా బీసీలకు చేరువ చేసేందుకు కృషి చేస్తానని టీటీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా దుర్గయ్య ఆదివారం నియమితులైయ్యారు. బేగంపేటలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీటీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నూతనంగా నియమితులైన దుర్గయ్యను నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షుడు కూన వెంకటేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ పార్టీ పట్ల అంకిత భావంతో ప్రతిఒక్కరు పని చేయాలన్నారు.

బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 3లో నాలాలోకి చేరుతున్న చెత్త

మారుతీనగర్‌లో వరద నీటికి ఆటంకం కలిగిస్తున్న చెత్త

మారని నాలాల దుస్థితి..

- లక్షల నిధులు వెచ్చించి చేసిన పూడికతీత పనులు వృథా
- వరద నీటి ప్రవాహానికి అడ్డుగా చెత్త

బంజారాహిల్స్: వరుణ దేవుడు కనికరం చూపాడు. నగరంలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. ఇంత వరకు బాగానే ఉన్నా.. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు లక్షల రూపాయలతో చేపట్టిన నాలాల పూడికతీత పనుల్లో పురోగతి కనిపించడం లేదు. కాంట్రాక్టర్ చెత్తను పూర్తి స్థాయిలో తొలగించడంలో విఫలమవుతున్నారు. దీంతో అవే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వరద నీటికి చెత్త అడ్డంకిగా మారుతోంది. వరద నీరు బస్తీలను ముంచెత్తుతోంది. ముఖ్యంగా ఖైరతాబాద్, సోమాజిగూడ, బంజారాహిల్స్, ఫిలింనగర్ నాలాల పరిస్థితి దారుణంగా తయారైంది. నాలాల వద్ద ప్రహరీలు లేకపోవడంతో చెత్త నాలాలో చేరి మరిన్ని సమస్యలు సృష్టిస్తోంది. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.3లో నాలా చెత్తతో పూడుకుపోయి ఆనవాళ్లు కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఖైరతాబాద్‌లో ఇదే దుస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే రాబోయే కాలంలో కురిసే వర్షాల కారణంగా ఎదురయ్యే సమస్యలకు వారే సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది.

బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 13లో నాలా ప్రవాహానికి అడ్డు పడుతున్న ఇసుక

బంజారాచెరువు ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్ద చెత్త

ప్రమాదకరంగా మారిన సింగాడిబస్తీ నాలా

చింతల్‌బస్తీ నాలాలో పేరుకుపోయిన ఇసుక

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం: మంత్రి

అమీర్‌పేట: క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక ధారుడ్యానికి ఎంతగానో ఉపకరిస్తాయని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గణేశ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బాలాజీ రాజస్థాన్ మండల్, మహిళా మండల్ సంయుక్త ఆధ్వర్యంలో అమీర్‌పేటలోని జీహెచ్‌ఎంసీ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలను కార్పొరేటర్ శేషకుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లేగ్రౌండ్‌లో కొద్దిసేపు క్రికెట్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఆటపాటల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యతు ఉంటుందన్నారు. నిత్యం పుస్తకాలతో పోటీలుపడే విద్యార్థులు ఉద్యోగం, వ్యాపారంలో బిజీగా ఉండే యువత, వ్యాపారులు ఆటల ద్వారా మానసికోల్లాసాన్ని పొందవచ్చన్నారు. ప్రతీ సంవత్సరం గణేశ్ నవరాత్రులకు ఈ పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బాలాజీ రాజస్థాన్ మండల్ మహిళల్లో ఆటలపై ఉన్న ఉత్సాహం తనను మంత్రముగ్దున్ని చేసిందన్నారు. జాతీయ క్రీడలైన క్రికెట్, బ్యాడ్మింటన్‌లో రాణించేవారికి ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలుంటాయన్నారు. అనంతరం పలువురు బాలాజీ రాజస్థాన్ మండలి నిర్వాహకులను శాలువాలు కప్పి సన్మానించారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గులాబ్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో సంఘం అధ్యక్షుడు దిలీప్‌జాజు, ఉపాధ్యక్షుడు వాసుదేవ్ కోబ్రా, పవన్ లోహియా, కార్యదర్శి శ్రీకాంత్ బక్కడ్, ట్రెజరరి సుమంత్‌కుమార్‌కుబల్లి, మహిళా అధ్యక్షురాలు మంజు జీకేతన్, సెక్రటరీ శైలజ పుకడ్ర, ట్రెజరరి సరితాముందాద్ అశోక్ యాదవ్, వనం శ్రీనివాస్, జోగిందర్‌సింగ్ పాల్గొన్నారు.

పోటీలు ప్రారంభించి క్రికెట్ ఆడుతున్న మంత్రి తలసాని

ఆంధ్రజ్యోతి
6
ఖైరతాబాద్ నియోజకవర్గం
హైదరాబాద్ | సోమవారం 28 ఆగస్టు 2017
ఖైరతాబాద్ | పంజాగుట్ట | సోమాజిగూడ | బంజారాహిల్స్ | జూబ్లీహిల్స్ | ఫిల్మ్‌నగర్ | లక్డీకాపూల్ | హిమాయత్‌నగర్

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

టమాట 47, నల్లవంకాయ 28, పొడుగు వంకాయ 23, బెండకాయ 23, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 31, క్యాప్సికం 28, పచ్చ కాకరకాయ 21, తెల్ల కాకర 13, పందిరి బీర 18, బీర 13, క్యాబేజి 15, క్యారెట్ 38, దొండకాయ 11...25, బీన్స్ 38.. 33, గింజ చిక్కుడు 43, చిక్కుడు 28, గోకరకాయ 23, కీర 18..13, దోసకాయ 13, బీట్‌రూట్ 21, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 15, చామ గడ్డ 26, కందగడ్డ 21, కాలీఫ్లవర్ 13, సొరకాయ 15, పొట్లకాయ 13, అల్లం కోహీర్ (పావు కిలో)15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

బీజేపీని బలోపేతం చేయాలి : చింతల

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

బంజారాహిల్స్/ఖైరతాబాద్: బీజేపీని బలోపేతం చేసేందుకు డివిజన్‌ల వారీగా కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సాగర్ సొసైటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గంలోని బీజేపీ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. డివిజన్‌ల వారీగా మోర్చా కమిటీలు, బూత్ స్థాయి కమిటీలు వేయాలని సూచించారు. కాలనీలు, బస్తీల వారీగా పార్టీ పరంగా సమావేశాలు నిర్వహించాలన్నారు. పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరోవైపు బస్తీల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో నగర నాయకులు లక్ష్మణ్‌గౌడ్, ఎన్.ప్రేంరాజ్, దేవేందర్, రామ్మోహన్, శ్రీధర్‌రెడ్డి, పి.ప్రసాద్, వీణారెడ్డి పాల్గొన్నారు. కాగా బీజేపీని రాబోయే ఎన్నికల వరకు తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలని ఆ పార్టీ గ్రేటర్ ఉపాధ్యక్షుడు ఎన్.ప్రేమ్‌రాజ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఖైరతాబాద్ బీజేపీ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ చాలామంది బీజేపీ సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రామ్మోహన్‌రావు, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి రామన్‌గౌడ్, ఖైరతాబాద్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.డి.నగేశ్, వైద్యనాథ్, బీజేవైఎం నగర అధ్యక్షుడు ఎన్.కిరణ్ పాల్గొన్నారు.

'స్వారో గ్రూపు ఆగడాలను అడ్డుకోవాలి'

ధర్నా చేస్తున్న మాల సంక్షేమ సంఘం కార్యకర్తలు

బంజారాహిల్స్: స్వారో గ్రూపు ఆగడాలను అడ్డుకోవాలని మాల సంక్షేమ సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఫిలింనగర్‌లో ధర్నా చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు కావలి అనంతరాములు, ప్రధాన కార్యదర్శి దండు లక్ష్మణ్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ పేరుతో పాలకులు మాలలపై వివక్షను చూపుతున్నారని ఆరోపించారు. స్వారో అనే ప్రైవేటు సంస్థ వల్ల మాల విద్యార్థులకు, ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌టిఐ చట్టం కింద మాల సంక్షేమ సమితి స్వారో ఆగడాలపై ఆధారాలను సంపాదించిందని తెలిపారు. ప్రభుత్వం మాలల ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధుసూదన్, గ్రేటర్ అధ్యక్షుడు బర్ల జంగయ్య, బత్తుల మధుసూదన్, తులసి రాజలింగం, సాయికిరణ్ పాల్గొన్నారు.

మదర్‌ఫౌండేషన్ సేవారత్న పురస్కారం అందుకున్న మ్యాక్స్ క్యూర్ ఆస్పత్రి న్యూరో సర్జన్ డాక్టర్ ఉప్పుటూరి రత్నాకర్‌తో తల్లిదండ్రులు ఝాన్సీ, రామకృష్ణమూర్తి (ఖైరతాబాద్)

బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.3లో రిటైనింగ్ వాల్ లేకపోవడంతో నాలాలోకి చేరుతున్న చెత్త

మారుతీనగర్‌లో వరద నీటికి ఆటంకం కలిగిస్తున్న చెత్త

మారని నాలాల దుస్థితి..

- లక్షల నిధులు వెచ్చించి చేసిన పూడికతీత పనులు వృథా
- వరద నీటి ప్రవాహానికి అడ్డుగా చెత్త

బంజారాహిల్స్: వరుణ దేవుడు కనికరం చూపాడు. నగరంలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. ఇంత వరకు బాగానే ఉన్నా.. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు లక్షల రూపాయలతో చేపట్టిన నాలాల పూడికతీత పనుల్లో పురోగతి కనిపించడం లేదు. కాంట్రాక్టర్ చెత్తను పూర్తి స్థాయిలో తొలగించడంలో విఫలమవుతున్నారు. దీంతో అవే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వరద నీటికి చెత్త అడ్డంకిగా మారుతోంది. వరద నీరు బస్తీలను ముంచెత్తుతోంది. ముఖ్యంగా ఖైరతాబాద్, సోమాజిగూడ, బంజారాహిల్స్, ఫిలింనగర్ నాలాల పరిస్థితి దారుణంగా తయారైంది. నాలాల వద్ద ప్రహరీలు లేకపోవడంతో చెత్త నాలాలో చేరి మరిన్ని సమస్యలు సృష్టిస్తోంది. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.3లో నాలా చెత్తతో పూడుకుపోయి ఆనవాళ్లు కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఖైరతాబాద్‌లో ఇదే దుస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే రాబోయే కాలంలో కురిసే వర్షాల కారణంగా ఎదురయ్యే సమస్యలకు వారే సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది.

బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 13లో నాలా ప్రవాహానికి అడ్డు పడుతున్న ఇసుక

ప్రహరీ లేకపోవడంతో చెత్తకుండిలా మారిన నాలా

సోమాజిగూడ నాలాలో పడిపోయిన చెట్టు

బంజారాచెరువు ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్ద పేరుకుపోయిన చెత్త

ప్రమాదకరంగా మారిన సింగాడిబస్తీ నాలా

చింతల్‌బస్తీ నాలాలో పేరుకుపోయిన ఇసుక

వినాయక నిమజ్జనం తరువాత రోడ్డు పనులు

చింతలబస్తీ రహదారిని బాగుచేసేందుకు పనులు ప్రారంభించాం. ఇప్పటికే ఓ వైపు ఫేవర్ బ్లాక్ రోడ్డును వేశాం. మరో వైపు రోడ్డును వినాయక ఉత్సవాలు ఉండడం వల్ల నిలిపివేశాం. నిమజ్జనాలు పూర్తయిన అనంతరం మరోవైపు కూడా రోడ్డును వేయిస్తాం. ఈ రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. కొద్ది రోజుల్లోనే సమస్య పరిష్కారం అవుతుంది.

- మానస, ఏఈ, జీహెచ్ఎంసీ

రెండు నెలలుగా..

సా..గుతున్న రోడ్డు పనులు

- ఇరుకైన రోడ్డులో డివైడర్ ఏర్పాటుతో కొత్త సమస్యలు
- పట్టించుకోని మునిసిపల్ అధికారులు.. ప్రజా ప్రతినిధులు

ఖైరతాబాద్ : చింతలబస్తీ రహదారి నుంచి వారం రోజులు తిరిగితే నడుము నొప్పి ఖాయం. పాలకులు, ప్రజా ప్రతినిధులు మారుతున్నా ఈ రహదారికి మాత్రం మోక్షం లభించడం లేదు. చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్డు పొడుగునా నీళ్లు నిలిచిపోతాయి. రెండు ప్రాంతాల్లో ఈదుకుంటూ వెళ్తే తప్ప గమ్యస్థానాలకు చేరుకోలేని విధంగా రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోతోంది. మరోవైపు ఈ మార్గంలో ఫేవర్ బ్లాక్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరై పనులు ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తి కాలేదు. దీనికి తోడు అనవసరంగా కొన్ని వీధుల్లో రోడ్లను తవ్వి వదిలేయడంతో స్థానిక వ్యాపారులతో పాటు రహదారి నుంచి ప్రయాణించే వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. పనులు నాణ్యతా లోపంతో జరుగుతున్నా మునిసిపల్ అధికారులు పట్టించుకోకపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు స్థానికులు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో ఆందోళన దిశగా వ్యాపారులు ముందుకు వెళ్తున్నారు.

చింతలబస్తీలో అధ్వానంగా మారిన రోడ్డుపై అంబులెన్స్

రెండు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి...

షాధన్ కళాశాల ఎదురుగా ఉన్న రహదారి చింతల బస్తీ వైపునకు వెళ్తుంది. ఈ రోడ్డు బంజారాహిల్స్ రోడ్ నెంబర్.12ను కలుపుతుంది. ప్రతి రోజూ వేలాది మంది ప్రయాణికులు ఈ రహదారి నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. ఆర్యవైశ్య భవన్ సమీపంలో చిన్నపాటి వర్షం వచ్చినా నీరు సాఫీగా వెళ్లలేక రోడ్డుపైనే నిలిచిపోతాయి. ఓ అర గంట పాటు భారీ వర్షం పడితే నడుము లోతు వరకు నీరు చేరుతుంది. గతంలో ఈ రహదారిపై నడవలేని పరిస్థితుల్లో ఈదుకుంటూ వెళ్లిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ ప్రాంతంలో రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇంకాస్త ముందుకు వెళ్తే రామ్‌లీలా మైదానం నుంచి చేపల మార్కెట్ గుండా ముందుకు వెళ్లే రోడ్డుపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డును సరిచేసేందుకు జీహెచ్ఎంసీ ఫేవర్ బ్లాక్ రోడ్డును వేయాలని నిర్ణయించి దాదాపు 20లక్షల రూపాయల నిధులను వెచ్చించి పనులను ప్రారంభించింది. సదరు కాంట్రాక్టర్ కేవలం ఒక సైడ్ రోడ్డును మాత్రమే వేసి రెండు నెలలుగా పనులను సాగదీస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అది కూడా నాణ్యతా లోపంతో పనులు చేశాడని, ఈ విషయమై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కయ్యారని స్థానిక వ్యాపారులు విమర్శిస్తున్నారు. ఇటీవలే వేసిన ఫేవర్ బ్లాక్ రోడ్డులో సమాంతరాన్ని పాటించకపోవడంతో వర్షం వచ్చిన ప్రతిసారీ నీరు రోడ్డు మధ్యన నిలిచిపోతోంది. అంతేకాకుండా సిమెంట్ ఇటుకల మధ్య అవసరం మేరకు సిమెంట్‌ను వేయకపోవడంతో నీరు లోనికి ఇంకి కొత్త రోడ్డు పూర్తిగా బురదమయంగా మారుతోంది. ఇంకా పనులు పూర్తి కాని రోడ్డు గుంతలమయంగా ఉండ డంతో ఆ దారి నుంచి వెళ్లాంటేనే వాహనదారులు భయపడుతున్నారు. ఇటీవలే ఈ రోడ్డు నుంచి ప్రయాణిస్తూ ఓ వృద్ధ జంట ద్విచక్రవాహనంపై నుంచి పడి గాయాలపాలయ్యారు. మరో వృద్ధురాలు కాలు జారిపడడంతో తలకు గాయమైంది. ఇంకో విద్యార్థినిని పాఠశాలకు ద్విచక్రవాహనంపై తీసుకువెళ్తుండగా బండి జారి పడడంతో తీవ్ర గాయలయ్యాయి. దీంతో పాటు చింతలబస్తీ చుట్టు పక్కల ఉన్న విజయమేరీ ఆసుపత్రి, కేర్ ఆసుపత్రి, విరించి ఆసుపత్రి, స్టార్ ఆసుపత్రులకు ఎమర్జెన్సీ రోగులను తీసుకువెళ్లేందుకు అందుబాటులో ఉన్న ఈ రహదారి పూర్తిగా గుంతలమయం కావడంతో అంబులెన్స్‌ల డ్రైవర్‌లు, అందులోని రోగులు సతమత మవుతున్నారు.

నాణ్యతా లోపంతో వేసిన ఫేవర్ బ్లాక్ రోడ్డు

అసలే ఇరుకు.. మధ్యలో డివైడర్..

చింతలబస్తీలో రహదారి దాదాపు 40అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. దీనికి రెండు వైపులా పుట్‌పాత్‌లతో పాటు కొంత మేరకు రోడ్డును దుకాణదారులు, చిరు వ్యాపారులు ఆక్రమించుకున్నారు. మిగిలిన 30అడుగుల విస్తీర్ణంలో సైఫాబాద్ ట్రాఫిక్ పోలీసులు మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేశారు. అసలే ఇరుకైన రోడ్లు, వాటికి తోడు గుంతలమయమైన రహదారులపై డివైడర్లను ఏర్పాటు చేయడంతో వాహనదారుల ఇబ్బందులు అంతా ఇంతా కాదు. ఈ రహదారులపై ఒక పెద్ద కారు వస్తే ఇతర వాహనాలు వెళ్లేందుకు స్థలం లేకుండా పోతోంది. దీంతో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రెండు, మూడు పెద్ద వాహనాలు ఒకేసారి వస్తే దాదాపు అరగంటకు పైగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఇక సాయంత్రం వేళల్లో రద్దీని ఈ రహదారులు ఏమాత్రం తట్టుకోవడం లేదు. ఇరువైపులా రోడ్డు ఆక్రమణలను గతంలో ట్రాఫిక్ పోలీసులు తొలగించి డివైడర్లను ఏర్పాటు చేసినా షరా మామూలుగానే ఆక్రమణలు తిరిగి వెలవడంతో ఇక్కడ రెండు వైపులా రోడ్డు కుచించుకుపోయింది. చేపల మార్కెట్ వద్ద ఇటీవలే ఫేవర్ బ్లాక్ రోడ్డు వేసే సమయంలో అడ్డుగా వేసిన మట్టిని తొలగించకపోవడంతో అక్కడ కేవలం ఒకే దారి గుండా రాకపోకలు సాగించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. చిరు వ్యాపారులు, చేపల వ్యాపారులు పుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేసుకునే అవకాశం ఉన్నా అక్కడ అనువుగా లేకపోవడంతో రోడ్లను ఆక్రమించుకుంటున్నారు. ఇంకాస్త ముందుకు వెళ్తే భారీ వాహనాలు అద్దె కోసం రోడ్లపైనే నిలబెట్టడంతో అక్కడ కూడా రోడ్డు పూర్తిగా కుచించుకుపోయింది. చింతల్‌బస్తీ రహదారి సమస్యలపై జీహెచ్ఎంసీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అస్తవ్యస్తమైన రోడ్డు వల్ల తమ వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాహనాలు నిలిపే పరిస్థితే లేకుండా పోయిందని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని, ఈ విషయమై సెంట్రల్‌జోన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది రోజులు వేచి చూసి అప్పటికీ పనులు జరగకపోతే తామే తలా కొంత డబ్బు పోగు చేసుకుని రోడ్డు వేసుకునే విషయమై చర్చిస్తున్నామని స్థానిక వ్యాపారులు పేర్కొంటున్నారు.

రోడ్డును ఆక్రమించిన వాహనదారులు

వ్యాపారాలు లేవు..

రెండు నెలల క్రితం రోడ్డు కోసం తవ్వి ఒక వైపు అస్తవ్యస్తంగా రోడ్డు వేసి వెళ్లారు. వ్యాపారాలు లేక ఎన్నో రోజులుగా అవస్థ పడుతున్నాం. మునిసిపల్ ఏఈకి, డీఈకి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. రోడ్డు సమస్యను మునిసిపల్ కమిషనర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్తాం. వెంటనే పనులు ప్రారంభించకపోతే మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తాం.

- దిలీప్‌సింగ్, స్థానికుడు

ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారు..

చింతలబస్తీ రహదారి గుంతలమయంగా తయారైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యేల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోవడం లేదు. చిన్నపాటి వర్షం వచ్చినా ఇక్కడ రోడ్లు చెరువులను తలపిస్తాయి.

- అశోక్, స్థానికుడు

మొన్న వేసిన రోడ్డుపై నీళ్లు ..

ఈ మధ్యే కొత్త రోడ్డు వేశారు. ఆ రోడ్డు మీద కూడా వర్షపు నీరు నిలుస్తున్నాయి. వర్షం పడితే వారం రోజుల పాటు రోడ్డు మొత్తం బురదమయంగా మారుతుంది. పుట్‌పాత్‌లను బాగు చేసి అక్కడ వ్యాపారాలు చేసుకునేలా చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు పుట్‌పాత్‌లను సరిచేయకపోగా రోడ్లను కూడా పాడుచేశారు. పుట్‌పాత్‌లు సరిగా ఉంటే రోడ్లపైకి మేమెందుకు వస్తాం. రోడ్లను నాణ్యతతో వేసేలా అధికారులు చొరవ చూపాలి.

- నర్సమ్మ, చేపల వ్యాపారి

PUBLIC NOTICE

The general public hereby informed that BEGARI ANASUYA W/O. BEGARI SHANKER aged about 42 years, Occupation: Housewife, R/o, Premises No. 8-3-169/60/1185, Naveen Nagar, SPR Hills, Yousuf Guda Village, Hyderabad Dist., has approached for obtaining loan from the Shriram City Union Finance Ltd., Sanath Nagar Branch, Hyderabad., by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to BEGARI ANASUYA W/O. BEGARI SHANKER, and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the House bearing Municipal No. 8-3-169/60/1185, T.S. No. 1/1, admeasuring 63.5 Sq. yds in Survey No. 127, Block-B, Ward-8, Situated at Naveen Nagar Loyality, Yousufguda Village, Khairtabad Mandal, Hyderabad Dist., and bounded as follows: **North:** 8-3-169/60/1186, **South:** Road, **East:** Road, **West:** 8-3-169/60/1178

Sd/- **R. Venkateshwar Rao,** Advocate
Kukatpally, Hyderabad-500072, Cell: 8519985749

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
డి.వి.అశోక్ : 99859 21365

పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో దివ్యాంగురాలు

పంజాగుట్ట: హిమాలయ బుక్‌స్టాల్ బస్టాప్ వద్ద దివ్యాంగురాలైన ఓ బాలిక చేతిలో కవర్ పట్టుకొని తిరుగుతుండగా స్థానికులు గమనించి పంజాగుట్ట పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు బాలికను అదుపులోకి తీసుకున్నారు. ఆమెను ప్రశ్నించగా సైగలు చేస్తుందే కాని మాట్లాడడం లేదు. ఆమె సైగలు అర్థంకాక పోలీసులు తలలు పట్టుకున్నారు. వివరాలు తెలిసిన వారు 94906 16610, 040-27852494లో సంప్రదించాలని సీఐ రవీందర్ సూచించారు.

వెంకటేశ్వరకాలనీలో పూజలు చేస్తున్న చింతల, దానం

ఖైరతాబాద్ భారీ గణపతి వద్ద పూజలు నిర్వహించిన ఎర్రమంజిల్ 11వ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి రాణోజిరావు దంపతులు

గణనాథుడి నామస్మరణ..

బంజారాహిల్స్: వినాయక నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులు భారీగా మండపాలకు వచ్చారు. బంజారాహిల్స్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో ఉన్న వినాయక ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి విజయగణపతి అలంకరణ చేసి రుద్రయాగం చేశారు. ఆలయం ఆవరణలో ఉంచిన 500 కిలోల తాపేశ్వరం లడ్డూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. వెంకటేశ్వరనగర్ వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాగణపతి ఆకట్టుకుంటున్నాడు. వెంకటేశ్వరకాలనీ డివిజన్‌లోని వినాయక మండపాలను ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి దానం నాగేందర్ సందర్శించి పూజలు చేశారు. ఫిలింనగర్‌లో మండపాలను టీఆర్ఎస్ ని యోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి సందర్శించారు.

బంజారాహిల్స్‌లో పూజలు చేస్తున్న మన్నె

శ్రీకృష్ణనగర్‌లో...

యూసుఫ్‌గూడ: శ్రీకృష్ణనగర్‌లోని మండపం వద్ద రెడ్డి సంఘం ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకట్‌రెడ్డి, జయ, బాబురెడ్డి, ధనమ్మ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం పంపిణీ చేశారు.

భారీ గణపతి వద్ద ఇన్‌చార్జి ఆఫీసర్‌గా డీఎస్పీ రవీందర్

ఖైరతాబాద్: లక్షలాది మంది భక్తులు వచ్చే భారీ గణపతి వద్ద భద్రతా ఏర్పాట్లను సమీక్షించేందుకు నిజామాబాద్ డీఎస్పీ రవీందర్‌ను ఇన్‌చార్జి ఆఫీసర్‌గా నియమించారు. ఆయనతో పాటు సైఫాబాద్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ పూర్ణచందర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నరహరితో పాటు మరో ఇన్‌స్పెక్టర్ నాగరాజును నియమించారు. వీరితో పాటు 10మంది ఎస్ఐలు, 100మంది కానిస్టేబుళ్లు, 15మంది మహిళా కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తున్నారు. దీంతో పాటు సీసీ కెమెరాల నిఘా మధ్యన భద్రతను కంట్రోల్ రూం ద్వారా 24గంటల పాటు పర్యవేక్షిస్తున్నారు. ప్రతి భక్తుడిని మెటల్ డిటెక్టర్ల ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే దర్శనానికి అనుమతిస్తున్నారు.

సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ తరపున గణపతి వద్ద ఇన్‌చార్జిగా డీఐ నరహరి వ్యవహరిస్తున్నారు. రాత్రి 11గంటలకు మైక్‌లను ఆపివేసి 12గంటల అనంతరం భక్తుల దర్శనం నిలిపివేస్తున్నట్లు డీఐ తెలిపారు.

ఘనంగా ఓనం వేడుకలు

● ఆకట్టుకున్న కేరళ సంప్రదాయ నృత్యాలు

సోమాజిగూడ: మళయాలీలు ఏడాదికోసారి నిర్వహించుకునే పండుగ ఓనం... వారి పండగలో ఓనంకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. నగరంలో రెండేళ్ల నుంచి పండుగను మళయాలీలు వైభవంగా జరుపుకుంటున్నారు. ఆదివారం నగరంలోని రవీంద్రభారతీలో జంట నగరాల మళయాలీలు సంఘాల ఆధ్వర్యంలో వేడకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి దత్తాత్రేయ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, జూపల్లి కృష్ణారావు, శాసన మండలి చీఫ్ విప్ సుధాకర్‌రెడ్డితోపాటు రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రాష్ట్రాల ప్రజలను గౌరవిస్తోందన్నారు. రాష్ట్రంలో కేరళ భవనం కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా స్థలం కూడా కేటాయించారన్నారు. వచ్చే ఏడాది నాటికి ఓనం వేడుకలు కేరళ భవన్‌లో నిర్వహించుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ మళయాలీలు అత్యంత వైభవంగా జరుపుకునే ఓనం వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తుండడం శుభ పరిణామమని పేర్కొన్నారు.

కిమ్‌పాషు పూర్వదేహా సీడీ ఆవిష్కరణ

సీడీని ఆవిష్కరిస్తున్న పండిట్ వడిరాజచార్ వర్కేడ్‌కర్, విజయశారదినంబీ

బంజారాహిల్స్: కిమ్‌పాషు పూర్వదేహే(పూర్వజన్మలో నువ్వు పశువా) అనే ఆంగ్ల యానిమేషన్ చిత్ర సిడీని ఆదివారం బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆధ్యాత్మిక వేత్తలు పండిత్ వడిరాజచార్ వర్కేడ్‌కర్, విజయశారది నంబీ, జేబీఆర్ఎస్ ట్రస్టు చైర్మన్ లక్ష్మీనారాయణఆచార్య ఆవిష్కరించారు. అనంతరం ఆంగ్ల యానిమేటెడ్ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వజన్మలను ఇతిహాసంగా తీసుకొని నిర్మించిన ఈ చిత్రం ఆలోచింప చేస్తుందన్నారు. ఈ సినిమా యూ ట్యూబ్‌లో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

డిజైర్ సొసైటీకి రూ.80వేల ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న కేబీఆర్ రన్నర్స్ గ్రూపు ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి): హెచ్ఐవీ పాజిటివ్ కిడ్స్ కోసం నిర్వహిస్తున్న డిజైర్ సొసైటీకి రూ.80వేల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు కేబీఆర్ రన్నర్స్ గ్రూపు ప్రతినిధి శాంతి ఆదివారం తెలిపారు. బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కులో వాకింగ్ చేసే వారితో కేబీఆర్ రన్నర్ గ్రూపు ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేకంగా వేడుకలు చేసుకున్నామని ఆమె తెలిపారు.

లోకల్ గైడ్
localguide

పంజాగుట్ట పీఎస్ పరిధిలో సెక్టార్లు, ప్రాంతాల వివరాలు

పంజాగుట్ట: పంజాగుట్ట పీఎస్ పరిధిలో దొంగతనాలు, కొట్లాటలు, ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, మోసాలు తదితర వాటిపై వెంటనే పోలీసులకు సమాచారం అందించవచ్చు. పీఎస్ లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఏసీపీ, సీఐ, ఎస్సైల ఫోన్ నెంబర్లు.

ఎ. వెంకటేశ్వరరావు - డీసీపీ, పశ్చిమ మండలం	9490616552
ఎం. వెంకటేశ్వర్లు - ఏసీపీ, పంజాగుట్ట	9490616609
ఎస్. రవీందర్ - ఇన్‌స్పెక్టర్, పంజాగుట్ట	9490616610
లక్ష్మినారాయణరెడ్డి - డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్, పంజాగుట్ట	9490616613
శ్రీనివాసులు -డిఎస్ఐ, పంజాగుట్ట	9490616730
వెంకట్‌రెడ్డి- డిఎస్ఐ, పంజాగుట్ట	8333900174
కె.బ్రహ్మం మురారి, ఎస్ఐ, పరిపాలనవిభాగంఎస్ఐ	73822 96629
పోలీస్ స్టేషన్ నెంబర్	040-27852494

సెక్టార్-1,నాగరాజ్‌గౌడ్, ఎస్ఐ(9490616615) ప్రాంతాలు: శ్రీనగర్ కాలనీ, ప్రతాప్ నగర్, ఎల్లారెడ్డి గూడ, శాలి వాహన నగర్, అమీర్‌పేటచౌరస్తా, శాలివాహన నగర్, నాగార్జునా హిల్స్, ముఫకంజా కళాశాల.

సెక్టార్-2, శ్రీనివాసులు , ఎస్ఐ(9492063429) ప్రాంతాలు: దుర్గానగర్, బొంగుల బస్తీ, ఆర్‌బిఐ క్వార్టర్స్, లాల్ బంగ్లా, అపరాజితా కాలనీ, పోచమ్మ బస్తీ, ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, ఐఎఎస్ క్వార్టర్స్, పంజాగుట్ట కాలనీ, అమీర్‌పేట

సెక్టార్-3, శివకుమార్, ఎస్ఐ(9490616103) ప్రాంతాలు: కుందన్ బాగ్, మెథడిస్ట్ కాలనీ, ఉమానగర్, బిఎస్ మక్తా, అయ్యప్ప టెంపుల్, పార్క్ హోటల్, కత్రియ హోటల్.

సెక్టార్-4, గురునాథ్, ఎస్ఐ(8333900180) ప్రాంతాలు: సోమాజిగూడ, జాఫర్ అలీబాగ్, దుర్గానగర్, కపాడియా లేన్, రాజ్‌భవన్, యశోద ఆసుపత్రి, సెంట్రల్, తదితర ప్రాంతాలు.

లోకల్ గైడ్
localguide

జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో సెక్టార్లు, ప్రాంతాలు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో దొంగతనాలు, కొట్లాటలు, ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, మోసాల గురించి పోలీసులకు సమాచారం అందించవచ్చు.

ఎ.వెంకటేశ్వరరావు	డీసీపీ, పశ్చిమ మండలం	9490616552
నోముల మురళి	ఏసీపీ, బంజారాహిల్స్	9490616575
ఎస్.వెంకట్‌రెడ్డి	ఇన్‌స్పెక్టర్, జూబ్లీహిల్స్	9490616585
ముత్తు	డిటెక్టివ్‌ఇన్‌స్పెక్టర్, జూబ్లీహిల్స్	9490616191
డి.శ్రీను	డీఎస్సై, జూబ్లీహిల్స్	7382296582
ఎస్.విజయ్‌కుమార్	ఎస్సై, పరిపాలన విభాగం	9490616145

సెక్టార్ 1: ఎస్.గురుస్వామి, ఎస్సై (73822 96509)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం.69 నుంచి 82 వరకు, నందగిరి హిల్స్, జర్నలిస్టుకాలనీ, ప్రశాసన్‌నగర్, పద్మాలయ అంబేద్కర్‌నగర్, నవనిర్మాణ్‌నగర్, సీవీఆర్‌న్యూస్, ఫిలింనగర్‌రోడ్, అంబేద్కర్‌నగర్ వరకు.

సెక్టార్1ఏ: మహ్మద్‌మక్సూద్‌అలీ, ఎస్సై 94906 16497

ప్రాంతాలు: రోడ్ నెం.36 నుండి 68 వరకు.

సెక్టార్ 2: బి.జగదీశ్వర్, ఎస్సై (94906 16589)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం.12 నుంచి 20 వరకు, 10/36 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు, బంజారాహిల్స్ రోడ్ నెం.2, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 5, 7, 8, 9, జూబ్లీహిల్స్ ఉమెన్ కో-ఆపరేటివ్ సొసైటీ, జూబ్లీహిల్స్ రోడ్ నెం.2, శ్రీకృష్ణనగర్ బీ, సీ బ్లాకులు, శ్రీకృష్ణనగర్ మెయిన్ రోడ్, పోలీస్ లైన్స్, తాహెర్ విల్లా వరకు.

సెక్టార్ 3: ఆర్.రామకృష్ణ, ఎస్సై (75690 08467)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం. 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 10సి, ఎంసీహెచ్ఆర్‌డీ, ఎంపీ, ఎమ్మెల్యేకాలనీ, గుడ్డోల్లబస్తీ, బోరబండ సైట్-3, ఆరోగ్యనగర్, పెద్దమ్మనగర్, శివగంగ నగర్, గాయత్రీహిల్స్, హైలంకాలనీ, వెంకటగిరి, ప్రధాన రహదారి.

సెక్టార్ 4: ఈ.శంకర్, ఎస్సై (90002 22455)

ప్రాంతాలు: యాదగిరినగర్, కృష్ణకాంత్‌పార్కు, జవహర్‌నగర్, కాలనీ, యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు.

సెక్టార్ 4ఏ: ఎన్.ఆనంద్, ఎస్సై (94906 16119)

ప్రాంతాలు: కృష్ణకాంత్‌పార్కు ప్రధాన రహదారి, యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు నుంచి రహ్మత్‌నగర్ చౌరస్తా తదితర ప్రాంతాలు.

సెక్టార్ 5: కురుమూర్తి, ఏఎస్సై (94943 08496)

ప్రాంతాలు: రహ్మత్‌నగర్ ఎక్స్‌రోడ్ నుంచి జీటీఎస్ కాలనీ వరకు, రహ్మత్‌నగర్, సంతోష్‌గిరి, కార్మికనగర్, బ్రహ్మశంకర్‌నగర్.

సెక్టార్ 5ఏ: కె.సత్తయ్య, ఎస్సై (99596 26280)

ప్రాంతాలు: ఓంనగర్, ఎన్ఎస్‌బినగర్, వెంకటేశ్వర్‌కాలనీ, ప్రతిభానగర్, సంజయ్‌నగర్, హబీబ్‌ఫాతిమానగర్, వినాయక్‌నగర్, నవీన్‌నగర్, ఎస్‌పీఆర్ హిల్స్, కమలానగర్, తదితర ప్రాంతాలు.

పెట్రోలింగ్ కార్-1 (83339 92181)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్‌నెం. 69 నుంచి 82 వరకు, నందగిరి హిల్స్, జర్నలిస్టుకాలనీ, ప్రశాసన్‌నగర్, పద్మాలయ అంబేద్కర్‌నగర్, నవనిర్మాణ్‌నగర్, సీవీఆర్‌న్యూస్ నుంచి ఫిలింనగర్‌రోడ్ వరకు, అంబేద్కర్‌నగర్, జూబ్లీహిల్స్ రోడ్ నెం.36 నుంచి 68 వరకు.

పెట్రోలింగ్ కార్-2 (83339 92182)

ప్రాంతాలు: యాదగిరినగర్, కృష్ణకాంత్‌పార్కు, జవహర్‌నగర్, జీటీఎస్ కాలనీ, యూసుఫ్‌గూడ చెక్ పోస్టు, రహ్మత్‌నగర్ ఎక్స్‌రోడ్ నుంచి జీటీఎస్ కాలనీ వరకు, రహ్మత్‌నగర్, సంతోష్‌గిరి, కార్మికనగర్, బ్రహ్మశంకర్‌నగర్, ఓంనగర్, ఎన్ఎస్‌బీనగర్, వెంకటేశ్వర్‌కాలనీ, ప్రతిభానగర్, సంజయ్‌నగర్, హబీబ్‌ఫాతిమానగర్, వినాయక్‌నగర్, నవీన్‌నగర్, ఎస్‌పీఆర్ హిల్స్, కమలానగర్ ప్రాంతాలు.

పెట్రోలింగ్ కార్-3 (83339 92122)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం. 12 నుంచి 20 వరకు, 10/36 నుండి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు, బంజారాహిల్స్ రోడ్ నెం.2, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 5, 7, 8, 9, జూబ్లీహిల్స్ ఉమెన్ కో-ఆపరేటివ్ సొసైటీ, జూబ్లీహిల్స్ రోడ్ నెం.2, శ్రీకృష్ణనగర్ బి,సి బ్లాకులు, శ్రీకృష్ణనగర్ మెయిన్‌రోడ్, పోలీస్‌లైన్స్, తాహెర్ విల్లా వరకు, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 10సి, ఎంసీహెచ్ఆర్‌డీ, ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ, గుడ్డోల్ల బస్తీ, బోరబండ సైట్-3, ఆరోగ్యనగర్, పెద్దమ్మనగర్, శివగంగ నగర్, గాయత్రీహిల్స్, హైలంకాలనీ, వెంకటగిరి, ప్రధాన రహదారి వరకు.

కూకట్‌పల్లి రైతు బజార్ ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి రైతుబజార్‌లో లభించే కూరగాయలు కేజీలు.. టమోట-43, వంకాయ-28, బెండ-20, పచ్చిమిర్చి-21, బజ్జిమిర్చి-28, కాకర-21, బీర-18, క్యాబేజి-15, ఫ్రెంచి బీన్స్-33, క్యారెట్-43, కాలీఫ్లవర్-19, దొండ-28, చిక్కుడు-43, గోరు చిక్కుడు-18, బీట్‌రూట్-23, క్యాప్సికమ్-28, ఆలుగడ్డ-16, కీర-13, దోస-15, సొర-15, కంద-19, ఉల్లి పొరక-33, ఉల్లిగడ్డ-24, చామగడ్డ-28, చిలగడ దుంపలు-15, గుమ్మడి కాయ-11, నిమ్మ కాయలు డజను రూ.16-20, పొట్ల కాయ ఒకటి రూ.13, పచ్చడి మామిడి కాయ ఒకటి రూ.08-10, అరటి కాయ ఒకటి రూ.07-08, ముల్లంగి ఒకటి రూ.03-04.

నీట మునిగిన కాలనీలు

- నాలాల్లో పేరుకు పోయిన చెత్తాచెదారం
- నిర్లక్ష్యం వీడని అధికారులు
- జాడలేని ఎంటమాలజీ సిబ్బంది

బాలానగర్: మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి శివారు ప్రాంతాలలో ఎక్కడ చూసిన మురుగు నీరు ఏరులై పారుతోంది. ఫతేనగర్ డివిజన్ దీనబాలానగర్, నాగార్జునా కాలనీ, శోభనాకాలనీ, బాలానగర్‌లోని కొన్ని బస్తీలు, ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని మల్లికార్జునానగర్ రోడ్‌నంబర్-3, ఎంఎంఆర్ గార్డెన్, రాజరాజేశ్వరీనగర్ తదితర ప్రాంతాలలో వరద నీరంతా నిండి చెరువులను తలపిస్తున్నాయి. వర్షం కారణంగా పారిశుధ్యం లోపించడంతో మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు తదితర వ్యాధులు సోకుతాయేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఎంటమాలజీ సిబ్బంది ఎక్కడ?

మురుగునీటిలో దోమలు వృద్ధి చెందకుండా నివారణ చర్యలను చేపట్టాల్సిన ఎంటమాలజీ సిబ్బంది ఎలాంటి కార్యచరణకు పూనుకున్న దాఖలాలు కనిపించడం లేదు. దోమలు స్వైర విహారం చేయడంతో రోగాల బారిన పడుతున్నామని బస్తీవాసులు ఆరోపిస్తున్నారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించిన వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ కల్యాణ్‌థియేటర్ రోడ్డుపై పారుతున్న నీరు

తెగిపడిన విద్యుత్ తీగ

రాజ్‌కమల్ ట్రాన్స్‌పోర్టు సమీపంలోని నాలా వద్ద పేరుకు పోయి చెత్తాచెదారం

దయనీయంగా మారిన దీన్‌దయాళ్‌నగర్ బస్తీ దారి

మెట్రో వెనక రోడ్డులో విరిగిపడిన చెట్టు కొమ్మలను తొలగిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

లోకల్ గైడ్
localguide

అమరావతి ఏసీ సర్వీసులు

తెల్లవారు జామున 4.30, 4.45, ఉదయం 7.30, 9.15, 11.00 (గుంటూరు), మధ్యాహ్నం 1.15, 3.15, 4.15, 4.30 (విశాఖపట్నం), సాయంత్రం 7.45 (కాకినాడ), రాత్రి 8.25 (అమలాపురం), 10.30, 11.00, 11.15, 11.30.

గరుడ ప్లస్ ఏసీ సర్వీసులు..

ఉదయం 5.15, 5.45, 8.15, మధ్యాహ్నం 2.15, రాత్రి 7.15 (విశాఖపట్నం), 10.40 (గుంటూరు).

గరుడ ఏసీ సర్వీసులు..

ఉదయం 6.50, 11.30, మధ్యాహ్నం 12.15, 1.45, సాయంత్రం 5.20 (విశాఖపట్నం), రాత్రి 8.30 (కాకినాడ), 10.00 (ఎస్వీఎన్ కాలనీ, గుంటూరు)

ఇంద్రా ఏసీ..

సాయంత్రం 7.50 (రాజమండ్రి), రాత్రి 8.10 (నర్సాపురం), 9.00 (ఎస్వీఎన్ కాలనీ, గుంటూరు), 9.00 (మచిలీపట్నం), 9.00 (నాగాయలంక), 9.10 (తణుకు), 9.40 (ఏలూరు), 10.00 (గుంటూరు), 10.00 (తెనాలి), 10.30 (ఏలూరు), 11.00 (తెనాలి).

సూపర్ లగ్జరీ బస్సులు..

కేపీహెచ్‌బీ నుంచి విజయవాడకు మధ్యాహ్నం 2.55 గంటల వరకు ప్రతి అరగంటకు ఒక సర్వీసు అందుబాటులో ఉంది. వీటితో పాటు విజయ వాడ మీదుగా వెళ్లే సర్వీసుల సమయ వేళలు ఇవే.. మధ్యాహ్నం 3.30 (విజయవాడ), 4.15 (నర్సీపట్నం), 4.45 (మామిడి కుదురు), 5.10 (మధురవాడ), 5.10 (విజయనగరం), 5.30 (తుని), సాయంత్రం 6.30 (రాజోలు), 7.15 (వయా ద్రాక్షారం, కాకినాడ), 7.20 (నర్సాపురం), 7.30 (ఏలేశ్వరం), 7.35 (రేపల్లె), 7.45 (వయా కైకలూరు, భీమవరం), రాత్రి 8.00 (తణుకు), 8.00 (కాకినాడ), 8.20 (ఏలేశ్వరం), 8.30 (ద్వారకా తిరుమల), 8.40 (మధురవాడ), 8.40 (నర్సాపురం), 8.45 (రేపల్లె), 9.00 (తెనాలి), 9.00 (ఉయ్యూరు), 9.00 (అవనిగడ్డ), 9.10 (తాడేపల్లిగూడెం), 9.20 (తాడేపల్లిగూడెం), 9.20 (భీమవరం), 9.30 (అవనిగడ్డ), 9.30 (తెనాలి), 9.30 (మచిలీపట్నం), 9.30 (గుడివాడ), 9.35 (విజయవాడ), 9.45 (ఆటోనగర్, విజయవాడ), 10.00 (మంగళగిరి), 10.00 (గన్నవరం), 10.00 (అవనిగడ్డ), 10.00 (ఆటోనగర్, విజయవాడ), 10.00 (మచిలీపట్నం), 10.00 (ఏలూరు), 10.10 (తెనాలి), 10.10 (తణుకు), 10.15 (ఆటోనగర్, విజయవాడ), 10.20 (గుడివాడ), 10.30 (మంగళగిరి), 10.30 (ఉయ్యూరు), 10.30 (ఆటోనగర్, విజయవాడ), 10.35 (వయా జగ్గయ్యపేట, విజయవాడ), 10.40 (ఆటోనగర్, విజయవాడ), 10.45 (గుడివాడ), 10.45 (ఆటోనగర్, విజయవాడ), 10.50 (విజయవాడ), 11.00 (ఉయ్యూరు), 11.00 (విజయవాడ), 11.00 (వయా జగ్గయ్యపేట, విజయవాడ), 11.15 (విజయవాడ), 11.20 (ఆటోనగర్, విజయవాడ), 11.45 విజయవాడ).

(**నోట్:** పైన పేర్కొన్న ఏసీ, నాన్ ఏసీ బస్సులు అన్నీ కూడా విజయవాడ మీదుగా వెళ్లే సర్వీసులు)

హైటెక్‌సిటీ ఎంఎంటీఎస్ రైళ్ల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ: సౌత్ సెంట్రల్ రైల్వే హైటెక్‌సిటీ రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్, కాచిగూడ, హైదరాబాద్ (నాంపల్లి) ప్రధాన రైల్వే స్టేషన్లకు ఎంఎంటీఎస్ సర్వీసులను నడుపుతోంది.

హైటెక్‌సిటీ టూ సికింద్రావైపు..

4.38, 6.08, 6.43, 7.18, 7.56, 9.13, 9.38, 10.15, 10.57, 11.43, 12.13, 12.53, 13.23, 13.33, 14.43, 15.02, 15.43, 15.57, 16.34, 17.17, 17.47, 18.22, 18.48, 19.27, 19.50, 20.32, 20.57, 21.23, 21.58, 22.38. (**నోట్:** సికింద్రాబాద్, కాచిగూడ, ఫలక్‌నుమా వరకు సర్వీసులు ఉంటాయి)

హైటెక్‌సిటీ టూ హైదరాబాద్ (నాంపల్లి)..

5.37, 6.02, 6.50, 7.42, 8.13, 8.54, 9.28, 10.08, 10.41, 11.18, 12.01, 12.42, 13.16, 15.13, 16.28, 17.28, 18.16, 18.53, 19.14, 20.08, 21.13, 22.08, 22.57.

హైదరాబాద్ టూ హైటెక్‌సిటీ వైపు..

4.40, 5.40, 6.30, 7.00, 7.46, 8.26, 9.00, 9.36, 10.12, 10.55, 11.22, 12.00, 13.25, 14.20, 15.11, 15.45, 16.10, 17.10, 17.40, 18.08, 18.57, 19.35, 20.00, 20.53, 21.50, 22.15.

'ప్రభుత్వ పథకాలు మైనారిటీలకు అందేలా కృషి'

ఫతేనగర్: ప్రభుత్వ పథకాలు మైనారిటీలకు అందేలా చర్యలు తీసుకోవాలని మైనారిటీ చెర్మన్ అక్బర్ సూచించారు. ఫతేనగర్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాలలో పర్యటించి మైనారిటీ నాయకులతో సమావేశమైన అనంతరం ఫతేనగర్ టీఆర్ఎస్ మైనారిటీ నాయకులు యండీ. నసీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని నేతలకు పలు సూచనలు చేశారు.

సమావేశంలో మహిళా నాయకురాలి సమస్యలు తెలుసుకుంటున్న అక్బర్

నాపై బురదజల్లే ప్రయత్నం: ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: మైసమ్మ చెరువు సమీపంలోని స్థలాన్ని లాక్కుంటున్నట్టు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, నాపై బురద జల్లే ప్రయత్నాల్లో భాగంగా కొందరు చేస్తున్న రాజకీయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఆ భూమికి సంబంధించి కొందరు వ్యక్తులు చేసిన ఆరోపణలకు ఎవైనా ఆధారాలుంటే చూపించాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు చేసిన వ్యక్తులు, సంబంధిత భూమి వివాదానికి తనకు తెలియదని పేర్కొన్నారు. నాపై ఆరోపణలు చేసిన గురజాల దుర్గయ్య, నవీన్‌కుమార్, యాదగిరి, చెన్నయ్య ఆయా వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

భర్త అదృశ్యం

బాలానగర్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన భర్త తిరిగి ఇంటికి రాలేదని భార్య ఆదివారం సాయంత్రం బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాలానగర్ ఈసేవ సమీపంలోని దాసరి బస్తీకి చెందిన మల్లేష్ ముదిరాజ్ (40) 25న షాపుకు వెళ్లి వస్తానని భార్య తిమ్మమ్మకు చెప్పి తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం బంధువులు, స్నేహితుల వద్ద గాలించినా ఎలాంటి సమాచారం లభించలేదు. అతని ఆచూకీని కనిపెట్టమని కోరుతూ బాలానగర్ పోలీసులను భార్య తిమ్మమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మల్లేష్ ముదిరాజ్

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సమస్యలను
ఈ వాట్సప్ నెంబర్లకు ఫోన్ చేసి తెలపవచ్చు
బాలానగర్ : 9391361712, ఫతేనగర్ : 9391361712

జేఎన్‌టీయూ	:	9700637537
కూకట్‌పల్లి	:	9390881116
కేపీహెచ్‌బీకాలనీ	:	9700637537
హైదర్‌నగర్	:	90309 14499
వివేకానందనగర్	:	8074804695
ఆల్విన్ కాలనీ	:	8074804695
మూసాపేట్	:	9642840016
మోతీనగర్	:	9959472949

గల్లీకో అక్రమ నిర్మాణం

● గడువు ముగిసినా బీపీఎస్ పేరుతో కొత్త నిర్మాణాలు
● కాసుల మత్తులో టౌన్‌ప్లానింగ్ విభాగం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు కోకొల్లలుగా వెలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాల విషయంలో ఓ పక్క కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా, టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్‌కాలనీ డివిజన్ల పరిధిలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. సమాచారం అందుకొన్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది బిల్డింగ్స్ వద్దకు వెళ్లి లావాదేవీలు నడుపుతున్నారే తప్పా చర్యలు తీసుకోవడం లేదు. అక్రమ నిర్మాణాల ఫలితంగా కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికమొత్తంలో ప్రజాధనం వినియోగించాల్సి వస్తోంది. అక్రమనిర్మాణాలపై జోనల్ కమిషనర్ స్పందించి విజిలెన్స్ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ చేస్తే.. టౌన్‌ప్లానింగ్ అధికారుల బాగోతం బయటపడుతుందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జయానగర్‌లో నిర్మిస్తున్న అనుమతి లేని భారీ భవనం, నిర్మాణంలో ఉన్న అక్రమ కట్టడం

ప్రజాధనం వృథా..

నిబంధన ప్రకారం ఉన్న ఇళ్లను దృష్టిలో పెట్టుకొని ఇంజనీరింగ్ అధికారులు డ్రైనేజీ పైపులైన్ సామర్థ్యం నిర్ణయించి నిర్మిస్తున్నారు. అనుమతులు లేని నిర్మాణాలు వెలుస్తుండడంతో కాలనీలో నివాసితుల సంఖ్య పెరిగి, డ్రైనేజీ వ్యవస్థపై ప్రభావం పడుతోంది. దీంతో రూ.కోట్లు ఖర్చు చేసి నిర్మించిన డ్రైనేజీ పైపులైన్, రోడ్లను తొలగించి మళ్లీ పెద్ద పైపులైన్లు వేసి ప్రజాధనం వృథా చేస్తున్నారు.

బీపీఎస్ పేరుతో బురిడీ..

2015 అక్టోబర్ 28 నాటికి నిర్మాణం పూర్తయి అనుమతి లేకపోతే బీపీఎస్ కట్టుకోవచ్చని ప్రభుత్వ వెసులుబాటును ఆసరాగా తీసుకొన్న నిర్మాణదారులు విచ్చలవిడిగా అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారు. బీపీఎస్ గడువు పూర్తయిన తర్వాత కట్టిన వాటిని కూడా బీపీఎస్ పేరు చెప్తున్నారు. కొందరు నిర్మాణదారులు భవనం కట్టకుండానే బీపీఎస్ గడువులోపు ఆన్‌లైనులో దరఖాస్తు చేసుకొని ఇప్పుడు నిర్మాణాలు కడుతున్నారు. వీటిలో కొన్నింటికి అసలు అనుమతులే లేకపోకవడం గమనార్హం.

డ్రైనేజీని చెరువులోకి వదులుతున్నారు

కాలనీల్లో అక్రమ నిర్మాణాల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీ పైపులైన్లను కాలనీకి ఆనుకొని ఉన్న ఎల్లమ్మచెరువులోకి కలిపారు. దీంతో చెరువు కలుషితమై దుర్వాసన వస్తోంది. అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలి.

- కృష్ణారావు, జయానగర్‌వాసి

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు

టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. జోనల్ కమిషనర్ స్పందించి కాలనీలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలి. అవినీతికి పాల్పడుతున్న స్థానిక టౌన్‌ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.

- కేశవరావు,
బీజేపీ నాయకులు, జయానగర్

చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీ నరేందర్‌గౌడ్

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డీసీ

కూకట్‌పల్లి: వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో భాగంగా చెరువుల వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్టు మూసాపేట సర్కిల్ డీసీ నరేందర్‌గౌడ్ తెలిపారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఐడీఎల్ చెరువు వద్ద చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్లను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కోనేరులోని వ్యర్థాలను తొలగింపజేయడంతో పాటు భక్తులకు సౌకర్యార్థం చేపట్టాల్సిన కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎస్సై సురేష్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

● యోగా గురువు జగన్

యోగా సాధకులకు జూట్ బ్యాగులను అందజేస్తున్న జగన్ గురూజీ

కూకట్‌పల్లి: కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని యోగా విజ్ఞాన కేంద్రం నిర్వాహకుడు జగన్ గురూజీ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణంపై ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. కేపీహెచ్‌బీకాలనీ మొదటిరోడ్డులోని యోగా కేంద్రంలో ఆదివారం యోగా సాధకులకు జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి, మాజీ కౌన్సిలర్ హరీష్‌రెడ్డి, కూకట్‌పల్లి సర్కిల్ ఉపకమిషనర్ దశరథ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

బాలాజీనగర్: కూకట్‌పల్లి జాతీయ రహదారి పక్కనే ఉన్న రామ్‌దేవ్‌రావు ఆస్పత్రిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఆస్పత్రి తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో డా.దయాకర్ తోట, డా.మంజుల, డా.రాధ, డా.అంజలి, డా.విజయ్‌కుమార్, నాని, స్వప్నారెడ్డి, అనిల్ పాల్గొని పరీక్షలు చేశారు.

వైద్య పరీక్షలు చేయించుకొనేందుకు వచ్చిన జనం

టీడీపీ దిమ్మెను తొలగించడం హేయనీయం: శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని టెంపుల్ బస్టాపు వద్ద ఉన్న టీడీపీ దిమ్మెను తొలగించడం హేయమైన చర్య అని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పార్టీ దిమ్మెను తొలగించిన విషయం తెలుసుకున్న కార్పొరేటర్, నాయకులు, కార్యకర్తలతో ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకు దిగారు. టెంపుల్ బస్టాపు ప్రాంగణంలో తెదేపా ధర్నాతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. దిమ్మె తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పార్టీ దిమ్మెను తొలగించిన చోటనే 24 గంటల్లో దిమ్మె నిర్మించి పార్టీ జెండాను ఎగురవేస్తామని సవాలు విసిరారు. పార్టీని ఢీ కొనలేక అర్ధరాత్రి పార్టీ దిమ్మెను తొలగించడం సిగ్గుచేటన్నారు. కేపీహెచ్‌బీ పీఎస్ సీఐ కుషాల్కర్ ఘటనా స్థలానికి చేరుకోని పరిస్థితిని సమీక్షించారు. ఆందోళనలో జాస్తి శ్రీధర్, నాని, తన్నీరు ప్రసాద్, కట్టా నర్సింగరావు, భద్రం, పద్మా చౌదరి, గఫూర్, ఎస్కే సత్తార్, దీపక్, చందర్‌రావు, సురేష్, సతీష్, శ్రీను, రవి, శివ, చౌదరి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు

నేడు కేపీహెచ్‌బీకి రేవంత్‌రెడ్డి రాక..

టీడీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి సోమవారం కేపీహెచ్‌బీ కాలనీకి వస్తున్నట్టు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. టెంపుల్ బస్టాపు ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తులు తెదేపా జెండా దిమ్మెను కూల్చిన స్థానంలో దిమ్మెను నిర్మించి, జెండాను ఆవిష్కరించే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా వస్తున్నట్టు పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు జరిగే కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేటి నుంచి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కూకట్‌పల్లి: నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కలను సోమవారం నుంచి పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. సోమవారం బాలానగర్ డివిజన్, మంగళవారం బోయిన్‌పల్లి డివిజన్, బుధవారం అల్లాపూర్, గురువారం బోయిన్‌పల్లి, శుక్రవారం బాలానగర్, శనివారం ఫతేనగర్, ఆదివారం కేపీహెచ్‌బీకాలనీ, సోమవారం బేగంపేట డివిజన్లలో ఎమ్మెల్యే పర్యటించి చెక్కులను అందజేయనున్నారు.

పార్టీలో చేరిన వారితో జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు

బీజేపీలో చేరిన ఐటీ ఉద్యోగులు

కూకట్‌పల్లి: డిజిటల్ ఇండియా పేరుతో కేంద్రం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో మంచి ఫలితాలు వస్తున్నాయని బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు అన్నారు. పార్టీ జిల్లా ఐటీసెల్ కన్వీనర్ సందీప్‌మిశ్రా ఆధ్వర్యంలో ఆదివారం పలువురు ఐటీ ఉద్యోగులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాధవరం కాంతారావు పాల్గొని పార్టీలో చేరిన జె.మురళీధర్, బ్రహ్మేంద్ర, ప్రవీణ్, శరత్‌బాబు, రాము, సురేష్‌కుమార్, సుబ్రమణ్యానికి కండువాలు కప్పి పార్టీ సభ్యత్వం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కె.సత్తిరెడ్డి, వీరమళ్ల కేశవరావు, విజిత్‌వర్మ, పవన్‌కుమార్, ఐటీసెల్ ప్రతినిధులు తరుణ్‌సింగ్, కె.శేఖర్, మల్లేష్, రంగారావు పాల్గొన్నారు.

'సేవా కార్యక్రమాలు నిర్వహించాలి'

విద్యార్థికి నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రభాకర్

మోతీనగర్: స్వచ్ఛంద సంస్థలు, సంక్షేమ సంఘాలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అవర్ హెల్పింగ్ హార్ట్ సొసైటీ నిర్వాహకుడు రొంపి ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఎర్రగడ్డలోని ఆదర్శ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమలత, గీతా, మెట్టపల్లి రాజేష్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దీన్‌దయాళ్‌నగర్‌లో సహాయక చర్యలు చేపట్టండి: నాగిరెడ్డి

స్థానికులను పరామర్శిస్తున్న పటోళ్ల నాగిరెడ్డి, రామ్మోహన్

ఫతేనగర్: భారీ వర్షం కారణంగా బురదమయంగా మారిన దీన్‌దయాళ్‌నగర్ బస్తీలో ఆదివారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, ఫతేనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బురుగుపల్లి రామ్మోహన్ పర్యటించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ వర్షం కారణంగా బస్తీ బురదమయంగా మారిందని, నాలా పూడికతీత కారణంగా నాలాలో చెత్త పేరుకుపోయి నాలా ప్రవాహం పెరగడంతో బస్తీని ముంచెత్తుతోందని ఆయన ఆరోపించారు. బస్తీవాసులు బురదతో పడరాని పాట్లు పడుతుంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు చుట్టపు చూపుగా చూసి వెళ్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్తీలో సహాయక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

విఘ్నేశ్వరుడికి విశేష పూజలు

వినాయక నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం సెలవుదినం కావడంతో కూకట్‌పల్లిలోని పలు వినాయక మండపాల్లో అధిక సంఖ్యలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు.

\- కూకట్‌పల్లి జోన్ బృందం

ఫతేనగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

విశేష పూజలో ఎంపీ మల్లారెడ్డి..

ఆర్‌కే.వీధిలోని పెద్దమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు చేస్తున్న నిర్వాహకులు..

ఫిరోజ్‌గూడలో యూత్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో..

భగత్‌సింగ్ పార్కు బాయ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ సతీష్‌గౌడ్

చిత్తారమ్మబస్తీలో ఏర్పాటు చేసిన గణనాథుడు..

దయార్‌గూడలో ఏర్పాటు చేసిన ఏకదంతుడు, పూజలో పాల్గొన్న సనత్‌నగర్ సీఐ వెంకట్‌రెడ్డి, ఎస్సై కృష్ణ

నేడు శ్రీలాపార్క్ ప్రైడ్‌లో 'మీ సేవలకు మా వందనం'

కేపీహెచ్‌బీకాలనీ: శ్రీలాపార్క్ ప్రైడ్‌లోని సెంట్రల్ పార్కులో సోమవారం రాత్రి 7.30 గంటలకు 'మీ సేవలకు మా వందనం' పేరుతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు అల్లూరి మురళీకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఆహ్వానించి వారు చేస్తున్న సేవలను గుర్తిస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది మంచి పనులు చేస్తున్న వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన తెలిపారు.

వినాయక విగ్రహాన్ని తరలిస్తుండగా ఆర్టీసీ బస్సు, డీసీఎం ఢీ

బాలానగర్: వినాయక విగ్రహాన్ని తరలిస్తుండగా ఆర్టీసీ బస్సు డీసీఎంను ఢీ కొట్టిన ఘటనలో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న యూత్ కాంగ్రెస్ నాయకుడు నవీన్‌గౌడ్‌ను కేపిహెచ్‌బీలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు నవీన్‌కు ఎలాంటి ప్రాణ భయం లేదని తెలిపారు. చికిత్స పొందుతున్న నవీన్, అతని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పటోళ్ల నాగిరెడ్డి, శేరి సతీష్‌రెడ్డి, మోయిజ్ తదితర నాయకులు పరామర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు.

PUBLIC NOTICE

General public are hereby informed that our clients, 1.Sri Mohd Zabiuddin S/o Mohd.Riyazuddin Aged about: 42 years, Occ: Business and 2. Smt. Waheeda Khatoon W/o Mohd. Riyazuddin aged about: 57 years, Occ: Household, Both R/o H.No:22-69, Kanukunta, Near police Station, Ramachandrapuram, Sangareddy District T.S. have entered into agreement of sale, with Sri Jogipeta Shankaraiah S/o Ashaiah , Aged about: 70 years, Occ: Agriculture R/o H.No: 2-1-38/C, Shamshiguda village, Kukatpally Municipality, Balanagar Mandal, Rangareddy District, T.S, for the purchase of agricultural dry land, in survey No. 188/ అ, Admeasuring 01Acre 33 Guntas, situated at Wadakpally Village, Ameenpur Mandal, Sangareddy District who is the sole and absolute owner, and peaceful possessor of the said land. That our clients have paid substantial amounts as advance part sale consideration towards purchase of said land. If any person is having any objection for the above transaction they may contact the undersigned within 7 days, with relevant records from the date of this public notice, otherwise our client will proceed further for the registration of sale deed.

SD/- Y. JOSEPH, Y.PUSHPANJALI,
ADVOCATES,
1-1, Ist Floor,Raghava Reddy Complex,
Chandanagar, Hyderabad-500 050
Ph. No.9948660994,9948660993

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
పవన్‌కుమార్ : 9985400015

నేడు డయల్ యువర్ డీఎం

హయత్‌నగర్: హయత్‌నగర్ ఆర్టీసీ-2 డిపో ఆధ్వర్యంలో సోమవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ గిరిమహేష్ తెలిపారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. సమస్యలతో పాటు సూచనలు, సలహాలు అందివ్వాలని కోరారు. సోమవారం సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలుపవచ్చన్నారు. ఫోన్ నంబర్ 7382826419, 9959226419 ద్వారా సమస్యలు తెలుపాలన్నారు.

Hello Andhra Jyothi హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలతోపాటు మీరుఎదుర్కొంటున్న సమస్యలను ఇతరత్రా సమాచారం ఆంధ్రజ్యోతికి ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

ఎల్బీనగర్, ఆర్కేపురం	: 9985411064
హయత్‌నగర్	: 9440058480
అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట	: 9030090760
కొత్తపేట	: 9848632021
మన్సూరాబాద్, నాగోల్	: 9490747807
వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం	: 9985410133 9391912999

ఆత్మరక్షణ, శరీరదారుఢ్యానికి కరాటే

● వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్ చైర్మన్ ప్రకాష్‌రావు

కరాటే పోటీలను వీక్షిస్తున్న ప్రకాష్‌రావు, పద్మానాయక్

వనస్థలిపురం: ఆత్మరక్షణ, శరీరదారుఢ్యం, మానసిక ఉల్లాసానికి కరాటే ఉపకరిస్తుందని తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్ చైర్మన్ వి.ప్రకాష్‌రావు అన్నారు. హస్తినాపురం డివిజన్‌లోని సాగర్ రింగ్‌రోడ్డుకు సమీపంలో ఆదివారం ఐఎస్‌ఎస్‌కెవో(ఇండియన్ సుటోకేషన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో తెలంగాణ ఇంటర్ స్కూల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. తెలంగాణ జిల్లాల నుంచి 1500 విద్యార్థులు కరాటే పోటీలకు హాజరై ప్రతిభను కనబరిచారు. అసిస్టెంట్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, హస్తినాపురం కార్పొరేటర్ పద్మా నాయక్ హాజరై ప్రసంగించారు. ఉత్తమ ప్రతిభను చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. టీఆర్ఎస్ నాయకుడు గజ్జల మధుసూదన్‌రెడ్డి, కెకొర్గాన్ అధినేత సుధాకర్, నరేందర్, బీవీరమణ, భూపతిరెడ్డి, నారాయణ, ఎం.నర్సింగ్, డి.రాము తదితరులు పాల్గొన్నారు.

నెలల తరబడి రోడ్డుపై మురుగు నీరు

సుష్మ వద్ద జాతీయ రహదారిపై నిలిచిన నీరు

మన్సూరాబాద్: సహారాస్టేట్స్ నుంచి సుష్మ చౌరస్తాకు వెళ్లేదారిలో ఇదీ పరిస్థితి. దాదాపు ఐదారు నెలలుగా ఇక్కడ ఇదే పరిస్థితి. వర్షాలు కురిసినా.. కురువక పోయినా.. ఇక్కడ మాత్రం జాతీయ రహదారిపై నీరు నిలుస్తుంటుంది. వర్షాలు కురిసినప్పుడు వర్షం నీటితో ఇలా చిన్నపాటి కుంటను తలపిస్తోంది. వర్షాలు లేనప్పుడు కూడా డ్రైనేజీ నీరు తరచూ లీకై ఇక్కడ నిలుస్తుంటుంది. దీంతో ఎప్పుడు చూసినా జాతీయ రహదారిపై ఇలా నీరు నిలుస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిలువకుండా చర్యలు చేపట్టే విషయంలో ఎవరూ శ్రద్ధ చూపటం లేదు. నీరు నిలవటం వల్ల రోడ్డు గుంతలు పడుతున్న దుస్థితి ఇక్కడ ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై నీరు నిలువకుండా చూడాలని కోరుతున్నారు.

ప్రతీక్షణం నిఘా..!

నిమజ్జనానికి ర్యూట్ మ్యాప్ రెడీ



గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల పూజా కార్యక్రమాలు ఓ ఎత్తైతే...నవరాత్రులు విశేష పూజలందుకున్న ఏకదంతుడి తల్లి పార్వతీ ఒడిలోకి చేర్చే నిమజ్జనం మరోఎత్తు... సామూహిక నిమజ్జనం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిమజ్జనం ముగిసేందుకు మూడోరోజు నుంచే పోలీసులు గట్టిబందోబస్తు చర్యలు చేపడుతున్నారు. 159 సీసీ కెమెరాలతో ప్రతి కదలికనూ పరిశీలిస్తారు. ఎల్బీనగర్ డివిజన్ పోలీసు సిబ్బంది, ఎస్‌వోటీ, సీసీఎస్, స్పెషల్ ఫోర్స్, షీటీమ్స్, ఇతర జిల్లాల బలగాలను మోహరించనున్నామని డీసీపీ వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

- మినీట్యాంక్ బండ్‌పై పోలీసుల డేగ కన్ను
- ఊరేగింపు ఆంక్షలు పాటించకపోతే చర్యలు
- సూచనలు పాటించి.. సహకరించండి : డీసీపీ, ఆర్డీఓ
- 159 సీసీ కెమెరాలతో పరిశీలన

సింగిల్ ఎంట్రీ- సింగిల్ ఎగ్జిట్...

● హయత్‌నగర్, హస్తినాపురం, బీఎన్‌రెడ్డినగర్ మీదుగా ఎల్బీ నగర్ రింగ్ రోడ్డు వద్ద నుంచి కొత్తపేట, చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్‌చౌక్, దిల్‌సుఖ్‌నగర్ చందనబ్రదర్స్ వద్ద నుంచి గంగాథియేటర్ వైపు నుంచి శంకేశ్వర్ బజార్ మీదుగా సరూర్‌నగర్ చెరువు కట్టపైకి నిమజ్జనవాహనాలను అనుమతిస్తారు.

● నిమజ్జనం అనంతరం వాహనాలు సరూర్‌నగర్ చావిడి మీదుగా ఎల్బీనగర్, హుడా కాంప్లెక్స్, కర్మన్‌ఘాట్‌ల వైపు నుంచి వెళ్లిపోవాల్సి ఉంటుంది.

దిల్‌సుఖ్‌నగర్: మినీ ట్యాంక్‌బండ్‌గా పిలవబడే సరూర్‌నగర్ చెరువుకు వాడ..వాడలు...కాలనీలతో పాటు శివారు గ్రామాల నుంచి వేలాది సంఖ్యలో గణనాథుని విగ్రహాలు నిమజ్జనానికి తరలిరానున్నాయి. దీంతో గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు, భక్తులకు ఎలాంటి అవాంతరాలూ కలగకుండా, చెరువుకట్టపైకి వచ్చే నిమజ్జన వాహనాలకు పలు ఆంక్షలు విధిస్తూ రోడ్డు మ్యాప్‌ను సిద్ధం చేశారు. సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్‌పై ఉన్న పోలీసు ఔట్‌పోస్టులో రూట్ మ్యాప్‌ను డీసీపీ, ఆర్డీవో శనివారం రాత్రి విడుదల చేశారు. ఈ రోడ్డు మ్యాప్ ఆధారంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, నిమజ్జనం సాఫీగా సాగేలా సహకరించాలని పోలీసులు సూచిస్తున్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశృతులు దొర్లకుండా ప్రజలు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సీసీ కెమెరాలతో నిఘా..

సరూర్‌నగర్ చెరువుకట్టపై ప్రతి కదలికల్నీ పసిగట్టేందుకు 18 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాహనాల ప్రవేశ మార్గం వద్ద 3, ఎగ్జిట్ పాయింట్ వద్ద 3 కెమెరాలతో పాటు ప్రతి క్రేన్ వద్ద ఒక కెమెరాను అమర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వీటితోపాటు కట్టపై మరో మూడు చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు కదలికలను పోలీసులు పరిశీలించనున్నారు.

నిమజ్జన ఏర్పాట్లపై చెరువుకట్టపై ఉన్న ఔట్‌పోస్టు కార్యాలయంలో అధికారులతో చర్చిస్తున్న డీసీపీ ఎంవీరావు, ఆర్డీవో రవీందర్‌రెడ్డి

పార్కింగ్ స్థలాలు ఇవే..!

నిమజ్జన వాహనం వెంటొచ్చే వాహనాలు, మినీట్యాంక్ బండ్‌పై నిమజ్జనాన్ని తిలకించేందుకు వచ్చేభక్తుల వాహనాలను చెరు వు కట్టపైకి అనుమతించరు. వారి వాహనాలను నిలుపుకునేందుకు 4 చోట్ల పార్కింగ్ స్థలాలను కేటాయించారు.

● చాదర్‌ఘాట్, మలక్‌పేట, అంబర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, హయత్‌నగర్, పీ అండ్ టీ కాలనీ, సింగరేణికాలనీ, సైదాబాద్‌ల నుంచి వచ్చే వాహనాలు వీఎంహోమ్, సరూర్ నగర్ మండల కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో పార్క్ చేయాల్సి ఉంటుంది.

● కర్మన్‌ఘాట్, చంపాపేట్, కర్మన్‌ఘాట్ ఇంద్ర, నాగేంద్ర థియేటర్ మీదుగా, సరూర్‌నగర్ పాత పోస్టాఫీసుల మీదుగా వచ్చే వాహనదారులు సరూర్‌నగర్ జ్యోతిక్లబ్‌తో పాటు దాని ఎదురుగా ఉన్న జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో వాహనాలు పార్క్ చేయాలి.

● మీడియా ఓబీ(లైవ్)వాహనాలను ప్రియదర్శిని పార్కు వద్ద పార్క్ చేసుకోవాల్సి ఉంటుంది.

నిమజ్జన ఆంక్షలు..

● సరూర్‌నగర్ చెరువులో నిమజ్జనానికి సరూర్‌నగర్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం మండలాలతో పాటు జంటనగరాలు, శివారు ప్రాంతాల నుంచి వేలాది వాహనాల్లో ఏకదంతుడి విగ్రహాలు తరలి రానున్నాయి. దీంతో నిమజ్జనం రోజు(5వ తేదీ ఆదివారం) ఉదయం 10 గంటల నుంచే విగ్రహాల ఊరేగింపు ప్రారంభించాల్సి ఉంటుంది.

● సరూర్‌నగర్ చెరువుకట్టపైకి వాయిద్యాలు, డీజే, అశ్లీల నృత్యాలు నిషేధించారు.

● మద్యం తాగి ఊరేగింపులో పాల్గొన్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

● ఊరేగింపు వాహనాల్లో మారణాయుధాలు, కర్రలను కలిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటారు.

● కట్టపై ట్రాఫిక్ నిబంధనలను పాటించి వీలైనంత త్వరగా నిమజ్జనాన్ని ముగించుకుని వెళ్లాలని నిర్వాహకులకు పోలీసులు సూచించారు.

● ఊరేగింపునకు తరలొచ్చే ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లను ముందుగా సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని పోలీసులు తెలిపారు.

● సరూర్‌నగర్ చెరువుకట్టపై ఎలాంటి వ్యక్తిగత ఫ్లెక్సీలూ, బ్యానర్లూ ఏర్పాటు చేయొద్దు.

ప్రతి కదలికనూ నిక్షిప్తం చేస్తాం

మినీట్యాంక్ బండ్‌తో పాటు, ఎల్బీనగర్ జోన్ పరిధిలో నవరాత్రి ఉత్సవాలకు విస్తృత బందోబస్తు చేపడుతున్నాం. గత సంవత్సరం కంటే రెట్టింపు సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా కట్టపై ఏర్పాట్లను చేయడం జరుగుతుంది. ఎల్బీనగర్ డివిజన్ పోలీసు సిబ్బందితో పాటు ఎస్‌వోటీ, సీసీఎస్, స్పెషల్ ఫోర్స్, ఇతర జిల్లాలకు సంబంధించిన బలగాలను మోహరించనున్నాం. మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఉండేందుకు షీ టీమ్స్ పహారా కాయనున్నాయి. కట్టపై ఉన్న సీసీ కెమెరాలతోపాటు ఎల్ అండ్ టీ సహకారంతో నిమజ్జన రూట్‌లో మరో 138 కెమెరాలు పనిచేయనున్నాయి. దీంతో నిమజ్జన ఊరేగింపు ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకూ ప్రతి కదలికనూ క్షుణ్ణంగా పరిశీలించనున్నాం. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు ముగిసేలా ఇప్పటి నుంచే రంగం సిద్ధం చేశాం. - **ఎం.వెంకటేశ్వర్‌రావు, డీసీపీ, ఎల్బీనగర్**

నిమజ్జనంలో అపశ్రుతి... గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

గడ్డిఅన్నారం: వినాయక నిమజ్జనంలో అపశ్రుతి చోటు చేసుకుంది. విగ్రహాలను తరలించేందుకు వచ్చి ఆటో డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందాడు. బండ్లగూడకు చెందిన రాము(50) ఆటో డ్రైవర్, తన ఆటో ట్రాలీలో వినాయక విగ్రహాన్ని తీసుకొని సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌కు వచ్చాడు. నిమజ్జనం కోసం వెళుతుండగా హఠాత్తుగా గుండెపోటు వచ్చింది. గమనించిన భక్తులు అతన్ని ఆస్పత్రికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నించే లోపు మృతి చెందాడు.

శ్రీగణేశాయ ధీమహీ...

ఆర్‌కేపురం డివిజన్ ఎస్‌బీఐకాలనీ, సిరినగర్‌లో ప్రతిష్ఠించిన గణేశ్ మండపాలను కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి సందర్శించి పూజలు నిర్వహించారు. పూజల్లో చిలుక ఉపేందర్‌రెడ్డి, పున్న గణేష్, గట్ల రవీంద్ర, ధన్‌రాజ్‌గౌడ్, రాజుయాదవ్, బండి మధు, శివనాయక్, మహేందర్, తిలక్, సైదులు, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌కేపురం డివిజన్ సిరినగర్, యాదవనగర్‌లో ప్రతిష్ఠించిన గణేశ్ మండపాలను కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజల్లో బీజేపీ జిల్లా కార్యదర్శి పెట్ట ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, రాములుయాదవ్, నిఖిల్, భగవాన్, ఆయా కాలనీ వాసులు పాల్గొన్నారు

సరూర్‌నగర్ డివిజన్‌లోని విజయపురికాలనీలో ప్రతిష్ఠించిన గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కాలనీ అధ్యక్షుడు నరేంద్రారెడ్డి, కార్యదర్శి డాక్టర్ శ్రీరాములు, సంయుక్త కార్యదర్శి పున్న గణేశ్, ఉపాధ్యక్షులు షరీఫ్, రామకృష్ణ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. - ఎల్‌బీనగర్

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని స్నేహమయినగర్ కాలనీలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు. మహేష్‌గౌడ్, రషీద్, హేమ తివారి, ఉమాకాంత్, కల్యాణ్ చక్రవర్తి, చిట్టిపాప, శ్రీనివాస్, శుభాదేవి, ఆనంద్‌రాజ్, చంద్రకళ, సుబ్బారావు, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

హయత్‌నగర్ డివిజన్‌లో భూలక్ష్మీనగర్ కాలనీ గణేశ్ మండపాన్ని సెంట్రల్ జోన్ కమిషనర్ రఘుప్రసాద్‌గౌడ్ దంపతులు సందర్శించి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేసి సాయంత్రం వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. కాలనీ ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, వెంకటయ్య, గాంధీ, రవీందర్, రాధాకుమార్, లక్ష్మీనారాయణ తదితరులు నిమజ్జనానికి తరలించారు. - వనస్థలిపురం

నాగోలు డివిజన్‌లోని త్యాగరాయనగర్, శ్రావణ శ్రీఎన్‌క్లేవ్‌లోని గణేశ్ మండపాలను కార్పొరేటర్ సంగీతప్రశాంత్‌గౌడ్ సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. నిర్వాహకులు వెంకటేశ్‌యాదవ్, మాణిక్ గౌడ్, జయంతి, శ్రీనివాస్‌రావు, వార్డు సభ్యుడు శ్రీనివాస్ పాల్గొన్నారు. -మన్సూరాబాద్

అనాజ్‌పూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. -అబ్దుల్లాపూర్‌మెట్

కల్యాంచశాంతినగర్‌లో కామన్‌మ్యాన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రతిష్ఠించిన గణేశ్ మండపాన్ని ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి తేజావత్ రామచంద్రూనాయక్ సందర్శించి పూజలు చేశారు. పెద్దఅంబర్‌పేట్ నగర పంచాయతీ కౌన్సిలర్ ఉపేందర్‌రెడ్డి, సీఎండబ్ల్యూవో ఆర్గనైజేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. - హయత్‌నగర్

లోకల్ గైడ్
localguide

సరూర్‌నగర్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట (లోకల్) 43-00, టమాట (618) 43-00, వంకాయ 28-00, బెండకాయ 18-00, పచ్చిమిర్చి 21-00, కాకరకాయ 21-00, బీరకాయ 18-00, క్యాలీఫ్లవర్ 19-00, క్యాబేజీ 15-00, క్యారెట్ 43-00, దొండకాయ 28-00, ఆలుగడ్డ 16-00, ఉల్లిగడ్డ 28-00, గోకరకాయ 18-00, దోసకాయ 13-00, సొరకాయ(1) 15-00, పొట్లకాయ(1)13-00, అరటికాయ(1) 9-00, చిక్కుడుకాయ 43-00, చామగడ్డ 28-00, ములగకాడ 28(కేజీ), కందగడ్డ 19-00, బీట్‌రూట్ 21-00, కీర 18-00, ఫ్రెంచ్‌బీన్స్ 33-00, క్యాప్సికమ్ 28-00.

'దేవతలు నాకిచ్చిన విజ్ఞానం' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాంగోపాల్ తదితరులు

ఎల్‌బీనగర్: మానవులలో అంతరించి పోతున్న ఆధ్యాత్మిక విలువలను పెంపొందించటానికి ప్రముఖ రచయిత వనమా నిర్మల రచనలు దోహదపడతాయని సింగరేణి పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుడు రాంగోపాల్ అన్నారు. ప్రముఖ రచయిత వనమా నిర్మల తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో రచించిన "దేవతలు నాకిచ్చిన విజ్ఞానం" పుస్తకాన్ని ఆదివారం రామకృష్ణాపురంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచయిత ఆత్మపరమాత్మ స్వరూపమని తెలుసుకుని తన రచనల ద్వారా భగవంతుని సందేశాలు ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. రచయిత్రి తన రచనలలో ఎన్నో ఆధ్యాత్మిక విషయాలను వివరించారన్నారు. అంతేకాకుండా పలువ్యాధులకు హెర్బల్ ట్రీట్‌మెంట్స్ కూడా వివరించారన్నారు. రచయిత వనమా నిర్మల మాట్లాడుతూ మానవులలో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించడంతో పాటు సంఘ విద్రోహులను అరికట్టి ప్రజలను మంచిమార్గంలో నడిపించటానికి తాను చేసిన చిన్న ప్రయత్నమే దేవతలు నాకిచ్చిన విజ్ఞానమన్నారు. కార్యక్రమంలో వైష్ణవి కళాశాల కార్యదర్శి నారాయణ, ఉష తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జన ఉత్సవ కమిటీ ఎన్నిక

నిమజ్జన ఉత్సవ కమిటీ కార్యవర్గం

ఎల్‌బీనగర్: సెప్టెంబర్ 5న జరుగనున్న గణేశ్ నిమజ్జన ఉత్సవ కమిటీ(అఖిల పక్షం)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా చిలుక ఉపేందర్‌రెడ్డి, అధ్యక్షుడిగా గట్ల రవీంద్ర, కోశాధికారిగా రాళ్లబండి హన్మంత్‌రావు, ముఖ్యసలహాదారులుగా ధన్‌రాజ్‌గౌడ్, ఏవీరావు, రాజుయాదవ్, ప్రధాన కార్యదర్శిగా తలాటి రమేష్ నేత, నిర్వాహక కార్యదర్శిగా వినోద్‌కుమార్, ఉపాధ్యక్షులుగా దుబ్బాక శేఖర్, సురేష్, మురళీ, కృష్ణారెడ్డి, రామకృష్ణయాదవ్, సూర్యపాల్‌రెడ్డి, రాజురెడ్డి, సైదులు, శ్రీకాంత్‌రెడ్డి, రాఘవేంద్ర, పులి, తిలక్, కిరణ్, శేఖర్, సందీప్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌యాదవ్, సంయుక్త కార్యదర్శులుగా ఆనంద్, నటరాజ్‌నేత, ఇమ్రాన్, బైసన్, నాగరాజు, సాయి, పి.సైదులు, నాగేష్‌నేత, విశ్వ, రాజశేఖర్, శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
జగన్ : 9985435777

గుర్తుతెలియని వ్యక్తి మృతి

బోడుప్పల్: గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ వీరారెడ్డినగర్ చౌరస్తాలో ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళుతుండగా ఆకస్మాత్తుగా కింద పడిపోయాడు. దీన్ని గమనించిన చుట్టుపక్కల కాలనీవాసులు 108కు సమాచారం అందించి గాంధీకి తరలించారు. కాగా ఆ వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆకర్షిస్తాయి... ముంచేస్తాయి..!

- సంక్షిప్త ప్రకటనలతో నిరుద్యోగులకు కుచ్చుటోపీ
- అప్రమత్తంగా ఉండాలంటున్న నిపుణులు

కొత్తపేట: మహానగరంలో ఏదో పని దొరక్కపోతుందా అనే ఆశ నిరుద్యోగులను ముందుకు నడిపిస్తోంది. చదువుకున్న యువకులే అయినా నిరుద్యోగ స్థితిగతులు కొన్నిసార్లు వారి వివేకాన్ని దూరం చేస్తుంటాయి. అలాంటి వారు మాయగాళ్ల ఉచ్చులో చిక్కుకుంటుంటారు. కొందరు మాయగాళ్లు ఆకర్షణీయ ఉద్యోగ ప్రకటనలతో ఆకట్టుకుంటే, మరికొందరు తమకు అధికారులు, మంత్రులు తెలుసని నమ్మబలికి లక్షల్లో డబ్బు తీసుకుని మోసం చేస్తుంటారు. మోసపోతున్న నిరుద్యోగ యువకుల వెతలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

సంక్షిప్త ఉద్యోగ ప్రకటనలతో జాగ్రత్త...

స్పష్టమైన సమాచారం ఏదీ ఇవ్వకుండా పత్రికల్లో వచ్చే సంక్షిప్త ఉద్యోగ ప్రకటనలతో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు అంటున్నారు. ఉద్యోగార్థులకు మరిన్ని వివరాల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెం. మాత్రమే ఇస్తారు. దీంతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాల్లో, బస్సుల్లో, జనం ఎక్కువగా తిరిగే చోట్ల పోస్టర్ల రూపంలో ఉద్యోగ ప్రకటనలు చేస్తుంటారు. నకిలీ ఉద్యోగ నియామకపత్రాలు తయారుచేసి మోసాలకు పాల్పడే మాయగాళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుంటారు. కొంతమంది మొబైల్ ఫోన్ ద్వారా నిరుద్యోగులను మాయ మాటలతో మభ్యపెట్టి మోసం చేస్తుంటారు.

ఆకట్టుకునే ప్రకటనలు...

అంగట్లో దొరికే సరుకుల్లా డబ్బు చెల్లిస్తే ఉద్యో గాలు ఏ సంస్థలోనూ ఉండవనే వాస్తవాన్ని నిరుద్యోగులు గుర్తించాల్సిన అవసరం ఉంది. ఆయా ప్రభుత్వ శాఖల్లో అధికారులు తెలుసంటూ, డబ్బు చెల్లిస్తే ఉద్యోగాలిప్పిస్తాం అంటూ చెప్పే వారిని నమ్మడం, చేజేతులా మోసం కొనితెచ్చుకోవడమేనంటున్నారు పోలీసు అధికారులు అంటున్నారు. ఫోన్ సంభాషణల్లో ఉద్యోగాలు సులభంగా సాధించవచ్చంటూ మెప్పించే మాటలతో ఆన్‌లైన్‌లో డబ్బు చెల్లిస్తే చాలు అంటూ మభ్యపెట్టే వారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు. ఉద్యోగం రాకపోతే మీ డబ్బు వాపస్ అంటూ ప్రకటించే వారినీ నమ్మవద్దంటున్నారు.

అవసరాలు అప్రమత్తతను దూరం చేస్తుంది

ఎక్కువగా మధ్య తరగతి కుటుంబాల్లో యువతీ యువకులకు డిగ్రీ చదువు తర్వాత కుటుంబ బరువు, బాధ్యతల పట్ల అవగాహన పెరుగుతుంది. ఏ చిన్న ఉద్యోగమైనా సరేనని కొందరు ఆలోస్తారు మరి కొందరు ప్రభుత్వ ఉద్యోగం కోసం చేసిన యత్నాలు ఫలించక ఇతర దారుల్లో ఉద్యోగం తెచ్చుకోవాలని ప్రయత్నాలు మొదలు పెడతారు. ఈ తరుణంలోనే వారు బంధువులు, స్నేహితుల ద్వారా పరిచయమయ్యే మోసగాళ్లను నమ్ముతుంటారని పోలీసులు అంటున్నారు. నిరుద్యోగ యువతను టార్గెట్ చేస్తూ సొమ్ము చేసుకునే మోసగాళ్లు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఆకర్షిస్తారు. పేరున్న విద్యాసంస్థల్లో పనిచేసేందుకు ఇష్టపడే వారిని మోసంచేసే వారూ ఉంటారు. ఉద్యోగం వస్తే రెండు నెలల జీతం ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకుని మోసం చేసే వారు ఉంటారు. ఎలాగూ ఉద్యో గం వస్తుందని నమ్మే వారు అప్పుచేసి మరీ మోసగాళ్లకు డబ్బు చెల్లించే ఘటనలూ వెలుగు చూస్తున్నాయి. నకిలీ నియామకపత్రాలు ఇచ్చారని తెలుసుకునే సమయానికి, మోసగాళ్లు ఫోన్ నెంబర్లు మార్చేస్తుంటారు. చివరకు తాము మోసపోయామంటూ పోలీసులను ఆశ్రయిస్తారు.

ఎల్బీనగర్ పరిధిలో...

మాయగాళ్ల మాటలకు మోసపోయి డబ్బుపోగొట్టుకున్న సంఘటనలు ఎల్బీనగర్ పరిధిలో వెలుగులోకొచ్చాయి. కొందరు మోసగాళ్లు తమకు మంత్రులు, పెద్ద పెద్ద రాజకీయ నాయకులు తెలుసునంటూ వారి సహకారంతో ప్రభుత్వ శాఖల్లో ఎక్కడైనా ఉద్యోగాలు ఇప్పించగలమని నమ్మబలికే వారుంటారు. ఇటీవల కర్మన్‌ఘాట్‌కు చెందిన ఇద్దరు నిరుద్యోగ యువకులకు కొందరు మోసగాళ్లు ఏకంగా సీఎం తమకు చాలా క్లోజ్ అని, ఓ మంత్రి తమకు బాగా తెలుసనీ నమ్మించి లక్షల్లో డబ్బు తీసుకుని మోసం చేసిన సంఘటన జరిగింది. ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గతంలో దక్షిణ మధ్య రైల్వే శాఖలో, ఉద్యోగాలున్నాయని పరిచయం చేసుకుని కొందరు మాయమాటలతో లక్షల్లో డబ్బు వసూలు చేసుకుని మోసం చేసిన సంఘటనలు జరిగాయి. పోస్టును బట్టి ప్రాథమికంగా అభ్యర్థుల నుంచి కొంత మొత్తాన్ని వసూలు చేసుకుని, సర్టిఫికెట్ల కాపీలు తీసుకుని మోసం చేశారు. నకిలీ దరఖాస్తు ఫారాలపై అభర్థుల సంతకాలతో ఇతర వివరాలు నమోదు చేసుకుని నమ్మించారు. దీంతో అభ్యర్థులకు ఆ మోసగాళ్లపై నమ్మకం కుదిరింది. ఆ తర్వాత అభ్యర్థులకు నకిలీ నియామక పత్రాలు అందజేసి చేతులు దులుపేసుకున్నారు. నకిలీ నియామక పత్రాలు ఇచ్చారని తేలడంతో బాధితులు ఎల్బీనగర్ పోలీసులను ఆశ్ర యించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేసి. కటకటాల్లోకి పంపారు.

మరో ఛీటింగ్ గ్యాంగ్ ఇంకో తరహాలో నిరుద్యోగులను మోసం చేసింది. కొన్ని పత్రికల్లో బ్యాంకుల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయంటూ ప్రకటన రావడంతో ఉద్యోగార్థులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ప్రకటలో ఇచ్చిన పోన్ నెం.లో వారు సం ప్రదించారు. ఫోన్‌లోనే అభ్యర్థుల అన్ని వివరాలు, మెయిల్ ఐడీలు తీసుకున్నారు. కన్సల్టేషన్ ఫీజు కింద రూ5 వేల నుంచి 10 వేల దాకా ఆన్‌లైన్ ద్వారా మహా మాయగాళ్లు తమ అకౌంట్‌లో జమచేయమన్నారు. అభ్యర్థులకు ఫోన్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొదటి రౌండ్ ముగిసిందని, రెండవ రౌండ్ ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. ఆ తర్వాత తొలుత ఇంటర్వ్యూ తీసుకున్న వ్యక్తి ఫోన్ చేసి, ఉద్యోగానికి ఎంపికయ్యారని, కొన్నాళ్లకు తుది రౌండ్ ఇంటర్వ్యూ నిర్వహి ంచి, ఆఫర్ లెటర్ కోసం ఇంకో పదివేల రుపాయలు చెల్లించాలని సమాచారం ఇచ్చారు. అప్పుడు అభ్యర్తులకు నియామక పత్రం అందజేశారు. అది నకిలీ నియామక పత్రం అని తేలిన తర్వాత అభ్యర్థులు సదరు వ్యక్తులకు ఫోన్ చేసి అడిగితే, ఏదో డిపార్ట్‌మెంటల్ కారణమని సమాధానంతో దాటేశారు. ఆ తర్వాత వెంటనే ఫోన్‌నెంబర్లతో పాటు మకాం కూడా మార్చేశారు. దీంతో మోసపోయిన అభ్యర్థులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఆధునిక సాంకేతికత సహాయంతో ఫోన్ నెం.లను ట్రాక్ చేసి నిందితులను అరెస్టు చేసి, జైలుకు పంపారు.

ఆన్‌లైన్‌లో పేమెంట్స్...

మాయ మాటలకు మోసపోవద్దు

వ్యక్తిగతంగా ముఖం తెలియని వారైనా, బంధువులు, స్నేహితుల ద్వారా పరిచయమయిన వ్యక్తులైనా సరే డబ్బులిస్తే మంచి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామంటే గుడ్డిగా నమ్మకండి. చట్టబద్ధంగా అన్ని విరాలు తెలుసుకోండి. ఆయా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ నియామకాల ప్రకటనలు ఆయా శాఖలు నోటిఫికేషన్ పబ్లిష్ చేస్తాయి. అర్హతను బట్టి అప్పుడు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలకు హాజరుకావాలి. నిజాయితీగా, పట్టుదలతో తయారై పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తేనే ఉద్యోగాలు, అడ్డదారులు ఉండవు. డబ్బులిస్తే సులభంగా ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని ఎవరైనా చెబితే నమ్మకండి. నిరుద్యోగ యువతను మాయమాటలతో మోసం చేసే కేసులను రాచకొండ కమిషనరేట్ సీపీ మహేష్ భగవత్ పర్యవేక్షణలో చేధిస్తాం.

-పీ.కాశిరెడ్డి, ఎస్‌హెచ్‌వో, ఎల్బీనగర్

హరితహారం...

హస్తినాపురం డివిజన్‌లోని నందనవనం కాలనీలో ఆదివారం చేపట్టిన హరితహారంలో కార్పొరేటర్ పద్మానాయక్ పాల్గొని 200 మొక్కల్ని నాటారు. శ్రీనివాస్‌నాయక్, గోపీసింగ్ నాయక్, సయ్యద్ పాష, రాజు గౌడ్, మణెమ్మ, రెడ్డిమాల పెద్ద కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **- వనస్థలిపురం**

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్ కాలనీలో కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న మొక్కల్ని నాటారు. పద్మ, నర్మద, జీహెచ్ఎంసీ సిబ్బంది హనుమంతు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. **-వనస్థలిపురం**

పూజలు...

శివపురికాలనీలో ప్రతిష్ఠించిన గణేశ్ మండపాన్ని కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు నర్సింహగుప్తా, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గుంటిజంగయ్య కాలనీలో కార్పొరేటర్ పాదయాత్ర

వనస్థలిపురం: వనస్థలిపురం డివిజన్‌లోని గుంటిజంగయ్యానగర్ కాలనీలో కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి ఆదివారం పాదయాత్ర చేశారు. కాలనీవాసుల సమస్యల్ని అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను సిబ్బందితో పరిష్కరించారు. గుంటిజంగయ్య కాలనీకి మెరుగైన వసతుల్ని కల్పించినట్లు కార్పొరేటర్ తెలిపారు. కాలనీలో సమస్యలు తలెత్తకుండా శాశ్వత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత...

రాగన్నగూడ ఎన్ఎస్ఆర్‌నగర్‌కు చెందిన పావని, సురేష్‌ల కుమారుడు నిమోనియాతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా 30 వేలు మంజూరయ్యాయి. ఆదివారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి బాధితుడి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. **- హయత్‌నగర్**

ఉరేసుకుని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

వనస్థలిపురం: తల్లిదండ్రులు హాస్టల్‌లో ఉంచినందుకు మనస్థాపానికి గురైన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నల్లగొండ జిల్లా హల్యాకు చెందిన రమణ కుటుంబ సభ్యులతో కలిసి హయత్‌నగర్ మండలం ఇంజాపూర్‌లోని లక్ష్మీనగర్ కాలనీలో నివాసం ఉంటోంది. ఈమె కుమారుడు కొర్ర గురుస్వామి(17) హయత్‌నగర్‌లోని శ్రీ గాయత్రి హాస్టల్లో ఉంటూ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. హాస్టల్లో ఉండి చుదువుకోవటం గురుస్వామికి ఇష్టం లేదు. దీంతో మనస్థాపానికి గురైన గుర్తుస్వామి ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హస్తినాపురం డివిజన్ హనుమాన్‌నగర్, డిఆర్‌డిఎల్‌కాలనీ, పద్మావతినగర్ కాలనీ, షిర్డీనగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను కార్పొరేటర్ సందర్శించి పూజలు నిర్వహించారు. అన్నదానం చేశారు. శ్రీనివాస్‌నాయక్, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

హస్తినాపురం డివిజన్‌లోని గణేశ్ మండపాల్ని కార్పొరేటర్లు రాజశేఖర్‌రెడ్డి, పద్మానాయక్ సందర్శించి పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.

రాజేంద్రనగర్, షేక్‌పేట్ డివిజన్- 9985411067,
మెహిదీపట్నం, లంగర్‌హౌజ్, టోలిచౌకి, నానల్‌నగర్, మురాద్‌నగర్- 9848310521, 9989889979,
కార్వాన్, గుడి మల్కాపూర్, విజయనగర్ కాలనీ, అహ్మద్‌నగర్, ఆసిఫ్‌నగర్ - 9985404743, 88011 41414

వర్షాలకు రహదారులు ఛిద్రం

- గుంతలతో రాకపోకలకు ఇబ్బందులు
- పట్టించుకోని ఇంజనీరింగ్ అధికారులు

మెహిదీపట్నం: కురుస్తున్న వర్షాలకు రహదారులన్నీ ఛిద్రం అయ్యాయి. దీంతో రహదారులపై ఎక్కడ పడితే అక్కడ పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయి. జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు రోడ్లపై గుంతలను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాల్సి వుండగా అలాంటివి ఏవీ పట్టించుకోపోవడంతో వాహనదారులకు నరకం కనిపిస్తుంది. రహదారుల మరమ్మతులు కోసం జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలతో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు.

జీహెచ్‌ఎంసీ సెంట్రల్‌జోన్ సర్కిల్ 7ఏ, 7బీ పరిధిలోని కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల్లోని ప్రధాన రహదారులతో పాటు ఇన్నర్ రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. రోడ్లపై గుంతలు ఏర్పడడంతో వాహనాల రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఆయా ప్రాంతాలకు చెందిన జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తూతూ మంత్రంగా బీటీని గుంతల్లో వేసి చేతులు దులుపుకుంటున్నారు. నాణ్యతగా పనులు చేపట్టకపోవడంతో వారం రోజులు కూడా ఉండడం లేదు. మళ్లీ రోడ్లు గుంతల మయంగా కనిపిస్తున్నాయి. వాహనదారులకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. నానాల్‌నగర్ నుంచి రాధాకృష్ణబాలిక భవన్ చౌరస్తా వద్ద పద్మనగర్ కాలనీకి వెళ్లే రహదారిపై మోకాళ్ల లోతు గుంతలు ఉండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారు. రోడ్లపై కంకర, తారు, రాళ్లు బయట పడడంతో వాహనాలు నడపాలంటేనే ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ సంబంధిత అధికారులు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి.

అంబ థియేటర్ వద్ద గుంతలమయమైన రోడ్డు, మీరాజ్ చౌరస్తాలో రోడ్డు పొడవునా ఏర్పడ్డ గుంతలు

నాణ్యత లోపించడంతోనే...

రోడ్లపై ఏర్పడ్డ గుంతలకు తూతూ మంత్రంగా అప్పుడప్పుడే చేపడుతున్న మరమ్మతు పనుల్లో కూడా నాణ్యత కనిపించడం లేదు. రోడ్డుపై మోకాళ్ల లోతు గుంత ఉంటే ఆ గుంతలను సగమే పూడ్చి సిబ్బంది చేతులు దులుపుకుంటున్నారు. గుంతలు పూడ్చేందుకు ఉపయోగిస్తున్న బీటీ మెటీరియల్‌ను కూడా మరమ్మతులకు పూర్తిస్థాయిలో ఉపయోగించడం లేదు.

అంతేకాక రోడ్లు మరమ్మతులు చేసేటప్పుడు వైబ్రేటర్ మిషన్‌ను ఉపయోగించాలని జీహెచ్‌ఎంసీ అధునాతనంగా అన్ని వార్డు కార్యాలయాలకు మిషన్లను కొనుగోలు చేసి అప్పగించింది. కానీ వాటిని అప్పగించిన రోజు మాత్రమే అధికారుల దృష్టిలో పడేందుకు వాటిని ఎక్కడో ఒకటి చోట ఉపయోగించి వాటిని వార్డులు 12, 13, 9 కార్యాలయాలకే పరిమితం అయ్యాయి.

నాసిరకం పనులు చేపట్టడం ఆయా కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలకు శాపంగా మారింది. ఇప్పటికైనా నాణ్యమైన రహదారులను నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

అధికారులు పట్టించు కోవడం లేదు

నగర రహదారుల మరమ్మత్తుల విషయంలో ప్రత్యేక నిధులు కేటాయించి వెంట, వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించినా అధికారులకు మాత్రం పట్టడం లేదు. రోడ్లపై ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి. నెలల తరబడి వాటికి మరమ్మతులు చేసేవారే కరువయ్యారు. ఇకనైనా గుంతలు పడ్డ రోడ్లపై వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి.

\- మదుగాని మల్లేశ్, లంగర్‌హౌజ్

వాహనదారులకు శాపం

అధికారులు నిర్లక్ష్యమే శాపం అవుతుంది. రోడ్లపై పడ్డ గుంతలను పూడ్చడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం, ఆ గుంతలు చిన్నవిలే అనుకొని వదిలేయడంతో వాహనదారుల పాలిట శాపంగా మారింది. రోడ్లపై వేగంతో వస్తున్న వాహనదారులు రోడ్డు మధ్యలో ఉన్న గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా జీహెచ్‌ఎంసీ అధికారులు రోడ్డు మరమ్మతులను వెంట వెంటనే చేపట్టాలి.

\-నీలకంఠం,రాధాకృష్ణనగర్ కాలనీ సెక్రటరీ

కార్మికులు లేబర్ కార్డులు తీసుకోవాలి

కుమ్మరి సంఘం కార్మికులకు లేబర్ కార్డును అందజేస్తున్న కార్మిక సంఘం అధ్యక్షుడు రామారావు, తదితరులు

కార్వాన్: ప్రతీ కార్మికుడు లేబర్ కార్డులను తీసుకోవాలని కార్మిక సంఘం అధ్యక్షుడు రామారావు సూచించారు. ఆదివారం గుడిమల్కాపూర్ హీరానగర్‌లో పలువురు కుమ్మరి సంఘం కార్మికులకు లేబర్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పలు కుల సంఘాల్లో కార్మికులుగా పనిచేస్తున్నవారందరు కూడా తప్పనిసరిగా లేబర్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. లేబర్ కార్డులను పొందడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. లేబర్ కార్డులు ఉన్నవారికి ప్రమాదవశాత్తు ఏమైనా ప్రమాదం సంభవిస్తే ప్రభుత్వం వారికి ఆర్థిక సహాయం అందిస్తుందని, వారి కుటుంబాన్నికూడా ఆదుకుంటుందన్నారు. లేబర్ కార్డు ఉన్నటువంటి కార్మికురాళ్లుకు ప్రసవం కోసం ఆర్థిక సహాయం అందిస్తారని ఆయన తెలిపారు. ఎంతోమందికి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు గురించి తెలియక కార్మిక గుర్తింపు కార్డును పొందడం లేదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతీ బస్తీల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, సభ్యులు సోమాచారి, కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీను, సత్యనారాయణ, గోపి, సైదులు, కొండల్ తదితరులు ఉన్నారు.

జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి క్షీరాభిషేకం

జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

కార్వాన్: బీసీ కమిషన్ ఏర్పాటు చేయడంతో పాటు క్రిమిలేయర్ పరిమితిని ఆరు లక్షల నుంచి ఎనిమిది లక్షలకు కేంద్ర ప్రభుత్వం పెంచడంపై బీసీ ఐక్యవేదిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు కాచీ ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద మిఠాయిలు పంచిపెట్టుకొని ఆనందం వ్యక్తం చేశారు. అంతకుముందు జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు కాచీ ప్రకాష్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి కేంద్రప్రభుత్వం ముందుకు రావడం ఎంతో సంతోషం అన్నారు. కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు జి.ప్రహ్లాద్‌యాదవ్, అడికె మల్లిఖార్జున్, కుమ్మరి అనిల్‌కుమార్, సీమల శంకర్, సోమని వెంకటేష్, పంబి శ్రీనివాస్, జిమ్మ కృష్ణ, నర్సింగ్‌రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రయ్య సేవలు మరువలేనివి

సంతాపసభలో కొనియాడిన పద్మశాలి ప్రతినిధులు

కార్వాన్: పద్మశాలి సమాజానికి నామని రామచంద్రయ్య చేసిన సేవలు మరువలేనివని పద్మశాలి ప్రతినిధులు కొనియాడారు. ఆదివారం ఆంధ్రూని కార్వాన్‌లోని మార్కాండేయ భవనంలో స్వర్గస్తులైన నామని రామచంద్రయ్య సంతాప సభను ఏర్పాటు చేశారు. కార్వాన్ పద్మశాలి సంఘం, యువజన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు పలువురు ప్రతినిధులు హాజరైయ్యారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని మౌనం పాటించారు. కార్యక్రమంలో కార్వాన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుండు గోపాల్, యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దూస శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జూలూరి మోహన్‌రావు, రామచంద్రయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కార్వాన్ గ్రంథాలయాన్ని పునర్నిర్మించాలని

కేటీఆర్‌కు ట్విట్టర్‌లో ఫిర్యాదు

స్పందించిన మంత్రి కేటీఆర్

కార్వాన్: కార్వాన్ గ్రంథాలయాన్ని పునర్నిర్మించాలని కోరుతూ కార్వాన్ గ్రంథాలయానికి చెందిన రీడర్ ప్రవీణ్ ట్విట్టర్‌లో తెలంగాణ ఐటీ శాఖమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు ట్విట్ చేశాడు. దీనికి స్పందించిన మంత్రి కేటీఆర్ సమస్యను పరిష్కరించి తనకు సమాచారం అందించాలంటూ ట్విట్టర్‌లో జీహెచ్‌ఎంసీ అధికారులకు ఆదేశించారు. రీడర్ ప్రవీణ్ మాట్లాడుతూ కార్వాన్ గ్రంథాలయం నిర్మించి 50 ఏళ్లు అయిందని ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. గ్రంథాలయం స్లాబ్ పెచ్చులు ఊడి క్రిందపడుతున్నాయి. దీని వల్ల పాఠకులు ఎంతగానో ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ విషయం ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు తెలిపినా ఎవ్వరూ పట్టించుకున్న పాపాన పోవడం లేదు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కార్వాన్ గ్రంథాలయాన్ని పునర్‌నిర్మిస్తే బాగుంటుందని రీడర్లు కోరుతున్నారు. రోజు ఇక్కడ కార్వాన్ చుట్టు ప్రక్కల ప్రాంతాలకు చెందిన 200 మందికి పైగా రీడర్‌లు వచ్చి చదువుతున్నారు.

శిథిలావస్థకు చేరిన కార్వాన్ గ్రంథాలయం

హజ్ యాత్రికుడు గుండెపోటుతో మృతి

హైదరాబాద్: నగరం నుంచి పవిత్రహజ్‌కు వెళ్లిన అబ్దుల్ లతీఫ్ (73)మక్కాలోని నూర్ ఆస్పత్రిలో గుండెపోటుతో మరణించినట్టు తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ ప్రతినిధులు తెలిపారు. హుమాయూన్ నగర్‌కు చెందిన అబ్దుల్ లతీఫ్ ఆగస్టు 17న (టీఎస్ ఆర్-8670-2-0) తనభార్య అజీజున్నిసాతో కలిసి హజ్‌కు వెళ్లారు. మక్కా చేరుకున్న తర్వాత ఆయనకు గుండెపోటు రావడంతో చికిత్స కోసం హుటాహుటిన నూర్ ఆస్పత్రిలో చేర్చారు. కాని ఆయన అప్పటికే కన్నుమూసినట్టు వైద్యులు ప్రకటించారు. కాగా మక్కాలో హజ్ యాత్రికుడి మరణవార్త తెలిసిన వెంటనే తెలంగాణ హజ్‌కమిటీ ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ ఎస్ఏ.షుకూర్ హుమాయూన్‌నగర్‌లోని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే పవిత్ర మక్కాలో మరణించిన లతీఫ్ భౌతిక కాయాన్ని సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు పూర్తి చేయించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయించి సాయం అందించాలని తెలంగాణ నుంచి హజ్ యాత్రికుల వెంట వెళ్లిన ఖాదిముల్ ఉజాజ్ (స్వచ్ఛంద కార్యకర్త)ను ఆదేశించారు.

కస్తూర్బా ట్రస్టులో ఉచిత వైద్యశిబిరం

నార్సింగ్: హైదర్షాకోట్‌లోని కస్తూర్బా గాంధీ అనాథ ఆశ్రమంలో గాంధీ మెడికల్ కళాశాల 2014 బ్యాచ్ డాక్టర్లు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆశ్రమంలోని చిన్నారులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డెమ్మటాలజిస్టులు డాక్టర్ అమృతా డాక్టర్ ప్రేమ్‌జ్యోతి, చిల్డ్రన్ స్పెషలిస్టు డాక్టర్ మహేష్, గైనకాలజిస్టులు డాక్టర్ అనీతా, డాక్టర్ శిరీషాలు వైద్యపరీక్షలు నిర్వహించారు. అంతేకాకుండ 150 మంది విద్యార్థులకు అవసరమైన స్నానం సబ్బులు, బట్టల సబ్బులు, బిస్కట్‌లు టూత్‌పేస్ట్‌లు, సానిటరి న్యాప్కిన్స్‌లను అందజేశారు.

మెహిదీపట్నం రైతు బజారులో కూరగాయల వివరాలు

టమాటా 43, వంకాయ 28, బెండకాయ 18, పచ్చిమిర్చి 21, కాకరకాయ 21, బీరకాయ 18, ఫ్రెంచ్‌బీన్స్ 33, క్యారెట్ 43, క్యాబేజీ 15, క్యాలీఫ్లవర్ 19, దొండకాయ 15, బీట్‌రూట్ 21, గోరు చిక్కుడు 43, బంగాళాదుంప 16, క్యాప్సికమ్ 28, ఉల్లిగడ్డ 24, కీర 13, సొరకాయ 15, పొట్ల కాయ 13, ముల్లంగి -1 8, నిమ్మకాయ (డజన్) 15-20, మునక్కాయ 5

వినాయక మండపాల వద్ద పూజలు

మణికొండలో నవజ్యోతి యువజన సంఘం వారు ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద నాయకుల ప్రత్యేక పూజలు, పంచవటి కాలనీలో సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు సీతారంధూళిపాళ్ల ప్రత్యేక పూజలు, మారుతినగర్ కాలనీలో అన్నదానం

నార్సింగ్/కార్వాన్: వాడవాడలో వినాయక చవితి నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలలో భాగంగా ఆదివారం నాడు పలు మండ పాలలో అన్నదానాలు, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మణికొండ నవజ్యోతి యువజన సంఘం, పంచవటి కాలనీ సంక్షేమ సంఘం వారు నెలకొ ల్పిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణికొండ పూజలలో భాగంగా భారీ ఎతుత్తున భజన కార్యక్రమాలను నిర్వహిం చారు. మారుతినగర్ కాలనీలోని విజయగణపతి ఆలయంలో ప్రతిష్టించిన ఏకదంతుడి వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. వట్టినాగు లపల్లి గ్రామంలోని మూడు వినాయక మండపాల వద్ద సర్పంచ్ స్వరూపా నాగేష్‌యాదవ్ ప్రత్యేకంగా పాల్గొని పూజలు నిర్వహించారు. నెక్నాంపురా చెరువు, మల్కం చెరువులలో ప్రజలు జోరుగా నిమజ్జనం చేశారు.

కార్వాన్ న్యూ సత్యనారాయణనగర్‌లో జై మావైష్ణవి మిత్రమండలి ఆధ్వర్యంలో వైష్ణవి దేవీ దేవాలయ అలంకరణలో ఏర్పాటు చేసిన గణనాథుడు

గుడిమల్కాపూర్ టెలికామ్ కాలనీలో గణనాథుని వద్ద పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ ప్రకాష్

నెక్నాంపురా చెరువులో నిమజ్జనం కోసం తరలి వచ్చిన జనం

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం: విద్యుత్ మరమ్మతుల కారణంగా 11 కేవీ ఎన్ఎస్ ఎఫ్ కాలనీ, 11 కేవీ టోలిచౌకి, 11 కేవీ రెడ్‌హిల్స్ ఫీడర్, 11 కేవీ నీలో ఫర్ ఆస్పత్రి ఫీడర్ పరిధిల్లో సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు ఉండదని సీబీడీ అధికారులు తెలిపారు.

11 కేవీ ఎన్‌ఎస్‌ఎఫ్ కాలనీ ఫీడర్ పరిధిలో...

ఎన్ ఎస్ఎఫ్ కాలనీ, సూర్యనగర్, బాల్‌రెడ్డినగర్, విరాసాత్‌నగర్, ఓవైసీ కాల,ఈ అక్బర్‌పురా, మీనార్ కాలనీ, ఆల్‌కరీమ్ కాలనీ.

11 కేవీ టోలిచౌకి కాలనీ ఫీడర్ పరిధిలో...

అల్ - హస్‌నాత్ కాలనీ, యూసుఫ్‌టెక్డి, నిజామ్ కాలనీ, టోలిచౌకి డీలక్స్ కాలనీ,

11 కేవీ నీలోఫర్ ఆస్పత్రి ఫీడర్ పరిధిలో...

నీలోఫర్ ఆస్పత్రి, లక్డికాపూల్, ఎ.సి.గార్డ్స్, సలీమ్ ఫంక్షన్‌హాల్, నాం పల్లి పోలీస్‌స్టేషన్, టౌన్‌ప్లానింగ్, ఎలక్ట్రికల్ కమీషనర్ ఆఫీస్, మున్సి పల్ కమిషనర్ ఆఫీస్, గంగ జమున హోటల్.

11 కేవీ రెడ్‌హిల్స్ ఫీడర్ పరిధిలో...

బజార్‌ఘాట్, హనుమాన్‌టెంపుల్, హిమాలయ హోటల్, నీలోఫర్ హోటల్, రెడ్‌హిల్స్ వాటర్ వర్క్స్ లైన్ తదితర ప్రాంతాల్లో కరెంటు ఉండదని సీబీడీ అధికారులు తెలిపారు.

టీఆర్ఎస్ మాటలు ప్రజలు నమ్మరు

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో మాజీ హోంమంత్రి సబితారెడ్డి

నార్సింగ్: ఇన్నాళ్లు మాయమాటలు చెప్పి ఓటర్లను మభ్య పెట్టిన టిఆర్ఎస్ సర్కార్‌కు వచ్చే ఎన్నికల భయం పట్టుకుందని దీంతో మరో సారి ప్రజలను మోసం చేసే రకరకాలు పథకాలు పేర్లు చెబుతుందని అయితే ప్రజలు వాటిని నమ్మేస్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటి సభ్యురాలు, మాజీ హోం మంత్రి సబితారెడ్డి అన్నారు. ఆదివారం నాడు రాజేంద్రనగర్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా గణేష్‌సిం గ్‌ను నియమించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్‌ను వాడుకుని అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం గత మూడేళ్లలో ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. టీడీపీ, టీఆర్ఎస్‌కు చెందిన వట్టినాగులపల్లి కార్యకర్తలు కొందరు కాంగ్రెస్ పార్టీలో సబితారెడ్డి సమక్షంలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పి.కార్తిక్‌రెడ్డి, రాజేంద్రన గర్ మండలం పార్టీ అధ్యక్షుడు క్యాతమ్ అశోక్‌యాదవ్, బి- బ్లాక్ అధ్య క్షుడు నవాబ్‌ముంతాజ్, మండల కమిటీ నాయకులు నాగేష్‌యాదవ్, యాదగిరి, విజయ్‌బాబు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పుప్పాల్‌గూడ నెమలినగర్ నూతన కల్లుగీత కార్మిక సంఘం ఏర్ప డింది. అధ్యక్షుడిగా జి.బాలరాజ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా కె.ఎల్ కుమార్ గౌడ్, కార్యదర్శిగా నాగేష్‌గౌడ్, సహాయ కార్యదర్శిగా రంగన్న గౌడ్, కార్య నిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్, బుచ్చన్న, కోశాధికారిగా సత్తయ్యగౌ డ్‌లు ఎన్నికైనారు. -నార్సింగ్

కోకాపేట అలుగుకు పూజ

చెరువు అలుగు వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రజలు

నార్సింగ్: భారీ వర్షాలకు గాను కోకాపేట కొత్త చెరువు పూర్తిగా నిండిపోయి అలుగు నుంచి నీరు కిందుకు దూకుతుండడంతో ఆ గ్రామ ప్రజలు ఆదివారం నాడు చెరువు అలుగు వద్ద ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ పూజా కార్యక్రమాలలో ఎంపీటీసీ అండాలు, మాజీ ఉప సర్పంచ్ ఆర్. యాదగిరి, గ్రామ నాయకులు హరిశంకర్, శివారెడ్డి, సురే ష్‌బాబు, ఇతర నాయకలు పాల్గొన్నారు. తమ గ్రామం చెరువు నిండడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

లక్ష్మీనగర్ చౌరస్తాలో లక్ష్మీనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో పూజలు నిర్వహిస్తున్న కార్వాన్ టీఆర్ఎస్ హడ్‌హక్ కమిటీ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి

వెంకన్ననగర్ గణేష్ మండపంలో పూజలు నిర్వహిస్తున్న టీఆర్ఎస్ నాయకుడు అశోక్ కుమార్ ముదిరాజ్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 97036 18721
శ్రీనివాస రావు : 9985921368

భక్తి గీతాల పుస్తకావిష్కరణ

ఉప్పల్: 'జై భారత్ మాతా, జై గోమాత' భక్తి గీతాల పుస్తకాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ ఆవిష్కరించారు. ఉప్పల్‌కు చెందిన యు.బలవంతాచారి స్వయంగా సేకరించిన భక్తి గీతాలతో కూడిన ఈ పుస్తకాన్ని ఆయన ప్రచురించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పుస్తకంలో ఎంతో అరుదైన భక్తి గీతాలు ఉన్నాయని, భక్తి పారవశ్యాన్ని ప్రజల్లో నింపేందుకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ పుస్తకాలను గణేశ్ మండప నిర్వాహకులకు పంపిణీ చేస్తామని బలవంతాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈగ శ్రీనివాస్, రేవెల్లి రాజు, బుర్ర రాజు, తీగ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi

మల్కాజిగిరి 7801004123 అల్వాల్ 9391147510
నేరేడ్‌మెట్ 9989548837 మౌలాలి 9177377393
గౌతంనగర్ 8885550588 యాప్రాల్ 9391175116

వారాంతపు సంతలకే జనం మొగ్గు

- తక్కువ ధరలకే లభిస్తున్న కూరగాయలు
- వారానికి సరిపడా కొనుగోలు చేస్తున్న మహిళలు

అల్వాల్: ఒకప్పుడు గ్రామీణ, మండల ప్రాంతాల్లో ఉండే వారాంతపు సంతలు నేడు నగరంలోని కాలనీలు, బస్తీల్లో ప్రవేశించడంతో ఇక్కడా వారాంతపు సంతల సంస్కృతి మొదలైంది. ఈ సంతల్లో తాజా కూరగాయలతోపాటు నిత్యావసర వస్తువులు దొరుకుతుండటంతో నగరవాసులు తమకు కావాల్సినటువంటి కూరగాయలను సంతలలో కొనుగోలు చేయడానికి ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. సూపర్ మార్కెట్, మార్వాడి దుకాణాల్లో కూరగాయల ధరలు ఎక్కువగా ఉండటంతోపాటు తాజాగా ఉండకపోవడంతో ప్రజలు ఈ హైటెక్ యుగంలోనూ వారాంతపు సంతల్లో కూరగాయలను, ఆకు కూరలను కొనుగోలు చేస్తున్నారు.

దీంతో ఈ వారాంతపు సంతలు రోజురోజుకు ఆదరణ చూరగొంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలే కాకుండా ఆయా కాలనీల్లోని విద్యావంతులు, ఉద్యోగులు సైతం ఈ సంతలపైనే ఆధారపడుతున్నారు. దూర భారం తగ్గడం, సమయం కలిసిరావడంతో వారంవారం తమ కాలనీల్లో ఉండే సంతల్లోకి వెళ్లి తమకు కావాల్సిన కూరగాయలను కొనుగోలు చేస్తున్నారు. రైతులే నేరుగా విక్రయాలు చేస్తుండటంతో దళారుల బెడద తప్పి తక్కువ ధరలకే కూరగాయలు లభిస్తున్నాయి. సంత జరుగుతున్న రోజుల్లో బస్తీలు, కాలనీలు, సందడిగా మారి గ్రామీణ వాతావరణాన్ని తలపిస్తున్నాయి.

శివారు ప్రాంతాల్లో పండే ఆకుకూరలను, పండ్లను కూడా సంతల్లో జోరుగా విక్రయిస్తున్నారు. తాజా ఆకుకూరలు, పండ్లు సంతల్లో తక్కువ ధరలకే లభిస్తుండటంతో ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. మొక్కజొన్న కంకుల సీజన్ కావడంతో

అల్వాల్ వారాంతపు సంతల్లో విక్రయిస్తున్న కూరగాయలు

సంతల్లో మొక్కజొన్న కంకులను విరివిగా తక్కువ ధరలకే విక్రయిస్తున్నారు.

మచ్చబొల్లారం మార్కెట్‌కు ఘన చరిత్ర

నిజాం కాలం నుంచి అల్వాల్‌లోని మచ్చబొల్లారం మార్కెట్‌కు ఘనమైన చరిత్ర ఉంది. ఈ మార్కెట్‌లో వివిధ రకాల కూరగాయలతోపాటు మటన్, చికెన్, చేపలకు ప్రసిద్ధి కావడంతో శివారు ప్రజలే కాకుండా నగర ప్రజలు తరచుగా ఈ మార్కెట్‌కు వచ్చి కూరగాయలను కొనుగోలు చేసుకుని వెళుతుంటారు. నిత్యం ఈ మార్కెట్ కొనుగోలుదారులతో కిక్కిరిసి ఉంటుంది. అనంతరం అల్వాల్ రైతు బజార్‌ను ఏర్పాటు చేశారు. ఈ రైతు బజారు సైతం ఎంతో ప్రజాదరణ పొందింది. నిత్యం అనేకమంది కూరగాయలను కొనడానికి రైతుబజార్‌కు వస్తుంటారు. మచ్చబొల్లారం మార్కెట్ అల్వాల్ రైతు బజార్‌ను బేస్ చేసుకుని సర్కిల్ పరిధిలో వారాంతపు సంతలకు అంకురార్పణ జరిగింది. సంతల్లో రైతులు పండించే వివిధ రకాలైన కూరగాయలతో పాటు సీజనల్ పండ్లు, ఇంటి సామగ్రి, అనేక రకాలైన దుస్తులు విక్రయిస్తున్నారు.

అల్వాల్‌లో ఏ వారం ఎక్కడెక్కడ సంతలు

ఆదివారం ఫాదర్ బాలయ్యనగర్, లోతుకుంట మారుతీనగర్ సోమవారం వెస్ట్ వెంకటాపురం, యాప్రాల్ హై టెన్షన్ రోడ్డు మంగళవారం అంబేద్కర్ నగర్, తుర్కపల్లి బుధవారం, ఓల్డ్ అల్వాల్ లైబ్రరీ దగ్గర, శివానగర్, గురువారం వెంకట్రావ్‌పేట్, ఇందిరానగర్, సెయింట్ మైకేల్ దగ్గరలోని శివాలయం దగ్గర, శుక్రవారం సుభాష్‌నగర్, శనివారం సత్య పెట్రోల్ పంప్ వెనుక ప్రాంతంలో కూరగాయలను విక్రయించే వారంతాపు సంతలు ఉంటాయి.

సంతలతో ఎంతో ఉపయోగం

వారాంతపు సంతల ఏర్పాటుతో మేము నేరుగా వెళ్లి కూరగాయలను, పండ్లను కొనుగోలు చేస్తున్నాం. సంతలలో నాణ్యమైన కూరగాయలు తక్కువ ధరలకే లబిస్తున్నాయి. ఆకు కూరలతో పాటు తాజా కూరగాయలను రైతులే నేరుగా విక్రయించడం మాకు ఎంతో అనుకూలంగా ఉంది. **- బస్వారాజ్, అల్వాల్**

సంతల కోసం ఎదురుచూస్తాం

వారాంతపు సంతలు ఎప్పుడు పెడతారని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తాం. సంతల్లో తక్కువ ధరలకే నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు లభిస్తున్నాయి. కూరగాయలే కాకుండా ఇతర వస్తువులు సైతం సంతల్లో లభించడం మాకు ఎంతో ఉపయోగంగా ఉంది. **- వాణి, అల్వాల్**

మాజీ సైనికుల సంక్షేమానికి కృషి: రంగయ్యగౌడ్

మాజీ సైనికుల సమావేశంలో పాల్గొన్న రంగయ్యగౌడ్

అల్వాల్: తెలంగాణ మాజీ సైనికుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం అల్వాల్‌లో నిర్వహించారు. అధ్యక్షుడిగా రంగయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మహబూబ్ అలీ, కోశాధికారిగా రమణయ్య, ప్రధాన కార్యదర్శిగా బి.వి. బాబు, సంయుక్త కార్యదర్శిగా కరల్‌సింగ్ తదితరులు ఎన్నుకోబడ్డారు.

లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటన

నాలాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు

మల్కాజిగిరి: మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్‌బాగ్ పరిధిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలమయమైన కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు ఆదివారం పర్యటించారు. నాలాలు పరిశీలించి నాలాల నుంచి నీటిఉధృతి ఏ స్థాయిలో వచ్చిందో అందుకు తగ్గ ఏర్పాట్లు చేసేందుకు అధికారులు సహచరులు, కాలనీవాసులతో మాట్లాడారు. సత్యరాఘవేంద్ర కాలనీ, సత్తిరెడ్డినగర్‌లలో ఆయన పర్యటించి వర్షానికి నీటమునిగిన బాధితులను పరామర్శించారు.

ఉచిత వైద్య శిబిరం

మౌలాలి: పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయమని ఎమ్మెల్సీ రాంచందర్‌రావు అన్నారు. ఆదివారం మౌలాలి డివిజన్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ తిరుమలనగర్, కాప్రా సర్కిల్ టూ వీల్లర్ మెకానిక్ వెల్ఫేర్ అసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ విచ్చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 25 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ వెల్ఫేర్ ప్రతినిధులు జి.అశోక్‌కుమార్, మహేంద్రచారి, సత్తిబాబు, సలీం, రామ్, సుధాకర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పొంగిన భూగర్భ డ్రైనేజీని ఆపండి

నేరేడ్‌మెట్: వినాయకనగర్ డివిజన్ పరిధిలోని వెస్ట్ కాకతీయ నగర్‌లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్ పొంగిపొర్లుతుండడంతో రోడ్డుపై పారుతున్న మురికి నీటి వలన స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజుల నుంచి ఈ మురికి నీరు పారుతున్న మునిసిపల్ అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. రోడ్డు మీద పారుతున్న మురికి నీరు దుర్వాసనను వెదజల్లుతుండడంతో ఈ రోడ్డు ద్వారా ప్రయాణాలంటేనే వణికిపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వెస్ట్ కాకతీయనగర్‌లో పొంగిన భూగర్భ డ్రైనేజి

కుటుంబ సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

బోడుప్పల్ : కుటుంబ సమస్యలతో ఓ వ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ భరత్‌పురికాలనీలో నివాసముంటున్న అన్నపురెడ్డి సంజీవరెడ్డి (50) ఏ వ్యాపారం చేయకుండా కొన్నాళ్లుగా ఇంట్లోనే ఉంటున్నాడు. కొంతకాలంగా కుటుంబ సమస్యలతో ఆర్థికంగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శనివారం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకువెళ్లి తిరిగి రాలేదు. దీనిపై ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. ఆదివారం సంజీవరెడ్డి చెంగిచర్ల చింతల చెరువు సమీపంలో థామ్సప్‌లో పురుగులమందు కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధ్యాహ్నం స్థానికులు గమనించి మేడిపల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి వివరాలను సేకరించి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మౌలాలి డివిజన్‌లోని ఓల్డ్ మౌలాలిలో సీసీరోడ్డు మరమ్మతు పనులను టీఆర్ఎస్ నాయకుడు అమినుద్దీన్ జల మండలి, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, రాజశేఖర్, రేజ్వాన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. **- మౌలాలి**

గుర్తుతెలియని వ్యక్తి మృతి

బోడుప్పల్: ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ వీరారెడ్డినగర్ చౌరస్తాలో ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళుతుండగా ఆకస్మాత్తుగా కింద పడిపోయాడు. దీన్ని గమనించిన చుట్టుపక్కల కాలనీవాసులు 108కు సమాచారం అందించి గాంధీకి తరలించారు. కాగా ఆ వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని రేణుకానగర్ మహిళలు ఆదివారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేయాలని కేసీఆర్ చేసిన ప్రకటనకు పాలాభిషేకం చేస్తున్నట్లు మహిళలు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్లు కమలమ్మ, లలిత, సాయమ్మ, శోభా, కవిత, మమత, మీనా, ఆండాలు, ఇతర నాయకురాళ్లు పాల్గొన్నారు. **- నేరేడ్‌మెట్**

రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-43, వంకాయ-28, బెండకాయ-18, పచ్చిమిర్చి-21, కాకరకాయ- 28, బీరకాయ-18, క్యాబేజీ-15, బీన్స్-33, క్యారెట్-43, కాలీఫ్లవర్-18, దొండకాయ-28, చిక్కుడు-43, గోకరకాయ-18, బీట్‌రూట్-21, కాప్సికం-28, ఆలుగడ్డ-16, కీర-13, దోసకాయ-13, సొరకాయ-15, పొట్లకాయ-13, కందగడ్డ-21, అరటి-10, చామగడ్డ-28, ముల్లంగి-9.

సమస్యల్లో రామచంద్రయ్యకాలనీ

● రోడ్లు తవ్వారు.. మరమ్మతులు మరిచారు ● కొత్త పైప్‌లైన్లు ఏర్పాటు చేసేదెప్పుడు? ● పార్క్‌లో మౌలిక వసతులు కరువు

వెంకటాపురం: అల్వాల్ సర్కిల్ పరిధిలోనే అన్ని వసతులు ఉన్న కాలనీగా రామచంద్రయ్యకాలనీకి పేరుంది. సుమారు 25 సంవత్సరాల క్రితం ఏర్పాడిన ఈకాలనీలో వందకు పైగా కుటుంబాలు నివాసముంటున్నాయి. జీహెచ్ఎంసీ ఏర్పాటుకాక ముందే ఈ కాలనీవాసులు సొంత నిధులతో రోడ్లు, కరెంటు, పైప్‌లైన్‌లతో పాటు సీసీరోడ్లు వేసుకొని అభివృద్ధిలో అందరికంటే ముందంజలో ఉండేవారు. అలాంటి రామచంద్రయ్యకాలనీ నేడు ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. కాలనీ సమస్యలను పరిష్కరించే వారే కరవయ్యారు. ఫలితంగా కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని నాయకులు, అధికారులను కోరుతున్నారు.

రామచంద్రయ్య కాలనీలో గుంతలమయమైన రోడ్డు

గుంతలమయంగా కాలనీ ప్రధాన రోడ్డు

వెస్ట్ వెంకటాపురం కాలనీ, రామచంద్రయ్య కాలనీలోకి వచ్చే అన్ని ప్రధాన రోడ్లపై గుంతలు ఉండటంతో కాలనీవాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఒకవైపు వర్షకాలం మరోవైపు బురదమయంగా మారిన రోడ్డుపై ద్విచక్ర వాహనాలు వెళ్లలేని దుస్థితి నెలకొంది. కాలనీలో ఉన్న రెండు ప్రధాన రోడ్లలో డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కోసం కొద్ది నెలల క్రితం మధ్యభాగంలో తవ్వకాలు చేపట్టారు. పనులు పూర్తి చేశాక గుంతలు సరిగ్గా పూడ్చకపోవడంతో అడుగుకో గుంత ఏర్పడింది. దీంతో ఈ రోడ్లపై ప్రయాణించలేని పరిస్థితి ఏర్పడింది. రోడ్ల సమస్యలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో కాలనీవాసులకు బాధలు తప్పడం లేదు. కాలనీ ప్రధాన మార్గంలో గల డ్రైనేజీ పైప్‌లైన్‌ను తొలగించి నూతన పైప్‌లైన్ వేయాల్సి ఉండేది. కానీ ఉన్న ఒక వైపు పనులు ప్రారంభించి మరోవైపు సాంకేతిక కారణాలను చూపుతూ పనులు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. కాలనీకి వచ్చే మంజీరా పైప్‌లైన్‌ను మార్చేందుకు నిధులు మంజూరైయ్యాయని జలమండలి అధికారులు చెబుతున్నా.. నేటికీ పనులు ప్రారంభం కాలేదు. రామచంద్రయ్య కాలనీలో విశాలమైన పార్క్ ఉంది. అయితే కొన్నేళ్లుగా ఈ ఆలనాపాలన చూడకపోవడంతో పోకిరీలకు అడ్డాగా మారింది. పార్కులో చిన్నారులకు ఆట వస్తువులు లేవు. మౌలిక వసతులు కల్పించి పార్కును ఉపయోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

కాలనీ సమస్యలపై దృష్టి సారిస్తాం

వెంకటాపురం పరిధిలోని రామచంద్రయ్య కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటాం. రోడ్ల మధ్యలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చివేస్తాం. డ్రైనేజీ, మంజీరా నీటి పైప్‌లైన్‌లు మార్పిస్తాం. కాలనీ వాసుల కోరిక మేరకు పార్కులో రీడింగ్‌రూం, వాకింగ్‌ట్రాక్, గ్రీనరి ఏర్పాటుకు నిధులు మంజూరు చేయిస్తాం.

\- సబితాకిషోర్, కార్పొరేటర్

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కాలనీలో నెలకొన్న సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించాలి. డ్రైనేజీ పైప్ లైన్ ఒకవైపు వేశారు. మరోవైపు వేయడం లేదు. రోడ్లన్నీ తవ్వేశారు. నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. కాలనీ సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు సహకారం అందిస్తున్నా అధికారులు సహకరించడం లేదు. ఈ మధ్యనే పార్కులో రీడింగ్‌రూం, వాకింగ్‌ట్రాక్‌తోపాటు గ్రీనరీని ఏర్పాటు చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాలనీ ప్రధాన సమస్యలైన డ్రైనేజీ, శుభ్రమైననీరు పైప్‌లైన్ మార్చడం, పార్కులోకి పోకిరీలు రాకుండా అడ్డుకోవడం వంటి ప్రధాన సమస్యలు తీర్చాలని అధికారులను కోరుతున్నాం.

\- రాంచంద్రయ్య కాలనీ ప్రధాన కార్యదర్శి రాంచంద్రరావు

గణనాథునికి ప్రత్యేక పూజలు

గణేశుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే కనకారెడ్డి

అల్వాల్: గ్రీన్ ఉడ్ కౌంటీ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుడికి మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్‌మెంబర్ జ్యోతి శ్రీనివాస్ గౌడ్, అనిల్‌కిషోర్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, అమర్‌నాథ్ రావు, శశికాంత్, వేణుగోపాల్‌రావు, రాజాకిరణ్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు.

ఆర్టీసీ కాలనీలో అన్నదానం

పూజలో పాల్గొన్న సబిత, అనిల్‌కిషోర్, కాలనీవాసులు

వెంకటాపురం: వెంకటాపురం డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కార్పొరేటర్ సబితాకిషోర్ ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సంజీవ్, నరేందర్‌గౌడ్, ప్రభాకర్, మహేశ్, మధు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న భారీ మండపం

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో ఈస్ట్ ఆనంద్‌బాగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. కాంగ్రెస్ నాయకుడు బీకే శ్రీనివాస్ ఆధ్వర్యంలో 23 సంవత్సరాలుగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వివిధ కాలనీల నుంచి భక్తులు తరలివస్తున్నారు.

ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో నెలకొల్పిన మండపం

స్వర్గధాంలో 108 అడుగుల శివుడి విగ్రహం ప్రారంభం

అల్వాల్: అల్వాల్‌లోని స్వర్గధాం శ్మశానవాటికలో 108 అడుగుల ఎత్తైన శివుడి విగ్రహాన్ని మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి ఆదివారం ప్రారంభించారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఆధునిక వసతులు కలిగిన ఈ స్వర్గధాం శ్మశాన వాటికలో శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్‌మెంబర్ జ్యోతి శ్రీనివాస్‌గౌడ్, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి, స్వర్గధాం నిర్వాహకులు రజ్బత్‌సింగ్ గులాటి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, అనిల్‌కిషోర్, సురేందర్‌రెడ్డి, మాణిక్యారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజేష్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

108 అడుగుల శివుడి విగ్రహాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

సఫిల్‌గూడ చెరువులో నిమజ్జన కోలాహలం

మల్కాజిగిరి: వినాయక నిమజ్జనం కోలాహలం ప్రారంభమైంది. వినాయక ప్రతిష్ఠ జరిపి మూడురోజులైన సందర్భంగా మూడోరోజు పలు విగ్రహాలు నిమజ్జనానికి బయలుదేరాయి. మల్కాజిగిరిలోని సఫిల్‌గూడ మినీ ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనం కోసం అధికారులు ఏర్పాటు చేసిన వసతులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బంది, ఉత్సవ సమితి నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

32 విగ్రహాల నిమజ్జనం

చవితి మూడో రోజు సఫిల్‌గూడలోని మినీట్యాంక్‌బండ్‌లో ఆదివారం 32 విగ్రహాలను నిమజ్జనం చేశారు. మారుతీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడిని మేళ, తాళాల మధ్య అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు.

భక్తుల నిరసన

అనుకుంటున్నట్లుగానే నిమజ్జన ఏర్పాట్లు పూర్తి చేయడంలో అధికారులు విఫలం చెందారు. సఫిల్‌గూడ చెరువు వద్ద నిమజ్జనం కోసం ఉంచిన క్రేన్ పనిచేయక పోవడంతో భక్తులు, నిర్వాహకులే తమతమ వినాయకులను చెరువులు, కొలనులోకి తీసుకుని వెళ్ళి నిమజ్జనం చేయాల్సి వచ్చింది. కొంతసేపు భక్తులు అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆందోళనలు నిర్వహించారు.

నిమజ్జనానికి బయలుదేరుతున్న గణపతి

● రేణుకానగర్‌లో..

రేణుకానగర్‌లో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి పూజలో పాల్గొన్న గ్రేటర్ కో ఆప్షన్ సభ్యురాలు జి జ్యోతిగౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల శ్రీనివాస్‌గౌడ్, నారాయణరెడ్డి, విజయ.

\- నేరేడ్‌మెట్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
నరేష్ : 9985908909

వెంకటాపురం భూదేవినగర్‌లోని వినాయక బుల్లెట్ యూత్ వారి వినాయకునికి, జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ మెంబర్ జ్యోతి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, సురేశ్, నవీన్, శంకర్‌రెడ్డి, అఖిలేశ్ తదితరులు పాల్గొన్నారు.

- వెంకటాపురం

బొజ్జగణపయ్యకు నిత్య పూజలు

ఉజ్జయిని కమిటీ ఏర్పాటు చేసిన 18 అడుగుల భారీ గణపతి

వెంకటాపురం: గణేశుడి నామస్మరణతో వినాయక మంటపాలన్ని మార్మోగుతున్నాయి. అల్వాల్ సర్కిల్ పరిధిలోని 135 డివిజన్ వెంకటాపురంలో వెలసిన వినాయక మంటపాలు పలువురిని అకట్టుకుంటున్నాయి. సుభాష్‌నగర్, వెంకటాపురం బస్టాప్ వద్ద, వెస్ట్ వెంకటాపురం, భూదేవినగర్, గ్రీన్‌ఫీల్డ్స్, ఇందిరానగర్, రాజీవ్‌నగర్‌లతో పాటు పలు ఆలయాల వద్ద విభిన్న రకాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉదయం, సాయత్రం నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిమజ్జనంలో పాల్గొన్న కార్పొరేటర్ సబితాకిషోర్

సుభాష్‌నగర్‌లోని అశోక్‌నగర్‌కాలనీకి చెందిన వినాయకుడిని శనివారం రాత్రి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ సబితా కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో ఘనంగా సన్మానించారు. నిమజ్జనంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు. జరుగకుండా నిర్వహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

'ఆధ్యాత్మిక ధోరణితో ముందుకు సాగాలి'

చంద్రారెడ్డిని సన్మానించిన నాయకులు

కీసర: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక ధోరణీతో ముందుకు సాగాలని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగారం గ్రామంలోని రాజ్‌సుఖ్‌నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడుని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను కాలనీ వాసులు ఆయనను శాలువతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సంజీవ, చంద్రంయాదవ్, సురేష్, బిక్షపతి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ కూరగాయ రైతులను
సన్మానించిన కేంద్ర మంత్రి దత్తాత్రేయ

శామీర్‌పేట : ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహించాలని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం నగరంలో నారాయణగూడలోని కేశవ మెమోరియల్‌లో బలరాం జయంతిని పురస్కరించుకుని రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి దత్తాత్రేయ విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులను ప్రోత్సహిస్తేనే దేశానికి మనుగడ ఉంటుందన్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రోత్సాహం అందిస్తున్న భారతీయ కిసాన్ సంఘ్‌ను మంత్రి అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ కూరగాయాల రైతులుగా ఎంపికైన శామీర్‌పేట మండలం బాబాగూడకు చెందిన దాసరి బాలమణి, ఆగంరెడ్డి దంపతులను కేంద్ర మంత్రి దత్తాత్రేయ ఘనంగా సన్మనించి ఉత్తమ అవార్డులను ప్రదానం చేశారు.

ఉత్తమ కూరగాయ రైతులను సన్మానించిన కేంద్ర మంత్రి దత్తాత్రేయ

నాలాలో వ్యర్థాలను తొలిగించాలి

శివసాయినగర్‌లో ఇళ్లలోకి వరదనీరు

నేరేడ్‌మెట్: వినాయకనగర్ డివిజన్ వినోబానగర్ ప్రధాన రహదారిలో పగుళ్ల ఇచ్చి వర్షాలు కురిస్తే కూలడానికి సిద్ధంగా ఉన్న ప్రహరీ వలన ముంపు ఉందని హెచ్చరించినా మునిసిపల్ అధికారులు అటువైపు తొంగి చూడకపోవడం దారుణం. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ ప్రహరీ కూలిపోయింది. నేడు కురుస్తున్న వర్షాల వరద నీరు పోవడానికి గోడ కూలిన వ్యర్థాలు అడ్డుగా ఉండడంతో వరదనీటి ప్రవాహానికి ఆటకం ఏర్పడింది. దీంతో శివసాయినగర్‌లోని ఇళ్లల్లోకి వరద నీరు చేరింది. దీనితో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో ఎంత వర్షం కురిసినా ఇళ్లల్లోకి వరద నీరు చేరేది కాదని స్థానికులు వ్యక్తం చేశారు. కారణం ఈ చిన్న రహదారి ద్వారా వరద నీరు దిగువ ప్రాంతానికి సాఫీగా వెలుతున్నపుడు ఎలాంటి ఇబ్బంది జరగలేదని నివాసులు తెలిపారు. వినోబానగర్ ప్రధాన రహదారికి పోవడానికి షార్ట్‌కట్ రహదారి ఈ చిన్న రహదారి కావడంతో ప్రతి రోజు స్కూల్ విద్యార్థులు, వివిద పనులు, ఉద్యోగాలకు పోయేవారు ప్రయాణాలు సాగిస్తుంటారు. ఈ కాలనీ వాసులు ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే కాలనీని ఆనుకొని ఉన్న వినోబానగర్ ప్రధాన రహదారికి ఎక్కువ మంది ఈ రోడ్డు ద్వారానే రాకపోకలు సాగిస్తుంటారు. ఈ చిన్న రహదారి ఎదురుగా ఉన్న మూడు ప్రవేటు పాఠశాలల విద్యార్థులు ఈ రహదారి ద్వారానే వెళుతుంటారని స్థానిక ప్రజలు వ్యక్తం చేశారు. బాగా వర్షాలు పడినపుడు వరద నీటిని దిగువ ప్రాంతానికి సాఫీగా తీసుకెళ్లే శివసాయినగర్ తోతట్టు ప్రాంతం వరద నీటి ముంపుకు గురికాకుండా చేస్తుంటుందని స్థానిక నివాసులు తెలిపారు. నేడు ప్రహరీ గోడ కూలిన వ్యర్థాలు ఈ రహదారి మధ్యలో ఇరుపక్కల ఉండడంతో వరదనీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. మునిసిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో నేడు ఇళ్లల్లోకి వరద నీరు చేరిందన్నారు. వరదనీటి కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని వదర నీటికి అడ్డుగా ఉన్నప్రహరీ గోడ కూలిన వ్యర్థాలను తొలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

వరద ముంపునకు గురైన శివసాయినగర్

కూలిన ప్రహరీ వ్యర్థాలను తొలగించాలి

వినోబానగర్ ప్రధాన రహదారిలో ఓ ఇంటి పాత ప్రహరీ గోడ కూలిన వ్యర్దాలు శివసాయినగర్‌లో వరద నీరు పోవడానికి అడ్డుగా ఉన్నాయి. గత శుక్రవారం, నేటి ఆదివారం కురిసిన వర్షాల కారణంగా వరద నీరు దిగువ ప్రాంతానికి సాఫీగా వెళ్లక పోవడానికి కారణం ప్రహరీ వ్యర్థాలు చిన్న రహదారిలో ఉండిపోవడం. కాలనీలోని దిగువ ప్రాంతం దీని కారణంగా ఇళ్లల్లోకి వరద నీరు చేరి నివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా చూసి చూడనట్లు వ్యవహరించి నిర్లక్ష్యంగా ఉండడంతో వరదనీటి వలన కాలనీకి ఇన్ని తిప్పలు వచ్చాయి. వెంటనే మునిసిపల్ అధికారులు కూలిన ప్రహరీ గోడ వ్యర్థాలను తొలిగించాలి.

- నవీన్, శివసాయినగర్ నివాసి

కుటుంబ సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

బోడుప్పల్: కుటుంబ సమస్యలతో ఓ వ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ భరత్‌పురికాలనీలో నివాసముంటున్న అన్నపురెడ్డి సంజీవరెడ్డి (50) ఏ వ్యాపారం చేయకుండా కొన్నాళ్లుగా ఇంట్లోనే ఉంటున్నాడు. కొంతకాలంగా కుటుంబ సమస్యలతో ఆర్థికంగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శనివారం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకువెళ్లి తిరిగి రాలేదు. దీనిపై ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. ఆదివారం సంజీవరెడ్డి చెంగిచర్ల చింతల చెరువు సమీపంలో థామ్సప్‌లో పురుగులమందు కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధ్యాహ్నం స్థానికులు గమనించి మేడిపల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి వివరాలను సేకరించి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నోళ్లు తెరచిన మ్యాన్‌హోల్స్

కీసరలోని సిద్దార్థ స్కూల్ వద్ద ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

కీసర: మ్యాన్‌హోల్స్ మూతలు పగిలి పలు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పొయిందని ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రం కీసర గ్రామంలోని సిద్దార్థ స్కూల్ వద్ద కొంత కాలం కిందట పంచాయతీ నిధులతో అంతర్గత మురుగుకాలువ పనులు చేశారు. పనులు పూర్తి అయిన కొన్నాళ్లకే మ్యాన్‌హోల్స్ పూర్తిగా పగిలిపోయాయి. మ్యాన్‌హోల్స్‌పైన మూతలు అమర్చాలని స్థానిక కాలనీ వాసులు పంచాయతీ పాలకులకు, అధికారులు కొంత కాలంగా ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా మ్యాన్‌హోల్ పక్కనే దాదాపు ఐదువందల మంది వరకు చదువుకే పాఠశాల ఉంది. ఆ దారిగుండా రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనాదారులు తెరుచుకున్న మ్యాన్‌హోల్‌లో పడి తీవ్ర గాయాలు అయ్యాయని కాలనీ వాసులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రెండు రోజుల క్రితం గుంతలో కారు ఇరుక్కుపొయి బంపర్ చెడిపోవడంతో, తిరిగి వేల రూపాయాలు వెచ్చించి కారుకు మరమ్మతులు చేయించుకోవాల్సి వచ్చిందని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి ఆవేదనను వెలబుచ్చుకున్నాడు.మూతలు లేని మ్యాన్‌హోల్స్ వల్ల పాఠశాల విద్యార్థులకు జరగరానిది జరిగే బాధ్యులు ఎవ్వరని కాలనీ వాసులు పాలకులను, అధికారులను ప్రశ్నిస్తున్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు

పార్టీలో చేరిన వారితో మాధవరం కాంతారావు

కీసర రూరల్ : పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ సందీప్‌మిశ్రా ఆధ్వర్యంలో దాదాపు 50 మంది ఐటీ ఉద్యోగులు బీజేపీలో చేరారు. వీరందిరికి జిల్లా అధ్యక్షుడు కాంతారావు పార్టీలో చేరుతున్న జె.మురళీధర్, ఆర్.బ్రహ్మేంద్ర, ఏ.ప్రవీణ్, బి.శరత్‌బాబు, సి.రాము, పి.సురేష్, కే.శేఖర్, సుబ్రహ్మణ్యంలకు కండువా కప్పి, పార్టీ సభ్యత్వం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్రమోదీ ఐటీ రంగానికి ప్రపంచ స్థాయిలో ప్రాముఖ్యత కల్పిస్తూ డిజిటల్ ఇండియా వంటి పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, అవినీతిరహిత, పారదర్శకమైన పాలనపట్ల ఆకర్శితులై బీజేపీలో చేరడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. బీజేపీలో చేరుతున్న వారి సేవలు పార్టీ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సత్తిరెడ్డి, కార్యదర్శి వీరమళ్ల కేశవరావు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి విజిత్‌వర్మ, ప్రధానకార్యదర్శి పవన్‌కుమార్, ఐటీసెల్ జిల్లా కో కన్వీనర్లు తరుణ్‌సింగ్, కే.శేఖర్, యంజాల మల్లేష్, ఆర్.రంగారావు తదితులు పాల్గొన్నారు.

వెంకటాపురం భూదేవినగర్‌లోని వినాయక బుల్లెట్ యూత్ వారి వినాయకునికి, జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ మెంబర్ జ్యోతి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, సురేశ్, నవీన్, శంకర్‌రెడ్డి, అఖిలేశ్ తదితరులు పాల్గొన్నారు.
- వెంకటాపురం

బొజ్జగణపయ్యకు నిత్య పూజలు

ఉజ్జయిని కమిటీ ఏర్పాటు చేసిన 18 అడుగుల భారీ గణపతి

వెంకటాపురం: గణేశుడి నామస్మరణతో వినాయక మంటపాలన్ని మార్మోగుతున్నాయి. అల్వాల్ సర్కిల్ పరిధిలోని 135 డివిజన్ వెంకటాపురంలో వెలసిన వినాయక మంటపాలు పలువురిని అకట్టుకుంటున్నాయి. సుభాష్‌నగర్, వెంకటాపురం బస్టాప్ వద్ద, వెస్ట్ వెంకటాపురం, భూదేవినగర్, గ్రీన్‌ఫీల్డ్స్, ఇందిరానగర్, రాజీవ్‌నగర్‌లతో పాటు పలు ఆలయాల వద్ద విభిన్న రకాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉదయం, సాయత్రం నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిమజ్జనంలో పాల్గొన్న కార్పొరేటర్ సబితాకిషోర్

సుభాష్‌నగర్‌లోని అశోక్‌నగర్‌కాలనీకి చెందిన వినాయకుడిని శనివారం రాత్రి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ సబితా కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో ఘనంగా సన్మానించారు. నిమజ్జనంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు. జరుగకుండా నిర్వహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

'ఆధ్యాత్మిక ధోరణితో ముందుకు సాగాలి'

చంద్రారెడ్డిని సన్మానించిన నాయకులు

కీసర: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక ధోరణితో ముందుకు సాగాలని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగారం గ్రామంలోని రాజ్‌సుఖ్‌నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడుని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను కాలనీ వాసులు ఆయనను శాలువతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సంజీవ, చంద్రంయాదవ్, సురేష్, బిక్షపతి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ కూరగాయ రైతులను సన్మానించిన కేంద్ర మంత్రి దత్తాత్రేయ

శామీర్‌పేట : ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహించాలని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం నగరంలో నారాయణగూడలోని కేశవ మెమోరియల్‌లో బలరాం జయంతిని పురస్కరించుకుని రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి దత్తాత్రేయ విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులను ప్రోత్సహిస్తేనే దేశానికి మనుగడ ఉంటుందన్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రోత్సాహం అందిస్తున్న భారతీయ కిసాన్ సంఘ్‌ను మంత్రి అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ కూరగాయాల రైతులుగా ఎంపికైన శామీర్‌పేట మండలం బాబాగూడకు చెందిన దాసరి బాలమణి, ఆగంరెడ్డి దంపతులను కేంద్ర మంత్రి దత్తాత్రేయ ఘనంగా సన్మానించి ఉత్తమ అవార్డులను ప్రదానం చేశారు.

ఉత్తమ కూరగాయ రైతులను సన్మానించిన కేంద్ర మంత్రి దత్తాత్రేయ

నాలాలో వ్యర్థాలను తొలిగించాలి

శివసాయినగర్‌లో ఇళ్లలోకి వరదనీరు

నేరేడ్‌మెట్: వినాయకనగర్ డివిజన్ వినోబానగర్ ప్రధాన రహదారిలో పగుళ్లు ఇచ్చి వర్షాలు కురిస్తే కూలడానికి సిద్ధంగా ఉన్న ప్రహరీ వలన ముంపు ఉందని హెచ్చరించినా మునిసిపల్ అధికారులు అటువైపు తొంగి చూడకపోవడం దారుణం. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ ప్రహరీ కూలిపోయింది. నేడు కురుస్తున్న వర్షాల వరద నీరు పోవడానికి గోడ కూలిన వ్యర్థాలు అడ్డుగా ఉండడంతో వరదనీటి ప్రవాహానికి ఆటకం ఏర్పడింది. దీంతో శివసాయినగర్‌లోని ఇళ్లల్లోకి వరద నీరు చేరింది. దీనితో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో ఎంత వర్షం కురిసినా ఇళ్లల్లోకి వరద నీరు చేరేది కాదని స్థానికులు వ్యక్తం చేశారు. కారణం ఈ చిన్న రహదారి ద్వారా వరద నీరు దిగువ ప్రాంతానికి సాఫీగా వెలుతున్నపుడు ఎలాంటి ఇబ్బంది జరగలేదని నివాసులు తెలిపారు. వినోబానగర్ ప్రధాన రహదారికి పోవడానికి షార్ట్‌కట్ రహదారి ఈ చిన్న రహదారి కావడంతో ప్రతి రోజు స్కూల్ విద్యార్థులు, వివిద పనులు, ఉద్యోగాలకు పోయేవారు ప్రయాణాలు సాగిస్తుంటారు. ఈ కాలనీ వాసులు ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే కాలనీని ఆనుకొని ఉన్న వినోబానగర్ ప్రధాన రహదారికి ఎక్కువ మంది ఈ రోడ్డు ద్వారానే రాకపోకలు సాగిస్తుంటారు. ఈ చిన్న రహదారి ఎదురుగా ఉన్న మూడు ప్రవేటు పాఠశాలల విద్యార్థులు ఈ రహదారి ద్వారానే వెళుతుంటారని స్థానిక ప్రజలు వ్యక్తం చేశారు. బాగా వర్షాలు పడినపుడు వరద నీటిని దిగువ ప్రాంతానికి సాఫీగా తీసుకెళ్లే శివసాయినగర్ తోతట్టు ప్రాంతం వరద నీటి ముంపుకు గురికాకుండా చేస్తుంటుందని స్థానిక నివాసులు తెలిపారు. నేడు ప్రహరీ గోడ కూలిన వ్యర్థాలు ఈ రహదారి మధ్యలో ఇరుపక్కల ఉండడంతో వరదనీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. మునిసిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో నేడు ఇళ్లల్లోకి వరద నీరు చేరిందన్నారు. వరదనీటి కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని వదర నీటికి అడ్డుగా ఉన్నప్రహరీ గోడ కూలిన వ్యర్థాలను తొలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

వరద ముంపునకు గురైన శివసాయినగర్

కూలిన ప్రహరీ వ్యర్థాలను తొలగించాలి

వినోబానగర్ ప్రధాన రహదారిలో ఓ ఇంటి పాత ప్రహరీ గోడ కూలిన వ్యర్దాలు శివసాయినగర్‌లో వరద నీరు పోవడానికి అడ్డుగా ఉన్నాయి. గత శుక్రవారం, నేటి ఆదివారం కురిసిన వర్షాల కారణంగా వరద నీరు దిగువ ప్రాంతానికి సాఫీగా వెళ్లక పోవడానికి కారణం ప్రహరీ వ్యర్థాలు చిన్న రహదారిలో ఉండిపోవడం. కాలనీలోని దిగువ ప్రాంతం దీని కారణంగా ఇళ్లల్లోకి వరద నీరు చేరి నివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా చూసి చూడనట్లు వ్యవహరించి నిర్లక్ష్యంగా ఉండడంతో వరదనీటి వలన కాలనీకి ఇన్ని తిప్పలు వచ్చాయి. వెంటనే మునిసిపల్ అధికారులు కూలిన ప్రహరీ గోడ వ్యర్థాలను తొలిగించాలి.

- నవీన్, శివసాయినగర్ నివాసి

వివాహిత ఆత్మహత్య

ఏఎస్‌రావునగర్: కుటుంబ కలహాలతో మానసిక వేదనకు గురైన ఓ వివాహిత ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం హాజ్‌పూర్‌కు చెందిన గడ్డం అనురాధ(25)కు కాప్రా గాంధీనగర్‌కు చెందిన కృష్ణతో ఎనిమిదేళ్ల క్రితం వివాహం జరిగింది. ఐదేళ్ల నుంచి సంతానం విషయమై భర్త కృష్ణతోపాటు కుటుంబసభ్యులు తరచుగా వేధిస్తుండడంతో మానసిక వేదనకు గురైన అనురాధ రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే కుషాయిగూడ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. తమ కుమార్తె భర్త, అత్తామామలు, ఆడపడుచుల వేధింపులు భరించలేకనే ఆత్మహత్య చేసుకుందని అనురాధ తల్లి సుగుణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

నోళ్లు తెరచిన మ్యాన్‌హోల్స్

కీసర: మ్యాన్‌హోల్స్ మూతలు పగిలి పలు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రం కీసర గ్రామంలోని సిద్దార్థ స్కూల్ వద్ద కొంత కాలం కిందట పంచాయతీ నిధులతో అంతర్గత మురుగుకాలువ పనులు చేశారు. పనులు పూర్తి అయిన కొన్నాళ్లకే మ్యాన్‌హోల్స్ పూర్తిగా పగిలిపోయాయి. మ్యాన్‌హోల్స్‌పైన మూతలు అమర్చాలని స్థానిక కాలనీ వాసులు పంచాయతీ పాలకులకు, అధికారులు కొంత కాలంగా ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా మ్యాన్‌హోల్ పక్కనే దాదాపు ఐదువందల మంది వరకు చదువుకే పాఠశాల ఉంది. ఆ దారిగుండా రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనాదారులు తెరుచుకున్న మ్యాన్‌హోల్‌లో పడి తీవ్ర గాయాలు అయ్యాయని కాలనీ వాసులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రెండు రోజుల క్రితం గుంతలో కారు ఇరుక్కుపోయి బంపర్ చెడిపోవడంతో, తిరిగి వేల రూపాయాలు వెచ్చించి కారుకు మరమ్మతులు చేయించుకోవాల్సి వచ్చిందని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి ఆవేదనను వెలబుచ్చుకున్నాడు.మూతలు లేని మ్యాన్‌హోల్స్ వల్ల పాఠశాల విద్యార్థులకు జరగరానిది జరిగే బాధ్యులు ఎవ్వరని కాలనీ వాసులు పాలకులను, అధికారులను ప్రశ్నిస్తున్నారు.

కీసరలోని సిద్దార్థ స్కూల్ వద్ద ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు

పార్టీలో చేరిన వారితో మాధవరం కాంతారావు

కీసర రూరల్ : పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ సందీప్‌మిశ్రా ఆధ్వర్యంలో దాదాపు 50 మంది ఐటీ ఉద్యోగులు బీజేపీలో చేరారు. వీరందిరికి జిల్లా అధ్యక్షుడు కాంతారావు పార్టీలో చేరుతున్న జె.మురళీధర్, ఆర్.బ్రహ్మేంద్ర, ఏ.ప్రవీణ్, బి.శరత్‌బాబు, సి.రాము, పి.సురేష్, కే.శేఖర్, సుబ్రహ్మణ్యంలకు కండువా కప్పి, పార్టీ సభ్యత్వం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్రమోదీ ఐటీ రంగానికి ప్రపంచ స్థాయిలో ప్రాముఖ్యత కల్పిస్తూ డిజిటల్ ఇండియా వంటి పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, అవినీతిరహిత, పారదర్శకమైన పాలనపట్ల ఆకర్శితులై బీజేపీలో చేరడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. బీజేపీలో చేరుతున్న వారి సేవలు పార్టీ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సత్తిరెడ్డి, కార్యదర్శి వీరమళ్ల కేశవరావు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి విజిత్‌వర్మ, ప్రధానకార్యదర్శి పవన్‌కుమార్, ఐటీసెల్ జిల్లా కో కన్వీనర్లు తరుణ్‌సింగ్, కే.శేఖర్, యంజాల మల్లేష్, ఆర్.రంగారావు తదితులు పాల్గొన్నారు.

గానసభకు బాలసాయిబాబా విరాళం

చిక్కడపల్లి: నగరంలోని ప్రసిద్ధి చెందిన కళావేదిక త్యాగరాయగానసభ ప్రధాన ఆడిటోరియం ఏసీ హాల్‌గా తీర్చి దిద్దడానికి కర్చులు బాలసాయిబాబా విరాళం ప్రకటించారని గానసభ అధ్యక్షులు కళా జనార్దనమూర్తి తెలిపారు. ఆదివారం ఆయన గానసభలో మాట్లాడుతూ ఏసీ హాల్‌గా తీర్చిదిద్దడానికి అయ్యే ఖర్చును భరిస్తామని బాలసాయి బాబా తెలిపినట్లు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా త్యాగరాయగానసభ ప్రసిద్ధి చెందుతున్న నేపథ్యంలో బాలసాయిబాబా విరాళాన్ని ప్రకటించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.

రాంనగర్, అడిక్‌మెట్ డివిజన్లు	: 99854 11018
ముషీరాబాద్, భోలక్‌పూర్ డివిజన్లు	: 9393004039
కవాడిగూడ డివిజన్	: 93933 80080
గాంధీనగర్ డివిజన్	: 93911 01017

సమావేశంలో పాల్గొన్న రాజేందర్, ప్రసాద్

'వికలాంగులతో సమావేశం నిర్వహించాలి'

చిక్కడపల్లి: వికలాంగుల నూతన చట్టం-2016 విధివిధానాల రూపకల్పనకు తెలంగాణ ప్రభుత్వం సీఎం నేతృత్వంలో వికలాంగుల సంఘాలతో సమావేశం నిర్వహించాలని ఎన్‌పీఆర్‌డీ జాతీయ కన్వీనర్ టి.రాజేందర్, డెవలప్‌మెంట్ సొసైటి ఫర్ ది డెఫ్ రాష్ట్ర జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని ఎన్‌పీఆర్‌డీ ఇండియా రాష్ట్ర కార్యాలయంలో వికలాంగుల నూతన చట్టం విధివిధానాలపై డీఎస్‌డీ- ఎన్‌పీఆర్‌డీ ఇండియా ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి రాజేందర్, ప్రసాద్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల నూతన చట్టం రూల్ రూపకల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేయడం హర్షణీయమన్నారు. సీఎం దృష్టిలో వికలాంగుల పింఛన్‌తప్పితే ఇతర అంశాలు చర్చకు రావడంలేదని అందువల్లే వికలాంగుల ఉద్యోగాలు భర్తీకావడం లేదన్నారు. వికలాంగుల సమస్యలను నిర్దిష్టంగా చర్చించేందుకు కొత్త చట్టం రూల్స్ రూపకల్పనకు సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని వికలాంగుల సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేయాలన్నారు. సమావేశంలో మురళి, ప్రదీప్‌రెడ్డి, సైదులు, మల్లేష్, ప్రవీణ్‌రెడ్డి, రవికాంత్, శ్రీకర్, చంద్రకళ, నితిన్, శంకర్ పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభిస్తున్న లావణ్య, యాదగిరిగౌడ్

వినాయక మండపాల్లో విరివిగా అన్నదానం

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని వినాయక మండపాల్లో ఆదివారం అన్నదాన కార్యక్రమాలు విరివిగా నిర్వహించారు. డివిజన్‌లోని ప్రతి వీధిలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల్లో ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో ప్రజలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. చిక్కడపల్లి వివేక్‌నగర్ బస్తీలో ఏర్పాటుచేసిన సిద్దినాయక మండపం(ముత్యాలమ్మ దేవాలయం)వద్ద బి.లావణ్య ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ నగర ఉపాధ్యక్షుడు బంటారు యాదగిరిగౌడ్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నయ్య, వెంకటేష్, సుబ్బారావు, యాదయ్య, బంగారు గణేశ్, శ్రీనివాస్, శివ, శ్రీకాంత్‌యాదవ్, రాజు పాల్గొన్నారు.

వెలగని వీధి, హైమాస్ట్ లైట్లు

- ప్రమాదభరితంగా తెరచి ఉన్న ఫ్యూజుబాక్సులు
- పట్టించుకోని ట్రాన్స్‌కో, జీహెచ్‌ఎంసీ అధికారులు

రాజ్‌కమల్ టెంట్‌హౌస్ వెనకభాగంలో మూతలు లేని ఫ్యూజుబాక్సులు

కవాడిగూడ: అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది ఉదాసీనత కారణంగా కవాడిగూడ డివిజన్‌లో కొన్ని ప్రాంతాల్లో హైమాస్ట్ లైట్లు వెలగడంలేదు. దీంతో బస్తీలు, కాలనీలలో అంధకారం నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో హైమాస్ట్, స్ట్రీట్‌లైట్లు ఫ్యూజ్ బాక్స్‌లకు మూతలు సరిగ్గా లేకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందోనని పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదం జరిగినప్పుడే హుటాహుటిన చర్యలు తీసుకునే ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రమాదాలు జరుగకముందే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. తమబస్తీలో తెరిచి ఉన్న ఫ్యూజ్‌బాక్స్‌ల వల్ల ఇబ్బందులు పడుతున్నామని, స్ట్రీట్‌లైట్లు వెలుగడం లేదని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్నిసార్లు హైమాస్ట్ లైట్లు, స్ట్రీట్ లైట్లు వెలుగడంలేదని జీహెచ్‌ఎంసీలోని స్ట్రీట్‌లైట్ విభాగం అధికారులకు, ట్రాన్స్‌కో అధికారులకు ఫిర్యాదుచేస్తే రెండు శాఖల అధికారులు తమ పరిధి కాదంటూ పరస్పరం దాటవేస్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. సాయంత్రం అయిందంటే చిన్నపిల్లలు బయట ఆడుకోవడానికి వెళ్తారు. తెరిచి ఉన్న ఫ్యూజ్ బాక్స్‌ల వల్ల ఎలాంటి ప్రమాదాలు వస్తాయోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కవాడిగూడ డివిజన్‌లోని రాజ్‌కమల్ టెంట్ హౌస్ వెనుకభాగంలో కొంతకాలంగా హైమాస్ట్‌లైట్లు, స్ట్రీట్ లైట్లు వెలగడం లేదని, ఇదే బస్తీల్లో రెండుప్రాంతాల్లో తెరిచి ఉన్న ఫ్యూజ్ బాక్స్‌లున్నాయని ట్రాన్స్‌కో, జీహెచ్‌ఎంసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం ఎల్‌ఈడీ బల్బులను ఏర్పాటుచేస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ తమ ప్రాంతాల్లో ఉన్న లైట్లే వెలుగడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు ప్రమాదాలబారిన పడకుండా అధికారులు చర్యలు చేపట్టి తెరిచిఉన్న ఫ్యూజ్‌బాక్స్‌లకు మూతలు ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. వెలగని హైమాస్ట్ లైట్ల స్థానంలో నూతన ఎల్‌ఈడీ బల్బులను ఏర్పాటుచేసి తమ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వెలగని హైమాస్ట్, స్ట్రీట్ లైట్లు

అధికారులు పట్టించుకోవడం లేదు

తమబస్తీలో స్ట్రీట్‌లైట్లు, హైమాస్ట్ లైట్లు వెలుగడంలేదని అధికారులకు ఫిర్యాదుచేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. అటు జీహెచ్‌ఎంసీ అధికారులకు, ట్రాన్స్‌కో అధికారులకు ఫిర్యాదుచేసినా ఎవరూ స్పందించకుండా తప్పించుకుంటున్నారు. దీంతో స్థానికులు అంధకారంలో ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

- జి. నవీన్, స్థానిక బస్తీవాసి

ప్రమాదం పొంచి ఉంది

కవాడిగూడలోని పలు ప్రాంతాలలో తెరిచి ఉన్న హైమాస్ట్, స్ట్రీట్‌లైట్ల సంబంధిత ఫ్యూజ్‌బాక్స్‌లు తెరిచి ఉండడం వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు ఆడుకుంటూ ఆ బాక్స్‌ల వద్దకు వెళ్లి ప్రమాదాల బారిన పడతారేమోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫ్యూజ్ బాక్స్‌లకు మరమ్మతులు చేపట్టాలి.

-రాజు, బస్తీవాసి

ఎల్‌ఈడీ బల్బులను ఏర్పాటుచేస్తాం

కవాడిగూడ డివిజన్‌లో సమస్య ఉన్న ప్రాంతాలలో లైట్లకు మరమ్మతులు చేసేలా అధికారులకు సూచనలు చేస్తా. డివిజన్‌లో ఇప్పటికే నూతనంగా ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేస్తున్నాం. ఈ ప్రాంతంలో ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటుచేస్తాం. తెరిచి ఉన్న ఫ్యూజ్‌బాక్స్‌ల మరమ్మతులకు చర్యలు తీసుకునేలా నా వంతు కృషిచేస్తా.

- లాస్యనందిత, కవాడిగూడ కార్పొరేటర్

ప్రభుత్వ వైఫల్యాలపై రేపు కలెక్టరేట్ ఎదుట నిరసన

కవాడిగూడ: టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయకుండా ప్రజలకు చేసిన మోసాన్ని వివరిస్తూ టీడీపీని బలోపేతం చేయాలని టీడీపీ నగర అధ్యక్షుడు ఎమ్మెన్ శ్రీనివాస్ రావు సూచించారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ ఈ నెల 29న టీడీపీ నగర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే నిరసన కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం టీడీపీ నగర కార్యాలయంలో ముషీరాబాద్ నియోజకవర్గం టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాబోయే ఎన్నికల నాటికి టీడీపీని పటిష్ఠం చేయాలని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలెదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్రలు, సైకిల్ యాత్రలు నిర్వహించాలన్నారు. నగరంలో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి శంకుస్థాపనలకే పరిమితమైందితప్ప ఎక్కడా నిర్మాణ పనులు ప్రారంభించలేదని ఆరోపించారు. పాలకులను నమ్మి ఇండ్లను ఖాళీ చేసిన ప్రజలు ఇంటి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంతోపాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో మాజీ చైర్మన్ సాయిబాబా, ఆరు డివిజన్ల టీడీపీ అధ్యక్షులు కరికె కిరణ్‌కుమార్, శంకర్‌ముదిరాజ్, నవీన్‌కుమార్, శ్రీధర్‌చారి, మారిశెట్టి నర్సింగ్‌రావు, సయ్యద్ అస్లాం, కట్ట రాములు, కొండమడుగు యాదగిరి, జంగా శ్రీనివాస్, సుధాకర్‌గుప్తా పాల్గొన్నారు.

ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు

ట్విన్ సిటిస్‌వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ ఆస్పత్రిలో రోగులు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని పారిశ్రామికవేత్త లలిత్‌జీ భర్నవాల్ ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు కందూరి కృష్ణ, క్లబ్ ప్రతినిధులు ప్రమోద్ ఆగర్వాల్, గోవిందరాజు, సురేందర్‌రెడ్డి, కందూరి కౌశిక్ పాల్గొన్నారు. **(రాంనగర్)**

మూడోరోజు నిమజ్జనానికి తరలిన వినాయకులు

• నియోజకవర్గంలో ఘనంగా వినాయకుడి పూజలు • పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, భక్తులు

జోన్‌బృందం: ముషీరాబాద్ నియోజకవర్గంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు మూడో రోజు ఆదివారం ఘనంగా జరిగాయి. మండప నిర్వాహకులు గణనాథులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మూడు రోజులు కావడంతో ఆదివారం సాయంత్రం కొందరు మండప నిర్వాహకులు నిమజ్జనానికి సాగరతీరానికి వినాయకులను తరలించారు. ఇండ్లలో వినాయకులను పెట్టుకున్న ప్రజలు అనేకమంది ఆదివారం వినాయకులను తీసి తమ బస్తీలు, కాలనీలోని పెద్ద వినాయకుల వద్దకు చేర్చారు. నియోజకవర్గంలోని రాంనగర్, అడిక్‌మెట్, ముషీరాబాద్, భోలక్‌పూర్, కవాడిగూడ, గాంధీనగర్ డివిజన్లలో ఆదివారం రాత్రి జరిగిన వినాయక పూజా కార్యక్రమాలలో హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్, టీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు ముఠా గోపాల్, టీడీపీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, టీపీసీసీ అధికార ప్రతినిధి ఎం.నాగేష్‌ముదిరాజ్, కార్పొరేటర్లు వి.శ్రీనివాస్‌రెడ్డి, బి.హేమలతజయరాంరెడ్డి, ఎడ్ల భాగ్యలక్ష్మి హరిబాబుయాదవ్, ముఠా పద్మానరేష్, జి.లాస్యనందిత, అఖిల్ అహ్మద్, మాజీ కార్పొరేటర్లు పలుస బాల్‌రాజ్‌గౌడ్, బి.జయరాం రెడ్డి, ఆర్.కల్పనాయాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఆదివారం పలు మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ముషీరాబాద్ బాపూజీనగర్‌లో పోచమ్మ దేవాలయం నుంచి వినాయకుడిని పల్లకిలో ఊరేగించారు. బీజేపీ నగర కార్యదర్శి నవీన్‌గౌడ్, కంచి కుమార్, అనిల్ పూజలు చేశారు.

టీఆర్‌టీ కాలనీలో పూజలు నిర్వహిస్తున్న వార్డు కమిటీ సభ్యులు పి.వరలక్ష్మి, వి.శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, గోపి, రవీందర్, నరేందర్

చిక్కడపల్లిలోని వినాయక పూజలకు హాజరైన ఎమ్మెన్ శ్రీనివాస్‌రావును సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్

భోలక్‌పూర్‌లో రాక్‌స్టార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడికి పూజలు చేస్తున్న కోక రవి, నంది అరుణ్, నిఖిల్

గణేష్‌నగర్‌లో వద్ద పూజలు నిర్వహిస్తున్న నర్సింగ్ ముదిరాజ్

వినాయకుడిని హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయడానికి వెళ్తున్న టీఆర్ఎస్ నాయకుడు బన్నీ

ముషీరాబాద్‌లో గణనాథుడిని పల్లకిలో ఊరేగించారు. బీజేపీ నగర కార్యదర్శి నవీన్‌గౌడ్ నాయకులు కంచికుమార్, అనిల్ పూజలు నిర్వహించారు

'ఆసరా లబ్ధిదారులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా వర్తింపజేయాలి'

చిక్కడపల్లి: తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికులకు వృత్తిలో ప్రమాదం జరిగితే మరణించినవారి కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రకటించి ఆసరా పింఛన్ తీసుకునేవారికి ఇది వర్తించదని చెప్పడం వరం శాపంగా మారిందని, ఈ నిబంధనను తొలగించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవీ.రమణ డిమాండ్‌చేశారు. కల్లుగీత వృత్తిచేస్తూ సభ్యత్వం కలిగి, గుర్తింపుకార్డు వుండి 50 సంవత్సరాల పైబడిన వారికి ఆసరా పెన్షన్ ఇస్తున్నారని వీళ్ళు తాళ్ళు ఎక్కుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 26న జీవో 53 విడుదల చేసి వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయినవారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులైన వారికి రూ.5 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు 10వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందన్నారు. అందుకు వివిధ సంగాలు, గౌడ, గీత కార్మికులు హర్షం ప్రకటించాయన్నారు. కానీ ఇప్పుడు నిబంధనలు ప్రకటించిందని దీనిలో పెన్షన్ తీసుకున్నవారికి ఎక్స్‌గ్రేషియా వర్తించదని చెప్పారన్నారు. వృత్తిచేసేవారికి పెన్షన్ ఇస్తామని చెప్పి పెన్షన్ తీసుకుంటున్న వారికి ఎక్స్‌గ్రేషియా రాదనడం ఎంతవరకు సమంజసమన్నారు. గతంలో ఇలాంటి నిబంధనలేదని కొత్తగా ఇంకా అనేక నిబంధనలు పెట్టారని వీటి వల్ల గీత కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఈ నిబంధనలను తొలగించాలని షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో పాల్గొన్న రంగరాజుగౌడ్, దూడల శంకర్‌గౌడ్

'గౌడ్‌లు ఐక్యంగా ఉద్యమించాలి'

కవాడిగూడ: గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యమత్యంగా ఉద్యమించాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగరాజుగౌడ్, రాష్ట్ర కార్యదర్శి దూడల శంకర్‌గౌడ్ సూచించారు. ఆదివారం తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో కవాడిగూడ తాళ్లబస్తీలో ముషీరాబాద్ నియోజకవర్గం సంఘం సభ్యుల సమావేశం జరిగింది. గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. రాబోయే రోజులలో గౌడ కులస్తుల సమస్యల పరిష్కారంతోపాటు సంఘాన్ని బలోపేతం చేయడానికి డివిజన్ స్థాయి, నియోజకవర్గస్థాయి కమిటీలు, నగర కమిటీలు వేసి బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గీత వృత్తి చేసిన ప్రతిఒక్కరికి పెన్షన్ వచ్చేలా చూడాలన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, కాసుల శ్రీనివాస్‌గౌడ్, మద్దెల చంద్రయ్యగౌడ్, ప్రతాప్‌గౌడ్, అంజయ్యగౌడ్, సత్యనారాయణగౌడ్, అశోక్‌గౌడ్, ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు.

వైభవోపేతంగా అన్నపూజ

చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో జరుగుతున్న నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో భక్తుల జయజయధ్వానాల మధ్య అన్నపూజ మహోత్సవ వేడుక ఆదివారం నేత్రపర్వంగా సాగింది. ఉదయం స్వామివారికి సుప్రభాతం, బిందెతీర్థం అనంతరం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, గణపతి హోమం తదితర ప్రత్యేకపూజలు నిర్వహించారు. తర్వాత సామూహిక లలిత, విష్ణుసహస్రనామ పారాయణోత్సవాలు నిర్వహించారు. భజన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పల్లకిసేవ, బలిహరణ, నివేదన, హారతి, మంత్రపుష్పం వేదపండితులు జరిపించారు. తర్వాత స్వామివారికి అన్నపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బీఎన్ శ్రీనివాసరావు యాదవ్, ఈవో దేవనాథం, ప్రధాన అర్చకులు కాశీనాథశర్మ, ధర్మకర్తలు చింగి శ్రీనివాసరావు, మురళీధర్, కిషోర్ కుమార్, వై. చంద్రశేఖర్, ప్రభాకర్, భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు. శనివారం ఉండ్రాళ్ళపూజ నిర్వహించారు. సోమవారం స్వామివారికి బిల్వార్చన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

డా.కె.లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న అక్లక్ హుస్సేన్

'బక్రీద్ పండుగకు ఏర్పాట్లు చేయాలి'

ముషీరాబాద్: బక్రీద్ పండగకు మసీదుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ భోలక్‌పూర్‌కు చెందిన టీడీపీ మైనారిటీ సెల్ నగర కార్యనిర్వాహక కార్యదర్శి అక్లక్ హుస్సేన్ ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి మాట్లాడారు. నియోజకవర్గంలో 23 ప్రధాన మసీదులున్నాయని, ఆయా మసీదు మంచినీరు, నిరంతర విద్యుత్ సరఫరా, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మరో ఐదు రోజుల్లో ప్రారంభమయ్యే బక్రీద్ పండగకు మసీదులకు వచ్చేవారికి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జంతువధ వల్ల పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారే అవకాశం ఉందని, ఎప్పటికప్పుడు జంతు వ్యర్థాలను తొలగించేందుకు వాహనాలు ఏర్పాటుచేయాలని కోరారు. జహేద్ ఆలీ, ఇర్ఫాన్, షఫీయుద్దీన్, అక్తర్‌ఆలీ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 97036 18721
అంజిరెడ్డి : 99859 21362

ఆంధ్రజ్యోతి
18
ముషీరాబాద్
హైదరాబాద్ సోమవారం 28 ఆగస్టు 2017
నియోజకవర్గం

భక్తిశ్రద్ధలతో మహా చండీహోమం

చిక్కడపల్లి: బాగ్‌లింగంపల్లి సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటైన వినాయకమండపంలో ఆదివారం మహా చండీహోమం నిర్వహించారు. నవగ్రహ దత్తాత్రేయ, సాయినాథ మహాగణపతి హోమ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో ఆలయ వైస్‌ఛైర్మన్ ముప్పం రామ్మోహన్‌రావు, వ్యవస్థాపక వైస్‌ఛైర్మన్ పెద్దోళ్ల గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మరాజుగౌడ్, కోశాధికారి, కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, దేవాలయం మేనేజర్ విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న వి.శ్రీనివాస్‌రెడ్డి

నరేందర్ పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

చిక్కడపల్లి: ప్రముఖ చిత్రకారుడు నరేందర్ వేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రం బలమ్మ ఆర్ట్ గ్యాలరీలో ప్రారంభమైంది. ఈనెల 29వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగనుంది. మధ్యాహ్నం 12గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శన సందర్శకులు తిలకించవచ్చు. ఆదివారం ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అద్భుత కళాఖండాలు ప్రదర్శనలో ఉన్నాయని అభినందించారు. కేవీకే పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా ఉంటూ పెయింటింగ్‌ను వేసి ఎగ్జిబిషన్‌గా మన ముందుకు తీసుకువచ్చారని ప్రకటించారు. పెయింటింగ్ ప్రదర్శనను ఆయన ఆసాంతం పరిశీలించారు. కార్యక్రమంలో తెలంగాణ పారిశ్రామిక ఫెడరేషన్ అధ్యక్షులు కె.సుధీర్‌రెడ్డి, కేవీకే హైస్కూల్ హెడ్‌మాస్టర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్టిస్ట్, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షుడు ఎంవీ. రమణారెడ్డి, తెలంగాణ టీపీసీసీ గౌరవాధ్యక్షులు టి.ప్రభాకర్, యదుమోహన్, మన్‌రాజ్, కేవీకే స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

'బక్రీద్, నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి'

సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ ముక్తార్ హుస్సేన్, శ్రీశైలంయాదవ్

రాంనగర్: ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఇరువర్గాల ప్రజలు బక్రీద్, గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పీపుల్ అండ్ పీస్ కమిటీ గ్రేటర్ హైదరాబాద్ ఛైర్మన్ సయ్యద్ ముక్తార్‌హుస్సేన్ సూచించారు. ఆదివారం రాంనగర్ డివిజన్ రిసాలకుర్తిద్ జాయిలోని సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 2న బక్రీద్ పండగ ఉందని, 6న గణేశ్ నిమజ్జనోత్సవం జరిగే సందర్భంలో రెండువర్గాల ప్రజలు స్నేహభావంతో మెలగాలని సూచించారు. బక్రీద్ పండగ సందర్భంగా ఫైనా రిటీలు ఆవులను వధించవద్దని, చట్టప్రకారం నడుచుకోవాలని సూచించారు. హిందూవులు కూడా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన సందర్భంగా విద్వేషాలకు తావివ్వకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు చిక్కడపల్లి ఏసీపీ జోగులనర్సయ్య, సీఐలు మంత్రి సుదర్శన్, రాంచంద్రారెడ్డి తమ పోలీస్‌స్టేషన్ పరిధిలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని కోరారు. సమావేశంలో పీపుల్ అండ్ పీస్‌కమిటీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శులు ఎజాజ్‌హుస్సేన్, శ్రీశైలంయాదవ్, సయ్యద్ ఇలాం హుస్సేన్, జోసెఫ్, రాజ్‌కుమార్, యాదగిరి, మోజెస్, మహ్మద్ ఖలీం పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్యనగర్‌లో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్, ఎం.రమేష్‌రాం

నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

కవాడిగూడ: వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ముషీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ సూచించారు. కవాడిగూడ దామోదరం సంజీవయ్యనగర్‌లో ఏర్పాటుచేసిన వినాయకుడి వద్ద ఎమ్మెల్యే లక్ష్మణ్ ఆదివారం పూజలు నిర్వహించారు. అనంతరం ముషీరాబాద్ బీజేపీ కన్వీనర్ ఎం.రమేష్‌రాం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకత ఉందని, ఎప్పటిలాగే భక్తిశ్రద్ధలతో, ప్రశాంతవాతావరణంలో జరుపుకొని మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ ఎం.రమేష్‌రాం, సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వెంకటేష్, మహేందర్‌బాబు, మంత్రిశ్రీను సలంద్రి దిలీప్‌యాదవ్, శంకర్‌లాల్, పెరికె సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డా. హిప్నో కమలాకర్

'సామర్థ్యాలను సరికొత్త రీతిలో వినియోగించుకోండి'

చిక్కడపల్లి: పరిస్థితులకు అనుగుణంగా తమ వైఖరి మార్చుకోవడానికి, శక్తిసామర్థ్యాలను వినియోగించుకోవడానికి మైండ్ రీప్రోగ్రామింగ్ చేసుకోవడం అవసరమని ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డా.హిప్నో కమలాకర్ అన్నారు. ఆదివారం ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్-ఇండియా ఆధ్వర్యంలో రీప్రోగ్రామింగ్ యువర్ మైండ్ ఫర్ సక్సెస్ విత్ ఎన్ఎల్‌పి(న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామింగ్) అనే అంశంపై అశోక్‌నగర్ చౌరస్తాలోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఉచిత శిక్షణ నిర్వహించారు. విలువలకు తిలోదకాలు ఇవ్వకుండా మానవ సంబంధాల పట్ల జాగరూకత వహిస్తూనే బూజుపట్టిన భావాలను, నమ్మకాలను అనుసరిస్తున్న విధానాలను మార్చుకోవాలన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా ఒక వ్యక్తి ఏదైనా సాధించగలిగితే దాన్ని మనిషైనవారెవరైనా సరే సాధించగలరన్నారు. మస్తిష్కం ఒక కంప్యూటర్ అయితే మెదడు ఒక హార్డ్‌వేర్ అన్నారు. దానిలో నిక్షిప్తమై ఉన్న విజ్ఞానమే సాఫ్ట్‌వేర్ అన్నారు. చూడడం, వినడం, అనుభూతి స్పర్శ, రుచి, వాసన మొదలగు పంచేంద్రియాల ద్వారానే మెదడులో సాఫ్ట్‌వేర్ రూపొందుతుందన్నారు. సంఘం రాష్ట్ర కార్యవర్గసభ్యులు బి.దీక్షితులు, సైకోథెరపిస్ట్ డా.హిప్నో పద్మాకమలాకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మురహరి

'అమెరికా కవ్వింపు చర్యలు ఆపాలి'

చిక్కడపల్లి: సోషలిస్టు ఉత్తరకొరియాపై యుద్ధోన్మాద సామ్రాజ్యవాద అమెరికా కవ్వింపు చర్యలను ఆపాలని అఖిల భారత సామ్రాజ్యవాద వ్యతిరేక వేదిక రాష్ట్ర కార్యదర్శి మురహరి డిమాండ్ చేశారు. ఆదివారం సిటీసెంట్రల్ లైబ్రరీలో వేదిక ఆధ్వర్యంలో ఉత్తర కొరియాపై అమెరికాయుద్ధ కవ్వింపు చర్యలను నిరసిస్తూ సభ నిర్వహించారు. మురహరి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అమెరికా మిలటరీ స్థావరాన్ని కలిగి ఉందని 1945నుంచే ఆ దేశం దక్షిణ కొరియాను తన ఆధీనంలో ఉంచుకుందని, అప్పటినుంచి ఉత్తర, దక్షిణకొరియా ప్రజలను విడదీసిందని అన్నారు. ఉత్తర కొరియాను పాదాక్రాంతం చేసుకోవాలని అమెరికా దక్షిణ కొరియా సహాయంతో దశాబ్దాలుగా ప్రయత్నాలు చేస్తోందన్నారు. సమావేశంలో గీతం యూనివర్శిటీ అసోసియేట్ ప్రొఫెసర్ జానీ బాషా, వేదిక నేత మధు తదితరులు పాల్గొన్నారు.

'కళలు జాతీయతకు దర్పణాలు'

నాట్య ప్రదర్శన దృశ్యం

చిక్కడపల్లి: కళలు జాతీయతకు దర్పణాలు అని వక్తలు అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో దేశవిదేశాల మధ్య కళలు, కళాకారులు సాంస్కృతికవారధులుగా నిలుస్తారన్నారు. కల్పశ్రీ పర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ ట్రస్ట్(కర్నాటక) ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో ఆదివారం కల్పశ్రీ అంతర్జాతీయ నృత్యోత్సవం-2017 ఘనంగా జరిగింది. కార్యక్రమంలో కూచిపూడి నాట్యకళాకారిణి, నాట్యాచారిణి పద్మశ్రీ డా. శోభానాయుడు మాట్లాడుతూ కర్నాటకకు చెందిన యువ నృత్యకళాకారుడు సుజేంద్రబాబు మూడు దశాబ్దాలుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నృత్యోత్సవాలు నిర్వహించడం భారతీయ నాట్యరంగం గర్వించదగ్గ అంశమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షుడు నాగేశ్వరరావు, కూచిపూడి నృత్యగురువులు వాణి రమణ, లక్ష్మీశంకర్, సీనియర్ పాత్రికేయులు రత్నాకరశర్మ అతిథులుగా పాల్గొన్న వేడుకల్లో కళాకారులకు ప్రశంసాపత్రాలను బహూకరించారు. చిన్నారి నృత్యకళాకారులు చలసాని రోహిత్, అక్షర వ్యాఖ్యానం ఈ వేడుకలకు ఆకర్షణగా నిలిచింది.

'డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి'

ముషీరాబాద్: బోలక్‌పూర్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి జలమండలి అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ వాజీద్‌హుస్సేన్ డిమాండ్ చేశారు. ఆదివారం బోలక్‌పూర్‌లోని అంజుమన్ భవన్ సమీపంలోని కరీమియా మసీదు వద్ద డ్రైనేజీ మ్యాన్‌హోల్ నిండిపోవడంతో జలమండలి అధికారులకు సూచించి మ్యాన్‌హోల్‌ను శుభ్రం చేయించారు. ఈ పనులను వాజీద్ హుస్సేన్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కొద్దిపాటి వర్షానికి మ్యాన్‌హోల్ నిండి ఇండ్లలోకి వస్తున్నాయన్నారు. పలు ప్రాంతాలలో నిత్యం డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగిపొర్లుతున్నాయని అన్నారు. అధికారులు చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని కోరారు. రహీముద్దీన్, రియాజ్ పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న వాజీద్‌హుస్సేన్

త్యాగోపనిషత్ సప్తాహ యజ్ఞం ప్రారంభం

చిక్కడపల్లి: కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలోని గుండవరపు హనుమంతరావు కళావేదికలో త్యాగోపనిషత్ సప్తాహ యజ్ఞం ఆదివారం సాయంత్రం ప్రారంభమైంది. వచ్చేనెల 2వ తేదీవరకు ప్రసారభారతి విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మంగళగిరి ఆదిత్యప్రసాద్ చే నాదబ్రహ్మ శ్రీ త్యాగరాజస్వామి భక్తితత్వం, ఆయన రచించిన కృతుల మహత్యం గురించి ప్రసంగించే కార్యక్రమం నిర్వహిస్తారు. ఆదివారం సంగీత జగద్గురువు త్యాగరాజు అనే అంశంపై ఆదిత్యప్రసాద్ మాట్లాడారు. కవి డా.ద్వానాశాస్త్రి మాట్లాడుతూ త్యాగరాజస్వామి కీర్తనలు ఉపనిషత్తులవంటివన్నారు. కళా జనార్దనమూర్తి, సూరి వెంకటేశ్వర్లు, రవిశర్మ పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీజేపీ నగర కార్యదర్శి నవీన్‌గౌడ్, బాలు **(ముషీరాబాద్)**

కవాడిగూడ డివిజన్ దోమలగూడలో శ్రీవినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నేత సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్ నేత కె.ఆర్.కె.ప్రసాద్, ఎస్.దిలీప్‌యాదవ్, ప్రసాద్, బాలు, మురళి, సంజయ్ **(కవాడిగూడ)**

దుండిగల్:	9392480853
నిజాంపేట్:	8500820093
కుత్బుల్లాపూర్:	9440053793
జీడిమెట్ల:	9440053793
జగద్గిరిగుట్ట:	9652702514
షాపూర్‌నగర్:	9396508482
పేట్‌బషీరాబాద్:	9652702514
గాజుల రామారం:	9392480853

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సమస్యలను నెంబర్లకు ఫోన్ చేసి తెలప వచ్చు, ఫొటోలను ఈ వాట్సప్‌కు పంపొచ్చు

భౌరంపేట్ గ్రామాభివృద్ధే ధ్యేయం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

దుండిగల్: భౌరంపేట్ గ్రామంలో రూ.40లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజులు ఆదివారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముందుకు వెళ్తుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ చుట్టుపక్కల గ్రామాలను అభివృద్ధి చేయడమే కాకుండా తాగునీటిని అందిస్తోందన్నారు. గ్రామంలోని రూ.20లక్షల నిధులతో వైకుంఠదామం, రూ.20లక్షలతో డంపింగ్ యార్డు నిర్మాణానికి ఖర్చు చేస్తామని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమ్యలను దశల వారిగా పరిష్కరించేందుకు తమ వంతు సహకారం ఉంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సన్నకవిత, సర్పంచ్ మంగమ్మ, బాల్‌రెడ్డి, వీరేశంగౌడ్, గోవింద్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ప్రారంభం

భౌరంపేట్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో కోజెన్ట్ మెడికల్ డయాగ్నోస్టిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భౌరంపేట్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

భౌరంపేట్ గ్రామంలో నిర్వహించిన హరితహార కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై మొక్కలు నాటారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించుకోవాలని వారు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళ ముందు మొక్కలను నాటుకోవాలని సూచించారు.

గ్రామస్థులతో సమావేశం

భౌరంపేట్ భూనిర్వాసితులకు న్యాయం చేస్తామని ఎమ్మల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. అదివారం భౌరంపేట్‌లోని డబుల్‌బెడ్ రూం ఇళ్లకు స్థలం కేటాయించడంతో భూమి కోల్పోయిన గ్రామస్థులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ సెక్రటరీ, జిల్లా కలెక్టర్‌లతో సమావేశాన్ని నిర్వహించి భౌరంపేట్ ప్రజలకు నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వంతెన పనులను వెంటనే పూర్తి చేయాలి

పేట్‌బషీరాబాద్: ద్వారకానగర్‌లో ఎమ్మెల్యే వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కేఎం గౌరిష్ ఆదివారం పర్యటించారు. వర్షానికి ద్వారకనగర్ వద్ద ఏర్పాటు చేసిన వంతెన వర్షానికి పడిపోవడంతో స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వంతెన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. గతంలో పూర్తి చేయకుండా మధ్యలో నిలిపివేసిన నాలా అభివృద్ధి పనులను పూర్తి చేయించాలని, లేకుంటే అధికారులపై తక్షణ చర్యలు తీసకుంటామని హెచ్చరించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని నాలాను ఎప్పటికప్పుడు నీరు పోయేలా శుభ్రంగా ఉంచాలని కోరారు. ఈయన వెంట ఉప కమిషనర్ సుధాంష్, వార్డు కమిటీ సభ్యులు సత్తిరెడ్డి, యాదగిరి, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

గృహిణి అదృశ్యం

జగద్గిరిగుట్ట: ఇంటినుంచి బయటకు వెళ్లిన గృహిణి అదృశ్యమైంది. గుబురుగుట్టకు చెందిన భాస్కర్ భార్య మార్త(35) కొంత కాలంగా మానసిక వ్యాధితో బాధపడుతుండేది. చికిత్స తీసుకుంటుంది. ఈనెల 24న ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగిరాలేదు. బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినా కనిపించకపోవ డంతో భర్త భాస్కర్ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో ఉంది.

మార్త (ఫైల్)

ఇప్పటికైనా పరిష్కారం లభిస్తుందా?

- గాజులరామారంలో చేపట్టిన డ్రైనేజీ పనులు
- ట్రాఫిక్‌కు అంతరాయం.. ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పాతలైన్ స్థానంలో ఎక్కువ సామర్థ్యం ఉన్న పైపులు

తవ్విన డ్రైనేజీ పైపులైన్‌తో వాహనదారుల ఇబ్బందులు

షాపూర్‌నగర్: గాజులరామారం ప్రధాన రహదారిలో భూగర్భ డ్రైనేజీ మరమ్మతుల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని వాహనాదా రులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారిలోని గోరేమియా గల్లీ వద్ద చిన్నపాటి వర్షానికి మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అప్పుడప్పుడు సిబ్బంది తూతూమంత్రంగా మరమ్మ తులు చేపట్టినా సమస్య పునరావృతం కావడంతో ఇళ్ల యజమానులు, వాహనదారులు, ప్రజలు నరకయా తన పడుతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించగా కంటితుడుపు చర్యగా మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకుం టున్నారు. సమస్య మళ్లీ ఉత్పన్నమవు తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేగంగా వెళ్లేవాహనాలతో మురుగునీరు మనుషులపై పడడంతో అసహనానికి గురుతున్నారు. మురుగుకూ పంలోనే నివసించాల్సి వస్తోందని స్థాని కులు వాపోతున్నారు. ఒకపక్క వాహనాల దుమ్ము, దూళి మరోపక్క మురుగునీటితో ముక్కు మూసుకొని జీవనం సాగించాలి వస్తొంది.

పాత పైపులైన్ స్థానంలో కొత్తగా వేస్తున్న పైపులు

ఎట్టకేలకు మరమ్మతులు

ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్య స్థానికులను పట్టిపీడిస్తోంది. చిన్నపాటి వర్షానికే ఈరోడ్డులోని మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లడంతో ప్రధాన రహదారిలో కిలోమీటర్ల వరకు మురుగునీరు పారుతోంది. దీంతో వాహనదారులు, పాదాచారులు ఈ రోడ్డున రావాలంటేనే వెనకడుగు వేస్తున్నారు. ఈ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మరమ్మతుల పనులను ప్రారంభించారు. పాత డ్రైనేజీ పైలపులైన్ స్థానంలో ఎక్కువ సామర్థ్యం ఉన్న పైపులు వేసి మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూప నున్నారు. 10రోజులుగా రోడ్డును తవ్వి పైపులు వేయడంతో వాహన దారులు, పాదాచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వన్‌వే కావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. స్థానిక దుకాణదారులు కాస్త అవస్తలు పడుతున్నారు. పనులు త్వరగా పూర్తిచే యాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

మురుగునీటితో దుర్గంధం

సంవత్సరంలో ఎక్కువ రోజులు మురుగునీరు రోడ్డుపై పారడంతో దుర్గంధంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీ లైనుకు ఆనుకొని మంచినీటి పైపులైను ఉండడంతో తరచూ తాగునీటి పైపులైన్ లీకేజీ అయి మంచినీరు కలుషితం అవుతోంది. దీంతో కొన్ని కాలనీలకు సరఫరా అయ్యే తాగునీరు కలుషి తం అవుతోంది. పలుమార్లు మరమ్మతులు చేపట్టినా ప్రయోజనం లేకపోవడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

\- కె. లాలన్న, ఇంద్రానగర్

అధికారుల నిర్లక్ష్యంతోనే..

ఓవర్‌ఫ్లో అవుతున్న మ్యాన్‌హోల్ సమస్య అధికారుల నిర్లక్ష్యమే. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నామమాత్రంగానే మరమ్మతులు చేసి చేతులు దులుపుకొంటున్నారు. డ్రైనేజీ పైపులైను వ్యాసార్థం చిన్నవి కావడంతోనే తరచూ ఓవర్‌ఫ్లో అవుతోంది. మురుగునీటితో నిత్యం ప్రజలు అవస్తలు పడుతున్నారు. పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.

\- ఎండీ. మెఫిన్, స్థానికుడు

పోచమ్మఆలయ వార్షికోత్సవం

షాపూర్‌నగర్: గాజులరామారం డివిజన్ ఆదర్శనగర్‌లో కొలువై ఉన్న పోచమ్మ ఆలయం 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అమ్మవారికి పూజలు నిర్వహించారు. కాలనీ వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో వార్షికోత్సవం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అమ్మవారి చీరలు వేలంపాడి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ కాలనీవాసులు ఐక్యమత్యంగా ఉంటే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు ఎస్‌వీఎన్. చారి, కార్యదర్శి బాబు, కోశాధికారి రంగయ్య, సలహాదారు శేషారెడ్డి, కాలనీ అధ్యక్షుడు కృష్ణ, సలహాదారు గోపాల్‌రెడ్డి, ట్రెజరర్ గోపాల్, సీహెచ్. బిక్షపతి, భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పోచమ్మతల్లికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్, కమిటీ సభ్యులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

జగద్గిరిగుట్ట: భగత్‌సింగ్‌నగర్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా సోమవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ నాగిరెడ్డి తెలిపారు. అంబేద్కర్ స్టేట్, దుర్గానగర్, చంద్రానగర్, భగత్‌సింగ్‌నగర్‌లలో విద్యుత్ ఉండదని అలాగే చింతల్ 11కేవి మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్ ఉండదని పాత చింతల్, చంద్రానగర్ తదితర ప్రాంతల్లో విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

'నీటి ఎద్దడిని అరికట్టేందుకే బోరు వేశాం'

జగద్గిరిగుట్ట: నీటి సమస్యను పరిష్కరించేందుకే బస్తీలో బోరు వేయిస్తున్నామని కార్పొరేటర్ జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్‌లోని సంజయ్‌పురి కాలనీలో ఆదివారం బోరు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజ సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. నాలుగు రోజులకు ఒకసారి మంచినీటితో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ బోరునీటితో కొంత నీటి సమస్య తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేషం, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌గుప్తా, అరుణ్ రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, కమలాకర్‌రెడ్డి, దమోదర్‌రావు, శ్రీను, బాలు, వార్డు కమిటీ సభ్యులు ఇందిరాగౌడ్, పాపుల్‌గౌడ్ పాల్గొన్నారు.

బోరు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

గుర్తుతెలియని వ్యక్తి మృతి

బోడుప్పల్: ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ వీరారెడ్డినగర్ చౌరస్తాలో ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళుతుండగా ఆకస్మాత్తుగా కింద పడిపోయాడు. దీన్ని గమనించిన చుట్టుపక్కల కాలనీవాసులు 108కు సమాచారం అందించి గాంధీకి తరలించారు. కాగా ఆ వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వర్షం పడితే ఇంతే!

వాజ్‌పేయ్‌నగర్, ప్రసన్ననగర్, బ్యాంక్‌కాలనీలలో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు.. పరిశీలనకే పరిమితమవుతున్న అధికారులు

కురుస్తున్న వర్షంతో కుత్బుల్లాపూర్‌లోని కాలనీలలోని ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదు. సర్కిల్ పరిధిలోని బ్యాంక్ కాలనీ, వాజ్‌పేయ్‌నగర్, ప్రసున్ననగర్‌లలోని కాలనీల్లో వర్షపు నీరు వెల్లడానికి వీళ్లేకుండా ఉండడంతో ఇళ్లలోకి చేరుతోంది. ప్రసున్ననగర్, రామాలయం వెనుక ఉన్న వీధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి వెళ్తున్నారే తప్ప సమస్యకు పరిష్కార మార్గం చూపడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సాయంత్ర కురిసిన వర్షానికి రహదారిలో నడవవాలంటే నరక యాతనగా మారిం ది. బ్యాంకు కాలనీలోని రహదారిపై నీరు నిలువ ఉండడమే కాక ఇళ్లలోకి నీరు చేరింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు నీరు నిలుస్తున్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

- పేట్‌బషీరాబాద్

వాజ్‌పేయ్‌నగర్‌లో ఇళ్లలోకి చేరిన వర్షపునీరు

ప్రసన్ననగర్ రామాలయం వెనుక వీధిలో ఇళ్లలోకి చేరిన నీరు

బ్యాంక్ కాలనీలో ఇళ్ల మధ్యనే వర్షపు నీరు

బ్యాంక్ కాలనీలో నీట మునిగిన కారు

జలమయంగా మారిన జగద్గిరిగుట్ట నుంచి ఐడీపీఎల్‌కు వెళ్లే ప్రధాన రహదారి

భగత్‌సింగ్‌నగర్ చౌరస్తా వర్షపునీటిలో వెళ్తున్న ఆటో, ద్విచక్రవాహనం

కుత్బుల్లాపూర్ వెంకటేశ్వరనగర్‌లో ఏకమైన మురుగు, వర్షపునీరు

- ఫోటోలు: మాచర్ల నాగేశ్వర్‌రావు

హుస్సేన్‌కు మదర్‌థెరిస్సా అవార్డు

రోశయ్య చేతులమీదుగా అవార్డు తీసుకున్న హుస్సేన్, తదితరులు

షాపూర్‌నగర్: మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని ఆదివారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో వివిధ రాంగాల్లో సేవలు అందించిన వారికి మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య మదర్ థెరిస్సా అవార్డులు అందజేసి సత్కరించారు. కుత్బుల్లాపూర్, సూరారానికి చెందిన పీపుల్స్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ హుస్సేన్ ఈ అవార్డు దక్కింది. అవార్డు అందుకున్న అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ ఆస్పత్రి స్థాపించిన 20 సంవత్సరాల కాలంలో మొత్తం 575 ఉచిత హెల్త్‌క్యాంపులు, ఉచిత రక్తదాన శిబిరాలు నిర్వహించామన్నారు. మురివాడల్లోని పేదవాళ్లకు సేవలు అందించే లక్ష్యంతో ఆస్పత్రి స్థాపించిన నాటినుంచి వైద్యసేవలు అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. పేదవారికి సేవలు చేసినందుకుగాను గత సంవత్సరం ఇందిరా ప్రియదర్శిని ఆవార్డు, అంబేద్కర్ సొసైటీ వారు బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డులు ఇచ్చారన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం తనసేవలు గుర్తించి బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డును ఇవ్వడంతో పాటు మదర్ థెరిస్సా ఆవార్డు రావడం గర్వంగా ఉందన్నారు. మదర్ థెరీస్సాను ఆదర్శంగా తీసుకొని మురికివాడల్లోని పేదవారికి వైద్యసేవలు అందిస్తానని హుస్సేన్ తెలిపారు.

బీజేపీలో చేరిన ఐటీ ఉద్యోగులు

కూకట్‌పల్లి: డిజిటల్ ఇండియా పేరుతో కేంద్రం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో మంచి ఫలితాలు వస్తున్నాయని బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు అన్నారు. పార్టీ జిల్లా ఐటీసెల్ కన్వీనర్ సందీప్‌మిశ్రా ఆధ్వర్యంలో ఆదివారం పలువురు ఐటీ ఉద్యోగులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాధవరం కాంతారావు పాల్గొని పార్టీలో చేరిన జె.మురళీధర్, బ్రహ్మేంద్ర, ప్రవీణ్, శరత్‌బాబు, రాము, సురేష్‌కుమార్, సుబ్రమణ్యానికి కండువాలు కప్పి పార్టీ సభ్యత్వం అందజేశారు.

డీసీఎంను ఢీ కొన్న బస్సు

బాలానగర్: వినాయక విగ్రహాన్ని తరలిస్తుండగా ఆర్టీసీ బస్సు డీసీఎంను ఢీ కొట్టిన ఘటనలో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న యూత్ కాంగ్రెస్ నాయకుడు నవీన్‌గౌడ్‌ను కేపీహెచ్‌బీలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు నవీన్‌కు ఎలాంటి ప్రాణ భయం లేదని తెలిపారు.

ORDER OF DISMISSAL

P. Rami Naidu Emp. No.105

Basing on misconduct committed by you as per 20(F) of AP model standing orders /rules applicable to you a charge sheet dated 18.05.2017 was issued and sent to your residential address by registered post acknowledgment due which was returned unacknowledged by you. An enquiry into the charges levelled against you was also conducted by Mr. K V Ramana Enquiry Officer to which you were absent compelling the enquiry officer to conduct the enquiry in ex parte on 14.07.2017. The Enquiry Officer has found you guilty for the habitual absenteeism charged against you. A copy of enquiry report sent you for your comments which was also returned unacknowledged.

A final show cause notice proposing to terminate your service by the way of dismissal was also sent you by registered post acknowledgment due in which you were asked to explain in writing within seven days of the receipt of the notice why you should not be dismissed from the services of the company. The same was returned unacknowledqed by you.

Thus the management has provided you all opportunities to offer your explanation following the principles of natural justice.

The management has also gone through your past records and found that you are very negligent in adhering the rules and have been defying rules of discipline. You have been counselled, advised and warned to mend your ways and not to conduct such or other acts of misconduct which may force the management to take stringent action against you which were unheeded by you.

After review of your case the management has felt that they are no extenuating circumstances to mitigate with the punishment of dismissal against you.

So the management has decided to confirm the punishment of dismissal.

You are here by terminated from the services of the company by the way of dismissal with immediate effect.

You ere requested to approach our accounts department for your full and final settlement between 11 AM to 3 PM on any working day of the company.

G. Chandrasekhar, Director
NEOSPARK Drugs and Chemicals Private Limited
Factory: Unit-II, Plot No.64/B, Phase-I, IDA, Jeedimetla, Hyderabad - 500 055

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
పున్నారావు : 9985921366

నేటి నుంచి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కూకట్‌పల్లి: నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కలను సోమవారం నుంచి పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. సోమవారం బాలానగర్ డివిజన్, మంగళవారం బోయిన్‌పల్లి డివిజన్, బుధవారం అల్లాపూర్, గురువారం బోయిన్‌పల్లి, శుక్రవారం బాలానగర్, శనివారం ఫతేనగర్, ఆదివారం కేపీహెచ్‌బీకాలనీ, సోమవారం బేగంపేట డివిజన్లలో ఎమ్మెల్యే పర్యటించి చెక్కులను అందజేయనున్నారు.

నాలా ఆక్రమణల తొలగింపు జరిగేనా?

- భారీ వర్షాలకు జలమయమవుతున్న కుత్బుల్లాపూర్‌లోని లోతట్టు ప్రాంతాలు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతర్

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో నాలా ఆక్రమణల తొలగింపు తంతుగా మారింది. నాలా ఆక్రమణలను తొలగించాలని జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నా వాటిని అమలు చేయడంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. భారీ వర్షాలుపడి ఇళ్లల్లోకి నీరు చేరి లోతట్టు ప్రాంత ప్రజలు రాత్రంతా జాగారం చేసినప్పుడు మాత్ర మే సర్కిల్ అధికారులకు నాలా ఆక్రమణలు గుర్తుకొస్తాయి. ఆ తర్వాత వాటి జోలికి పోయిన దాఖలాలు కూడా కనిపించవు. రెండు సంవత్సరాలుగా కుత్బుల్లాపూర్ ప్రాంతంలోని పలు బస్తీల ప్రజలు భారీ వర్షాల భారీన పడి తీవ్ర ఇక్కట్లకు గురయ్యా రు. గతంలో చెరువులు, కుంటలు నిండి వరద నీరు నాలాల గుండా లోతట్టు ప్రాంతాల్లోకి ప్రవహించ డంతో ప్రజలు పడరాని కష్టాలు పడ్డారు. చింతల్, షాపూర్‌నగర్, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల, సుభాష్‌నగర్, వెంకటేశ్వరనగర్, గణేష్‌నగర్, జీడిమెట్ల మీనాక్షి, వెన్నెలగడ్డ, గాయత్రినగర్, శ్రీనివాస్‌నగర్, మారుతీనగర్, భగత్‌సింగ్‌నగర్, గాజులరామారం, ప్రకాశం పంతులునగర్ ప్రాంతాల్లో నాలా ఆక్రమణలు ఉన్నా యని గుర్తించిన టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆనివేదికను జీహెచ్‌ఎంసికి సమర్పించారు. దాదాపు 256 ఆక్రణలు ఉన్నట్టుగా గుర్తించిన అధికారులు వాటిని తొలగించడానికి గతంలో ప్రణాళిక కూడా సిద్ధం చేసి ఆ తర్వాత బుట్టదాఖలు చేయడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా గాజులరామారం చిత్తారమ్మ ఆలయం సమీపంలో కొనసాగుతున్న నాలా ఆక్రమణలను అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనేది ప్రశ్నార్ధకరం. సుభాష్‌నగర్ నాలాపై నిర్మించిన నిర్మాణాలను తొలగించడంలోనూ, గణేష్‌నగర్, మారుతీనగర్ ప్రాంతాల్లో నాలాలను ఆక్రమించి కొందరు బిల్డర్లు నిర్మించిన బడా భవనాల జోలికి అధికారులు పోకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆక్రమణలకు గురైన సుభాష్‌నగర్ నాలా

అవినీతి మయంగా టౌన్‌ప్లానింగ్ విభాగం

కుత్బుల్లాపూర్, గాజులరామారం టౌన్‌ప్లానింగ్ విభాగాలు అవినీతిమయంగా మారాయి. కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే పాతుకుపోయిన కొందరు అధికారులు నాలా ఆక్రమణలను ప్రోత్సహిస్తున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయ వత్తిళ్లకు లొంగుతున్న వీరు, అందిన కాడికి దండుకుని చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. చింతల్ మెయిన్ రోడ్డుపైన నాలా కబ్జాచేసి నిర్మాణాలు సాగిస్తున్నా, మారుతీనగర్‌లో ఓబిల్డర్ గతంలో కూల్చివేసిన నిర్మాణాలను తిరిగి నిర్మించినా అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా సుభాష్‌నగర్ నాలాపై సాగుతున్న నిర్మాణాలు, పరికి చెరువులో నిర్మిస్తున్న నిర్మాణాలపై పెదవి విప్పడం లేదు. నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి తన కింద పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది చేస్తున్న అవినీతి కార్యక్రమాలను పట్టించుకోక పోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఫాక్స్‌సాగర్‌లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా వాటిని తొలగించడానికి ఏమాత్రం ముందుకు సాగడం లేదు. పేట్‌బషీరాబాద్ ప్రాంతంలోను కొందరు బిల్డర్లు నాలా ఆక్రమణలకు పాల్పడుతున్నా అధికారులు మాత్రం వాటిని చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇదే విధంగా నాలా ఆక్రమణలు కొనసాగితే భారీ వర్షాలతో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలా ఆక్రమణలను తొలగించి వరదనీరు సాఫీగా పోయేలా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది.

నాలా ఆక్రమణలపై చర్యలు తీసుకుంటాం

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో నాలా ఆక్రమణలపై త్వరలో చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే నాలా రిపోర్డును జీహెచ్‌ఎంసీకి సమర్పించాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం. ఫాక్స్‌సాగర్‌లో సాగుతున్న నిర్మాణాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి తొలగిస్తాం.

- సుధాంష్, కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ

ఇంట్లో చోరీకి యత్నం

- అప్రమత్తమైన యజమాని
- దొంగను పోలీసులకు అప్పగింత
- ఫోన్‌చేసినా స్పందించని 100 నెంబర్

బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఎస్‌ఐ సైదిరెడ్డి, ఇన్‌సెట్‌లో చోరీకి వచ్చి దొంగ

జీడిమెట్ల: జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్‌ఆర్‌నాయక్‌నగర్‌లో ఆదివారం తెల్లవారుజామున మూడున్నర గంటల ప్రాంతంలో ఇద్దరు దొంగలు ఓ ఇంట్లో చోరీకి యత్నించారు. ఇంటియజమాని అప్రమత్తమై దొంగను పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించారు. మరో దొంగ పారిపోయాడు. వీరిద్దరు మహారాష్ట్రకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. దొంగల రాకతో ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధ దంపతులు దొంగలు వచ్చారని సైబరాబాద్ 100నెంబర్‌కు పదిసార్లు ఫోన్‌చేసినా ఎత్తకపోవడంపై ఇంటి యజమాని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్‌ఆర్‌నాయక్‌నగర్‌లోని ప్లాట్‌నెంబర్ 101లో ఎయిర్‌ఫోర్స్‌లో టెక్నికల్ డిపార్టుమెంట్‌లో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన కె.లక్ష్మీనారాయణ, అతడి భార్య సీతా నివాసముంటున్నారు. ఆదివారం తెల్లవారుజామున 3.30గంటల ప్రాంతంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వీరి ఇంటి తలుపు కొట్టారు. లక్ష్మీనారాయణ తలుపు తీయడంతో అగంతకులు బలవంతంగా లోపలికి చొరబడడానికి యత్నించారు. వారిని బయటకు నెట్టి లక్ష్మీనారాయణ ఇంటిగడియపెట్టాడు. అయినా అగంతకులు వదలకుండా వెనుక తలుపును తెరవడానికి యత్నించడంతో వృద్ధ దంపతులు కేకలు పెట్టారు. చుట్టు పక్కన వారికి ఫోన్‌చేసి దొంగలు వచ్చారని చెప్పడంతో స్థానికులు వచ్చి ఒకరిని పట్టుకున్నారు. మరో వ్యక్తి పరారయ్యాడు. దొరికిన వ్యక్తిని చితకబాధి జీడిమెట్ల పోలీసులకు అప్పగించారు. దొంగ పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తుండడంతో అతడిని ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'టీడీపీ దిమ్మెను తొలగించడం హేయనీయం'

ధర్నా చేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు

కేపీ హెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని టెంపుల్ బస్టాపు వద్ద ఉన్న టీడీపీ దిమ్మెను తొలగించడం హేయమైన చర్య అని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పార్టీ దిమ్మెను తొలగించిన విషయం తెలుసుకున్న కార్పొరేటర్, నాయకులు, కార్యకర్తలతో ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకు దిగారు. టెంపుల్ బస్టాపు ప్రాంగణంలో టీడీపీ ధర్నాతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. దిమ్మె తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పార్టీ దిమ్మెను తొలగించిన చోటనే 24 గంటల్లో దిమ్మె నిర్మించి పార్టీ జెండాను ఎగురవేస్తామని సవాలు విసిరారు. పార్టీని ఢీకొనలేక అర్ధరాత్రి పార్టీ దిమ్మెను తొలగించడం సిగ్గుచేటన్నారు. కేపీహెచ్‌బీ పీఎస్ సీఐ కుషాల్కర్ ఘటనా స్థలానికి చేరుకోని పరిస్థితిని సమీక్షించారు.

నేడు కేపీహెచ్‌బీకి రేవంత్‌రెడ్డి రాక..

తేదేపా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి సోమవారం కేపీహెచ్‌బీ కాలనీకి వస్తున్నట్టు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. టెంపుల్ బస్టాపు ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తులు తెదేపా జెండా దిమ్మెను కూల్చిన స్థానంలో దిమ్మెను నిర్మించి, జెండాను ఆవిష్కరించే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా వస్తున్నట్టు పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు జరిగే కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పూజలందుకొంటున్న గణనాథుడు

జోన్ బృందం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. వాడవాడలా మండపాలల్లో గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహస్తున్నారు. ఏ వీధిలో చూసినా గణపతి పాటలు వినిపిస్తున్నాయి. ఆయా కాలనీలలోని ప్రజలు, వినాయకుల వద్ద పూజలు నిర్వహించి ప్రసాదాలు పంచిపెడుతున్నారు.

గాజులరామారం డివిజన్ ఎన్‌టీఆర్‌నగర్‌లో గణేశుడిని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ దర్శించుకున్నారు. బస్తీవాసులు ఆయనకు శాలువాతో సన్మానించారు. ఈయన వెంట బస్తీవాసులు దత్తు, నర్శింహ, వెంకటేష్, మహేష్, పద్మ, స్వరూప, సాయిప్రతాప్ ఉన్నారు.

చంద్రానగర్‌లో బాలాజీ రెసిడెన్సీలో పూజల్లో పాల్గొన్న భక్తులు

కుత్బుల్లాపూర్‌లో పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కేఎం గౌరిష్

రంగారెడ్డినగర్ పంచశీలకాలనీలో అన్నదానంలో పాల్గొన్న గాంధీనగర్ ఆర్య లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, పారిశ్రామిక వేత్తలు కరుణాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కిశోర్‌బాబు, పోలీస్ సిబ్బంది

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi
మీ ప్రాంతంలోని సమస్యలను
ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలపొచ్చు

బేగంపేట -	9985411082
అమీర్‌పేట -	9393482469
పద్మారావునగర్-	9291347147
సనత్‌నగర్-	9866305718
రాంగోపాల్‌పేట-	9000532942

లోకల్ గైడ్

● బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో పూజలు

ఉదయం 5 గంటల నుంచి 6.30 గంటల వరకు ఎల్లమ్మ అమ్మ వారి నిజరూప దర్శనం. అభిషేకం, అలంకారం, బాలభోగం, నీరాజము, 6.30 గంటల నుండి 8.15 వరకు స్వర్ణపుష్పార్చన. 6.30 గంటల నుండి 8.30 వరకు అతిశీఘ్ర దర్శనం. ఉదయం 7.30 గంటలకు కుంకుమార్చన, బోణం, ఒడి బియ్యం. ఉదయం 9 గంటలకు నిత్యహోమం, 10 గంటలకు ఆది, మంగళ వారాలు మినహా నిత్య కళ్యాణం. 9 గంటలకు విశేష చండీహోమం, ప్రతీ పౌర్ణమికి సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి ప్రత్యేక పంచహారతులు, ఆది, మంగళ వారాల్లో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంట ల వరకు అమ్మవారికి మహానివేదన, సాయంత్రం 5.30 గంట లకు అమ్మవారికి వాహనసేవ, ప్రతి ఆది, మంగళవారాల్లో మాత్రమే. ప్రతి సోమ, బుధ, గురు, శనివారాల్లో సాయంత్రం 5.30 గంటలకు తిరువీధి సేవ, ప్రతి ఉదయం 7.30 గంటలకు సా యంకాల అవసర నివేదన, నీరాజనం, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, రాత్రి 8.30 గంటలకు పవళింపు సేవ, దేవాలయ ద్వారా బంధనం.

● శ్రీ కట్టమైసమ్మ మహాలక్ష్మి దేవాలయంలో

ఉదయం 6 గంటలకు సుప్రభాతం..
ఉదయం 7 నుంచి 7.30 వరకు అభిషేకం..
ఉదయం 8 నుంచి 8.15 వరకు బాల భాగం..
ఉదయం 8.15 నుంచి మధ్యాహ్నం 1 వరకు అర్చనలు.. సర్వదర్శనం..
మధ్యాహ్నం 1.15 నుంచి 1.30 వరకు మహానివేధన..
సాయంత్రం 5 నుంచి 5.30 వరకు అర్జిత సేవలు...
సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 వరకు

సర్వదర్శనం.. అర్చనలు..

రాత్రి 8.45 నుంచి 9 వరకు మంగళ హారతి.. పవళింపు సేవ...
సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో

సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో ఉదయం 6గంటలకు ఆంజ నేయస్వామి వారికి అభిషేకం, సింధూర, ఆకుపూజ, విశేషార్చనలు, దుర్గామాతకు ఉదయం 6గంటల నుంచి అభిషేకాలు, అలంకరణ, విశేష కుంకుమార్చణ, మధ్యాహ్నం 3గంటలకు రాహుకాల పూజలు.

● సోమవారం

హనుమాన్ దేవాలయంలో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు స్వామివారికి సామూహిక అభిషేకం, 11గంటలకు విశేష అలంకరణ, మహా నివేదన హారతి, సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు అర్చనా కార్యక్రమం,.

● మంగళవారం

హనుమాన్ దేవాలయంలో ఉదయం 6 గంటలకు అభిషేకం, మూల విరాట్ మధ్యాహ్నం 3 గంటలకు రాహుకేతువుల విశేష పూజలు.

● బుధవారం

ఉదయం హనుమాన్ దేవాలయంలో 5 గంటల నుంచి 6 గంటల వరకు గణపతి హోమం నిర్వహిస్తారు.

ప్రతిరోజు ఉదయం 5గంటలకు సుప్రభాతసేవ, 6 గంటలకు అభిషేకం, అష్టాభిషేకం, గంధం, విభూతి కనకాభిషేకం, 7 గంటలకు మహాహారతి, 8గంటలకు నిత్యార్చనలు, ఉదయం 11.30 గంటలకు మహా నైవేధ్యం.

● గురువారం

ఉదయం 6 గంటలకు కాగడ హారతి, 7 గంటల నుంచి అభిషేక పంచామృత, అలంకరణ, అష్టోత్తరం, మహా హారతి కీర్తిప్రసాదం, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6.30 గంటల నుంచి ధూపహారతి,సేజ హారతి 9 గంటల వరకు.

● శుక్రవారం

ఉదయం 6 గంటలకు అమ్మవారికి కుంకుమార్చనలు, 7 గంటలకు పూజలు, 10.30 గంటలకు రాహుకేతువుల పూజ, మధ్యాహ్నం అభిషేకం, సింధూర పూజ, తమలపాకుల పూజ, అష్టోత్తరం

● శనివారం

ఉదయం 6 గంటల నుంచి దీపారాధన, సుప్రభాత సేవ, సహస్రనామార్చన, బాలభోగం, అర్చనలు.

బేగంపేట పోలీస్, విభాగాల అధికారుల నెంబర్లు

● ఏసీపీ .. రంగారావు...	.9490616418
● సీఐ.. జగన్	9490616419
● డీఐ ... బలరాం రెడ్డి..	9490616420
● అడ్మిన్ ఎస్సై.. నాగరాజు .	9490616850

వర్షానికి రోడ్లన్నీ ఛిద్రం

● కొట్టుకుపోయిన ప్రధాన రహదార్లు ● అంతర్గత రోడ్లు, లింకు రోడ్లదీ అదే దుస్థితి ● వాహనదారులు, ప్రజల అవస్థలు

సనత్‌నగర్: మూడు రోజులుగా నగరంలో కురుస్తున్న భారీ వర్షానికి ప్రధాన రహదారులతో పాటు కాలనీలు, బస్తీలలో, లింకు రోడ్లకు కంకర తేలి గతుకుల మయంగా మారాయి.

మరికొన్ని ప్రాంతాలలో రహదారులే కొట్టుకుపోయాయి. పలుచోట్ల నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వేసిన బీటీ రోడ్ల తారు కొట్టుకుపోయింది. ప్రధానంగా నియోజకవర్గంలోని అమీర్‌పేట, బీకేగూడ, సనత్‌నగర్, ఎస్‌ఆర్‌నగర్, మైత్రివనం, బేగంపేట, పాటిగడ్డ, ప్రకాష్‌నగర్, మ్యారిగోల్డ్, సైంటిఫిక్ కాలనీలలో రోడ్లు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. ఇక ఎర్రగడ్డ, అమీర్‌పేట ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. సనత్‌నగర్ డివిజన్ లోని బీకేగూడ, నిమ్‌కార్ నగర్ రోడ్లు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. దీంతో ప్రయాణీకులు తమ ప్రాణాలను అరచేతిలోపెట్టుకుని వాహనాలపై ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. రహదారిపై ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థితి. దీంతో ఎక్కడికక్కడే గంటల కొద్ది ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. గుంతలలో పడ్డ ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

ఈ వర్షం మరికొద్ది రోజులు ఉంటుందని వాతావరణ శాఖ వారు తెలపడంతో వాహనదారులు, స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు.

బీకేగూడలో కంకర తేలిన రహదారి- ఎక్కడికక్కడే మట్టికుప్పలు

మైత్రివనం రహదారిపై నిలిచిన మురుగు - మ్యారిగోల్డ్ ఎదురుగా కొట్టుకుపోయిన రహదారి

సైంటిఫిక్ కాలనీలో గతుకుల రోడ్డు

సనత్‌నగర్ పారిశ్రామికవాడ పార్క్ ముందు..

బడ్జెట్‌కు అనుగుణంగా ప్యాకేజీలు : అమిత్ అగర్వాల్

రాంగోపాల్‌పేట్ : దేశంలో కానీ విదేశాలలో కానీ ఎక్కడకు వెళ్ళాలనుకున్నా సరే బడ్జెట్‌కు అనుగుణంగా కస్టమైజ్ చేసి ప్యాకేజీలు అందిస్తామని ట్రిప్ ఫ్యాక్టరీ సీఈవో అమిత్ అగర్వాల్ అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ ప్యారడైజ్ వద్ద దేశంలోనే రెండో ఆఫ్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులకు అత్యుత్తమ హాలిడే అనుభవాలు అందించాలనే లక్ష్యంతో ట్రిప్ ఫ్యాక్టరీ హైదరాబాద్‌లో మొట్టమొదటి స్టోర్‌ను ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా రాబోయే ఐదేళ్ళలో 1000కు పైగా ఫ్రాంఛైజీ స్టోర్స్‌ను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిప్ ఫ్యాక్టరీ ఫౌండర్ వినయ్ గుప్తా, ఫ్రాంఛైజీ యజమాని సందీప్ జోషి తదితరులు పాల్గొన్నారు.

లోగోను ఆవిష్కరిస్తున్న అమిత్ అగర్వాల్, వినయ్ గుప్తా, సందీప్ జోషి

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు(కి. రూపాయలలో)

ఎర్రగడ్డ: టమాట 43, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 25, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 30, క్యాప్సికం 37, పచ్చ కాకరకాయ 18, తెల్ల కాకర 13, పందిరి బీర 21, బీర 15, క్యాబేజి 15, క్యారెట్ 40, దొండకాయ 13...26, బీన్స్ 33, గింజ చిక్కుడు 43, చిక్కుడు 23, గోకరకాయ 21, కీర 13, దోసకాయ 18, బీట్‌రూట్ 23, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 14, చామగడ్డ 25, కందగడ్డ 18, కాలీఫ్లవర్ 13, సొరకాయ 13, పొట్లకాయ 13, అల్లం కోహిర్ (పావు కిలో)15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

గణపతి సన్నిధిలో..

ఆదిత్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్న భక్తులు

మోడల్ కాలనీలో వినాయకుడి సన్నిధిలో నృత్యం చేస్తున్న లోహిత

నర్తకి కుమారి లోహితను సన్మానిస్తున్న సారిపల్లి కొండల్‌రావు, బుచ్చిబాబు, జేఎస్‌టీ సాయిలు

నవరాత్రుల వైభోగం

- వాడవాడలా కొలువు దీరిన గణనాథులు
- భక్తులతో కిటకిటలాడిన మండపాలు
- చిన్నారుల ఆటాపాటలతో సందడి

సనత్‌నగర్: వినాయక నవరాత్రులు మూడో రోజు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం సనత్‌నగర్ డివిజన్‌లోని లింగయ్యనగర్‌లో వీసీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతికి ఛైర్మన్ వీఎస్‌రావు పూజలు నిర్వహించారు. జెక్ కాలనీలోని బృందావనం అపార్ట్‌మెంట్స్‌లో మట్టి గణపతిని ఏర్పాటు చేసి మహిళలు పూజలు నిర్వహించారు. దాసారం బస్తీలో శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి కార్పొరేటర్ శేషుకుమారి పూజలు నిర్వహించారు.

ఆదిత్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ వినాయక పూజలో వివిధ కాలనీలు, బస్తీలలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

● బేగంపేట డివిజన్‌లోని మోడల్ కాలనీలో నివాసితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం రాత్రి సాంస్కృతిక భవనంలో కుమారి లోహిత చేసిన నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. కాలనీ అధ్యక్షుడు సారిపల్లి కొండల్‌రావు, బుచ్చిబాబు, జేఎస్‌టీ సాయిలు లోహితను సన్మానించారు.

జెక్ కాలనీ బృందావనం అపార్ట్‌మెంట్‌లో మట్టి వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

● అమీర్‌పేట డివిజన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు.

జైబోలో గణేష్ మహారాజ్‌కి... గణపతి బొప్పా మోరియా.. ఆద లడ్డూ చోరియా అనే నినాదాలతో వాడలు, వీధులు దద్దరిల్లాయి. కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను ఆటాపాటలు, డ్యాన్సులతో నిమజ్జనానికి తరలించడం కనిపించింది. బల్కంపేటలోని బీజేఆర్‌నగర్‌లో నివాసితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో దళిత సంఘం అధ్యక్షులు జ్ఞానేశ్వర్, రామేశ్వరం రమేశ్, హనుమంతరావు, మోత్కుపల్లి రమేశ్, గోవిందరాజులు పూజలు చేశారు.

దాసారం బస్తీలో గణపతి సన్నిధిలో కార్పొరేటర్ శేషుకుమారి- వీసీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వీఎస్ రావు ఆధ్వర్యంలో..

మోతీలాల్ నెహ్రూనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేశుడి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి- బీజేఆర్‌నగర్‌లో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో జరిగిన పూజలో పాల్గొన్న భక్తులు

లోకల్ గైడ్

● శ్రీ కట్టమైసమ్మ మహాలక్ష్మి దేవాలయంలో పూజలు

ఉదయం 6 గంటలకు సుప్రభాతం,ఉదయం 7 నుంచి 7.30 వరకు అభిషేకం, ఉదయం 8 నుంచి 8.15 వరకు బాలభాగం..ఉదయం 8.15 నుంచి మధ్యాహ్నం 1 వరకు అర్చనలు.. సర్వదర్శనం..మధ్యాహ్నం 1.15 నుంచి 1.30 వరకు మహానివేధన.. సాయంత్రం 5 నుంచి 5.30 వరకు అర్జిత సేవలు...సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 వరకు

సర్వదర్శనం.. అర్చనలు..

రాత్రి 8.45 నుంచి 9 వరకు మంగళ హారతి.. పవళింపు సేవ...

సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో ఉదయం 6గంటలకు ఆంజనేయస్వామి వారికి అభిషేకం, సింధూర, ఆకుపూజ, విశేషార్చనలు, దుర్గామాతకు ఉదయం 6గంటల నుంచి అభిషేకాలు, అలంకరణ, కుంకుమార్చణ.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
అశోక్ : 9985401223

పద్మారావునగర్‌లోని స్కై ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలలో రోడ్డు పక్కన పేదలకు మహిళలకు, అనాధలకు 91వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వై.సంజీవకుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని, సభ్యులు లక్ష్మీప్రసన్న, రాజశేఖర్, అరుణ్‌కుమార్, సర్వేష్‌కుమార్,వి.రాజు,ధనిష్, లక్ష్మి పాల్గొన్నారు.

- పద్మారావునగర్

డ్రైనేజీ పైపులు తెప్పించారు.. పనులు మరిచారు..

● పగిలిపోతున్న పైపులు.. ● పట్టించుకోని అధికారులు...

అమీర్‌పేట: డివిజన్‌లోని బీజేఆర్‌నగర్ కమ్యూనిటీ హాలు ఏరియా ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను చక్కదిద్దేందుకు సంవత్సరం క్రితం టెండర్లు పిలిచి నిధులు మంజూరు చేసిన అధికారులు పనులను ప్రారంభించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. దీంతో ఇక్కడ నిత్యం డ్రైనేజీ సమస్య ఉత్పన్నమవుతోందని కాలనీవాసులు వాపోతున్నారు. మురుగు రహిత డివిజన్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి తలసాని చెబుతున్నప్పటికీ అధికారులు మాత్రం ఆచరించడం లేదు. దీంతో సంవత్సరాల తరబడి డ్రైనేజీ పైపుల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇక్కడి కమ్యూనిటీహాలు భవనం ముందు నిల్వ చేసిన డ్రైనేజీ పైపులు, కొన్ని అపహరణకు గురవుతుండగా, మరికొన్ని పగిలిపోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఈ విషయమై ఎస్సార్‌నగర్ వాటర్‌వర్క్స్ మేనేజర్ శృతిని వివరణ కోరగా, ఈ ప్రాంతం ఫతేనగర్ సెక్షన్ పరిధిలో ఉందని, ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున పనులు చేయడం కష్టమవుతుందన్నారు.

బీజేఆర్ కమ్యూనిటీహాలు వద్ద వృథాగా పడి ఉన్న డ్రైనేజీ పైపులు

సంవత్సరం దాటిపోతున్నా పనులను ప్రారంభించడం లేదు...

బీజేఆర్‌నగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం పనుల కోసం సంవత్సరం క్రితం శంకుస్థాపనలు చేసి పనులు చేయడం మరిచారు. డ్రైనేజీ నిర్మాణం కోసం తీసుకువచ్చిన పైపులు కమ్యూనిటీహాలు ముందు వృథాగా పడి ఉన్నాయి. వెంటనే ఇక్కడి డ్రైనేజీ పనులను ప్రారంభించాలి.

- రామేశ్వరం రమేశ్

నిత్యం డ్రైనేజీలు పొంగుతున్నాయి...

బీజేఆర్‌నగర్‌లో వారంలో నాలుగు రోజుల పాటు డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో అప్పుడప్పుడు మంచినీరు కూడా కలుషితమవుతోంది. నిర్మాణాల కోసం తెచ్చిన పైపులు వృథాగా పడి ఉంటున్నాయి. మరికొన్ని పగిలిపోతున్నా పట్టించుకోవడం లేదు. ఈ విషయమై వాటర్‌వర్క్స్ అధికారులకు విన్నవిస్తే కాలయాపన చేస్తున్నారు. వెంటనే పైప్‌లైన్ పనులను ప్రారంభించాలి.

- ఎం.శివ, బీజేఆర్‌నగర్

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

● మంత్రి తలసాని

పోటీలు ప్రారంభించి క్రికెట్ ఆడుతున్న మంత్రి తలసాని

అమీర్‌పేట: క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక ధారుడ్యానికి ఎంతగానో ఉపకరిస్తాయని పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం బాలాజీ రాజస్థాన్ మండలి, మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో అమీర్‌పేటలోని జీహెచ్‌ఎంసీ ప్లేగ్రౌండ్‌లో క్రికెట్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలను స్థానిక కార్పొరేటర్ శేషుకుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లేగ్రౌండ్‌లో కొద్దిసేపు క్రికెట్ ఆడి ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. చదువుతో పాటు ఆటపాటల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. నిత్యం పుస్తకాలతో పోటీలుపడే విద్యార్థులు ఉద్యోగం, వ్యాపారంలో బిజీగా ఉండే యువత, వ్యాపారులు ఈ ఆటల ద్వారా మానసికోల్లాసాన్ని పొందవచ్చున్నారు. ప్రతీ సంవత్సరం గణేష్ నవరాత్రులకు ఈ పోటీలను ఏర్పాటుచేయడం అభినందనీయ మన్నారు. బాలాజీ రాజస్థాన్ మండలి మహిళల్లో ఆటలపై ఉన్న ఉత్సాహం తనను మంత్రముగ్దుడ్ని చేసిందన్నారు. జాతీయ క్రీడలైన క్రికెట్, బ్యాడ్మింటన్‌లో రాణించేవారికి ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అనంతరం పలువురు బాలాజీ రాజస్థాన్ మండలి నిర్వాహకులను శాలువా కప్పి సన్మానించారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గులాబ్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో సంఘం అధ్యక్షులు దిలీప్‌జాజు, ఉపాధ్యక్షులు వాసుదేవ్ కోబ్రా, పవన్ లోహియా, కార్యదర్శి శ్రీకాంత్ బక్కడ్, ట్రెజరర్ సుమంత్‌కుమార్ కుబల్లి, మహిళా అధ్యక్షురాలు మంజు జీకేతన్, సెక్రటరీ శైలజ పుకద్ర, ట్రెజరర్ సరితాముందాడ్‌తో పాటు టీఆర్ఎస్ నాయకులు అశోక్‌యాదవ్, వనం శ్రీనివాస్, జోగిందర్‌సింగ్, సత్యనారాయణయాదవ్, శ్రీనివాస్ యాదవ్, నరేందర్‌రెడ్డి, పొడుగు శ్రీనివాస్, పాల్గొన్నారు.

టీటీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా దుర్గయ్య

దుర్గయ్యను అభినందిస్తున్నరాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కూన వెంకటేష్‌గౌడ్

బేగంపేట: తెలంగాణలో బీసీలు టీడీపీ వెంటే ఉన్నారని, రానున్న రోజుల్లో పార్టీని మరింతగా బీసీలకు చేరువ చేసేందుకు కృషి చేస్తానని టీటీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన ఎం.దుర్గయ్య అన్నారు. బేగంపేటలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీటీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నూతనంగా నియమితులైన దుర్గయ్యను పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కూన వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావంతో ప్రతిఒక్కరూ పని చేయాలని, పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.నర్సింగ్ రావు, కనకయ్య, రత్నం, శ్రీకాంత్ గౌడ్, సుందర్, శ్యామ్, రాందాసు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
localguide

ఉజ్జయిని మహంకాళి ఆలయంలో పూజలు

ప్రతినిత్యం (సోమ, బుధ, గురు, శని వారాల్లో)
ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు అభిషేకం,6 గంటల నుంచి 11.30 వరకు అర్చనలు, మధ్యాహ్నం 12 గంటల వరకు షోడషోపచార పూజ, హారతి, మహానివేదన, ద్వారబంధనం.
సాయంత్రం 4 నుంచి 5.30 గవ. వరకు అర్చనలు. సా. 5.30 నుంచి 6.30వరకు సంధ్యాహారతులు. సా. 6.30 నుండి రాత్రి 8.30 నిమిషాల వరకు అర్చనలు.
రాత్రి 8గం. అమ్మవారి పవళింపు సేవ (అద్దాల మండపంలో)

శుక్రవారం
ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు నిజ అభిషేకం.
ఉదయం 6 గంటల నుంచి మ. 12.30 వరకు అర్చనలు.

మధ్యాహ్నం
12.30 నుంచి 1.30 వరకు షోడషోపచార పూజ, ద్వారబంందనం.
సాయంత్రం 5.30 నుంచి 6.30 వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 వరకు అర్చనలు.

రాత్రి
8 గంటలకు అమ్మవారి పవళింపు సేవ(అద్దాల మండపంలో)
రాత్రి 9.30 నుంచి రాత్రి 10 గంటలవరకు షోడషోపచార పూజ, హారతి,మంత్రపుష్పం,అవదారాయలు,పవళింపుసేవ,ద్వారబంధనం.

మంగళ వారం, ఆదివారం
ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు అభిషేకం.
ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అర్చనలు.
మ.1నుంచి 1.30 వరకు షోడషోపచార పూజ, ద్వార బందనం.
సాయంత్రం 4 గంటల నుంచి 5.30 నిమిషాల వరకు అర్చనలు.
సాయత్రం 5.30 నిమిషాల నుంచి 6.30 వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30వరకు అర్చనలు
రాత్రి 8 గంటలకుఅమ్మవారి పవళింపుసేవ (అద్దాల మండపంలో)
రాత్రి 8 నుంచి 9 గంటల వరకు షోడషోపచారపూజలు, హారతి, మంత్రపుష్పం అవదారాయాలు, పవళింపు సేవ, ద్వారభందనం.

దసరా పోస్టర్లను ఆవిష్కరించడం పూర్వజన్మ సుకృతం

● అత్తెల్లి అరుణశ్రీనివాస్‌గౌడ్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్, ఈవో, సభ్యులు

రాంగోపాల్‌పేట్ : సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో జరిగే శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించడం పూర్వజన్మ సుకృతమని రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఈవో అన్నపూర్ణ, ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి నవరాత్రి మహోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు బతుకమ్మ ఆడేందుకు ఇబ్బందులు కలగకుండా వీధి వీధినా ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేయడమైందని అన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఎస్.అన్నపూర్ణ మాట్లాడుతూ నవరాత్రులను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం ధర్మకర్తల మండలి సభ్యుడు పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయంలో ఏర్పాటుచేసిన తులాభారం సేవ ద్వారా భక్తులు తమ మొక్కులను తీర్చుకోవచ్చని, అలాగే నవరాత్రుల సందర్భంగా 9 రోజుల పాటు నిర్వహించే చండీహోమంలో భక్తులు పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. ధర్మకర్తల మండలి సభ్యులు మనాల పద్మశ్రీ, కొండాపురం మహేష్‌యాదవ్, బచ్చు మహేష్, రామమోహన్ యాదవ్, జగదీష్‌ప్రసాద్‌వర్మ, శ్రీనివాస్‌గౌడ్, భోస్లే పాటిల్, ఆనంద్, ప్రేమ్‌చౌదరి, రాజేందర్, చిత్తాపూర్ ఝాన్సీ, పిల్లి శ్రీనివాసరావు, రామతీర్థ శర్మలు పాల్గొన్నారు.

గాంధీనగర్ కాలనీ అసోసియేషన్ ఎన్నికలపై ప్రచారం

పద్మారావునగర్ : బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని గాంధీనగర్ కాలనీ అసోసియేషన్‌కు సెప్టెంబర్ 17న ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికలు నిర్వహిస్తున్నామని, కాలనీవాసులు ఈ ఎన్నికలలో స్వతంత్రంగా పోటీచేయవచ్చని, స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఎన్నికల నిర్వహణ అధికారులైన బి.రాంబాబు, జి.శంకర్‌రావు, జి.హన్మంతరావులతో కలిసి కాలనీ యువకులు ఆదివారం ఇంటింటికీ తిరిగి ఎన్నికల నోటిఫికేషన్ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కాలనీపెద్దలు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ కాలనీకి ఎన్నికలు నిర్వహించాలని ఇటీవల కోర్టు ఆదేశాలు జారీచేసిందని, ఈ మేరకు 15రోజులలో అకౌంట్స్ వివరాలను తమకు అందిస్తామని పూర్వ కమిటీ తెలిపిందని అన్నారు. 32నెలలుగా కాలనీఅసోసియేషన్‌కు కమిటీ లేకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయిందని, కోర్టు ఆదేశాలతో తామందరం కలిసి సేవాభావంతో పనిచేసే నూతన కమిటీని ఎన్నుకోవడానికి కాలనీలోని ప్రతిఒక్కరినికలిసి ఆహ్వానిస్తున్నామని అన్నారు. సమావేశంలో చందర్ యాదవ్, డా.హన్మంతరావు, డా.ప్రకాష్, మురళి, మోహన్‌బాబు, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

వినాయక చవితి శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ బౌద్ధనగర్ డివిజన్ కోశాధికారి గంగాపురం ఆంజనేయులుగౌడ్.

- బౌద్ధనగర్

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi

మీ ప్రాంతంలోని సమస్యలను ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలపాచ్చు

సికింద్రాబాద్ 99854 11024, బోయిన్ పల్లి 8179335234
మారేడ్‌పల్లి 90145 32199, చిలకలగూడ9849821758
బౌద్ధనగర్ 90000 44454, అడ్డగుట్ట 99854 13813
తిరుమలగిరి 89784 41431

సీతాఫల్‌మండిలో కార్పొరేటర్ హేమ పర్యటన

మైలార్‌గడ్డలో సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ హేమ

బౌద్ధనగర్: సీతాఫల్‌మండి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఆదివారం స్థానిక కార్పొరేటర్ సామల హేమ పర్యటించారు. చిలకలగూడ భవానీనగర్, మైలార్‌గడ్డ, స్ట్రీట్‌నెం.1 వీధి, నామాలగుండు, అన్నానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంచినీరు సవ్యంగా రావడం లేదని, మురుగునీరు రోడ్లపై పారుతోందని, దొంగతనాలు జరుగుతున్నాయని, ఆకతాయిల వేధింపులు ఎక్కువగా ఉన్నాయని, పోలీస్‌పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేయాలని, వీధి దీపాలు వెలగడం లేదని స్థానిక మహిళలు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హేమ మాట్లాడుతూ స్థానికంగా నెలకొన్న సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలంధర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వార్డుసభ్యులు సరస్వతి, రాజేశ్వరి, అనిత, సాయియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

'మూడు ఆలయాలను నిర్మించాలి'

భూమిపూజ కోసం ఏర్పాట్లు చేసిన దృశ్యం

మారేడుపల్లి: పికెట్ గాంధీ హట్స్ బస్తీలో ఆలయాల ఏర్పాటు రోజురోజుకు వివాదాస్పదంగా మారుతోంది. గాంధీహట్స్‌లో కట్టమైసమ్మ, శ్రీ ఎల్లమ్మ, మావురాల ఎల్లమ్మ ఆలయాలను ఒకేచోట ఏర్పాటు చేయాలని స్థానికులు భీష్మించుకుని కూర్చోవడంతో ఆలయాల ఏర్పాటు కష్టతరంగా మారుతోంది. మూడు ఆలయాలను ఒకే ప్రాంతంలో ఏర్పాటు నిమిత్తం భూమిపూజకు హాజరైన ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే జి.సాయన్నలతోపాటు ప్రజా ప్రతినిధులు భూమిపూజ చేయకుండానే వెనుదిరిగారు. బస్తీ వాసుల అభ్యంతరం మేరకు వారు అనుకున్న ప్రాంతాల్లో ఆలయాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి స్థానికులకు హామీ ఇచ్చి అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

క్యాండిల్ ప్రదర్శన

మదర్‌థెరిసా జయంతి సందర్భంగా తుకారాంగేట్‌లోని సన్నిహిత ఆశ్రమంలోని విద్యార్థినులు క్యాండిల్ ప్రదర్శన చేసి నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రంలో ఆ సంస్థ డైరెక్టర్ ఉషారాణి పాల్గొన్నారు

- అడ్డగుట్ట

వాహనదారులకు అనుగుణంగా రహదారుల అభివృద్ధి: పద్మారావు

మారేడుపల్లి: వాహనదారులకు అనుగుణంగా రహదారులను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి పద్మారావు గౌడ్ అన్నారు. కోటి రూపాయల వ్యయంతో నిర్మించి అభివృద్ధి చేసిన పికెట్ బారీ బ్రిడ్జిని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీ సీహెచ్ మల్లారెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న, బోర్డు అధ్యక్షుడు ఎండీ ఉపాధ్యాయ, బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పద్మారావు మాట్లాడుతూ కంటోన్మెంట్‌లోని అంతర్గ, ప్రధాన రహదారులతో పాటు ఆయా మార్గాల్లో ఉన్న వంతెన విస్తీర్ణ, అభివృద్ధి పనులకు ప్రణాళికను రూపొందించాలన్నారు. రహదారులు బాగుంటేనే ప్రమాదాలను నివారించవచ్చునని వివరించారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో కంటోన్మెంట్ అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నివర్గాల వారికి అందేలా చూస్తున్నామని వివరించారు. ఎమ్మెల్యే జి.సాయన్న మాట్లాడుతూ కంటోన్మెంట్ రహదారుల నుంచి మరో ప్రాంతాలకు వెళ్ళే వాహనదారులు, ప్రయాణికుల రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని వివరించారు. బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ మాట్లాడుతూ కంటోన్మెంట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, బోర్డు సభ్యులు నళినికిరణ్, లోక్‌నాథ్, పాండుయాదవ్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి, సీఈవో చంద్రశేఖర్, మాజీ సభ్యులు వెంకట్రావ్, ప్రభాకర్ నాయకులు టి.ఎన్.శ్రీనివాస్, ముప్పిడి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో మంత్రులు పద్మారావు, తలసాని, ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సాయన్న, బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ

మంత్రి పద్మారావుకు లక్ష్మీనగర్‌వాసుల వినతి

ఆదివారం పికెట్‌లోని బ్రిడ్జిని ప్రారంభించడానికి వచ్చిన మంత్రి పద్మారావుకు పికెట్ లక్ష్మీనగర్ బస్తీ వాసులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి.బి.దేవేందర్ ఆధ్వర్యంలో మంత్రి పద్మారావు దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. బ్రిడ్జి నిర్మాణం జరిగిన సమయంలో వర్షం వరదనీరు తమ ఇళ్ళలోకి చేరాయని, దీంతో ఇళ్ల గోడలు ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నాయని విన్నవించారు. రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి నష్టపరిహారం వచ్చేలా చూస్తానని మంత్రి స్థానికులకు హామీ ఇచ్చారు.

ప్రొటోకాల్ పాటించనందుకు నిరసన

నిరసన తెలుపుతున్న బీజేపీ సీనియర్ నాయకులు

పికెట్ బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీకి చెందిన ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పేరు శిలాఫలకంపై లేకపోవడంతో కంటోన్మెంట్ బీజేపీ సీనియర్ నాయకులు మండిపడ్డారు. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం శిలాఫలకం వద్ద బీజేపీ సీనియర్ నాయకులు మాచర్ల శ్రీనివాస్, టి.శంకర్, విజయానంద్, ప్రేమ్‌కుమార్, రాజ్‌మల్లేష్, రాజ్‌పుత్, నవీన్, తదితరులు నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని నిరసన తెలిపారు. ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్సీ రాంచందర్‌రావుకు ప్రాధాన్యమివ్వలేదని, గతంలో కూడా ఇలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని, ఈ విషయంపై బీజేపీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తామని నగర బీజేపీ ఉపాధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ విలేకరులకు వివరించారు. అంతకుముందు శిలాఫలకం ముందు నిరసనలు తెలుపుతూ నినాదాలు చేశారు. ప్రొటోకాల్ కోసం పాఠాలు నేర్చుకోవలని సూచిస్తూ ఆరోపించారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి సహకరించాలి

మంత్రి పద్మారావుతో సీఈఓ చంద్రశేఖర్

సికింద్రాబాద్: కంటోన్మెంట్‌తో దీర్ఘ కాలంగా అనుబంధం కలిగి ఉన్న రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి తీగుళ్ల పద్మారావుతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ముఖ్యకార్యనిర్వహణాధికారి ఎస్.వి.ఆర్.చంద్రశేఖర్ కొద్దిసేపు ముచ్చటించారు. ఆదివారం పికెట్ సమీపంలోని వెల్లింగ్టన్ కల్వర్టు ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రివర్యునితో సీఈఓ ప్రత్యేకంగా మాట్లాడారు. కేంద్ర రక్షణ శాఖ పరిధిలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ సర్వతోముఖాభివృద్ధికి తగిన సహకారం అందించాలని, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి కంటోన్మెంట్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ముఖ్యంగా... కంటోన్మెంట్‌లోని కాలనీలు, బస్తీలు వరద ముంపునకు గురి కాకుండా చొరవ చూపాలని అభ్యర్థించారు. కంటోన్మెంట్‌లోని వివిధ కాలనీలు, బస్తీల నుంచి వరద నీరు నాలాల ద్వారా ప్యాట్నీ కంపౌండ్-భరణి కాంప్లెక్స్ మధ్యన హుస్సేన్‌సాగర్‌లో సర్‌ప్లస్ నాలాలో కలుస్తుందని సీఈఓ మంత్రికి వివరించారు. ప్యాట్నీ కంపౌండ్ కంటోన్మెంట్ ఏరియాలో ఉందని, భరణి కాంప్లెక్స్ జీహెచ్ఎంసీలో ఉందని చెప్పారు. అయితే.... భరణి కాంప్లెక్స్ వద్ద నాలాకు జీహెచ్ఎంసీ యంత్రాంగం గోడ నిర్మిస్తుందని, ఈ గోడ నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో కంటోన్మెంట్ నుంచి వచ్చే వరదనీరు ముందుకు ప్రవహించకుండా అవరోధాలు కలుగుతున్నాయని తెలిపారు. భరణి కాంప్లెక్స్ వద్ద నాలాలో మట్టి, చెత్త బాగా పేరుకుపోవడంతో, ప్యాట్నీ కంపౌండ్ వద్ద నాలా నుంచి వరద నీరు ముందుకు పోవడం లేదని చెప్పారు. ఫలితంగా వర్షాలు కురిసినప్పుడు, వరద నీటి ఉధృతి తీవ్రంగా ఉన్నప్పుడు ప్యాట్నీ కంపౌండ్ ఇరువైపులా ముంపునకు గురవుతున్నాయని అన్నారు. ఇంతటితో సమస్య ఆగిపోలేదని, కూకట్‌పల్లి, పాతబోయిన్‌పల్లి, హస్మత్‌పేట్‌ల నుంచి వరద నీటిని తీసుకువచ్చే హస్మత్‌పేట్, పికెట్ నాలాలు పొంగి, వాటికి ఇరువైపులా ఉండే ఏరియాలను ముంచెత్తుతున్నాయని వెల్లడించారు. భరణికాంప్లెక్స్ వద్ద గోడ నిర్మాణ పనుల వల్లే ఇన్ని అవస్థలు కలుగుతున్నాయని సీఈఓ మంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. దీనికి మంత్రి పద్మారావు సానుకూలంగా స్పందించారు. కాగా.... కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ, మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ కూడా మంత్రిని కలిసి వరద ముంపు బారిన పడకుండా కంటోన్మెంట్‌ను రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి పద్మారావుతో మాట్లాడుతున్న సీఈఓ చంద్రశేఖర్

వర్షాలు పడి రైతులు ఆనందంగా ఉండాలి: ఎంపీ మల్లారెడ్డి

బోయిన్‌పల్లి: గణపతి కృపతో ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి రైతులు ఆనందంగా ఉండాలని దేవుడిని ప్రార్థించానని ఎంపీ చామకూర మల్లారెడ్డి తెలిపారు. బోయిన్‌పల్లి ఆర్యసమాజ్ వద్ద మల్లారెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడిని ఎంపీ మల్లారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు దర్శించుకుని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఎంఆర్ విద్యా సంస్థల అధిపతులు గోపాల్‌రెడ్డి, శ్రీశైలంరెడ్డి, స్థానికులు టింకుగౌడ్, చంద్రారెడ్డి, అరుణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గణపతికి పూజలు నిర్వహిస్తున్న ఎంపీ కుటుంబ సభ్యులు

లాలాపేట్‌లో ఆదివారం కురిసిన చిన్నపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న లాలాపేట బస్‌స్టాప్. వర్షం నీటిలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు పట్టించుకోని అధికారులు.

- లాలాపేట్

సెన్సార్ బోర్డ్ మెంబర్‌గా అనిత

లాలాపేట్: తెలంగాణ సెన్సార్ బోర్డ్ మెంబర్‌గా బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు అనిత ఎన్నికైంది. ఆదివారం లాలాపేటలోని ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన అబినందన సభకు కేంద్రమంత్రి దత్తాత్రేయ హాజరై అనితకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ తార్నాక అధ్యక్షుడు ప్రకాష్, సుధాకర్, రాజేశ్వరి, శారద, సరస్వతి పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలో ఓనం ఉత్సవాలు

బోయిన్‌పల్లి: కేరళ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా బోయిన్‌పల్లిలోని మర్రి మహేందర్‌రెడ్డి గార్డెన్‌లో నాయర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఓనం ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఓనం ఉత్సవాలకు మలయాళీ నటుడు ప్రేమ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఉత్సవాలలో దాదాపు 500లకు పైగా మలయాళీల కుటుంబాలు పాల్గొన్నాయి. ప్రతి ఒక్కరు కేరళ సంప్రదాయాలు ఉట్టిపడేలా కేరళ సంప్రదాయ దుస్తులలో ఈ ఓనం ఉత్సవాలలో పాల్గొన్నారు. దీంతో బోయిన్‌పల్లి ప్రాంతం కేరళను తలపించింది ఆదివారం ఉదయం నుంచి బోయిన్‌పల్లి మహేందర్‌రెడ్డి గార్డెన్ వైపు వెళ్లే దారులలో ఎక్కడ చూసినా కేరళ సంప్రదాయాలతో మలయాళీలు వివిధ వేషధారణల్లో కనిపించడంతో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ప్రాంతంలో స్థిరపడి ఇక్కడే చదువుకుంటున్న నాయర్ సొసైటీ కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జ్ఞాపికలు అందజేసి వారిని ప్రోత్సహించారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న నటుడు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ... ఎన్నో సంస్కృతి సంప్రదాయాలకు హైదరాబాద్ అడ్డాగా మారిందన్నారు. నగరంలో జరుగుతున్న ఓనం ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మలయాళీలకు పెద్దపీట వేస్తూ మలయాళీలను ప్రోత్సహిస్తుండడం శుభపరిణామమన్నారు. అందుకు మనమూ ప్రభుత్వానికి సహకరిస్తూ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉత్సవాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఓనం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మలయాళీ మహిళలు చేసిన కేరళ సంప్రదాయ నృత్యం అందరినీ ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి చుట్టు పక్కల ప్రాంతాలతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివసించే కేరళ నాయర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఓనం ఉత్సవాలను ప్రారంభిస్తున్న మలయాళీ నటుడు ప్రేమ్‌కుమార్

కేరళ దుస్తులతో అందంగా ముస్తాబై ఓనం ముగ్గు వేస్తున్న మహిళలు

అతిథులకు ఆహ్వానం పలుకుతున్న మలయాళీ చిన్నారులు

ఓనం ఉత్సవంలో కేరళ నృత్యం

'గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు లేదా కొత్త రోడ్డు'

గుంతపడ్డ రోడ్డును ఫొటో తీస్తున్న జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్

అడ్డగుట్ట: గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు లేదా అవసరమైతే కొత్త రోడ్లు వేస్తామని సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ చెప్పారు. ఆదివారం సెలవుదినం అయినప్పటికీ డిప్యూటీ కమిషనర్ అడ్డగుట్ట డివిజన్‌లోని తుకారాంగేట్, సాయినగర్, తదితర ప్రాంతాల్లో ఉదయం వేళలో పర్యటించి ప్రజా సమస్యల్ని తెలుసుకున్నారు. ఇటీవల రెండు మూడు రోజులుగా కురిసిన వర్షం కారణంగా అడ్డగుట్ట డివిజన్‌లో రోడ్లను పరిశీలించారు. తుకారాంగేట్ రియో పాయింట్ హోటల్ వద్ద ప్రధాన రోడ్డు మార్గంలో కుంగిపోవడంతో రోడ్డును ఆయన ఫొటో తీశారు. వెంటనే కొత్త రోడ్డు వేయిస్తానని చెప్పారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, డివిజన్ వార్డు సభ్యులు అమర్, వై.సత్తయ్యగౌడ్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

సిండికేట్ బ్యాంక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

ఎన్నికైన కాలనీ ప్రెసిడెంట్, కార్యదర్శిని ఊరేగింపుగా తీసుకుళ్తున్న స్థానికులు

బోయిన్‌పల్లి: బోయిన్‌పల్లిలోని సిండికేట్ బ్యాంక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలలో దాదాపు 192 మంది కుటుంబ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అత్యంత ఉత్కంటగా జరిగిన ఈ పోటీలలో కార్యదర్శిగా ఎస్.మహిపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. ప్రెసిడెంట్ ఎన్నికలో ఎం.కృష్ణయ్య విజయం సాధించారు. దీంతో స్థానికుడు ఎస్.మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో విజయోత్సవ సంబురాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ సభ్యులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులను సన్మానించారు.

అంతర్జాతీయ జ్యోతిష్యశాస్త్ర సదస్సు

సదస్సు కరపత్రాలను విడుదల చేస్తున్న డా. ఎన్‌వీఆర్‌ఏ రాజా, తదితరులు

పద్మారావునగర్: అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన యోగ సంస్కృతం యూనివర్శిటీ 9వ స్నాతకోత్సవం సందర్భంగా అంతర్జాతీయ జ్యోతిష్య శాస్త్ర సదస్సు నిర్వహిస్తున్నామని జేకేఆర్ ఆస్ట్రో రీసెర్చ్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఎన్.వి.ఆర్.ఏ రాజా అన్నారు. ఆదివారం పద్మారావునగర్‌లోని ఉమా మాంటిస్సోరి పాఠశాలలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన సదస్సు వివరాలు వెల్లడించారు. సదస్సులో యూకే, యూఎస్ఏ, థాయిలాండ్, మలేషియా, శ్రీలంక, బర్మాలతో పాటు మనదేశంలోని ఢిల్లీ, చెన్నై, కేరళ, లక్నో, ఫరీదాబాద్, పాట్నా, బళ్ళారి, బెంగుళూరు, జోద్‌పూర్, అహ్మదాబాద్, భువనేశ్వర్, పూణె, కాన్పూర్, త్రిసూర్‌ల నుండి ప్రతినిధులు హాజరు అవుతున్నారని అన్నారు. అక్టోబర్ 15వ తేదీన ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగే వేదికపై 14 మందికి పీహెచ్‌డీ పట్టాలను అందజేస్తామని అన్నారు. ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో ట్రస్ట్ కోశాధికారి ఆర్.సత్యశ్రీ, ప్రొ. హేమలత, నిర్వాహక కమిటీ వైస్ చైర్మన్ సుధా గుత్తికొండ, సహ కోశాధికారి తలుసాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి

మృతి చెందిన గేదె

తిరుమలగిరి : విద్యుత్‌షాక్‌తో గేదెలు మృతి చెందిన ఘటన తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపురం ఆషా ఆఫీసర్స్ కాలనీకి చెందిన మూకబాబు యాదవ్‌కు రెండు గేదెలు ఉన్నాయి. వాటితో పాలవ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం ఆషా ఆఫీసర్స్ కాలనీలో గడ్డి మేయడానికి గేదెలు వెళ్ళాయి. అప్పటికే తెగిపడిన విద్యుత్ తీగలకు గేదెలు తగలడంతో అక్కడికక్కడే రెండు గేదెలు మృతి చెందాయి. సుమారు 3లక్షల రూపాయల విలువచేసే గేదెలు మృతి చెందడంతో బాబుయాదవ్ కన్నీరు మున్నీరయ్యాడు. విషయం తెలుసుకున్న యాదవ సంఘం సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని తిరుమలగిరి పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరుతెన్నులను పరిశీలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

చారిత్రక ఘట్టాలను ప్రదర్శించడం అభినందనీయం: తలసాని

పూజల్లో పాల్గొన్న మంత్రి తలసాని, తదితరులు

రాంగోపాల్‌పేట్: వినాయక చవితి ప్రతి ఒక్కరిని భక్తితో ఐక్యం చేస్తుందని, అలాంటి పండుగ సందర్భంగా ఓల్డ్ బోయిగూడ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శ్రీకృష్ణుడి చరిత్రలోని కంసవధను కదిలే బొమ్మల రూపంలో ఏర్పాటు చేసి భక్తులకు కనువిందు చేస్తూ భక్తిభావం పెంపొందేలా చేయడం అభినందనీయమని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం రాష్ట్రపతిరోడ్డులోని ఓల్డ్ బోయిగూడ ఫ్రెడ్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని స్థానిక కార్పొరేటర్ అతెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, మోండా కార్పొరేటర్ ఆకుల రూపలతో కలిసి సందర్శించి ప్రతేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, లక్ష్మీపతి, శ్రవణ్, రమణ, అంజి నిర్వాహకులు మాజీ కార్పొరేటర్ అతెల్లి మల్లికార్జున్ గౌడ్, అతెల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
అంజయ్య : 99859 21364
డి.వి.అశోక్ : 99859 21365

నవరాత్రోత్సవాలు

గణేష్ నవరాత్రోత్సవాలు లష్కర్‌లో ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్, కంటోన్మెంట్‌లలో కొలువుదీరిన వినాయకులు ఆబాలగోపాలం నుంచి పూజలు అందుకుంటున్నాడు. కాలనీలు, బస్తీలు, మురికివాడలు, ప్రధాన కూడళ్లు, అంతర్గత రోడ్లలో భారీ మండపాల్లో ప్రతిష్ఠించిన లంబోదరునికి ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, మొక్కులు తీర్చుకుంటున్నారు. ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు గణేష్ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పలు మండపాల వద్ద అన్నదానం చేస్తున్నారు.

- సికింద్రాబాద్ జోన్ బృందం

శ్రీనివాస్‌నగర్ సవరాలబస్తీలో జైభజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ప్రత్యేక పూజలు చేసిన డీఐ కావేటి శ్రీనివాసులు

కంటోన్మెంట్ రెండో వార్డు రసూల్‌పురాలో గణేషునికి పూజలు చేసిన బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్

రసూల్‌పురాలో వినాయకునికి పూజలు చేసిన కంటోన్మెంట్ 2వ వార్డు సభ్యుడు, మాజీ ఉపాధ్యక్షుడు సాద కేశవరెడ్డి

తుకారాంగేట్ ఇందిరాలక్ష్మీనగర్ బస్తీలో ఉమామహేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న బస్తీవాసులు

వాసవీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి పూజలు నిర్వహిస్తున్న కాలనీ అధ్యక్షుడు శంకర్, సభ్యులు

నెహ్రూనగర్ పార్కు ప్రాంగణంలో బండి వినయ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివపార్వతి చుట్టూ భక్తి శ్రద్ధలతో తిరుగుతున్న గణనాథుడు

తుకారాంగేట్ సాయినగర్‌లో విఘ్నేశ్వర ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడికి పూజలు చేస్తున్న సీఐ రమేష్

సంజీవయ్య కాలనీలో విద్యార్థులు ఏర్పాటు చేసిన గణపతి మండపంలో పూజలు నిర్వహించిన కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

తోకట్టలో అన్నదానం నిర్వహిస్తున్న టీడీపీ నాయకుడు ముప్పిడి మధుకర్, టీఆర్ఎస్ నాయకుడు జంపన ప్రతాప్

వారాసిగూడలో శ్రీగణేష్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద పూజలు చేస్తున్న మండప నిర్వాహకులు

శ్రీసిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వినాయక మండపల నుంచి పలు విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం

బొల్లారం డౌటన్‌బజారులోని ముత్యాలమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశుడిని నిమజ్జనోత్సవంలో భాగంగా పురవీధుల గుండా పల్లకీలో ఊరేగిస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి
6
శేరిలింగంపల్లి నియోజకవర్గం
హైదరాబాద్ ׀ సోమవారం 28 ׀ ఆగస్టు 2017
శేరిలింగంపల్లి ׀ మియాపూర్ ׀ చందానగర్ ׀ గచ్చిబౌలి ׀ రాయదుర్గం
మాదాపూర్ ׀ బీహెచ్ఈఎల్ ׀ వివేకానందనగర్ ׀ హైదర్‌నగర్

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, సంబంధిత చిత్రాలు, సమాచారాన్ని వాట్సప్ ద్వారా పంపాలన్నా ఆంధ్రజ్యోతి ప్రతినిధిని ఈ కింది సెల్ నెంబర్లలో సంప్రదించండి

మియాపూర్: 9885619096
మాదాపూర్: 9703663744
రాయదుర్గం: 9246394121
శేరిలింగంపల్లి: 9989299155
చందానగర్: 8498809082
ఖేల్‌కాలనీ: 9348999990
ఐడీఏబొల్లారం: 9550604756
హైదర్‌నగర్: 9985400078
గచ్చిబౌలి: 9949848421,
వివేకానందనగర్: 9390881116

కృషినగర్‌లోని శ్రీ బాలాజీ రెసిడెన్సీ బుద్ధగణపయ్యకు పూజలు నిర్వహిస్తున్న చిన్నారులు

వరద ముంపు నుంచి తేరుకున్న

విఠల్‌రావునగర్ అపార్ట్‌మెంటు వాసులు

సెల్లార్‌లో వర్షపు నీరు తొలగించడంతో కనిపిస్తున్న కార్లు

మాదాపూర్: నగరంలో కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. విఠల్‌రావునగర్‌లో ఓ అపార్ట్‌మెంట్ సెల్లార్ లోకి వరద నీరు భారీ ఎత్తున చేరడంతో సెల్లార్‌లో ఉన్న కార్లు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. దీంతో జీహెచ్ఎంసీ మాన్‌సూన్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది కలిసి నీటిని తొలగించారు. సెల్లార్‌లో మునిగిపోయిన కార్లు ఒక్కొక్కటిగా బయటకు తీశారు. దీంతో సెల్లార్‌లో ఉన్న 20 కార్లు స్వల్పంగా పాడైపోయాయని అపార్ట్‌మెంట్‌కు చెందిన అజిత్‌కుమార్ తెలిపారు. సకాలంలో జీహెచ్ఎంసీ స్పందించి ఉంటే ఇలాంటి సమస్య వచ్చేదికాదని ఆయన తెలిపారు. పత్రికానగర్‌లో చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాకు గురవ్వడంతోనే వర్షపునీరు వెళ్లే దారిలేక ఇళ్లలోకి వస్తున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని కోరారు.

ఐఎస్‌బీలో ముగిసిన 'ది ఆగస్ట్ ఫెస్ట్'

రాయదుర్గం: క్రీడలకు పుట్టినిల్లుగా ఉన్న భారతదేశంలో ప్రధాన నగరాల్లో క్రీడామైదానాలు కనుమరుగవుతున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథార్టీ ఛైర్మన్ అల్లిపురం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని ఐఎస్‌బీలో నిర్వహించిన ఈ ఆగస్టు ఫెస్ట్ ముగింపు వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్‌లో క్రీడాకారులకు మైదానాలు కరువుతున్నాయని ఈ తరుణంలో సికింద్రాబాద్ బైసన్ కోర్టు క్రీడా మైదానాన్ని సెక్రటేరియట్‌కు కేటాయించకుండా కాపాడాల్సిన అవసరం ఉందని ప్యానల్ డిస్కషన్‌లో పాల్గొన్న పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం యువతకు శారీరక వ్యాయామం ఎంతో అవసరమని, అందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు ఫిజికల్ ఎడ్యుకేషన్ తప్పనిసరి చేయాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనికోసం ప్రభుత్వం, విద్యార్థుల తల్లిదండ్రులు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్యానల్ డిస్కషన్‌లో ఫుట్‌బాల్ క్రీడాకారుడు యోగేష్‌మౌర్య, డైరెక్టర్ హరిషికేశ్, ఎఫ్‌సీ పూనే కోచ్ ప్రద్యుంరెడ్డి, యాగ్లియన్ మేనేజ్‌మెంట్ గ్రూపు సీఈవో నిఖిల్‌శర్మ పాల్గొని క్రీడల అభివృద్ధికి ప్రభుత్వాలు తీసుకోవాల్సిన పలు చర్యలను చర్చించారు.

లోకల్ గైడ్
localguide

నల్లగండ్ల మార్కెట్‌లో కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: (కిలో రూపాయాల్లో) టమాట 45, వంకాయ 30, బెండకాయలు 40, బీరకాయ 30, క్యాబేజీ 15, క్యారెట్ 35, దొండకాయలు 38, చిక్కుడు కాయలు 50, గోరుచిక్కుడు 40, ఆలుగడ్డ 23, దోసకాయ 25, చామగడ్డలు 40, క్యాప్సికం 40, బీన్స్ 50, కాకర 45, ఉల్లిగడ్డ 30, పచ్చిమిర్చి 50, కీరా 30, సొరకాయ(ఒకటి) 20, పాలకూర 10కి 4కట్టలు, కొత్తిమీర 20కి 4కట్టలు, మెంతికూర 10కి 4కట్టలు, తోటకూర 10కి 4కట్టలు, గోంగూర 10కి 4కట్టలు, ములక్కాయలు 20కి 5.

గణపయ్యకు ఘనంగా పూజలు

మాదాపూర్‌లో గణనాథుడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న సాయిబాబా

నేతాజీనగర్‌లో పూజల్లో పాల్గొన్న రాగం దంపతులు

మాదాపూర్: మాదాపూర్‌లో కొలువైన గణనాథుడికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పురుషోత్తమ్‌యాదవ్, రాజుయాదవ్, లాలునాయక్, శ్రీనివాస్‌యాదవ్, జంగయ్యయాదవ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

కుమ్మరబస్తీలో...

మాదాపూర్ కుమ్మరబస్తీలో ఏర్పాటు చేసిన గణనాథుడికి స్థానికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేష్‌యాదవ్, రాంసింగ్, మహేష్ యాదవ్, లాలుతో పాటు లాలియా పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో..

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరులకు కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ బోర్డు ఛైర్‌పర్సన్ రాగం సుజాత ప్రత్యేక పూజలు చేశారు. తారానగర్‌లోని దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి, నెహ్రూనగర్ మట్టి గణనాథుడు, బాపునగర్ జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథులను వారు దర్శించుకున్నారు. హుడాట్రేడ్ సెంటర్‌లోని గాంధీ ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన లంబోదరుడికి పూజలు చేసి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వీరేశంగౌడ్, వార్డు సభ్యులు కవిత, రవీందర్, యాదాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీనగర్‌లో...

నేతాజీనగర్‌లో కాలనీ సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు రాంచందర్‌యాదవ్, శేఖర్‌సాగర్, పరశురాం, గోపాల్ యాదవ్‌తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారంలో..

ఐడీఏబొల్లారం: ఐడీఏబొల్లారం కేబీఆర్‌కాలనీలో వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆనంద్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను రవీందర్‌రెడ్డి, బొంతపల్లి

గణేష్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ పూజితజగదీశ్వర్‌గౌడ్

ఆలయ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, స్థానికులు నాయుడు, రవి, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంలో..

రాయదుర్గం: రాయదుర్గం మధురానగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథునికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆదివారం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యురాలు అంజమ్మ, స్థానిక బస్తీ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో..

మియాపూర్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హఫీజ్‌పేట డివిజన్‌లోని హుడాకాలనీ, మదీనగూడ ఇంజనీరింగ్ ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో ఉన్న బొజ్జగణపయ్య ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ పూజితజగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

చందానగర్‌లో..

చందానగర్: వినాయకచవితి పర్వదినాల్లో భాగంగా ఆదివారం చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శంకర్‌నగర్, భవానీపురం, వేమనరెడ్డికాలనీ, పీజేఆర్, శిల్పా, సురక్షా, సత్య, దత్తసాయి, ఇంజనీరింగ్, అన్నపూర్ణఎన్‌క్లేవ్‌లలో పాటు చందానగర్, గంగారం, హుడా కాలనీ, శాంతినగర్, ఇందిరానగర్, గౌతమినగర్, వేముకుంట కాలనీల్లో పూజలు చేశారు.

'నల్లగండ్ల చెత్తడంపింగ్ యార్డును

జనావాసాలకు దూరంగా ఏర్పాటుచేయాలి'

సమావేశమైన నైబర్‌హుడ్ వెల్ఫేర్ అసోయేషన్

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్ నల్లగండ్ల హుడాకాలనీలోని చెత్త డంపింగ్‌యార్డును వెంటనే జనావాసాలకు దూరంగా తరలించాలని పలువురు పర్యావరణ వేత్తలు డిమాండ్ చేశారు. నల్లగండ్ల నైబర్ హుడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగండ్లలోని శ్రీమల్లికార్జున భ్రమరాంబికా దేవి ఆలయ ఆవరణలో సమావేశమై నల్లగండ్ల చెత్తడంపింగ్ యార్డును జనవాసాలకు దూరంగా తరలించాలనే అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమానికి జాతీయ పర్యావరణవేత్త పురుషోత్తంరెడ్డి, సలహాదారుడు, న్యాయవాది రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ జనవాసాలకు దూరంగా చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటుచేయాలని గతంలో కోర్టులు తీర్పులు ఇవ్వడం జరిగిందన్నారు. రోజు రోజుకు నల్లగండ్ల ప్రాంతంలో అనేక కాలనీలు వెలుస్తున్నాయని, దీంతో జనాభా కూడా పెరుగుతుందన్నారు. ఇలాంటి ప్రాంతాల్లో చెత్త డంపింగ్ యార్డులను ఏర్పాటుచేయడం ఆందోళన కల్గిస్తుందని అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులకు అనేకమార్లు ఫిర్యాదులు చేసినా వారు పట్టించుకోవడంలేదని దీంతో యార్డును తరలించాలని పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2న మళ్లీ సమావేశమై కార్యాచరణను రూపొందించనున్నట్లు సభ్యులు తెలిపారు. ఆరోజు అన్ని కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాలు తప్పకుండా పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో అపర్ణ సరోవర్, అపర్ణ సైబర్ టవర్, రాంకీ అపార్టుమెంట్స్, నల్లగండ్లహుడాకాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి ..

మొక్కలు నాటుతున్న సైన్యం ఫౌండేషన్ సభ్యులు

ఐడీఏబొల్లారం: పారిశ్రామికప్రాంతాల్లో కాలుష్యాన్ని నియంత్రించి ఆక్సిజన్ శాతాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సైన్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు వేణుపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఐడీఏబొల్లారంలోని గాంధీనగర్‌లో సైన్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుపాల్‌రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతాల్లో పరిశ్రమలు విడుదల చేస్తున్న కాలుష్యం కారణంగా వాతావరణంలో ఆక్సిజన్ శాతం తగ్గిందన్నారు. దీనిని పెంచేందుకు మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో శేషారెడ్డి, విజయ్‌రెడ్డి, రాజశేఖర్, తిరుపతిరెడ్డి, రాజు, సుమన్, ఢిల్లీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

గచ్చిబౌలి: హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికులు తాము ఎదుర్కొనే సమస్యలను తెలిపేందుకు సోమవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హెచ్‌సీయూ డిపో మేనేజర్ ఎన్.ద్వైవాదీనం చెప్పారు. సాయంత్రం 5నుంచి 6గంటల మధ్య ప్రయాణికులు 9959226132 ఫోన్ చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

రాజరాజేశ్వరినగర్‌లో

సమస్యలు తిష్ఠ

- నిలువెత్తు గోతులతో రోడ్లు...
- వెలగని వీధి దీపాలు
- డ్రైనేజీ అధ్వానం...
- పూర్తికానీ మంజీర పైపులైను నిర్మాణం
- జాడ లేని శానిటేషన్ సిబ్బంది..
- వేధిస్తున్న కుక్కల బెడద

గచ్చిబౌలి: హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న కొండాపూర్ రాజరాజేశ్వరినగర్‌లో సమస్యలు తిష్ఠ వేశాయి. మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలు ఉన్న ఈ కాలనీలో అన్నీ సమస్యలే. ఈ కాలనీ ఏర్పడి మూడు దశాబ్దాలైనా నేటికీ బాలారిష్టాలతో కొట్టుమిట్టాడుతూనే ఉంది. రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్, వీధిదీపాలు, కుక్కల బెడద నుంచి ఇక్కడ అన్నీ సమస్యలే.

పూర్తికాని మంజీర పైపులైను నిర్మాణం

రాజరాజేశ్వరి కాలనీకి తాగునీరందించే మంజీర పైపులైను నిర్మాణం పూర్తికాకపోవడంతో కాలనీవాసులు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. 1987లో 237 ఎకరాల విస్తీర్ణంలో ఈ కాలనీ ఏర్పడింది. ఈ కాలనీలో సుమారు రెండువేల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఇంత పెద్దకాలనీగా ఉన్న దీనిలో తాగునీటి వసతి నేటివరకు లేదు. 6నెలల క్రితం మంజీర పైపులైను నిర్మాణం చేపట్టిన నేటికీ పూర్తిస్థాయిలో పనులు జరగలేదు. 80శాతం పనులు మాత్రమే పూర్తయి మిగిలిన పనులు పెండింగ్‌లో ఉన్నాయి.

నిలువెత్తు గోతులతో రహదారులు

రాజరాజేశ్వరినగర్‌లోని రోడ్లన్నీ నిలువెత్తు గోతులతో దర్శనమిస్తున్నాయి. గ్రావెల్, కచ్చా రోడ్లుగా ఉన్న రహదారులపై నడవటమే కష్టంగా ఉందని కాలనీవాసులు వాపోతున్నారు. వర్షం పడితే రోడ్లపై ఉన్న గోతుల్లో నీరు నిలిచి ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోడ్లపై బిల్డింగ్ మెటీరియల్ వేస్తుండటంతో నడవలేకపోతున్నామని, ఈ విషయం పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం శూన్యమని వారు ఆరోపిస్తున్నారు.

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. గతంలో కొంతమేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించినా సరైన ఔట్‌లెట్స్ లేకపోవడంతో మ్యాన్‌హోల్స్ దగ్గర మురుగు నీరు బయటకువచ్చి దుర్వాసన కొడుతుంది.

రాజరాజేశ్వరినగర్‌లో నిలువెత్తు గోతులతో ఉన్న రహదారులు

రాజరాజేశ్వరినగర్‌లో వెలగని వీధి దీపాలు

మరికొన్ని ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వచ్చి దుర్వాసన కొడుతూ ఈగలు, దోమలకు నిలయంగా మారింది. కాలనీ వాసులు కరెంటు కష్టాలు ఎదుర్కొంటున్నారు. అవసరమైన మేర విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు లేకపోవడంవల్ల లోఓల్టేజి సమస్య అధికంగా ఉంది. విద్యుత్ స్తంభాలకు అవసరమైన మేర బల్బులు లేకపోవడంతో రాత్రి సమయాల్లో అంధకారం తాండవిస్తుంది. కుక్కలబెడద కూడా కాలనీని వేధిస్తుంది. ఈ కాలనీకి శానిటేషన్ సిబ్బంది జాడేలేదు. యేడాదికి లక్షల రూపాయల్లో జీహెచ్‌ఎంసీకి పన్నులు చెల్లిస్తున్నా కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మంజీర పైపులైను నిర్మాణం పూర్తిచేయాలి

కాలనీలోని ప్రజలకు తాగునీరు అందించే మంజీర పైపులైను నిర్మాణం వేగవంతంగా పూర్తిచేయాలి. 6 నెలల క్రితం కొంతమేర మంజీర పైపులైను నిర్మాణం చేపట్టినా నేటికీ పూర్తికాలేదు. దీంతో నీటికష్టాలు ఎదుర్కొంటున్నాం. వేల రూపాయలు వెచ్చించి నీటిని ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. కాలనీలో వీధిదీపాల కోసం 60వరకు విద్యుత్ స్తంభాలు వేయాల్సివుంది.

- ఎస్.విజయ్‌కృష్ణ, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

రోడ్లకు మరమ్మతులు చేయాలి

కాలనీలోని రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలి. నిలువెత్తు గోతులతో రోడ్లుఉన్నాయి. ఈ రోడ్లపై నడవాలంటేనే ప్రాణసంకటంగా ఉంది. వర్షం వస్తే రోడ్లపై నడవలేకపోతున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు కాలనీకి వచ్చిపోతున్నా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా సమస్యలు తాండవిస్తున్నాయి.

- ఎం.శ్రీకాంత్‌గౌడ్, కాలనీవాసి

వీధిదీపాలకు మరమ్మతులు చేయాలి

కాలనీలోని వీధిదీపాలకు మరమ్మతులు చేయాలి. కొన్ని స్తంభాలకు విద్యుత్ లైట్లు లేవు. ఉన్నలైట్లు కూడా వెలగక రాత్రి సమయాల్లో అంధకారం తాండవిస్తుంది. ఈ విషయం పలుసార్లు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి కూడా తీసుకువెళ్లాం. లోవోల్టేజీ సమస్య కూడా ఉంది. 90వరకు విద్యుత్‌స్తంభాలు అవసరం.

- సీహెచ్. రాజాబాబు, కాలనీవాసి

ఐడీఏబొల్లారంలో భారీ వర్షం

నదులు, చెరువులను తలపిస్తున్న రోడ్లు

ఐడీఏబొల్లారం: కురిసిన వర్షానికి ఐడీఏబొల్లారం పారిశ్రామికవాడలోని ప్రజలు త్రీవ ఇబ్బందులు పడ్డారు. ఆదివారం సాయంత్రం 3నుంచి 4గంటల వరకు సుమారు గంటసేపు కురిసిన వర్షానికి రోడ్లన్నీ చెరువులను తలపించాయి. రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షంతో పాటు పరిశ్రమలోని కాలుష్యజలాలను నాలాలోకి వదులుతూ కాలుష్యానికి పాల్పడ్డారు. దీంతో ఘాటైన వాసనలు రావడంతో ఆయా ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పరిశ్రమల నాలాల్లో ప్రవహిస్తున్న వ్యర్థజలాలు

అపర్ణ హిల్స్, పీజేఆర్ ఎన్‌క్లేవ్ వాసుల తీరనున్న రాకపోకల ఇబ్బందులు

- 14 మీటర్ల వెడల్పుతో కల్వర్ట్ నిర్మాణం

కోతకు గురై ప్రమాదకరంగా మారిన రోడ్డు

చందానగర్: చందానగర్ డివిజన్ పీజేఆర్ ఎన్‌క్లేవ్, అపర్ణ హిల్స్‌కు వెళ్లే రహదారిలో గ్రీన్‌హిల్స్ అపార్ట్‌మెంట్ ముందు నాలాపై కల్వర్ట్‌ను నిర్మించేందుకు అధికారులు పూనుకున్నారు. ఈ నాలాపై వర్షం నీరు వెళ్లేందుకు గతంలో పైప్‌లైన్లను ఏర్పాటు చేశారు. పైప్‌లైన్‌లు చిన్నవిగా ఉండడంతో చిన్నపాటి వర్షం వచ్చిన రోడ్డుపైనుంచి నీరు ప్రవహించడంతో గంటల తరబడి రాకపోకలు అగిపోయ్యేవి. ఇటీవల భారీగా కురిసిన వర్షానికి నాలా కోతకు గురైంది. గతంలో వేసిన పైపులు పక్కనుంచి మట్టి కొట్టుకుపోవడంతో రోడ్డు ప్రమాదకరంగా మారింది. అది గమనించిన జీహెచ్‌ఎంసీ అధికారులు కల్వర్టును నిర్మించేందుకు ఆదివారం జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు కొలతలు వేశారు. 14మీటర్ల వెడల్పుతో నిర్మించనున్నామని జీహెచ్‌ఎంసీ ఏఈ శివప్రసాద్ తెలిపారు. నాలా నుంచి వచ్చే నీరు వెళ్లేందుకు ప్రత్యామ్నయంగా జేసీబీతో కాలువ తీశారు.

శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో సత్యసాయి సేవాసమితి సభ్యులు

రాయదుర్గం: విద్యార్థి దశ నుంచే పిల్లలు విలువలతో కూడిన జీవన విధానం అలవర్చుకుంటే భవిష్యత్‌లో సమాజం మెచ్చే పౌరులుగా ఎదుగుతారని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తాడిబోయిన రామస్వామియాదవ్ అన్నారు. ఆదివారం గచ్చిబౌలిలోని జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని పాఠశాలలో శ్రీ సాత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన, భక్తి పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులను అందజేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను వెలికి తీసేందుకు, ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ రామన్న తెలిపారు. కార్యక్రమంలో బాలత్రిపుర సుందరీ, రామారావు, కోటేశ్వరరావు, కృష్ణారావు, మూర్తి, రేవతి, పద్మావతి, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన

మేయర్, ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న మేయర్

మియాపూర్: మియాపూర్‌లో వరదముంపు ప్రాంతాలను మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు నవతారెడ్డి, పూజిత, జగదీశ్వర్‌గౌడ్, మేకా రమేష్‌లు ఆదివారం పరిశీలించారు. మదీనగూడలోని సెల్లార్‌లోని వరదవల్ల పక్క అపార్ట్‌మెంట్‌కు ప్రమాదం పొంచివుండటంతో ఆక్రమణకు గురైన నాలాను పరిశీలించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
బాలరాజు : 9985410659
సతీష్‌బాబు : 9985921392

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్: గౌతమినగర్ 11 కేవీ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హైదర్‌నగర్ ఏఈ శేషయ్య తెలిపారు. గౌతమినగర్, జయభారతినగర్, అయ్యప్ప సొసైటీ, నాగార్జునహోమ్స్, హోలిస్టిక్ హాస్పటల్, నిజాంపేట రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

వరద ముంపు ప్రాంతాల్లో

రెండో రోజు కొనసాగిన సహాయక చర్యలు

- సెల్లార్లు, రహదారులపై నిల్వవున్న నీటితో రెండో రోజు అవస్థలు
- నాలా ఆక్రమణలను పరిశీలించిన మేయర్, ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే గాంధీ తదితరులు

మియాపూర్: ముంచెత్తిన వాన... శివారును వణికించింది. రెండురోజులుగా కురుస్తున్న వర్షం మూలంగా రహదారులన్నీ ధ్వంసమయ్యాయి. ఇప్పుడిప్పుడే అపార్ట్‌మెంట్ సెల్లార్లో ఉన్న నీటిని ఇంజన్ల సహాయంతో బయటకు తోడేస్తున్నారు. అనేక ప్రాంతాల్లో రహదారుల్లో వరద నీరు ఇంకా నిల్వవుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రధానంగా దీప్తిశ్రీనగర్, ఆదర్శనగర్, మదీనగూడ, మియాపూర్, లక్ష్మీనగర్, న్యూకాలనీ ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా ధ్వంసమవడంతో కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. ఆదివారం మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నవతారెడ్డి మదీనగూడలో భయాందోళనకు గురవుతున్న అపార్ట్‌మెంట్ వాసులతో మాట్లాడి సెల్లార్‌లోని నీరు అపార్ట్‌మెంట్‌లోకి వెళ్లకుండా సహాయక చర్యలు చేపట్టారు. హఫీజ్‌పేట, మాదాపూర్, మియాపూర్ కార్పొరేటర్లు పూజిత, జగదీశ్వర్‌గౌడ్, మేకా రమేష్‌లు మేయర్‌కు నాలా ఆక్రమణ నిర్మాణాలను తొలగించాలని కోరారు. వరదముంపు ప్రాంతాలను పరిశీలించారు. దీప్తిశ్రీనగర్ అపార్ట్‌మెంట్లలోకి చేరిన నీరు, రహదారిపై ఉన్న నీరు తొలగించడానికి అధికారులు ఆదివారం కూడా సహాయక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్ స్థానికులు పాల్గొన్నారు.

బాలుర వసతిగృహానికి

ఆట వస్తువులు బహూకరించిన కార్పొరేటర్

ఆటవస్తువులు అందజేస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి ప్రాంతంలోని గోపినగర్ వసతి గృహం బాలురకు కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ఇంటర్నల్ గేమ్స్ పరికరాలను అందజేశారు. ఇటీవల కార్పొరేటర్ వసతిగృహాన్ని సందర్శించిన సందర్భంగా విద్యార్థులు ఆటవస్తువులు కావాలని అడిగారు. అందులో భాగంగా విద్యార్థులకు ఆదివారం వసతి గృహాన్ని సందర్శించి క్యారం బోర్డులు, చెస్‌లు తదితర ఆట వస్తువులను అందజేశారు.

శిల్పారామంలో ...

ఉర్రూతలూగించిన సంగీత కార్యక్రమాలు

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్న కళాకారులు

మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరుల మదిని దోచుకున్నాయి. భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యాలతో ఉర్రూతలుగించారు. కేరళకు చెందిన సత్యాంజలి అకాడమి ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ అనూప మోహన్ శిష్యబృందం చేసిన జయదేవ, అష్టపది, కన్నప్పచరితం అంశాలపై చేసిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం మోహిని అట్టంపై మీనాక్షి, రామం రచించిన పథం అంశంపై కళాకారులు ప్రదర్శించిన భరతనాట్య నృత్యప్రదర్శన అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం కృషి నృత్య అకాడమి కాంతారావు శిష్యబృందం ప్రదర్శించిన వినాయక కవిత్వం, తరంగం, బ్రహ్మాంజలి, భామాకలాపం, ముద్దుగారే యశోద అంశాలపై కళాకారులు తమదైన శైలిలో ప్రదర్శించిన నృత్యరూపక ప్రదర్శన ఆకట్టుకుంది. 50మంది కళాకారులతో చేసిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది.

వివేకానందనగర్ కాలనీలో అధ్వానంగా రోడ్లు

వివేకానందనగర్‌కాలనీ ప్రధాన రహదారి దుస్థితి

వివేకానందనగర్‌కాలనీ: మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు కూకట్‌పల్లి ప్రాంతంలోని రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. కూకట్‌పల్లి, వివేకానందనగర్ కాలనీల్లో రోడ్ల దుస్థితి దుర్భరంగా మారింది. ఇటీవల వేసిన రోడ్లు సైతం నాణ్యతలోపంతో కొట్టుకుపోయాయి. వివేకానందనగర్‌కాలనీ ప్రధాన రహదారిలోని రిలయన్స్ ఫ్రెష్ వద్ద సుమారు 15రోజుల క్రితం వేసిన రోడ్డు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రోడ్డులో గుంతల కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. అంతేకుండా రహదారిపై ఉన్న భారీ గుంతల్లో వర్షపునీరు నిల్వ ఉండి ప్రమాదాలు చోటుచేసుకొంటున్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్ల నిర్మాణం చేపట్టడంతోనే ఈ సమస్య తలెత్తుతోందని జనం ఆరోపిస్తున్నారు.

'హరితహారం విజయవంతం చేస్తాం..'

బయోడైవర్సిటీ మేనేజర్ విష్ణువర్ధన్‌రెడ్డి

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో హరితహారాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తామని సర్కిల్ బయోడైవర్సిటీ మేనేజర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో చేపట్టిన హరితహారంలో మొత్తం 3లక్షల 76వేల మొక్కలను నాటాల్సి ఉండగా 2,45,617 మొక్కలను నాటడం జరిగిందన్నారు. అందులో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సుమారు 12వేల మొక్కలను నాటి వాటి సంక్షేమాన్ని చూస్తుందని మిగిలిన మొక్కలను ఆయా కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు వారి వారి ఖాళీస్థలాల్లో నాటుకోవడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు సర్కిల్‌కు ఇచ్చిన టార్గెట్‌లో 70శాతం మొక్కలు నాటామని, మరో 30శాతం మొక్కలను నాటాల్సి వుందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో బయోడైవర్సిటీశాఖ ఆధ్వర్యంలో నాటినమొక్కలను తామే స్వయంగా సంరక్షించే ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన అన్నారు. రైల్‌విహార్ కాలనీలోని అంతర్గత రహదారులకు ఇరువైపులా ఖాళీ స్థలాలు, పార్కులో మొక్కలు నాటడం జరిగిందన్నారు. మల్కంచెరువు, వినాయకనగర్, గచ్చిబౌలి, మసీద్‌బండ రోడ్డు, బొటానికల్ గార్డెన్ ముందు గల ఖాళీస్థలాలు, ఎంఐజీ కాలనీలోని ఖాళీస్థలాలు అంతర్గత రోడ్లపై మొక్కలు నాటాల్సి వుందన్నారు.

నాలుగు పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

సర్కిల్ పరిధిలో కాలనీలు, బస్తీల్లో ఇప్పటివరకు దాదాపు 30పార్కులను అభివృద్ధి చేశామని, వాటి సంరక్షణ ఆయా కాలనీల సంక్షేమ సంఘాలు చూస్తున్నాయని, 12పార్కుల నిర్వహణ జీహెచ్ఎంసీ చూస్తుందన్నారు. తాజాగా మరో నాలుగు పార్కులను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు చేశామని, టెండర్ల దశ కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. దూబేకాలనీలో రెండు పార్కులు, డాక్టర్స్ కాలనీలో ఒక పార్కు, లింగంపల్లి రైల్‌విహార్ కాలనీలో మరో పార్కును అభివృద్ధి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొక్కలు నాటాలని ఆసక్తి ఉన్న ప్రజలు తమను కలిస్తే ఉచితంగా మొక్కలను పంపిణీ చేస్తామన్నారు.

గంగారం చెరువులో... పూర్తికాని కోనేరు నిర్మాణ పనులు

- ఓ పక్క నిమజ్జనాలు.. ● మరో పక్క కొలను నిర్మాణ పనులు

వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న భక్తులు

చందానగర్: వినాయకులను చెరువుల్లో, కుంటల్లో నిమజ్జనం చేయడంతో కాలుష్యకూపాలుగా మారతాయని, మురుగునీటిలో నిమజ్జనం చేయడంతో భక్తులు నిరుత్సాహానికి గురవుతున్నారని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీ పరిధిలో పలు చెరువుల్లో కొలన్లు నిర్మించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం పెద్ద చెరువులో కొలను నిర్మించాలని రూ.50లక్షలు మంజూరు చేసింది. మార్చి నెలలో నిర్మాణ పనులు ప్రారంభించారు. మూడు నెలల్లో పనులు పూర్తి చేయాల్సి ఉండగా ఆరు నెలలైనా పూర్తికాలేదు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పలుమార్లు పర్యటించి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తిచేయాలని సూచించారు. అయినప్పటికి సదరు కాంట్రాక్టరు నత్తనడకన పనులు చేయడంతో పూర్తిస్థాయిలో పనులు కాకపోవడంతో పలువురు అధికారులు పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల నుంచి పనులను రాత్రిపగలు చేయడంతో నాణ్యతను గాలికి వదిలేశారని పలువురు అంటున్నారు.

నిర్మాణ పనులు కొనసాగుతుండగానే నిమజ్జనాలు...

గంగారం కోనేరు పనులు గత ఆరు నెలల నుంచి చేస్తున్నారు. ప్రారంభం నుంచి పనులు నత్తనడకన కొనసాగాయి. వినాయక చవితి నుంచి పనుల్లో వేగం పెరిగింది అయినా పూర్తికాలేదు. వినాయక చవితి మూడో రోజు నుంచి నిమజ్జనాలు ప్రారంభం అవుతాయి. ఆదివారం పలు కాలనీలకు చెందిన వినాయక విగ్రహాలను గంగారం చెరువులో నిమజ్జనం చేశారు. ఒక్కపక్క కోనేరు నిర్మాణ పనులు, అధికారుల ఏర్పాట్లు, మరో పక్క జోరుగా నిమజ్జనాలు గంగారం చెరువులో కొనసాగుతున్నాయి. చందానగర్, గంగారం హుడాకాలనీ, శేరిలింగంపల్లి, ఇంజనీరింగ్ ఎన్‌క్లేవ్, తారానగర్, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ తదితర కాలనీలలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.

ఉషోదయ ఎన్‌క్లేవ్‌లో హరితహారం

ఉషోదయ ఎన్‌క్లేవ్‌లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్

మియాపూర్: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని హఫీజ్‌పేట డివిజన్ కార్పొరేటర్ పూజితజగదీశ్వర్‌గౌడ్ అన్నారు. ఆదివారం హఫీజ్‌పేట డివిజన్‌లోని మైత్రినగర్ ఉషోదయ ఎన్‌క్లేవ్‌లో స్థానికులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ప్రతి బస్తీలో ప్రతి పౌరుడు మొక్కలు నాటి కాంక్రీట్ జంగిల్‌ను పచ్చదనంగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మయ్యయాదవ్, నర్సింహగౌడ్, నాగేశ్వర్, శ్రీహరిరావు, గోపాల్, సాయినాథ్, సంతోష్, అప్పు, హర్ష, సురేష్, శాంతయ్య, సునీత, సంధ్య, జ్యోత్న్స, శ్రీలక్ష్మి, లావణ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజయ్‌సిటీ ఫ్లాట్‌ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

నూతన కమిటీ ఎన్నిక

నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ సభ్యులు

మియాపూర్: ప్రజయ్‌సిటీ ఫ్లాట్‌ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుబ్రమణ్యం, జనరల్ సెక్రటరీగా గోలి శ్రీనివాసనాయుడు, ట్రెజరర్‌గా రామకృష్ణ, ఉపాధ్యక్షుడుగా టి.నరేష్‌కుమార్, జి. సుబ్బారావు, జాయింట్ సెక్రటరీగా రాధా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జయపాల్‌రెడ్డి, సభ్యులుగా గాంధీచౌదరి, కొడాలి శ్రీధర్, నర్సింహరావు, ఆషాలను ఎన్నుకున్నారు.

కుషాయిగూడ మార్కెట్‌లో కూరగాయల ధరలు

ఏఎస్‌రావునగర్: కుషాయిగూడ మార్కెట్‌లోని హోల్‌సెల్, రిటైల్‌లలో కూరగాయల ధరలు ఆదివారం కేజీ చొప్పున ధర రూపాయల్లో ఈ విధంగా ఉన్నాయి. బీన్స్-40, బీరకాయ-30, పచ్చిమిర్చి-30, టమోట-40, బెండకాయ-35, వంకాయ-30, కాకరకాయ30, గోకరకాయ-40, క్యాప్సికమ్-30, ఆలుగడ్డ-15, కీర-20, దోసకాయ-35, సోరకాయ ఒక్కటి-25, చామగడ్డ30, బీట్‌రూట్-40, క్యాబేజి-20, క్యారెట్-50, ఉల్లిపొర-40, ఉల్లిగడ్డ-30, గుమ్మడికాయ-25, నిమ్మకాయలు డజను-24, మునక్కాయ ఒక్కటి-2 చొప్పున అమ్మకాలు జరుగుతున్నాయి.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

ఉప్పల్ - 93910 50676, కాప్రా - 9347516565
నాచారం - 9703261459, ఏఎస్‌రావునగర్ -9848266193
రామంతాపూర్ - 9849046476, బోడుప్పల్ - 9394969799, మేడిపల్లి - 9703026910

శిబిరంలో రక్తదానం చేస్తున్న దృశ్యం

వినాయక మండపం వద్ద రక్తదానం

రామంతాపూర్: రామంతాపూర్ గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు పబ్బ గంగాధర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 35 మంది రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రమేష్, భిక్షపతి, శ్రావణ్, సందీప్, వికాస్, అరుణ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ వాహిణి ఆధ్వర్యంలో ర్యాలీ

ర్యాలీని ప్రారంభిస్తున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

రామంతాపూర్: హిందూ వాహిణి ఆధ్వర్యంలో చైనా ఉత్పత్తులకు నిరసనగా ఆదివారం రామంతాపూర్ శివాజీ చౌక్ నుంచి డీమార్ట్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ దేశ సమగ్రతకు భంగం కలిగిస్తున్న చైనా ఉత్పత్తులను కొనుగోలు చేయవద్దని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు చెన్నోజు హరీష్, హిందూవాహిణి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ ప్రగతినగర్‌లో వినాయక మండపం వద్ద ఆదివారం టీఆర్ఎస్ ఉప్పల్ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, లేతాకుల రఘుపతిరెడ్డి, గరికె సుధాకర్, రహమాన్, కాలనీ అధ్యక్షుడు బొబ్బాల వెంకట్‌రెడ్డి, ప్రభాకర్ యాదవ్, నర్సింగ్‌రావు, విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- రామంతాపూర్

మళ్లీ భారీ వర్షం పడితే..

- భయాందోళనలో ఉప్పల్ దుకాణదారులు
- కూరుకుపోయిన పురాతన నాలా
- వరద ముంపుపై ఆందోళన
- శాశ్వత చర్యలతోనే పరిష్కారం

ఉప్పల్: ఉప్పల్ ప్రధాన రహదారి దుకాణాల యజమానులను వరద భయం పట్టిపీడిస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా వర్షం పడుతుందంటే కంటిమీద కునుకు లేకుండా పోతోంది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి వరద నీట మునిగిన దుకాణాలు, నీటిపై తేలిన వ్యాపార సామగ్రి ఆయా దుకాణాల యజమానులకు ఇంకా గుర్తుకువస్తూనే ఉంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా శుక్రవారం రాత్రి కురిసిన భారీవర్షంతో వరద ఒక్కసారిగా దుకాణాల్లోకి చేరిపోయింది. ఆ రాత్రి వారికి నిద్రలేకుండా చేసింది. దీనికంతటికీ కారణం వరంగల్ జాతీయ రహదారి కింది నుంచి రోడ్డును దాటుతూ ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన పురాతన నాలా దాదాపుగా పూడికతో కూరుకుపోవడమే ప్రధాన కారణమని వ్యాపారులు భావిస్తున్నారు. అయితే నాలా కూరుకుపోయినప్పటికీ వరద ఉధృతి ఎక్కువైనప్పుడు ఆ నీరు రోడ్డుపై నుంచి దాటివెళ్లేది. కాని ఇటీవల జాతీయ రహదారిపై ఆర్ అండ్‌బీ అధికారులు వరద పోయేందుకు ఎలాంటి ఏర్పాట్లు లేకుండా రోడ్డు డివైడర్‌ను నిర్మించడమే ఈ ముంపునకు మరో కారణమని వ్యాపారులు వాపోతున్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు తమ గురించి ఆలోచించడం లేదని, ఎన్నిసార్లు విన్నవించినా అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని దుకాణదారులు వాపోతున్నారు. అయితే సమస్యకు కారణమైన రోడ్డు డివైడర్‌ను అక్కడక్కడ తొలగించాలని, రోడ్డు కింద నుంచి ఉన్న కల్వర్టును పునర్‌నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ రోడ్డు కింది నాలా పక్కనే ఉన్న ఓ ప్రైవేట్ షాపింగ్ కాంప్లెక్స్ కింద నుంచి ఉండటం, అనేక మలుపులు తిరగడంతో చెత్తాచెదారం, మట్టితో కూరుకుపోతోందని స్థానికులు పేర్కొంటున్నారు. దీనికి జీహెచ్‌ఎంసీ అధికారులు శాశ్వత చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

భారీ వర్షానికి నీటమునిగిన ఉప్పల్ ప్రధాన రహదారి

నాలాలను పునర్ నిర్మించాలి

ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన పురాతన నాలాను తిరిగి నిర్మించాలి. ప్రస్తుతం ఈ నాలా పూడికతో కూరుకుపోయింది. పెద్దగా వరదవస్తే వరదనీరు రోడ్డుపైకి చేరి దుకాణాలను ముంచెత్తే ప్రమాదం ఉంది. వెంటనే నాలా పూడికతీత పనులను చేపట్టడంతోపాటు కొత్తగా మరో నాలాను నిర్మించేందుకు జీహెచ్‌ఎంసీ సత్వర చర్యలు చేపట్టాలి.

- బిక్కుమల్ల జగన్నాథ్, ఆయిల్ దుకాణం, ఉప్పల్

రోడ్డు డివైడర్‌ను తొలగించాలి

గతంలో ఎన్నడూ లేనివిధంగా సమస్య వచ్చి పడింది. ఊహ తెలిసినప్పటి నుంచి ఈ దుస్థితి రాలేదు. ఈ సమస్యకు ఆర్‌అండ్‌బీ అధికారులు వరద సాఫీగా పోయేందుకు ఎలాంటి ఏర్పాట్లు లేకుండానే ఇష్టారాజ్యంగా డివైడర్‌ను నిర్మించడమే కారణం. ఇప్పటికైనా అధికారులు డివైడర్లను వరదనీరు సాఫీగా వెళ్లేందుకు డివైడర్‌ను అక్కడక్కడ తొలగించాలి.

- హరినాథ్, పాపయ్య హార్డ్‌వేర్ షాప్, ఉప్పల్

తక్షణ చర్యలు తీసుకోవాలి

ఎన్నడూ లేనివిధంగా ఎదురైన ఈ సమస్యను పరిష్కరించేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు చేపట్టాలి. మళ్లీ భారీవర్షంవస్తే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం కావడం లేదు. ఇప్పటికే అమ్మాల్సిన వస్తువులన్నీ నీటమునిగి నష్టపోయాం. ఇప్పటివరకు సమస్యను పరిష్కరించేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు గాని, ఆర్‌అండ్‌బీ అధికారులు గాని ఎలాంటి చర్యలు చేపట్టలేదు.

-బిక్కుమల్ల అంజయ్య, పూజాస్టోర్, ఉప్పల్

సత్వర పరిష్కారానికి చర్యలు

సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. అత్యవసర వరద ముంపు చర్యలలో భాగంగా ఈ సమస్యకు తగువిధంగా పరిష్కారం చూపుతాం. ట్రాఫిక్ అధికారులతో చర్చించి రోడ్డు డివైడర్‌ను కొన్నిచోట్ల తొలగించడంతోపాటు పురాతన నాలా పూడికతీత పనులను, కొత్తనాలాపైఆలోచిస్తున్నాం.

- రాజయ్య, ఈఈ, ఉప్పల్ సర్కిల్

కాప్రా చెరువులో ఆదివారం గణేశ్ విగ్రహాల నిమజ్జనం మొదలైంది. వివిధ ప్రాంతాల నుంచి గణనాథులను ఊరేగింపుగా తీసుకువచ్చి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్, మైనారిటీ రాష్ట్ర నాయకుడు మహ్మద్ బద్రుద్దీన్ తదితరులు పాల్గొనగా సర్కిల్ డీఈఈ బాలకృష్ణ ఇక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

- కాప్రా

కుషాయిగూడ వి.ఎన్‌రెడ్డి నగర్ లో గణేశ్ మండపం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, చిత్రంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు నాగపురి కనకరాజుగౌడ్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

- ఏఎస్‌రావునగర్

ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడిగా అనంతరెడ్డి

సమావేశంలో పాల్గొన్న ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్

బోడుప్పల్: ఘట్‌కేసర్ మేడిపల్లి మండల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అనంతరెడ్డి ఎంపికయ్యారు. బోడుప్పల్‌లో జరిగిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం తొలి ఏడాది సామ అశోక్‌రెడ్డి అధ్యక్ష బాధ్యతలు చేపట్టగా ప్రస్తుతం అనంతరెడ్డి అధ్యక్షుడిగా తీర్మానించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తానని, అలాగే ప్రైవే ట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. ఈ సమావేశంలో సల్ల భాస్కర్‌రెడ్డి, బీఎల్‌ఎన్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, నాగరాజు, సాయిబాబా, రామచంద్రారెడ్డి, జైపాల్‌రెడ్డి, దేవదానం, అరవింద్, అంజనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎస్సీ కార్పొరేషన్ రుణ మేళా

ఉప్పల్: ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అర్హులైన నిరుద్యోగ యువతీయువకులకు రాయితీతో కూడిన రుణాలను అందించేందుకు ఈ నెల 29న రుణమేళా నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యాదగిరిరావు తెలిపారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఈ నెల 29న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లబ్ధిదారుల గుర్తింపు శిబిరాన్ని బ్యాంకు అధికారులతో కలిసి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు

- మరో వైపు మరమ్మతులు..
- అప్రమత్తమైన ఉప్పల్ సర్కిల్ అధికారులు, సిబ్బంది

ఉప్పల్: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలను, వరద ముంపు ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని జీహెచ్ఎంసీ యంత్రాంగం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. అధికారులు, సిబ్బంది రాత్రనకా, పగలనకా శ్రమిస్తూ ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతోంది. ఇంకా భారీవర్షాలు కురిస్తే సమస్యను పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యగా తీసుకోవాల్సిన జాగ్రత్తలన్నీ తీసుకుంటున్నారు. ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యాదగిరిరావు, సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజయ్య, ఏఎంవోహెచ్ గౌరిదేవిల ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, పారిశుధ్య, ఎంటమాలజీ విభాగాల సిబ్బంది బృందాలుగా విడిపోయి ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ముంపునకు గురయ్యే ఉప్పల్, నాగోల్ రోడ్డులో నాలా చెత్తాచెదారంతో కూరుకుపోకుండా నాలాపై నుంచి ఆదివారం సాయంత్రం కప్పులను ఏర్పాటు చేశారు. రాత్రి పొద్దుపోయే వరకు కూడా ఈ పనులను కొనసాగిస్తూనే ఉన్నారు. మరో వైపు దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నారు. వర్షాలతో ఎలాంటి సమస్యలు తలెత్తినా, ఎంత రాత్రి అయినా తమ దృష్టికి తీసుకువస్తే జీహెచ్ఎంసీ సహాయక బృందాలు రంగంలోకి దించేందుకు సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ కమిషనర్ యాదగిరిరావు వెల్లడించారు.

ఉప్పల్ - నాగోల్ రోడ్డులో నాలాపై తాత్కాలిక కప్పును నిర్మిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపడుతున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

ముందస్తుగా నాలాలను శుద్ధి చేస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది

నాచారంలోని బాబానగర్‌లో కొలుదీరిన ఐస్‌స్టిక్‌లతో రూపుదిద్దుకున్న గణనాథుడి విగ్రహం

ఏఎస్‌రావునగర్ డివిజన్ జై జవాన్ కాలనీలో గణేశ్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తిరుమలయ్యయాదవ్, వి.జ్యోతిర్మయాచారి, టీఆర్ఎస్ నాయకులు పి.మణిపాల్‌రెడ్డి, సురేందర్, టింకు పాల్గొన్నారు. **- ఏఎస్‌రావునగర్**

ఏఎస్‌రావునగర్ డివిజన్ భవానీనగర్‌కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.
- ఏఎస్‌రావునగర్

రామంతాపూర్ వాసవినగర్, శారదానగర్ దేవిశ్రీ అపార్టుమెంట్లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద స్థానిక కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు అలె రమేష్, కె.నర్సింహ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.
- రామంతాపూర్

నిమజ్జన కొలను జాప్యంపై గణేశ్ ఉత్సవ సమితి ఆగ్రహం

కొలను పరిశీలిస్తున్న గణేశ్ ఉత్సవ సమితి నాయకులు

ఉప్పల్: ఉప్పల్ నల్లచెరువులో నిర్మిస్తున్న నిమజ్జన కొలను నిమజ్జనం నాటికి అందించడంలో జీహెచ్ఎంసీ విఫలం కావడంపై భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఆదివారం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఉప్పల్ నల్లచెరువు వద్ద నిర్మిస్తున్న కొలనును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నిమజ్జనం నాటికి నల్లచెరువులో కొలనును నిర్మించి అందజేస్తామని మేయర్‌తోపాటు జీహెచ్ఎంసీ అధికారులు గతంలోనే ప్రకటించినప్పటికీ సకాలంలో అందజేయడంలో ఎందుకు విఫలమయ్యారని వారు ప్రశ్నించచారు. జీహెచ్ఎంసీ అధికారులు తగు వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా మండప నిర్వాహకులపై విద్యుత్ అధికారుల వేధింపులు ఆపాలని, లేకపోతే ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. వినాయక మండపాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణే శ్ ఉత్సవ సమితి సలహాదారులు ఎస్.ధర్మారెడ్డి, ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ రేవల్లి రాజు, కో కన్వీనర్ ఈగ శ్రీనివాస్, చిలుకానగర్ కన్వీనర్ గోనె శ్రీకాంత్, కో కన్వీనర్ తీగ విఠల్‌రావు, రామకృష్ణ, గోరికె నాగేష్, శ్రావణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

అనురాధ (ఫైల్‌ఫోటో)

ఏఎస్‌రావునగర్: కుటుంబ కలహాలతో మానసిక వేదనకు గురైన ఓ వివాహిత ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం హాజీపూర్‌కు చెందిన గడ్డం అనురాధ(25)కు కాప్రా గాంధీనగర్‌కు చెందిన కృష్ణతో ఎనిమిదేళ్ల క్రితం వివాహం జరిగింది. ఐదేళ్ల నుంచి సంతానం విషయ మై భర్త కృష్ణతోపాటు కుటుంబసభ్యులు తరచుగా వేధిస్తుండడంతో మానసిక వేదనకు గురైన అనురాధ రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే కుషాయిగూడ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. తమ కుమార్తె భర్త, అత్తామామలు, ఆడపడుచుల వేధింపులు భరించలేకనే ఆత్మహత్య చేసుకుందని అనురాధ తల్లి సుగుణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

తల్లీకుమార్తెల అదృశ్యం

ఉప్పల్: తల్లీకుమార్తెలు అదృశ్యమయ్యారు. నగరానికి చెందిన బొమ్మాళి సింహాచలం, రాజమ్మ భార్యభర్తలు, వీరికి చాందిని అనే కుమార్తె కూడా ఉంది. సింహాచలం ఉప్పల్ సాయి అపార్ట్‌మెంట్స్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 25న రాజమ్మ కుమార్తెను తీసుకొని బయటకు వెళ్లి తిరిగిరాలేదు. వీరి ఆచూకీ కోసం సింహాచలం అన్నిచోట్ల వెతికాడు. చివరకు ఆదివారం ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
నరేష్ : 99859 08909
ఎం. అరుణ్ : 99854 02127

బీరప్పగడ్డ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో వినాయక మండపం వద్ద శాలివాహన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ గోపు సరస్వతి, ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యాదగిరిరావు పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపు ఆనంద్, నాగరాజు, అఖిల్, బుగ్గ సాయి, చింటు, శేషు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **- ఉప్పల్**

భక్తి గీతాల పుస్తకావిష్కరణ

భక్తి గీతాల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

ఉప్పల్: 'జై భారత్ మాతా, జై గోమాత' భక్తి గీతాల పుస్తకాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ఆవిష్కరించారు. ఉప్పల్‌కు చెందిన యు.బలవంతాచారి స్వయంగా సేకరించిన భక్తి గీతాలతో కూడిన ఈ పుస్తకాన్ని ఆయన ప్రచురించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పుస్తకంలో ఎంతో అరుదైన భక్తి గీతాలు ఉన్నాయని, భక్తి పారవశ్యాన్ని ప్రజల్లో నింపేందుకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ పుస్తకాలను గణేశ్ మండప నిర్వాహకులకు పంపిణీ చేస్తామని బలవంతాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈగ శ్రీనివాస్, రేవెల్లి రాజు, బుర్ర రాజు, తీగ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పవన్‌రెడ్డి

నియామకపు పత్రాన్ని అందుకుంటున్న సామల పవన్‌రెడ్డి

బోడుప్పల్: మేడ్చల్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా బోడుప్పల్‌కు చెందిన సామల పవన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రజినీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా సామల పవన్‌రెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పవన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిధిలో బీజేవైఎం విభాగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ యువజన విభాగంలో ప్రధాన కార్యదర్శి పదవికి ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. పార్టీ అధిష్ఠాన వర్గం విశ్వాసాన్ని వమ్ముచేయకుండా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. తనకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడంలో కృషి చేసిన జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చిలుకానగర్ వెంకటేశ్వర కాలనీలో మట్టి వినాయకుడి పూజల్లో పాల్గొన్న టీఆర్ఎస్ చిలుకానగర్ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ గజ్జల సత్యరాజ్ తదితరులు **- ఉప్పల్**

ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద భారీ సెట్టింగ్‌తో ఏర్పాటు చేసిన మండపంలో గణనాథుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు రాజు, తదితరులు **- ఉప్పల్**

ఉచిత వైద్యసేవలు పేదలకు వరం: మేయర్

ఏఎస్‌రావునగర్: ఉచిత వైద్యసేవలు నిరుపేదలకు ఒక వరం లాంటివని నగర మేయర్ బొంతు రామ్మోహన్ పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం చక్రీపురం చౌరస్తాలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ రామ్మోహన్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలు సమాజంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేపడుతున్నాయన్నారు. ముఖ్యంగా మూఢనమ్మకాలను, ప్రజల్లో నెలకొన్న అజ్ఞానాన్ని తొలగించేందుకు సంస్థ ఎంతో కృషి చేస్తోందన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఇక్కడ ప్రతి నెల నాలుగో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించి ఎంతోమంది నిరుపేదలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించిడమే గాక, అవసరమైన మందులు పంపిణీ చేయడం అభినంద నీయమన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలకు ఎప్పుడూ తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, స్వర్ణరాజు, మేయర్ సతీమణి బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ ఎస్.ధన్‌పాల్ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రొఫెసర్ ఆదినారాయణ, పాశం యాదగిరి, శ్రీనివాస రావు, కే.సోమయ్యాచారి, టీఆర్ఎస్ నాయ కులు పి.మణిపాల్‌రెడ్డి, నాగపురి కనకరాజుగౌడ్, జౌండ్ల ప్రభాకర్‌రెడ్డి, బొడిగె రాజు, కోల నరేష్ గౌడ్, బాబా గంగపుత్ర, వైద్యులు డాక్టర్ పూల దశరథ్, విద్యాసాగర్, ఆర్.కే మూర్తి, ప్రభురాజు, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో రెండు వందల మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులుఅందజేశారు.

మాట్లాడుతున్న నగర మేయర్ బొంతు రామ్మోహన్

కుటుంబ సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

బోడుప్పల్ : కుటుంబ సమస్యలతో ఓ వ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ భరత్‌పురికాలనీలో నివాసముంటున్న అన్నపురెడ్డి సంజీవరెడ్డి (50) ఏ వ్యాపారం చేయకుండా కొన్నాళ్లుగా ఇంట్లోనే ఉంటున్నాడు. కొంతకాలంగా కుటుంబ సమస్యలతో ఆర్థికంగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శనివారం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకువెళ్లి తిరిగి రాలేదు. దీనిపై ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. ఆదివారం సంజీవరెడ్డి చెంగిచర్ల చింతల చెరువు సమీపంలో థామ్సప్‌లో పురుగులమందు కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధ్యాహ్నం స్థానికులు గమనించి మేడిపల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి వివరాలను సేకరించి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

బోడుప్పల్: ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ వీరారెడ్డినగర్ చౌరస్తాలో ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళుతుండగా ఆకస్మాత్తుగా కింద పడిపోయాడు. దీన్ని గమనించిన చుట్టుపక్కల కాలనీవాసులు 108కు సమాచారం అందించి గాంధీకి తరలించారు. కాగా ఆ వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భక్తి శ్రద్ధలతో చవితి నవరాత్రి ఉత్సవాలు

బోడుప్పల్: బోడు ప్పల్, పీర్జాదిగూడ మున్సిపాలిటీల పరిధిలో ప్రజలు భక్తి శ్రద్ధలతో వినాయక ఉత్సవాలను జరుపుకుంటున్నారు. పలుచోట్ల మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు, గణపతి హోమాలను నిర్వహించారు. బోడుప్పల్ గాయత్రినగర్‌లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, టీఆర్ఎస్ అధ్యక్షుడు చెర్ల ఆంజనేయులు యాదవ్ పాల్గొన్నారు. అణగాపురికాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణపతి హోమంలో, ప్రత్యేక పూజల్లో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి మేడిపల్లి మండల అధ్యక్షుడు చిత్తరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సంజీవరెడ్డి

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేకంగా రూపొందించిన మహా శివుడి విగ్రహాన్ని ఉప్పల్, హబ్సిగూడ మీదుగా ట్రాలీపై తరలిస్తున్న భక్తులు **- ఉప్పల్**

● మండపాల్లో అన్నదానాలు...

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్‌లో వినాయక మండపం వద్ద మొసలి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్టర్ల భాస్కర్, శ్రీను, స్థానిక నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **- నాచారం**

ఏఎస్‌రావునగర్ డివిజన్ లక్ష్మీపురంకాలనీ వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తుమ్మ మధుకర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **- ఏఎస్‌రావునగర్**

తిరుమలనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం హెచ్‌బీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్సీ రాంచందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఇన్నారెడ్డి, మల్లేష్‌గౌడ్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు. **- కాప్రా**

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.
●హిమాయత్‌నగర్- 9985406882
●అఫ్జల్‌గంజ్ -9985499090
●బర్కత్‌పుర- 9391109283
నాంపల్లి - 9885034776

వానా..హైరానా

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ఇళ్లలోకి చేరిన వరదనీరు
- పొంగిపొర్లిన రోడ్లు, వీధులు
- వాహనదారుల అవస్థలు
- జనజీవనం అస్తవ్యస్తం
- జాడలేని యమర్జెన్సీ స్క్వాడ్

నాంపల్లిలో భారీ వర్షాలకు నీటి ప్రవాహం

నాంపల్లి: అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షాలతో నగరం తడిసిముద్దయింది. శుక్రవారం రాత్రి 7గంటల నుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి నగర రోడ్లు జలమయంగా మారాయి. సుమారు 6గంటల పాటు నిరవధికంగా ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురువడంతో సామాన్య జనజీవనం అస్త వ్యస్తంగా మారింది. నాలుగు వైపుల నుంచి వరదలు రోడ్లపై పోటెత్తడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమ యమయ్యాయి. ఎటు చూసినా వరదనీరు నిలిచిపో వడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. నాంపల్లి, పబ్లిక్‌గార్డెన్ రోడ్డు, ఎంజె మార్కెట్, ఏక్‌మి నార్ మసీదు, దారుస్సలాం తదితర ప్రాంతాల్లో మోకాలిలోతు వరకు నీటి ప్రవాహంతో వాహనదా రులు ఇక్కట్లకు గురయ్యారు. ఎంజె మార్కెట్‌లోనికి ఎగువ ప్రాంతాల నుంచి వరద ఒక్కసారిగా ముంచె త్తడంతో వ్యాపారులు ఆందోళనకు గురయ్యారు. భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాల్లోని నివాసాల్లోకి వరద నీరు చేరడంతో రాత్రంతా కంటిమీద కునుకులేకుండా గడపాల్సి వచ్చింది. మాలకుంట, అఫ్జల్‌సాగర్, మాన్గార్‌బస్తీ, హబీబ్‌నగర్, ఆగాపుర తదితర ప్రాంతాల్లో మురికికాల్వలలో వరదనీరు పరవళ్లుతొ క్కింది. ఉధృతి అధికంగా ఉండడంతో నాలాల నుంచి మురుగుతో కలిసిన వరదనీరు ఒక్కసారిగా ఇళ్లలోకి ప్రవేశించింది. భారీ వర్షంతో మరమ్మతులు చేపట్టిన రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయి యథాస్థితికి చేరాయి.

ఈ వర్షాల వల్ల వినాయక మండపాల పూజా కార్యక్రమాలకు తీవ్ర అంత రాయం కలిగింది. పలు చోట్ల రాత్రివేళల్లో లారీలు, వ్యాన్‌లలో విగ్రహాలను తీసుకువస్తున్న సమయం లోనే వర్షం రావడంతో దేవుడి ప్రతిమలు తడిసిపో యాయి. తొలిరోజున వర్షం వల్ల మండపాల వద్ద ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించలేకపోయారు.

మునిగిన బస్తీలు...

వర్షానికి పలు బస్తీలు నీటమునిగాయి. నాంపల్లి లోని లక్ష్మీదాస్‌బాడ, మాన్గార్‌బస్తీ, రాజ్‌పుత్‌దోబీ ఘాట్, మల్లేపల్లి తదితర ప్రాంతాల్లో మోకాలిలోతు వరకు నీళ్లు నిలిచాయి. దీంతో స్థానికులు రాకపోక లకు తీవ్ర అసౌకర్యం కలిగింది. నీటిని తోడేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో జనం ఇబ్బందులు పడ్డారు. బల్దియా ఎమర్జెన్సీ స్క్వాడ్‌కు పలుమార్లు ఫోన్‌లు చేసినా ఎలాంటి స్పందనలేదని మాన్గార్‌బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మీదాస్‌బాడలో మోకాలిలోతు వరకు నీరు నిలువ ఉండడంతో స్థానికులు ఇళ్లకే పరిమితమ య్యారు. డీఈఓ కార్యాలయంలో పై నుంచి ఒక్కసా రిగా నీరు కిందకి రావడంతో కార్యాలయం జలమ యంగా మారింది.

వర్షాల తాకిడికి రోడ్లు దారుణంగా మారాయి. రాత్రివేళల్లో అడుగడుగునా గోతులు కనిపించకపోవ డంతో పలువురు వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారు. కొన్ని వాహనాల్లోకి వర్షం నీరు చేర డంతో ఇంజన్లు మొరాయించి తీవ్ర అవస్థలు పడ్డారు.

నాంపల్లి రైల్వేక్వార్టర్స్‌లో బురదమయంగా మారిన రోడ్డు- డీఈవో కార్యాలయ ఆవరణలో వర్షపు నీరు

లోకల్ గైడ్

విద్యుత్ సరఫరా నిలిచిపోతే.. ఫిర్యాదు చేయాల్సిన ఫోన్ నెంబర్లు

హైదరాబాద్ : గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ బేగంబజార్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయాలి..

- కోఠి డీహెచ్‌ఎంఎస్, కుత్బిగూడ, బడిచౌడి, కాచిగూడ క్రాస్ రోడ్స్, ఈడెన్‌బాగ్, తిలక్‌రోడ్, బొగ్గులకుంట, నయాబజార్ తదితర ప్రాంతాలు సుల్తాన్‌బజార్ ఫ్యూజ్‌కాల్ ఆఫీసర్ పరిధిలోకి వస్తాయి న ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఫ్యూజ్ కాల్ ఆఫీసర్ నెంబర్ 94906 19830 నెంబర్‌లో ఫిర్యాదు చేయాలి. అదేవిధంగా ఏడీఈ 9440812948, ఏఈ 94408 12966, సీబీడీ ఏడీఈ 94408 12948 ఫోన్‌నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.
- ఉస్మాన్‌గంజ్, ముక్తియార్‌గంజ్, అఫ్జల్‌గంజ్, మహబూబ్ గంజ్, రిసాలాఅబ్దుల్లా, జాంబాగ్, పూలమార్కెట్, ట్రూప్ బజార్, ప్రాంతాలు ట్రూప్ బజార్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్‌కు వస్తాయి ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ నెంబర్ 9490619832, ఏడీ ఈ 9440812948, ఏఈ 9440812967, సీబీడీ ఏడీఈ 9440812948 నెంబర్‌లకు ఫిర్యాదు చేయాలి.
- నింబోలిఅడ్డా తక్కిజాలి, చాదర్‌ఘాట్, ఇసామియాబజార్, ఉస్మా న్‌షాహి, అఫ్జల్‌గంజ్, బసేరా హోటల్ తదితర ప్రాంతాల్లో పుత్లిబౌలి ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస 94906 19834, ఏడీఈ 94408 12948, ఏఈ 94408 14321, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.
- అఫ్జల్‌గంజ్ బస్‌స్టాప్, అఫ్జల్‌గంజ్ అపోజిట్ దర్గా, గోల్‌మ సీద్, సీనాహోటల్, చగన్‌లాల్ స్వీట్ హౌజ్, బేగంబజార్ లక్ష్మిమాత ఆలయం, కోల్సావాడి, నర్సరీ, ఉస్మానియా ఎస్‌ఎస్ డెంటల్ కళా శాల ప్రాంతాలు ఫీల్‌ఖానా ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్: 9490619836, ఏడీఈ 9440812930, ఏఈ 94408 12968, సీబీడీ ఏడీఈ 9440812948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.
- జుమ్మెరాత్‌బజార్, ఊంట్‌వాడీ, కోఫియానాకా, బేదర్‌వాడీ, దాల్‌మండీ, బేగంబజార్, ఛత్రి, చాక్నావాడీ, పాన్‌మండీ తదితర ప్రాంతాలు చుడీబజార్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వసాత్యఇ. ఆయా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ నెంబర్ 94906 19838, ఏడీఈ 9440812930, ఏఈ 94408 12970, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.
- దారుస్సలాం, గోడెకేఖబర్, ఏక్‌మినార్ మసీదు, మాలకుంట, హిం దీనగర్, అఫ్జల్‌సాగర్, టేకీమసీద్, ఫటాఫట్‌గల్లీ తదితర ప్రాంతాలు సీతారాంపేట్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాంతాలలో విద్యుత్ సమస్య తలెత్తితే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ 94906 19840, ఏడీ ఈ 94408 12930, ఏఈ 94408 12969, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.
- మల్లేపల్లి జెట్‌కేఫ్, ఆసిఫ్‌నగర్, కవేలి మసీద్, సేవాదళ్, టప్పాచబుత్రా, కోమటిపురా, మగ్రా, బంగ్లాదేశ్, అజీజ్‌బాగ్, హబీబ్ నగర్ తదితర ప్రాంతాలు మంగళ్‌హాట్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలో కి వస్తాయి. ఆయా ప్రాంతాలవారు విద్యుత్ సమస్యల గురించి ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ నెంబర్ 9490619842, ఏడీఈ 9440812930, ఏఈ 9440812964, సీబీడీ ఏడీఈ 94408 12948 ఫోన్‌నెంబర్‌లలో పిర్యాదు చేయాలి.
- మొఘల్‌కానాలా, మొగల్‌నగర్, కేడీ కాలనీ, కేడీ బస్తీ, కమేళా ఇండస్ట్రియల్, పోలీస్‌కాలనీ, జోషివాడీ కాంప్లెక్స్, తాళ్లగడ్డ త దితర ప్రాంతాలు కార్వాన్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాం తా ల్లో విద్యుత్ సమస్యలపై 9490619844, ఏడీఈ 9440812930, ఏఈ 94 40812963, సీబీఈ ఏడీఈ 9440812948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

నేడు ఉపాధ్యాయ సంఘాల ధర్నా

నాంపల్లి: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 28న ఉదయం 11గంటలకు హైదరా బాద్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహిస్తున్నారు. ఉపాధ్యా జేఏసీకి చెందిన సుమారు 200 మంది కార్యక్రమంలో పాల్గొంటారని స్టీరింగ్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదివారం తెలిపారు. పెన్షన్ తీసుకోవడం ఉపాధ్యాయుల హక్కు అని, ఈ హక్కును కేంద్రం కాలరా సిందని ఆయన ధ్వజమెత్తారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

మూసీ బ్రిడ్జిపై దారి నిర్మించాలని వినతి

ప్రేమ్‌సింగ్ రాథోడ్‌కు వినతిపత్రం ఇస్తున్న చీలంపల్లి

అఫ్జల్‌గంజ్: కిషన్‌బాగ్‌లోని చారిత్రాత్మక కాశీబుగ్గ శివాలయం అభివృద్ధి కోసం కృషి చే యాలని ఆలయ కమిటీ ప్రతినిధి చీలంపల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రతినిధుల బృందం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ చైర్మన్ ప్రేమ్‌సింగ్‌రాథోడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. 10 సంవత్సరాలుగా కాశీబుగ్గ శివాలయంలో అభివృద్ధి పనులు నిలిచిపోవ డంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయ న్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మూసీనది బ్రిడ్జిపైన పాదచారుల కోసం దారి నిర్మించాలని ఆయన కోరారు. ఇటీవలి కాలంలో ఆలయాభివృద్ధి విషయమై మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్‌ల దృష్టికి తీసుకెళ్లామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని ప్రేమ్‌సింగ్‌రాథోడ్‌ను కోరడంతో సాను కూలంగా స్పందించాన్నారు.

సుల్తాన్ బజార్ ప్రసూతి ఆస్పత్రిలో రోగి బంధువుకు గాయాలు

అఫ్జల్‌గంజ్: సుల్తాన్ బజార్ ప్రసూతి ఆసుపత్రిలో ఫ్యాన్ ఊడి పడటంతో రోగి దగ్గర ఉన్న బంధువుకు గాయాలయ్యాయి. షాద్‌నగ ర్‌కు చెందిన మమత ప్రసవం కోసం ఈ నెల 23న సుల్తాన్ బజార్ ప్రసూతి ఆసుపత్రిలో చేరింది. మగబిడ్డను ప్రసవించింది.

మొదటి అంతస్థులో పోస్టు ఆపరేటెడ్ వార్డులో ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆమె తల్లి అనసూయ కుమార్తెకు తోడుగా ఆసుపత్రిలోనే ఉంటుంది.

ఆదివారం ఫ్యాన్ బోల్టు ఊడి కింద పడ టంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.